శ్రీః
శ్రీమతే రామానుజాయనమః
భగవద్యామునాచార్యులవారు ప్రసాదించిన

# గీతార్థసంగ్రహమ్

**(11వ అధ్యాయం)**

***ఏకాదశే స్వయాథాత్మ్యసాక్షాత్కారావలోకనమ్।
దత్తముక్తం విదిప్రాప్త్యోర్భక్త్యేకోపాయతా తథా॥ 15***

శ్రీభగవద్యామునమునివిరచితగీతార్థసంగ్రహవ్యాఖ్యా
కవితార్కికసింహసర్వతన్త్రస్వతన్త్రశ్రీమద్వేదాన్తదేశికవిరచితా శ్రీమద్గీతార్థసంగ్రహరక్షా॥
॥ఏకాదశాధ్యాయవిషయా॥

శ్రీమాన్ వేంకటనాథార్యః కవితార్కికకేసరీ। వేదాంతాచార్యవర్యో మే సన్నిధత్తాం సదా హృది॥
మానత్వం భగవన్మతస్య మహతః పుంసస్తథా నిర్ణయస్త్రిప్రసిద్ధయ ఆత్మసంవిదఖిలాధీశానతత్త్వాశ్రయాః।
గీతార్థస్య చ సంగ్రహః స్తుతియుగం శ్రీశ్రీశయోరిత్యమూన్యుద్ధన్థాననుసన్దధే యతిపతిస్తం యామునేయం నుమః॥ 1 ॥
శ్రీమద్వేఙ్కటనాథేన యథా భాష్యం విధీయతే । భగవద్యామునమునేర్యోక్తగీతాసంగ్రహరక్షణమ్॥ 2 ॥

## ॥శ్రీ గీతార్థసంగ్రహః॥

15.గీ.సం.రక్షా॥ సాక్షాత్కారహేతుభూతమవలోకనం సాక్షాత్కారావలోకనమ్। అవలోక్యతేऽనేనేత్యవలోకనమిహ దివ్యం చక్షుః। విదిప్రాప్త్యోరితి దర్శనస్యాప్యుపలక్షణమ్। తథా హి గీయతే....*భక్త్యా త్వనన్యయా శక్య అహమేవంవిధోऽర్జున। జ్ఞాతుం ద్రష్టుంచ తత్త్వేన ప్రవేష్టుం చ పరన్తప॥(11.54) ఇతి। అయం తు సంగ్రహో ద్వాదశారమ్భే సఙ్గతిం వివక్షద్భిర్వ్యాఖ్యాతః-భక్తియోగనిష్ఠానాం ప్రాప్యభూతస్య పరస్య బ్రహ్మణో భగవతో నారాయణస్య నిరఙ్కుశైశ్వర్యం సాక్షాత్కర్తుకామాయార్జునాయానవధికాతిశయకారుణ్యౌదార్యసౌశీల్యాదిగుణసాగరేణ సత్యసఙ్కల్పేన భగవతా స్వైశ్వర్యం

**యామునమునులు(ఆళవందార్) సాయించిన**

## గీతార్థసంగ్రహం

11.ప్రతిపదార్థం:-**ఏకాదశే**= పదకొండవ అధ్యాయములో, **స్వయాథాత్మ్యసాక్షాత్కారావలోకనమ్** = తనను యథావస్థితముగా దర్శించుటకు తగిన దివ్యమైన నేత్రము, **దత్తం ఉక్తం** = (అర్జునునికి కృష్ణ-పరమాత్మచే) ప్రసాదించబడినదని చెప్పబడినది **తథా** = ఆవిధముగనే **విదిప్రాప్త్యోః** = (పరమాత్మవస్తువును) తెలిసికొనుట, (దర్శించుట) పొందుటఅనునవి **భక్త్యేకోపాయతా** = భక్తి ఒక్కదానినే కారణముగా గలవి (అనియు) **ఉక్తమ్** = చెప్పబడినది.

సాక్షాత్కారానికి కారణమైన అవలోకనమే సాక్షాత్కారావలోకనం. దీనిచేత దర్శించబడుతుంది అని అవలోకనశబ్దానికి వ్యుత్పత్తి. అంటే ఆ అవలోకనమే దివ్యచక్షువు అన్నమాట. తెలిసికొనటం, పొందటం అనేవాటిని ఈ దర్శనంయొక్క ఉపలక్షణం. ఈ విషయాన్నే "**భక్త్యాత్వననన్యయా శక్య అహమేవం విధోऽర్జున। జ్ఞాతుం, ద్రష్టుం చ తత్త్వేన ప్రవేష్టుం చ పరన్తప॥**"(11.54)అనే శ్లోకంలో కృష్ణపరమాత్మే చెప్పేడు. ఈ విషయమే గీతార్థసంగ్రహం 12వ అధ్యాయారంభంలో సంగతిని చెప్పుతూ వ్యాఖ్యానించబడింది. భక్తియోగనిష్ఠులకు ప్రాప్యమైన పరబ్రహ్మం భగవాన్ నారాయణుడి నిరంకుశమైన సర్వేశ్వరత్వాన్ని దర్శించాలని కోరిన అర్జునుడికి తన అనవధికాతిశయకారుణ్యసౌశీల్యౌదార్యాదిగుణసాగరంతో ఉన్నదాన్ని ఉన్నట్లుగా దర్శింపజేసేడు. అదేవిషయం ఈ పదకొండవ అధ్యాయంలో చెప్పబడింది.

యథావదవస్థితం దర్శితమ్, ఉక్తం చ తత్త్వతో భగవజ్జ్ఞానదర్శనప్రాప్తినామైకాన్తికాత్యన్తికభగవద్భక్త్యేకలభ్యత్వమ్। ఇతి॥

అర్జునునికి ఆశ్చర్యకరమైన కల్యాణగుణాలుగల, హేయప్రత్యనీకుడైన, అతిమానుషచేష్టలుగల కృష్ణపరమాత్మ ప్రసాదించిన, భగవద్గీతలోని పదకొండవ అధ్యాయము ఈ లోకమంతటిని తన శరీరంలో (కృష్ణుడు తనలోని ఒక భాగముగా) అల్లబడినట్లు చూపుటయే. తనను తెలిసికొనుట, దర్శించుట, పొందుట అనే ప్రయోజనాలను(ఫలములను) తనవిషయమైన భక్తియోగముతో కలిసే ఉంటాయన్న విషయం ముఖ్యముగా దృష్టిలో పెట్టుకొని చెప్పుతుంది.

శ్రీః

## ॥ అథ ఏకాదశోऽధ్యాయః ॥

**భా॥ ఏవం భక్తియోగనిష్పత్తయే తద్వివృద్ధయే చ సకలేతరవిలక్షణేన స్వాభావికేన భగవదసాధారణేన కల్యాణగుణగణేన సహ భగవతస్సర్వాత్మత్వం తత ఏవ తద్వ్యతిరిక్తస్య కృత్స్నస్య చిదచిదాత్మకస్య వస్తుజాతస్య తచ్ఛరీరతయా తదాయత్తస్వరూపస్థితిప్రవృత్తిత్వం చోక్తమ్। తమేతం భగవదసాధారణం స్వభావం కృత్స్నస్య తదాయత్తస్వరూపస్థితిప్రవృత్తితాం చ భగవత్సకాశాదుపశ్రుత్యైవమేవేతి నిశ్చిత్య తథాభూతం భగవన్తం సాక్షాత్కర్తుకామోऽర్జున ఉవాచ। తథైవ భగవత్ప్రసాదాదనన్తరం ద్రక్ష్యతి। సర్వాశ్చర్యమయం దేవమనన్తం విశ్వతోముఖం....తత్రైకస్థం జగత్కృత్స్నం ప్రవిభక్త-**

---

1.తా.చం.॥ విశ్వరూపాధ్యాయమవతారయితుం విభూత్యధ్యాయార్థం సంగృహ్యాహ-**ఏవమి**తి। **భక్తియోగనిష్పత్తయే తద్వివృద్ధయే చే**తి ప్రయోజనకథనేనానన్తరమర్జునస్య దిదృక్షా భక్తివివృద్ధ్యధీనేతి సూచితమ్। సకలేతరవైలక్షణ్యరూపేణేత్యర్థః। యద్వా సకలేతరస్వభావవిలక్షణేనేత్యర్థః। ఏతేనానవధికాతిశయత్వముక్తం భవతి। *అనన్యసాధారణం స్వాభావికమనవధికాతిశయం(10.14.భా) ఇతి పూర్వోక్తస్యాత్ర ప్రాతిలోమ్యేన ప్రత్యభిజ్ఞానాత్ **సకలేతరవిలక్షణేన భగవదసాధారణేనే**త్యనయోర్యథేష్టం హేతుసాధ్యభావేన అన్వయాత్సామాధికరాహిత్యతాత్పర్యాచ్చ నానర్థక్యమ్। శ్రుతార్థనిశ్చయాధీనభక్తివివృద్ధిఫలభూతదిదృక్షామూలముత్తరాధ్యాయోపోద్ఘాతరూపమర్జునవాక్యమవతారయతి-**తమేత**మితి। తం సర్వాతిశాయినమ్, ఏతం ఉక్తప్రకారమ్। **భగవత్సకాశా**దిత్యనేన నిశ్చయహేతుభూతమాప్తత్వం సూచితమ్।; న హ్యాచార్యాన్తరసకాశాదుపశ్రవణే దిదృక్షాయాం సత్యామపి దర్శనప్రార్థనం ఘటత ఇతిచ భావః। *ఏవమతత్(3) ఇత్యాది శ్లోకార్థాభిప్రాయేణాహ-**ఏవమేవేతి నిశ్చిత్యే**తి। నను *ఏవమేతద్యథాత్థేతి పూర్వోక్తమభ్యుపగమ్య *ద్రష్టుమిచ్ఛామి తే రూపమైశ్వరమిత్యర్థాన్తరస్య రూపవిశేషస్య దిదృక్షావచనమివ భాతి; తత్తశ్చ కథం తథాభూతం భగవన్తం సాక్షాత్కర్తుకామ ఇత్యుచ్యతే; తత్రాహ-**తథైవే**తి। శ్రుతప్రకారేణేత్యర్థః। తద్వివృణోతి- సర్వాశ్చర్యేతి। *అహం సర్వస్య ప్రభవః(10.8)

---

## శ్రీకృష్ణస్వామిదాసుడు రచించిన గీతార్థవివరణం- పదకొండవ అధ్యాయం పూర్వాధ్యాయంతో సంగతి, ఈ అధ్యాయపుసంగ్రహము.

వెనకటి పదవ అధ్యాయంలో- భక్తియోగం కలగటానికిన్నీ, అది వృద్ధిచెందటానికీ, మిగతా అందరి గుణాలకంటెను శ్రేష్ఠతని పొంది, స్వభావసిద్ధమైనదై సర్వేశ్వరుడికే చెందిన కల్యాణగుణగణంతో కూడి సర్వేశ్వరుడు సమస్తానికీ ఆత్మగానున్నవాడనే యథార్థాన్నీ, ఆకారణంచేతనే అతడికంటెను వేరైనదీ, చేతనపదార్థాలూ, అచేతనపదార్థాలూ నిండుగానున్న లోకమంతా అతడికి శరీరమైనదిగనుక, తమ స్వరూపస్థితిప్రవృత్తులన్నింటినీ ఆయన అధీనంలోనివి అనే యథార్థమున్నూ చెప్పబడ్డాయి. సర్వేశ్వరుడికే చెందిన(తగిన) ఇటువంటి సాటిలేని శ్రేష్ఠతనీ, లోకమంతా అతడికి అధీనమైన స్వరూప,స్థితి, ప్రవృత్తులను కలిగియుండటాన్నీ, సర్వేశ్వరుడినుండే విని “ఇది యథార్థమైనదే” అని నిశ్చయంచేసికొని, అటువంటి మహత్త్వంగల సర్వేశ్వరుడిని దర్శించాలని కోరుతున్న అర్జునుడు ఈ పదకొండవ అధ్యాయారంభంలో విశ్వరూపాన్ని చూపేటట్లు కృష్ణుడిని అడుగుతున్నాడు. ఆవిధంగానే తరువాతి శ్లోకాల్లో సర్వేశ్వరుడి కటాక్షంచేతనే ఆ విశ్వరూపాన్ని చూచే ప్రకారం వివరించబడింది. ఈ అధ్యాయంలో “సర్వాశ్చర్యమయం దేవం అనన్తం విశ్వతోముఖమ్”(11) (అన్ని ఆశ్చర్యాలూ నిండుగాగల, తేజస్సువీచుతున్న, పరిమితులు లేనివాడును, అన్ని దిక్కులలో ముఖములు గలవాడును అయిన ఆ పరమాత్మవస్తువును అర్జునుడు చూచెను) అని ఆరంభించి తత్రైకస్థంజగత్ కృత్స్నం ప్రవిభక్తమనేకధా। అపశ్యత్”(13) (ఆ పరమాత్మయొక్క దివ్యశరీరంలో పలువిధాలైన భాగములుగల లోకమంతటినీ అర్జునుడు చూచెను) అన్నంతవరకూ ఈ విషయం తెలుపబడిందిగదా! ఈ విశ్వరూపదర్శనం తరువాత, ఈ అధ్యాయపు చివరన “భక్త్యా త్వనన్యయా శక్య అహమేవంవిధోऽర్జున! జ్ఞాతుం ద్రష్టుంచ తత్త్వేన ప్రవేష్టుం చ పరంతప!”(54) (శత్రువులను తపింపజేయువాడా!

**మనేకధా॥ (11.13) ఇతి హి వక్ష్యతే ।**

**అర్జున ఉవాచ-**

**మదనుగ్రహాయ పరమం గుహ్యమధ్యాత్మసంజ్ఞితమ్।**
**యత్త్వయోక్తం వచస్తేన మోహోఽయం విగతో మమ॥** 1

**భా॥ దేహాత్మాభిమానరూపమోహేనమోహతస్య మమానుగ్రహైకప్రయోజనాయం పరమం**

---

ఇత్యాదినా *విష్టభ్యాహమిదం కృత్స్నమేకాంశేన స్థితో జగత్(42) ఇత్యన్తేన ప్రతిపాదితో హ్యర్థోఽత్ర విగ్రహవిశేషానుబన్ధేన ప్రత్యక్షం ప్రత్యభిజ్ఞాయత ఇతి భావః।

అత్ర సాక్షాత్కారం ప్రార్థయితుం *మదనుగ్రహాయేత్యాదిభిస్త్రిభిశ్శ్లోకైః కృతజ్ఞతామాస్తిక్యం భక్తిమత్త్వం చ దర్శయతి। తత్ర ప్రథమేన అధ్యాత్మశబ్దాదిస్వారస్యాత్ *భవాప్యయౌ ఇత్యాదేస్సప్తమాద్యర్థస్య పృథగ్వచనాచ్చాత్మ-తత్త్వతదవలోకనోపాయశ్రవణతత్ఫలానువాదః క్రియత ఇత్యభిప్రాయేణాహ-**దేహాత్మే**తి। *మోహో విగత ఇత్యనన్తర-మభిధానాత్మచ్ఛబ్దేన మోహవిశిష్టస్వరూపం వివక్షితమిత్యభిప్రాయేణ **మోహితస్యేత్యన్త**ముక్తమ్। మదనుగ్రహాయేత్యనేన న హ్యన్యత్తేనానవాప్తమవాప్తవ్యమస్తీత్యభిప్రేతమిత్యాహ- **మమానుగ్రహైకప్రయోజనాయే**తి। యుద్ధప్రోత్సాహనమాత్ర-శఙ్కాఽప్యనేన నిరస్తా। పరమశబ్దవిశేషితగుహ్యశబ్దేన *మౌనం చైవాస్మి గుహ్యానామ్(10.38) ఇత్యుక్తగుహ్యత్వప్రతీతి-వ్యుదాసాయ రహస్యశబ్దేన వ్యాఖ్యా। గుహ్యతమభక్తియోగశేషత్వాత్పరమత్వవిశేషణమిత్యావృత్త్యా పరమశబ్దపాఠేన సూచితమ్। ఆత్మని ప్రతిపాదకత్వేనాధివసనాద్వచసోధ్యాత్మత్వమిత్యభిప్రేత్య **ఆత్మని వక్తవ్యమి**త్యుక్తమ్। ఉపోద్ఘాతా-

---

అర్జునా! అనన్యభక్తిచేతనే నేను ఈ విధంగా తెలిసికొనటానికీ, చూడటానికీ, యథావస్థితంగా పొందటానికీ తగినవాడను అగుచున్నాను. అనే శ్లోకంలో తన విషయమైన జ్ఞాన, దర్శన, ప్రాప్తులను అనన్యభక్తి అనే ఉపాయంచేతనే పొందవచ్చును అనే విషయమూ వివరించబడింది.

1.ప్రతిపదార్థం: ***అర్జున ఉవాచ*** = అర్జునుడు చెప్తున్నాడు ***మదనుగ్రహాయ*** = నన్ను కటాక్షించటానికే ***పరమం గుహ్యం*** = పరమరహస్యమైన ***అధ్యాత్మసంజ్ఞితం వచః*** = ఆత్మనిగురించిన చెప్పవలసినదంతా ఉన్నటువంటి(మొదటి ఆరు అధ్యాయాలన) విషయము ***యత్త్వయా ఉక్తం*** = ఏదైతే నీచేత చెప్పబడియున్నదో ***తేన*** = ఆవిషయంచేత, ***మమ అయం మోహః*** = నా యీఆత్మవిషయమైన భ్రాంతి ***విగతః*** = పూర్తిగా వేళ్ళతోకూడా తొలగిపోయినది.

వ్యా. ఈ అధ్యాయంలో నాలుగవ శ్లోకంలో కృష్ణుడి విశ్వరూపాన్ని ప్రత్యక్షంగా చూడాలని ప్రార్థించటం కొఱకు, మొదటి మూడు శ్లోకాలవల్లనూ తన కృతజ్ఞతనీ, ఆస్తిక్యతనీ, కృష్ణభక్తినీ, అర్జునుడు చూపుతున్నాడు. అందులో మొదటి శ్లోకంలో '**అధ్యాత్మసంజ్ఞితమ్**" అనే పదం ప్రయోగించబడినందున, రెండవ శ్లోకం, ఏడవ అధ్యాయార్థాన్ని స్పష్టంగా చెప్పటంచేతనూ మొదటి శ్లోకంలో మొదటి ఆరు అధ్యాయాల అర్థాన్ని అనువదించి, దాని ఫలంగా తన దేహాత్మభ్రమ తొలగిపోయిందని అర్జునుడు చెప్తున్నాడని స్పష్టంగా తెలుస్తున్నది. (**మదనుగ్రహాయ**) దేహాన్నే ఆత్మగా భావించి భ్రమించే భ్రమతోనున్న నన్ను కటాక్షించటానికే. శ్లోకం ఉత్తరార్ధంలో తన భ్రమ తొలగిందని చెప్పటంవలన, ఇక్కడ మచ్ఛబ్దం దేహాత్మభ్రాంతితోనున్న తనను చెప్తుందని తీసికొనటమే ఉచితం. అర్జునుడు ఏ ఇతరప్రయోజనాన్నీ కృష్ణుడినుండి ఆశించకపోవటంచేత "**మదనుగ్రహాయ**" అన్నదానికి "**మమ అనుగ్రహైకప్రయోజనాయ**" అని భాష్యంలో చెప్పబడింది. దీనివలన, కేవలం తనను యుద్ధంచేయటానికి ప్రేరేపించటానికి కృష్ణుడు ఇదంతా చెప్పటంలేదని అర్జునుడికి తెలిసిందని మనకి తెలుస్తోంది. (**పరమం గుహ్యం**) పరమరహస్యం. "**మౌనం చైవాస్మి గుహ్యానాం**"(10.38) అన్నప్పటివలెనే, గుహ్యశబ్దం మౌనం మొదలైన గోపనాలను గురించి చెప్పటం ఈ ప్రకరణానికి కుదరదు. మౌనంలో ఉత్తమమైనది, అధమమైనది మొదలైన భేదంలేదుగనుక, పరమశబ్దంచేత విశేషించినది ఆ అర్థంలో అసలే కుదరదు. కనుక, ఇక్కడ 'పరమగుహ్యం' అన్నది పరమరహస్యం'

**గుహ్యమ్-పరమం రహస్యమధ్యాత్మసంజ్ఞితమ్- ఆత్మని వక్తవ్యం వచః *న త్వేవాహం జాతు నాసమ్ (2.12) ఇత్యాది, తస్మాద్యోగీ భవార్జున(6.46) ఇత్యేతదన్తం యత్త్వయోక్తం, తేనాయం మమాత్మవిషయో మోహస్సర్వో విగతః దూరతో నిరస్తః॥ 1 ॥**

**2. తథా చ-**

*భవాప్యయౌ హి భూతానాం శ్రుతౌ విస్తరశో మయా।*
*త్వత్తః కమలపత్రాక్ష! మాహాత్మ్యమపి చావ్యయమ్॥* 2

**భా॥ (తథా) సప్తమప్రభృతి దశమపర్యన్తే త్వద్వ్యతిరిక్తానాం సర్వేషాం భూతానాం త్వత్తః-**

న్మధ్యమషట్కప్రస్తావశ్లోకార్థాచ్ఛావచ్ఛిద్య జీవాత్మప్రధానమంశమధ్యాత్మశబ్దానూదితమాహ- **న త్వేవాహమితి**। *అధ్యాత్మసంజ్ఞితమిత్యేతదనుసారాత్ *అయమిత్యపరోక్షనిర్దేశాభిప్రేతముక్తం-**మమాత్మవిషయ** ఇతి। *విగత ఇత్యనేన సోపసర్గేణ సవాసనం నిశ్శేషవినాశో వివక్షిత ఇతి ప్రదర్శనాయ **సర్వ**శబ్దః। **దూరతో నిరస్త** ఇతి। సంస్కారస్యాపి తిరస్కారాదపునరఙ్కురం వినష్ట ఇత్యర్థః॥ 1 ॥

2.తా.చం.॥ *భవాప్యయౌ హీత్యాదేః ప్రకృతహేత్వర్థత్వవ్యుదాసేన పృథగర్థత్వవ్యఞ్జనాయాహ-**తథా** చేతి। **సప్తమ ప్రభృతి దశమపర్యన్త** ఇతి। భాష్యకారః స్వానుసంహితాధ్యాయోక్త్యా తత్రతత్యవచనముపలక్ష్యతి। బహువచనాసఙ్గే్చ-

అనే అర్థంగలదే కావాలి. "సర్వగుహ్యతమం"(18.64) (అన్నింటికంటెను చాలా చాలా రహస్యమైనది) అని మున్ముందు చెప్పబోయే భక్తియోగానికి అంగంగనుక, ఇక్కడ ఆత్మజ్ఞానం పరమరహస్యంగా చెప్పబడుతున్నది. (**అధ్యాత్మసంజ్ఞితం వచః**) ఆత్మనిగురించి చెప్పవలసినదంతటినీ చెప్పేదన్నమాట. "**న త్వేవాహమ్**"(2.12), అని ఆరంభించి "**తస్మాత్ యోగీ భవార్జున**" (6.46) అన్నంతవరకూ ఆత్మనిగురించి విస్తారంగా చెప్పిన విషయం. రెండవ అధ్యాయం పన్నెండవశ్లోకానికి ముందరిదంతా ఉపోద్ఘాతరూపమైనదిగనుకనూ, ఆరో అధ్యాయం చివరి శ్లోకం మధ్యమషట్కంలో చెప్పబోయే భక్తియోగాన్ని గురించినదిగనుకనూ, మధ్యనున్న ఆత్మనిగురించిన శ్లోకాలన్నీ ఇక్కడ దృష్టిలో పెట్టుకొనినవే ననిభావించటమే ఉచితమూ, తగినదీని. మున్ముందు తన భ్రాంతి తొలగినదిగా చెప్పటంచేత, ఇది తన ఆత్మనిగురించినది అని అర్జునుడు తెలుపుతున్నాడని స్పష్టం. (**యత్ త్వయా ఉక్తం, తేన మమ అయం మోహః విగతః**) నీచేత ఆత్మను గురించిన మాటలు ఏమేమిచెప్పబడ్డాయో వాటివలన నాకు ఆత్మనుగురించి కలిగిన ఈ భ్రాంతి పూర్తిగా, సవాసనగా తొలగినది. "**విగతః**" అనే పదంలో **వి** అనే ఉపసర్గచేత భ్రాంతి పూర్తిగా వాసనలతోకూడ, మరల తిరిగి కలగనివిధంగా నశించటం చూపబడింది. 1

2. ప్రతిపదార్థం:**కమలపత్రాక్ష!** = తామరరేకులవంటి దివ్యనేత్రములుగలవాడా! **త్వత్తః** = (పరమాత్మవైన) నీనుండే(వచ్చిన), **భూతానాం** = సమస్తవస్తువులకును **భవాప్యయౌ** = ఉత్పత్తి, ప్రళయములు **విస్తరశః** = చాలవివరముగా **మయా** = నాచేత **శ్రుతౌ హి** = వినబడినవేగదా! **అవ్యయం** = ఎల్లలు లేని **మాహాత్మ్యం అపి చ** = (అనేకవిధాలుగానున్న నీ) మహత్త్వమును, వినుట జరిగినదిగదా!

వ్యా. ఈ శ్లోకముచేత -ఏడు మొదలు పదివరకు ఉన్న అధ్యాయాలలో చెప్పబడిన విషయాలను మనసులోనుంచుకొని "నీ జగత్కారణత్వం, మొదలైన అనేకవిధాలైన మాహాత్మ్యాలు నీనుండే విన్నాం" అని అర్జునుడు చెప్తున్నాడు. (**భూతానాం త్వత్తః భవాప్యయౌ విస్తరశః మయా శ్రుతౌ హి**) "**అహం కృత్స్నస్య జగతః ప్రభవః ప్రళయస్తథా**" (7.6) (నేను లోకమంతటికిని ఉత్పత్తికిని, ప్రళయమునకును కారణమగుచున్నాను) మొదలైనస్థలాల్లో "అన్ని భూతాలూ పరమాత్మయైన నీనుండే పుట్టి లయాన్ని పొందుతున్నాయి" అనే విషయం వివరంగా(నువ్వు చెప్పగా) నేను విన్నానుగదా! "త్వత్తః భవాప్యయౌ" అన్నదానికి (నీనుండి ఉత్పత్తి ప్రళయములు)అని అర్థం చెప్పినప్పుడు నీనుండి ప్రళయం అనే పంచమీవిభక్తి కుదరదు గనుక, భవాప్యయశబ్దానికి సంసారం మోక్షం నీనుండే కలుగుతున్నది అని అర్థం చెప్పవచ్చా

**పరమాత్మనో భవాప్యయౌ-ఉత్పత్తిప్రళయౌ విస్తరశో మయా శ్రుతౌ హి। కమలపత్రాక్ష! తవాప్యయం-నిత్యం సర్వచేతనాచేతనవస్తుశేషిత్వం జ్ఞానబలాదికల్యాణగుణగణైస్త్వమేవ పరతరత్వం సర్వాధారత్వం, చిన్తితనిమిషితాదిసర్వప్రవృత్తిషు తవైవ ప్రవర్తయితృత్వమిత్యాద్యపరిమితం మాహాత్మ్యం చ శ్రుతమ్। హిశబ్దో వక్ష్యమాణదిదృక్షాద్యోతనార్థః॥ 2 ॥**

## ఏవమేతద్యథాత్థ త్వమాత్మానం పరమేశ్వర!

సూచితం, *అహం కృత్స్నస్య(7.6)ఇత్యాదినోక్తమాహ-**త్వద్వ్యతిరిక్తానామితి**। నివృత్తమానుషత్వభ్రమస్యార్జునస్య వచనత్వాత్ *త్వత్త ఇత్యనేన భవాప్యయౌపయికరూపత్వం వివక్షితమిత్యభిప్రాయేణ-**పరమాత్మన** ఇత్యుక్తమ్। అప్యయశబ్దస్య పఞ్చమ్యనన్వయాద్భవాప్యయశబ్దేన సంసారమోక్షాదిప్రతీతిస్స్యాదితి తద్వ్యుదాసాయోక్తమ్-**ఉత్పత్తి-ప్రళయా**వితి। నిమిత్తోపాదానసాధారణహేతుమాత్రే పఞ్చమీత్యప్యయాన్వయః । *త్వత్తః శ్రుతౌ ఇత్యన్వయస్తు మన్దప్రయోజన ఇతి భావః। విస్తరశః విస్తరేణేత్యర్థః। *కమలపత్రాక్షేత్యనేనాన్తరాదిత్యవిద్యాదిప్రతిపాదితపుణ్డరీకాక్షత్వ-విశిష్టప్రాకృతవిగ్రహవత్త్వమస్మిన్నవతారేఽపి స్పష్టముపలభ్యత ఇతి సూచితమ్। పుణ్డరీకాక్షస్యైవ హి సర్వలోక-కామేశత్వాదికమవ్యయం మాహాత్మ్యం తత్ర శ్రూయతే। **మాహాత్మ్యమి**త్యత్ర *తవేతి విపరిణతానుషఙ్గః। అవ్యయశబ్దేన కాలతో విషయతః సఙ్ఖ్యాతః ప్రకర్షతశ్చానవధికత్వం ప్రాక్సిద్ధమిహాభిప్రేతమిత్యభిప్రాయేణోక్తం - **నిత్యమిత్యాది అపరిమితమి**త్యన్తమ్। *భూమిరాపః(7.4) *మత్తః పరతరం నాన్యత్(7) *మయి సర్వం(7) *బుద్ధిర్జ్ఞానం (10.4) ఇత్యాదిభిరిదం శేషిత్వాదికం ప్రాక్ప్రపఞ్చితమ్। **హిశబ్దో వక్ష్యమాణదిదృక్షాద్యోతనార్థ** ఇతి। హేతుత్వప్రసిద్ధ్యా-ద్యానుగుణ్యాభావాత్ప్రకృతానుగుణోయమర్థ ఇతి భావః ॥2 ॥

అంటే, "ప్రభవః ప్రళయస్తథా"(7.6) అనే శ్లోకమే ఇక్కడ అనువదించబడుతున్నది గనుక ఉత్పత్తిప్రళయాలను చెప్పటమే తగియుంటుంది. పంచమీవిభక్తి నిమిత్తోపాదానసాధారణహేతుమాత్రాన్నే చెప్తుందిగనుక 'నీనుండి లయము' అన్నదికూడా కుదురుతుంది. 'త్వత్తః శ్రుతౌ" అని అన్వయించి నీనుండి వినబడినవి అని అర్థం చెప్పటంకంటే, 'త్వత్తః భవాప్యయౌ" అనే "నీనుండి ఉత్పత్తిప్రళయములు" అని అర్థం చెప్పటంలో స్వారస్యమెక్కువ. భూతానాం అన్నదాన్లో బహువచనం అసంకోచన్యాయంచేత కృత్స్నస్య జగతః(7.6) అని ఇదివరకే ఎత్తుకొనబడిన సమస్తభూతాలను చూపుతున్నది. (కమలపత్రాక్ష తవ అవ్యయం మాహాత్మ్యం చ శ్రుతమ్) "తస్య యథా కప్యాసం పుణ్డరీకమేవమక్షిణీ" (ఛాం. 1.6.7) (సూర్యుడిమధ్యలోనున్న ఆ పరమాత్మకు సూర్యుడిచేత వికసితమైన తామరపుష్పపు రేకులవంటి నేత్రద్వయమున్నది) అని ఉపనిషత్తు తామరపుష్పపు రేకులవంటి నేత్రములు గల కృష్ణుడినే సూర్యమండలాన్తర్వర్తి యైన పరమాత్మ అని చూపి, "స ఏష యే చాముష్మాత్ ప్రాఞ్చో లోకాః తేషాం చ ఈష్టే దేవకామానాం చ" (ఛాం. 1.6.8) (సూర్యమండలానికి ఆవలనున్న లోకాలను, అక్కడ దేవతలు కోరే భోగ్యం మొదలైనవాటినీ అతడు నియమించుచున్నాడు) అని అతడే సర్వలోకనియన్త అనే మహత్త్వాన్నీ కలిపి చెప్పబడింది. "త్వత్తః" అనేపదాన్ని "తవ" అనిన్నీ "శ్రుతౌ" అనేపదాన్ని "శ్రుతమ్" అని విభక్తినీ వచనాన్నీమార్చి చెప్పుకోవాలి. మాహాత్మ్యమంటే "భూమిరాపః" (7.4,5) అన్నప్పుడు చెప్పబడిన సకలచేతనాచేతనశేషిత్వము, "మత్తః పరతరం నాస్తి"(7.7) అన్నప్పుడు చెప్పిన జ్ఞానం, బలం, వీర్యం మొదలైనకల్యాణగుణములవలన చాలాచాలా ఉన్నతంగా ఉండటమూ, "మయి సర్వం"(7.7) అన్నప్పుడు చెప్పబడిన సర్వాధారత్వము, "బుద్ధిర్జ్ఞానం"(10.4) మొదలైన చోట్ల చెప్పబడిన సర్వచేతనసకలప్రవృత్తినివృత్తిహేతుత్వము అనేవే అవుతాయి. "అవ్యయమ్" అని విశేషించటంవలన ఈ మాహాత్మ్యమనేది నిత్యమైనదనీ, అనవచ్ఛిన్నమనీ, చూపబడుతున్నది. "హి"శబ్దానికి ప్రసిద్ధి, హేతుత్వము మొదలైన అర్థాలు ఇక్కడ స్వరసమైనవి కావుగనుక, తరువాతి విశ్వరూపాన్ని ప్రత్యక్షంగా చూడాలనే కోరిక అర్జునుడికి కలిగించటాన్ని ఆ పదం తెలుపుతున్నది. 2.

3.ప్రతిపదార్థం:పరమేశ్వర! = సర్వేశ్వరా! పురుషోత్తమ = పురుషోత్తమా! యథా త్వం ఆత్మానం ఆత్థ = నీవు నీగురించి ఎట్లు చెప్పితివో, ఏవం ఏతత్ = అదిఅటులనే(అని నాచేత తెలిసికొనబడినది) ఐశ్వరం =

ద్రష్టుమిచ్ఛామి తే రూపమైశ్వరం పురుషోత్తమ ॥ 3

**భా॥ హే పరమేశ్వర! ఏవమేతదిత్యవధృతం యథాఽఽత్థ త్వమ్- ఆత్మానం బ్రవీషి। పురుషోత్తమ- ఆశ్రితవాత్సల్యజలధే! తవైశ్వరం త్వదసాధారణం సర్వస్య ప్రశాసితృత్వే, పాలయితృత్వే, సంహర్తృత్వే, భర్తృత్వే, కల్యాణగుణాకరత్వే, పరతరత్వే, సకలేతరవిసజాతీయత్వేఽవస్థితం రూపం**

3.తా.చం.॥ *పరమేశ్వరేత్యనేన వాక్యార్థవిశ్వాసహేతుభూతం పరమాప్తత్వాదికం వివక్షితమిత్యభిప్రాయేణాహ- **హే పరమేశ్వరే**తి। తద్వ్యఞ్జనాయ స్వసంవాదమాత్రార్థత్వవ్యుదాసేన శ్రుతప్రతిష్ఠాజ్ఞాపనాయ చాహ- **ఏవమేతదిత్యవధృత**మితి। ఆశ్రితజనే దోషదర్శినః కాపురుషా ఇతి హ్యాహుః, అతోఽత్ర దిదృక్షమాణే స్వస్మిన్ దోషానాదరరూపనిరతిశయ-పౌరుషం పురుషోత్తమశబ్దేన వివక్షితమిత్యభిప్రాయేణ-**ఆశ్రితవాత్సల్యజలధ** ఇత్యుక్తమ్। పురు సనోతీతి వా వ్యుత్పత్తి-రిహాభిప్రేతా; *ఆవిశ్య బిభర్తి(15.17) ఇతి వక్ష్యమాణం వా జ్ఞాపితమ్। ఏవం పరత్వసౌలభ్యే సమాఖ్యాభ్యాముక్తే। *తే ఇతి నిర్దేశే సత్యపి, ఐశ్వరమితి వచనమీశ్వరత్వస్వభావాభివ్యఞ్జకత్వపరమిత్యభిప్రాయేణ-**త్వదసాధారణమి**త్యుక్తమ్। తస్యైవ ప్రాక్ప్రపఞ్చితప్రక్రియయా వివరణం **సర్వస్యే**త్యాది। ఏవం స్వభావవిశిష్టో హీశ్వరశబ్దార్థ ఇతి భావః। ప్రశాసితృత్వాదౌ రూపస్యావస్థానం నామ తత్తదనురూపైర్గుణసన్నహనచేష్టితైస్తత్తదభివ్యఞ్జకత్వమ్। యద్వా ప్రశాసితృత్వేఽవస్థానం

సర్వనియంతృత్వము మొదలైన మహత్త్వములుగల **తే రూపం** = నీ రూపమును **ద్రష్టుమిచ్ఛామి** = నేను సాక్షాత్కరించుటకు కోరుతున్నాను.

వ్యా. కృష్ణుడు చెప్పినదానిలో తన నమ్మికని తెలియచెప్పి, విశ్వరూపాన్ని చూడాలనే తన ఆశని బహిర్గతం చేస్తున్నాడు అర్జునుడు. (**ఆత్మానం యథా త్వం ఆత్థ ఏవం ఏతత్**) నీ గురించి నువ్వు ఏవిధంగాచెప్పేవో, అది ఆవిధంగానే ఉన్నదని తెలిసింది. (**పరమేశ్వర**) నువ్వు లోకానికంతటికీ అన్ని విధాలైన సంబంధాలూగల సర్వేశ్వరుడివి గనుక, పరమాప్తుడవుగానూ, సర్వజ్ఞుడివిగానూ ఉన్నందున, నీ మాటలను నమ్మకపోవటానికి ఎటువంటి ఆస్కారమూ లేదు. (**పురుషోత్తమ**) తనను ఆశ్రయించినవాడిమీద దోషాన్ని దర్శించేవాడు అధమ-పురుషుడు. నువ్వయితే, దేహాత్మభ్రాంతి మొదలైన పలుదోషాలకి నిధివంటివాడనయిన నావిషయంలో దోషాన్ని చూడకపోవటమే కాకుండా, ఆవు ఆనాడుతాను ఈనిన దూడమీది దోషాన్ని భోగ్యంగా నాకివేసినట్లు, నా దోషాలనే కానుకగా గ్రహించి, అతిప్రేమతో, నాకు ఉపదేశించటంవలన, ఆశ్రితవాత్సల్యగుణానికే నిధి అయిన ఒక సముద్రమైన పురుషోత్తముడని తెలుస్తున్నది. "**పురు సనోతీతి పురుషః; పురుషేషు ఉత్తమః పురుషోత్తమః**" (అధికంగా ఇచ్చేవాడు పురుషుడు; పురుషుల్లో శ్రేష్ఠుడు పురుషోత్తముడు.) అనే వ్యుత్పత్తిచేత పురుషోత్తమశబ్దం దాసుని అర్హతకు మించిన ఉపకారాన్నీ, వాత్సల్యాన్నీ గలవాడని అర్థంగనూ చెప్పవచ్చును. "**పూర్ణత్వాత్ పురుషః**" అన్న వాక్యం ప్రకారం దోషమున్నవస్తువుల్లోకూడా నిండుగా ఉండేవాడు, "**న తతో విజుగుప్సతే**" (కఠ.2.4.12) (జీవుడి శరీరంలోనుండేదోషాన్ని చూసి అంతర్యామి అసహ్యించుకొనడు) అని చెప్పినట్లు వాటి దోషములను అసహ్యించుకొనకుండ ఉండటంచేత పురుషోత్తమశబ్దం వాత్సల్యగుణాన్ని చెప్పుతున్నదని భావించవలెను భగవద్గీతలోనే పురుషోత్తమశబ్దాన్ని నిర్వచనం చేసేటప్పుడు "**లోకత్రయమావిశ్య బిభర్తి**" (15.17) (మూడులోకాల లోనూ ప్రవేశించి వాటిని ధరించియున్నాడు) అని ఈ అర్థం అనుసంధించబడింది. ఈ విధంగా పరమేశ్వరశబ్దంచేత పరత్వము, పురుషోత్తమశబ్దంచేత సౌలభ్య,వాత్సల్యాదులు అనుసంధించబడినాయి. (**తే ఐశ్వరం రూపం ద్రష్టుం ఇచ్ఛామి**) నీయొక్కనియన్తృత్వము మొదలైనవాటిలోస్థిరముగనుండు రూపమును సాక్షాత్కరించగోరుచున్నాను. (**ఐశ్వరం రూపం**)అంతటినీ నియమించటం, రక్షించటం, సృష్టించటం, సంహరించటం, ధరించటం కల్యాణ-గుణాలకు ఏకైకస్థానంకావటం, చాలా చాలా మీదివాడై యుండటం, తనకంటే వేరైనవాటన్నింటికంటే విలక్షణుడై ఉండటం మొదలైన ఈశ్వరుడికి తగిన గుణాలతో స్థిరంగా ఉండే రూపం అన్నమాట. అన్నింటినీ నియమించటం మొదలైనవాటితో స్థిరంగానున్న రూపం అంటే, ఆయా కార్యాలకు తగిన గుణం, ప్రయత్నం, కార్యములు మొదలైనవాటిద్వారా వాటిని ప్రకటించటమే. లేదా, రూపం అన్నింటినీ నియమించటంలో స్థిరమైనది అంటే

**ద్రష్టుం- సాక్షాత్కర్తుమిచ్ఛామి॥ 3 ॥**

*యథార్హం కేశవే వృత్తిమవశాః ప్రతిపేదిరే(భా.స.39.38) ఇతి న్యాయేన స్వదర్శనమాత్రేణ విపరీతాధ్యవసాయం వినివర్త్య సమ్యక్ప్రవృత్తిహేతుత్వాత్ కల్యాణగుణాకరత్వేఽవస్థానం నామ అవతారవిగ్రహవదజ్ఞత్వాద్యభినయనార్హత్వమ్। పాలయితృత్వేఽవస్థానం తు సత్త్వప్రవర్తనాదిముఖేన। స్రష్టృత్వేఽవస్థానం స్వావయవేభ్యో బ్రహ్మరుద్రాదీనాం చాతుర్వర్ణ్యాదీనాం చ ప్రసూతేః। సంహర్తృత్వేఽవస్థానం తు వక్ష్యమాణగ్రసనాదినా। భర్తృత్వేవస్థితిస్తు *తత్రైకస్థమ్(13)ఇత్యాదిభిః స్ఫుటీ భవిష్యతి। పరత్వేన శఙ్కితానాం బ్రహ్మరుద్రాదీనాం స్వైకదేశేవస్థానస్య *బ్రహ్మాణమీశమ్(15)ఇత్యాదినా వక్ష్యమాణతయా పరతరత్వేఽవస్థానం యుక్తమ్। **సకలేతరవిసజాతీయత్వ** ఇతి తూక్తసమస్తనిగమనమ్; తత్ఫలితంవా; పరమేశ్వర-పురుషోత్తమసంబుద్ధ్యభిప్రేతకథనం వా। *పశ్య మే యోగమైశ్వరమ్(8) ఇతి గుహ్యతమారమ్భే స్వయముక్తస్యాపాత-ప్రతీతార్థస్య దర్శనప్రార్థనానుసారేణ *రూపమైశ్వరమితి స్వరూపపరతయా యోజనాయాం *ఐశ్వరమిత్యేకమౌపచారికం; ఇతరస్సర్వం ముఖ్యమ్। స్వరూపానుబన్ధేన తు విగ్రహదిదృక్షా గర్భితా। రూపశబ్దః స్వరూపరూపాదిసమస్తాసాధారణాకారపరో వా। రూపం ప్రకారమిత్యర్థః। *ద్రష్టుమిత్యుక్తే దర్శనసమాకారేఽపి జ్ఞానే దర్శనశబ్దప్రయోగాత్తద్వ్యవచ్ఛేదార్థం చాక్షుషజ్ఞానమాత్రపరత్వం చ వ్యవచ్ఛేత్తుం-**సాక్షాత్కర్తుమి**త్యుక్తమ్॥ 3 ॥

–"**యథార్హం కేశవే వృద్ధిం అవశాః ప్రతిపేదిరే**"(భార.సభా.39.38) (అందరును తన వశమునుండి ప్రచ్యుతులై కేశవునికి తగిన మర్యాదలను చేయుచుండిరి) అని చెప్పినట్లుగ, తనను చూడగనే శత్రువులుకూడ ప్రాతికూల్య నిశ్చయాన్ని వదలివేసి, మంచి నడువడికలిగియుండటమే అవుతుంది. కల్యాణగుణాలకి నిధియైనవాడు, ఏకైకతాన మైనవాడు అనే రూపంతో స్థిరంగాఉండటం అంటే, అవతార విగ్రహంవలె తెలియకపోవటం మొదలైనవాటిని అభినయించకుండ, ఉండుట. రక్షణంలో స్థిరమైన రూపం కలిగియుండటం అంటే, సత్త్వగుణాన్ని సమర్థించటం మొదలైనవాటిచేత సృష్టించటంలో స్థిరమైనరూపం కలిగి యుండటం అంటే తన నాభినుండి బ్రహ్మను, ముఖము, బాహువులు, జఘనములు, కాళ్ళు పాదాలు మొదలైనవాటినుండి చాతుర్వర్ణములవారిని సృష్టించటమే. సంహరించటంలో స్థిరరూపంకలిగియుండటమంటే మున్ముందు విశ్వరూపాన్ని చూపేటప్పుడు చెప్పినవిధంగానే సమస్తాన్నీ తనలోచేర్చుకొనటమే. ధరించటంతో రూపం స్థిరమైనదంటే "**తత్రైకస్థమ్**"(13) మొదలైన శ్లోకాల్లో స్పష్టంగా చెప్పబడినది. పరమాత్మగా శంకించబడే బ్రహ్మరుద్రాదులను తన అవయవాలుగా కలిగియుండటం "**బ్రహ్మాణమీశమ్**"(15) అని మున్ముందు చూపబడేదేగనుక రూపం చాలా చాలా గొప్పదైయుండటంలో స్థిరతను గలదని తెలుస్తున్నది. ఇంతవరకూ చెప్పిన దానినంతటిని దృష్టిలో పెట్టుకొని చూసేటప్పుడు, మిగతావాటన్నింటికంటే విలక్షణమైయుండటంలో రూపం స్థిరంగా ఉన్నదని తేలుతున్నది. లేదా, పరమేశ్వర, పురుషోత్తమశబ్దాలవలన కలిగిన భావంగా దీనిని గ్రహించవచ్చు. లేదా, కృష్ణుడు విశ్వరూపాన్ని చూపనారంభించినపుడు "**పశ్య మే యోగం ఐశ్వరమ్**"(8) (నా ఈశ్వరత్వమునకు తగిన కల్యాణగుణయోగాన్ని, విభూతియోగాన్నీ చూడుము) అని చెప్పటంలో యోగశబ్దంవలెనే రూపశబ్దంకూడా స్వరూపాన్ని చెప్పేదిగా, గ్రహించవలెను. అప్పుడు "**ఐశ్వరం రూపం**" (ఈశ్వరునికి ఉండదగిన స్వరూపం) అన్నది "**రాహోః శిరః**" అన్నదానివలె, ఔపచారికప్రయోగంకావాలి. అందరినీ నియమించటంలో స్థిరత మొదలైనవన్నీ ముఖ్యప్రయోగమౌతున్నాయి. స్వరూపంతో చేరినది గనుక, తిరుమేనిని చూడటమనే కోరిక, దాన్లోనే అంతర్భవించింది. రూపశబ్దం ప్రకారాన్నికూడా చెప్పుతుంది గనుక, స్వరూపం, రూపం మొదలైన ఈశ్వరుడికితగిన అన్ని ఆకారాలనూ చెప్పుతుందనికూడా చెప్పవచ్చు. (**ద్రష్టుం ఇచ్ఛామి**) ప్రత్యక్షంగా దర్శించాలని కోరుతున్నాను. **ద్రష్టుం** అనే శబ్దం దర్శనమానాకారమైన భక్తి మొదలైనవాటిని కూడా చెప్పేదే అయినా, ఇది విశ్వరూపదర్శనప్రకరణంగనుకవాటిని చెప్పకుండా ప్రత్యక్షంగా చూడటమనే సాక్షాత్కారాన్ని చెప్పుతున్నది. 3.

**మన్యసేయది తచ్ఛక్యం మయా ద్రష్టుమితి ప్రభో!**
**యోగేశ్వర! తతో మే త్వం దర్శయాత్మానమవ్యయమ్॥ 4**

**భా॥ తత్- సర్వస్య స్రష్టృ, సర్వస్య ప్రశాసితృ, సర్వస్యాధారభూతం త్వద్రూపం మయా ద్రష్టుం శక్యమితి యది మన్యసే, తతో యోగేశ్వర- యోగో జ్ఞానాదికల్యాణగుణయోగః; పశ్య మే యోగమైశ్వరమ్(8) ఇతి హి వక్ష్యతే; త్వద్వ్యతిరిక్తస్య కస్యాప్యంభావితానాం జ్ఞానబలైశ్వర్యవీర్యశక్తితేజసాం**

4.తా.చం.। **సర్వస్య స్రష్టృ**త్యాదినా తచ్ఛబ్దపరామృష్టశ్రుతాకారోక్తిః। అత్రాపి స్వరూపపరత్వే ముఖ్యతా; రూపపరత్వే, ప్రకారమాత్రపరత్వే చ ప్రాగ్వదనుసన్ధేయమ్। యోగో **జ్ఞానాదికల్యాణగుణయోగ** ఇతి। అత్రాణిమాద్యైశ్వర్య-శక్తిరపి గుణానుప్రవిష్టా, యోగనిర్వాహకత్వాదిమాత్రం తు దిదృక్షితాకారాన్తరజ్గత్వాభావాదత్ర న వివక్షితమితి భావః। దర్శయిష్యమాణో హ్యాకారోఽత్ర దిదృక్షితః। నచార్జునాయాష్టాజ్గయోగాద్యర్థాన్తరం ప్రదర్శ్యతే, యోగశబ్దశ్చ ప్రత్యభిజ్ఞాయత ఇత్యభిప్రాయేణాహ-**పశ్యే**తి। ప్రభుశబ్దేన-యది త్వం మన్యసే, తదా న కిఞ్చిత్తే దుష్కరమిత్యభిప్రేత(మితి తదభిప్రేత) గుణవిశేషవత్త్వం, దర్శయతి-**త్వద్వ్యతిరిక్తస్యే**త్యాదినా।అథవా యోగేశ్వరశబ్దాభిప్రేతోక్తిరియమ్। అశ్వపతిర్ధనపతిరిత్యాదివ-

4.ప్రతిపదార్థం: ***యోగేశ్వర!*** = కల్యాణగుణములుగలవాడా! ***ప్రభో!*** = సర్వేశ్వరా! ***తత్*** = నీ రూపమును ***మయా*** = నాచేత ***ద్రష్టుం శక్యం ఇతి*** = చూడబడుటకు సాధ్యమని ***యది మన్యసే*** = అని నీవు తలంచినచో ***తతః*** = ఆ కారణముచేత ***త్వం*** = నీవు ***ఆత్మానం*** = నిన్ను ***మే*** = నాకు ***అవ్యయం దర్శయ*** = దేనిని మిగల్చక చూపుము.

వ్యా. వెనుకటి శ్లోకములో చెప్పబడిన రూపమును కృష్ణపరమాత్మ తనకు చూపునట్లు అర్జునుడు ప్రార్థించుచున్నాడు. (**తత్**)సమస్తమును సృష్టించనదియు, సమస్తమును నియమించునదియు, సమస్తమునకును ఆధారమైనదియు "**ఐశ్వరం తే రూపమ్**" అని వెనుకటి శ్లోకంలో చెప్పబడిన నీ రూపమును. వెనుకటి శ్లోకంలోవలెనే ఈ శబ్దము స్వరూపాన్ని చెప్పేదైతే, స్రష్టృత్వం మొదలైనవి ముఖ్యంగా అమరి ఉంటున్నవి. తిరుమేనినో, స్వరూపం, రూపం మొదలైన సమస్తప్రకారాలనో, చెప్పేదైతే, వెనుకచెప్పిన రీతిలోనే గౌణంగా కుదురుతుందని గమనించదగును. (**మయా ద్రష్టుం శక్యం ఇతి యది మన్యసే**) నాచేత చూడబడదగినదని నీవు తలంచినచో(అనుకొనినచో). దీనివలన ఎంతమంచి జ్ఞానము శక్తి మొదలైనవి గలవారైనప్పటికిని, ఆతడిస్వరూపరూపాదులను అతడు చూపగా చూచినచో చూడగలమే తప్ప, తమప్రయత్నముచే చూచుట అరుదు అనితెలుపబడుతున్నది. దీనినే "**యారుమోర్ నిలైమైయనెన అఱివరియ ఎమ్బెరుమాన్ యారుమోర్ నిలైమైయనెన అఱివెళియ ఎమ్బెరుమాన్**- ఎంత జ్ఞానాదులచేత అధికులైనా, అనాశ్రితులకాకపోతే, ఈవిధముగా పరమాత్మ ఉంటాడని తెలిసికొనటానికి సాధ్యంకానివిధంగా ఉంటాడని చూపి నన్ను దాసునిగా చేసికొనిన స్వామి, ఏమాత్రమూ జ్ఞానము లేనివారైనా, ఆశ్రితులైతే, ఇటువంటివిధముగా పరమాత్మ ఉంటాడని తెలిసికొనటానికి సులభుడుగా తనను చూపే స్వభావం గలవాడు తన గుణములచేతను, చేష్టితాలచేతను నన్ను దాసునిగా చేసికొనిన స్వామియైన అతడికి (తి.వా.మొ. 1.3.4) అని నమ్మాళ్వారుకూడా సాదించేరు. తలుచుకొంటే చూపించటం సాధ్యమా? అంటే, (**ప్రభో!**) సర్వేశ్వరుడు గనుక నీచేత సాధ్యంకానిదంటూ ఏదీ లేదని భావం. (**యోగేశ్వర!**) కల్యాణగుణములు గలవాడా! ఇక్కడ విశ్వరూపాన్ని చూడవలెను అని కోరుకొంటున్న అర్జునుడి మాటలు గనుక, "యోగేశ్వరుడు" అంటే యోగాన్ని నిర్వహించేవాడు అని అర్థం చెప్పటం స్వరసంకాదు. అర్జునుడికి అష్టాంగయోగం మొదలైనవాటిని కృష్ణుడు ఇక్కడ చూపలేదుగనుక, యోగశబ్దానికి వాటిని అర్థంగా చెప్పటం కుదరదు. కనుక, "**పశ్య మే యోగ మైశ్వరం**"(8) (ఈశ్వరుడికి చెందిన నా కల్యాణగుణముల చేర్తిని చూడుము) అని ముమ్ముందు చెప్పబోవటానికి తగినట్లు యోగశబ్దం కల్యాణగుణముల చేరిక(యోగం)ని చెప్తున్నదని గ్రహించటమే ఉచితం. ఈ విధంగా యోగేశ్వరశబ్దం అశ్వపతి, ధనపతి అన్నట్లుగా, అనంతములైన కల్యాణగుణాలను గలవాడు అని అర్థం చెప్పవలెను. లేదా,

**నిధే! ఆత్మానం త్వామవ్యయం మే దర్శయ। అవ్యయమితి క్రియావిశేషణమ్। త్వాం సకలం మే దర్శయేత్యర్థః ॥ 4 ॥**

**భా॥ ఏవం కౌతూహలాన్వితేన హర్షగద్గదకణ్ఠేన ప్రార్థితో భగవానువాచ-**

**శ్రీభగవానువాచ-**

*పశ్య మే పార్థ రూపాణి శతశోऽథ సహస్రశః ।*
*నానావిధాని దివ్యాని నానావర్ణాకృతీని చ ॥* 5

**భా॥ పశ్య మే సర్వాశ్రయాణి రూపాణి; అథ శతశస్సహస్రశశ్చ నానావిధాని-నానాప్రకారాణి,**

---

ద్గుణభూయస్త్వాపేక్షయా గుణానామపి నియమనేన వా యోగేశ్వరశబ్ద ఇతి భావః। *త్వామితి ఆత్మశబ్దస్య అర్థాన్తరం త్వయుక్తమ్। *మామ్(8)ఇతి చ వక్ష్యత ఇతి భావః। అవ్యయశబ్దస్యాత్ర నిష్ప్రయోజనత్వశఙ్కావ్యుదాసాయ, క్షరప్రపఞ్చాఖ్యతద్రూపప్రదర్శనవిరోధపరిహారాయ, విశేషతో దిదృక్షోరపేక్షితార్థపరత్వం దర్శయతి **అవ్యయమితి క్రియావిశేషణ**మితి। తతః కిమిత్యత్రాహ-**త్వాం సకల**మితి। సమస్తగుణవిభూతివిగ్రహాదివిశిష్టరూపమిత్యర్థః॥ 4 ॥

5.తా.చం.॥ అర్జునస్య భగవత ఆత్మప్రదర్శనే హేతుం ప్రశ్నాదిప్రకారఫలితమవస్థావిశేషం దర్శయన్ *పశ్యేత్యాది-భగవద్వాక్యస్య సంగతిమాహ-**ఏవ**మితి। వక్ష్యమాణప్రకారమనుసన్ధాయాహ-**సర్వాశ్రయాణీ**తి। బహువ్రీహిత్వాన్నపుంసకత్వమ్। ఆదిత్యమణ్డలాదీన్యనన్తాన్యధికరణాని। యద్వా ఆశ్రయశబ్ద ఉపచారాద్వివక్షాభేదేన వా ఆశ్రితపరః। **శతశస్సహస్రశశ్చే**త్యనేన పరవ్యూహవిభవాద్యవచ్ఛేదక్రోడీకృతానన్తాప్రాకృతవిగ్రహవత్త్వం దర్శితమ్। యదేకాదిత్యమణ్డలవర్తిరూపం, తత్సమానమనన్తబ్రహ్మాణ్డేష్వాదిత్యమణ్డలవర్త్యసంఖ్యాతం రూపమ్। ఏవం శ్రీవిశ్వరూపాదిరూపాన్తరేష్వపి।

---

కల్యాణగుణాలను నియమించేవాడు అనికూడా అర్థం చెప్పవచ్చు. ఇట్లు "**ప్రభో**", "**యోగేశ్వర**" అనే రెండు సంబోధనలచేత తననితప్ప ఎవరినీ చూడటానికి సాధ్యంకానివిధంగా జ్ఞానం, బలం, ఐశ్వర్యం, వీర్యం, శక్తి,తేజస్ మొదలైన అనంతములైన కల్యాణగుణాలకు స్థానమైనవాడితడు అని చూపబడింది. (**తతో మే త్వం ఆత్మానం దర్శయ**) ఇటువంటివాడవు గనుక, నువ్వే నాకు నిన్ను చూపి కటాక్షించవలెను అని అర్జునుడు అంటున్నాడన్నమాట. (**అవ్యయం దర్శయ**) దేనినీ వదలకుండా దర్శింపజేయవలెను. సంపూర్ణంగా దర్శింపజేసి కటాక్షించవలెను అని భావం."**ఆత్మానం**" అని ఇతడి స్వరూపం, రూపం మొదలైనవాటన్నింటినీ చెప్తున్నది గనుక, నశించిపోయే ఈ లోకమనే రూపవిషయంలో అవ్యయశబ్దం కుదరదు కనుక **అవ్యయం దర్శయ** అని క్రియావిశేషణంగా అర్థం చెప్పబడింది. అన్ని గుణములు, విభూతులు విగ్రహాలు మొదలైన వాటన్నింటితో నున్న నీ స్వరూపాన్ని చూపవలెను అన్నమాట. 4

5. ప్రతిపదార్థం:*శ్రీభగవాన్ ఉవాచ* = భగవానుడైన కృష్ణుడు చెప్పెను *పార్థ* = కుంతీపుత్రా! *మే* = నాయొక్క *రూపాణి* = (అంతటను ఉన్న) శరీరరూపములను *పశ్య* = చూడుము. *అథ* = ఇంకను *శతశః సహస్రశః చ* = నూటినిమించినవియు, వేలాదివేలవియును అగు, *నానావిధాని* = పలువిధములుగా నున్నవియు *దివ్యాని* = ఆశ్చర్యకరమైనవియు, *నానావర్ణాకృతీని* = అనేకవర్ణములను, ఆకారములనుగల (శరీరములనుకూడ) చూచెదవు.

వ్యా. ఈ విధంగా మహాభక్తిగలవాడై ఆనందంచేత గద్గదికమైన వాక్కుగల పార్థునిచేత ప్రార్థించబడిన కృష్ణుడు నాలుగుశ్లోకములలో సమాధానము చెప్పుచున్నాడు. (**పశ్య మే రూపాణి**) సూర్యమండలం మొదలైన లెక్కకుమించిన ప్రదేశాలలో ఉన్న నా శరీరరూపాలను చూడుము. అన్నిచోట్లను ఉండే పలురకాలైన రూపాలని చూపబోతున్నాడుగనుక భాష్యంలో '**రూపాణి**' అన్నదానికి '**సర్వాశ్రయాణి**' అనే విశేషణం ప్రయోగించబడింది. (**శతశోऽథసహస్రశః**) పరం, వ్యూహం, విభవం, అన్తర్యామి, అర్చ అనే అయిదువిధాలలోనూ ఇమిడి ఉన్న అసంఖ్యాకములు, అప్రాకృతములు అయినదివ్యమంగళవిగ్రహాలను చెప్పుతున్నది. ఈ అండంలో

**దివ్యాని-అప్రాకృతాని, నానావర్ణాకృతీని-శుక్లకృష్ణాదినానావర్ణాణి, నానాకారాణి చ పశ్య ॥ 5 ॥**

**పశ్యాదిత్యాన్వసూన్ రుద్రానశ్వినౌ మరుతస్తథా ।**
**బహూన్యదృష్టపూర్వాణి పశ్యాశ్చర్యాణి భారత॥ 6**

*రూపంరూపమ్ ప్రతిరూప(కఠ.5.9) ఇత్యాదిశ్రుత్యాऽయమప్యర్థో వివక్షిత ఇతి కేచిత్। యథా ద్రక్ష్యసి, తథా కరిష్యామీ-త్యభిప్రాయేణ పశ్యేత్యుక్తిః। నానావిధానీత్యనేన ప్రత్యేకం భూషణాయుధలాఞ్ఛనభుజసంఖ్యాదిప్రకారవిశేషానన్త్యమత్ర వివక్షితమిత్యాహ-**నానాప్రకారాణీ**తి। **అప్రాకృతానీ**తి- అత్ర దివ్యశబ్దేన దివి వర్తమానత్వాదికం న వివక్షితం, పృథివ్యాది-వ్యాప్తేరపి వక్ష్యమాణత్వాత్; ద్రవ్యవైలక్షణ్యం చావశ్యవక్తవ్యమిత్యభిప్రాయః। వాసుదేవాదిషు చతుర్షు యుగభేదేన సితరక్త-పీతకృష్ణరూపపరివృత్తేరవతారాన్తరేషు చ తత్తత్ఫలార్థిధ్యానానుగుణ్యాచ్చ నానావర్ణత్వమ్। ఆకృతిశబ్దేన సురనరతిర్యగాది-సమానసంస్థానవిశేషో వివక్షిత ఇత్యభిప్రాయేణాహ-**నానాకారాణీ**తి॥ 5 ॥

6.తా.చం॥ శతశోऽథసహస్రశః ఇతి స్వాసాధారణానన్తరూపప్రసఙ్గేऽపి ప్రకృతోపయోగాయ ఇహైకస్థమిత్యేకస్యైవ

ఆదిత్యమండలంలో నున్న "**ధ్యేయః సదా**" అనే శ్లోకంలో వర్ణించబడిన రూపంతో వేంచేసియున్నట్లే లెక్కకుమించిన బ్రహ్మాండాలలో వేంచేసియున్నాడుగనుక, ఇతడి రూపములను లెక్కించుటసాధ్యముకాదని దీనివలన తెలుస్తున్నది. "**బహుధా విజాయతే**"(పు.సూ. 2. 3) (అనేకవిధములుగా జన్మిస్తున్నాడు) అన్నది వేదం."**బహూని మే వ్యతీతాని జన్మాని**"(4. 5)(నాకు అనేకజన్మలుగడచిపోయినవి) అన్నాడు భగవద్గీతలో. "**శన్మమ్ పలపలశెయ్‌తు**- దేవాది జాతిభేదాన్నీ, ఒక్కొక్కదానిలో అవాన్తరభేదాలూ ఉన్న లెక్కలేనన్ని జన్మవిశేషాలను సంకల్పమాత్రంచేతనే ఇతరసజాతీయుడై" (తి.వా.మొ. 3. 10. 1) అన్నారు ఆళ్వారు. "**ఇనైత్తెన ఎణ్ణ్వరంబటియా యాక్కైయై** - కష్టపడి నా లెక్కకుమించిన శరీరములను" (పరిపాడల్3) అన్నారు సంగకాలపు తమిళపండితులు. "**రూపం రూపం ప్రతిరూపో బభూవ**" (కఠ. 5. 9)(చేరిన ప్రతిపదార్థములోనూ తత్తదాకారవిశిష్టుడగుచున్నాడు) అనిన్నీ వేదవాక్యంలోనూ ఈ అర్థమే చెప్పబడిందని గీతకి కొందరు వ్యాఖ్యానంచేసినట్లు తా.చంద్రికలో దేశికులు చెప్పేరు. (**పశ్య**)"చూడుము" అని దీనికి అర్థమైనా, దివ్యచక్షుస్సును ఇకమీదనే ప్రసాదించబోతున్నాడుగనుక "నువ్వు చూడగలిగేటట్లు చేస్తున్నాను" అని అర్థం చెప్పుకోవాలి. (**నానావిధాని**) ఒక్కొక్కరూపంలోనూ దివ్యమైన ఆభరణాలతో, ఆయుధములతో , చిహ్నములతో, చేతుల లెక్క అనే భేదంవలన లెక్కలేనన్నివిధములుగా ఉన్న రూపములు. (**దివ్యాని**)అప్రాకృతమైనవి. శుద్ధసత్త్వమయమైనవి అన్నమాట."**దివి భవం దివ్యమ్**" అనే వ్యుత్పత్తిచేత "పరమపదంలో లేదా స్వర్గంలో, లేదా ఆకాశంలో ఉన్నది" అని అర్థం చెప్పటం ఇక్కడ పొసగదు- భూమిమొదలైన వాటినికూడా ఈ విశ్వరూపం వ్యాపించియుంటుందని చెప్పటంచేత. తిరుమేనియొక్క ద్రవ్యం అని చెప్పవలసి రావటంకూడా ఆవశ్యకమై, "అప్రాకృతం" అని అర్థం చెప్పటమే ఇక్కడ తగినది. (**నానావర్ణాకృతీని చ**) వాసుదేవుడు మొదలైన వ్యూహాలలో నాలుగుయుగాలలో క్రమంగా తెలుపు, బంగారు రంగు, పసుపు, నలుపు అని అనేకవర్ణములలో మారిమారి కలిగియుండటాన్ని నానావర్ణశబ్దం చూపుతున్నది. దేవతలు, మనుష్యులు, జంతువులు మొదలైన అన్ని జన్మలలోనూ, చేప, తాబేలు, వరాహం మొదలైన పలువిధాలైన రూపాలతో జన్మించటం "నానాకృతి"శబ్దం చూపుతున్నది. (**పార్థ**)నా మేనత్తకుంతియొక్క కుమారుడివిగనుక నీకువీటిని చూపుతున్నాను అని భావం. 5.

6.ప్రతిపదార్థం:***భారత*** = భరతకులజాతా! ***ఆదిత్యాన్*** = (పన్నెండుగురు)ఆదిత్యులను, ***వసూన్***= అష్టవసువులను, ***రుద్రాన్*** = ఏకాదశరుద్రులను ***అశ్వినౌ*** = ఇద్దరు అశ్వినీదేవతలను ***తథా మరుతః*** = నలభైతొమ్మండుగురు మరుత్తులను ***పశ్య*** = నా అద్వితీయమైనశరీరంలో చూడుము ***బహూని*** = కనబడే నానావిధాలైనవాటిని, ***అదృష్టపూర్వాణి*** = (ఇంతవరకు ఎక్కడను ఎవరిచేతను) దీనికి ముందు కనబడనివియైన ***ఆశ్చర్యాణి*** = అద్భుతమైనవాటినియు ***పశ్య*** = చూడుము.

**భా॥ మమైకస్మిన్ రూపే పశ్యాదిత్యాన్ ద్వాదశ, వసూనష్టౌ, రుద్రానేకాదశ, అశ్వినౌ ద్వౌ, మరుతశ్చైకోనపఞ్చాశతమ్। ప్రదర్శనార్థమిదమ్; ఇహ జగతి ప్రత్యక్షదృష్టాని శాస్త్రదృష్టాని చ యాని వస్తూని, తాని సర్వాణ్యన్యాన్యపి సర్వేషు లోకేషు సర్వేషు చ శాస్త్రేష్వదృష్టపూర్వాణి బహూన్యాశ్చర్యాణి పశ్య ॥6 ॥**

**ఇహైకస్థం జగత్కృత్స్నంపశ్యాద్య సచరాచరమ్।**
**మమదేహే గుడాకేశ యచ్చాన్యద్ ద్రష్టుమిచ్ఛసి॥ 7**

రూపస్య విశేషతః ప్రదర్శయిష్యమాణత్వమనుసన్ధాయాహ-**మమైకస్మిన్ని**తి। *పశ్యాదిత్యానిత్యాదినాప్రధానదేవాస్త్రయ-స్త్రింశత్ప్రథమం నిర్దిశ్యన్త ఇత్యభిప్రాయేణ-**ద్వాదశే**త్యాదిసఙ్ఖ్యావిశేషప్రదర్శనమ్। వక్ష్యమాణానుసారేణ దృష్టమాత్రాశ్రయత్వ వ్యుదాసాయాహ-**ప్రదర్శనార్థమి**తి। అర్జునేన అన్యైశ్చాప్రతిపన్నానామితి శేషః। *అదృష్టపూర్వాణీత్యేతదశ్రుత పూర్వాణా-మప్యుపలక్షణమ్, అనవగతత్వమాత్రేణ వా సామాన్యతస్సంగ్రహ ఇత్యభిప్రాయేణాహ-**సర్వేషు చ శాస్త్రేష్వదృష్టపూర్వాణీ**తి। ఏతేనాతీన్ద్రియే వస్తుని సామాన్యతః శాస్త్రావగతేఽపి సాక్షాత్కారైకసమధిగమ్యా బహవో విశేషాస్సన్తీతి సూచితమ్॥ 6 ॥

7.తా.చం॥ ఇహ *దేహే ఇత్యేకవచనాన్తనిర్దేశేనైవ ప్రదర్శయిష్యమాణ ఏకో దేహో వివక్షిత ఇత్యభిప్రాయేణాహ-

వ్యా. వెనుకటి శ్లోకంలో చెప్పబడిన తనకే తగిన లెక్కలేనన్ని రూపాలలో ఒకరూపాన్ని విస్తారంగా చూపాలని భావించి అందులోనున్న అతిశయాలను చూడుమా అని అంటున్నాడు కృష్ణపరమాత్మ. "**మమ దేహే ఇహైకస్థమ్**" (ఇక్కడ నా అద్వితీయమైన రూపంలో ఒకవంతులోనున్న) అని తరువాతి శ్లోకంలోనున్నదానిని ఇక్కడకు తేవలెను. (**పశ్యాదిత్యాన్ వసూన్ రుద్రాన్ అశ్వినౌ**) "**ఎణ్మర్ పతినొరువర్ ఈరఱువర్ ఓరిరువర్**-ఎనమండుగురు వసువులును, ఏకాదశరుద్రులును, ద్వాదశాదిత్యులును, అద్వితీయులైన అశ్వినీదేవతలద్దరును" (ము.తిరు.వం.52)అని పొయ్కైయాళ్వారులచేతను, "**విఱియిన్ మక్కళుమ్, మాశిల్ ఎణ్మరుమ్ పతినొరు కపిలరుమ్, దామా ఇరువరుమ్..... మాయోయ్ నిన్వయిన్పరన్దవై ఉరైత్తోమ్ మాయా వాయ్మొళి ఉరైతా**-ఆశ్చర్యభూతుడా! కశ్యపప్రజాపతియొక్క కుమారులైన పన్నెండుగురు ఆదిత్యులును, దోషములేని అష్టవసువులును, కపిలవర్ణముగల ఏకాదశరుద్రులును, గెంతుచున్న అశ్వమునకు పుట్టిన అశ్వినీదేవతలిద్దరును, ఇంకను ఉన్న లోకమంతయు నీనుండే పుట్టినవి అనే విషయాన్ని నిత్యమైన వేదం చెప్పుటచేత మేమును చెప్పుచున్నాము" (పరిపాడల్ 3) అని సంగకాలపు తమిళపండితులచేతను చెప్పబడిన పన్నెండుమంది ఆదిత్యులు, అష్టవసువులు, పదకొండుగురు రుద్రులు, అశ్వినీదేవతలిద్దరును కలసి ముప్పైముగ్గురైన ముఖ్యదేవతలను మొదట చెప్తున్నాడు. (**మరుతస్తథా**)ముప్పదిమూడు దేవవర్గములేకాకుండా, మరుత్తులు అనబడే నలభైతొమ్మిదిరకములైన వాయు-దేవతలను చూడుము. ఇతడు చూచేవి ఎవరికిని తెలియని అనేక వస్తువులకు ఒక అద్వితీయమైన ఎత్తుకొనబడినవే అగునని తెలిసిన ఇంకను లెక్కలేని ఆశ్చర్యములను చూడుము" అంటున్నాడు ఉత్తరార్థంతో. (**బహూని**) ఈ లోకంలో ప్రత్యక్షంచేతను, శాస్త్రముచేతను, తెలియబడే వస్తువులు ఏవియున్నవో, వాటన్నింటిని చూడుము. "**అదృష్టపూర్వాణి**" అని ఎవరివలననూ చూడబడనివాటిని తరువాత చెప్పటంచేత, '**బహూని**' అనే పదం కనబడే వస్తువులను చెప్పుతున్నది. (**అదృష్టపూర్వాణి ఆశ్చర్యాణి పశ్య**) వెనుక చెప్పినవాటికంటే వేరైనవి, అన్నిలోకాలలోనూ అన్ని శాస్త్రాలలోనూ ఇదివరకు ఎక్కడను ఎవరిచేతను చూడబడని పలు ఆశ్చర్యకరమైన వస్తువులను ఈ నా రూపంలో చూడుము.(**భారత**) ఈ రూపాన్ని చూచినతరువాతనే నువ్వు భరతకులంలో పుట్టటానికి తగిన పేరు పొందినవాడవు అయినావని భావము. 6

7.ప్రతిపదార్థం:*గుడాకేశ* = నిద్రను జయించినవాడా! *ఇహ మమ దేహే* = ఇక్కడ నా రూపంలో *ఏకస్థం* = ఒక(స్వల్పాతిస్వల్పమైన)భాగంలో *సచరాచరం కృత్స్నం జగత్* = చరములు, అచరములతోనున్న లోకమంతటిని

**భా॥ఇహ మమైకస్మిన్ దేహే, తత్రాప్యేకస్థం, -ఏకదేశస్థం సచరాచరం కృత్స్నం జగత్పశ్య; యచ్చాన్యద్ద్రష్టుమిచ్ఛసి, తదప్యేకదేహైకదేశ ఏవ పశ్య॥ 7 ॥**

**న తు మాం శక్యసే ద్రష్టుమనేనైవ స్వచక్షుషా ।**
**దివ్యం దదామి తే చక్షుః పశ్య మే యోగమైశ్వరమ్॥ 8**

**భా॥ అహం మమ దేహైకదేశే సర్వం జగద్దర్శయిష్యామి; త్వం త్వనేన నియతపరిమితవస్తు-**

---

**ఇహ మమైకస్మిన్ దేహ** ఇతి। ఏకవచనేన ప్రదర్శయిష్యమాణవిశేషనిర్దేశేన చ దేహైకత్వస్యాభిహితత్వాదేకస్థపదేన తదేకదేశే స్థితిర్వివక్షితా। ఏకస్యావయవినోఽవయవభూతమితి కైశ్చిదుక్తం తు భగవద్విగ్రహస్య అప్రాకృతత్వసమర్థనాచ్చ నిరస్తమిత్యభిప్రాయేణోక్తం- **తత్రాప్యేకస్థమేకదేశస్థమి**తి। యద్వా కృత్స్నస్య ఏకస్థత్వవచనాత్తదేకదేశస్థితిః ఫలితా। యచ్చాన్యద్ద్రష్టుమిచ్ఛసీత్యనేన పాణ్డవధార్తరాష్ట్రజయాదికమపి గర్భితమ్। తత్రాపి సముచ్చయసామర్థ్యాద్దేహైకదేశాశ్రితత్వమాహ-**తదపీ**తి॥ 7 ॥

8.తా.చం.॥ *న తు మాం శక్యసే ఇత్యత్ర తుశబ్దద్యోతితమశక్తిహేతుం పూర్వశ్లోకోక్తమాకృష్య దర్శయతి- **అహ**మితి। అనేనైవేత్యస్య వివక్షితమాహ-**నియతే**తి। దివ్యప్రతిపక్షత్వాత్-**ప్రాకృతేనే**త్యుక్తమ్। **తథాభూత**మిత్యాది।

---

అద్య పశ్య = ఇప్పుడు చూడుము. యత్ చ అన్యత్ ద్రష్టుం ఇచ్ఛసి = ఇంకను వేరైన దేనినైనను నీవు చూడగోరుచున్నావో (దానినికూడ) (మమ దేహే ఏకస్థం పశ్య) = నా శరీరంలోని ఒక(చిన్న) భాగంలో చూడుము.

వ్యా. (ఇహ మమ దేహే ఏకస్థం)ఇక్కడ నా ఒక రూపం(దేహం)లో ఒక భాగంలో. 'దేహే' అనే ఏకవచనంచేత ఒక రూపంలోనే ఇవన్నీ చూపబడుతున్నవని తెలియుచున్నది. "ఏకస్థం" అని ఆ శరీరంలో ఒకభాగంలోనే ఇవి చూపబడుతున్నవని తెలుస్తున్నది. "ఇహ ఏకస్థం" అన్నదానికి "ఒక అవయవికి అవయవ-భూతంగా ఉన్నది లోకమంతయు" అని కొందరు అర్థం చెప్పేరు. "దివ్యమ్"అని రూపాన్ని అప్రాకృతంగా చెప్పటంవలన, ఈ అర్థం ఇక్కడ కుదరదు. (సచరాచరం జగత్ కృత్స్నం పశ్య) చేతనాచేతనులన్నింటినిగల లోకాన్నంతటినీ చూడు. (యచ్చాన్యత్ ద్రష్టుమిచ్ఛసి) ఇంకా మరే వేరువిషయాన్ని చూడాలని కోరుతున్నావో, దానినికూడా నా దేహంలో ఒకచిన్న(స్వల్పాతిస్వల్పమైన)భాగంలోనే చూడుము. "ఇహ మమ దేహే ఏకస్థం పశ్య" అన్నది రెండింటికిని సామాన్యం. లేదా, "ఇహ ఏకస్థం పశ్య" అని పూర్వార్ధంలోనూ, "మమ దేహే పశ్య" అని ఉత్తరార్ధంలోనూ చేర్చుకొని అర్థం చెప్పుకొనవచ్చు. అప్పుడుకూడా ఒకే దేహంలో ఒక భాగంలో అన్నది రెండింటిలోనూ తాత్పర్యార్థంగా తేలుతుంది. "యచ్చాన్యత్" అన్నదానిచేత "పాండవులు ధృతరాష్ట్రపుత్రులను జయించబోవటమును, నువ్వు కోరితే అదికూడా చూడవచ్చు" అని తెలుపబడుతున్నది. (గుడాకేశ పశ్య)నిద్రను జయించినవాడా! చూడుము. నా విశ్వరూపాన్ని చూస్తేనే నువ్వు నిద్రని జయించినవాడుగా దాని పూర్ణమైన ప్రయోజనాన్ని పొందవచ్చును అని భావం. "గుడాకా" అన్నది నిద్రని చెప్పుతుంది. "గుడాకాయాః ఈశః" అని నిద్రని జయించిన అర్జునుడికి పేరు. 7

8. ప్రతిపదార్థం:అనేన ఏవ స్వచక్షుషా = ఈ నీయొక్క మాంసచక్షువులతో మాం ద్రష్టుం తు న శక్యసే = నన్ను చూచుట నీవలన సాధ్యం కాదు; దివ్యం చక్షుః = ప్రాకృతమైన కన్నుకంటె భిన్నమైన కంటిని తే దదామి = నీకు ఇస్తున్నాను. (దానితో) మే ఐశ్వరమ్ యోగం పశ్య = ఈశ్వరుడనైన నాకే చెందిన కల్యాణగుణవిభూతుల చేర్తిని చూడుము.

వ్యా. మాంసచక్షువులతో తన విశ్వరూపాన్ని చూడటం సాధ్యంకాదు గనుక, అతడికి దానిని చూడటానికి అప్రాకృతమైన కంటిని ఇస్తున్నానని కృష్ణపరమాత్మ చెప్తున్నాడు. (అనేనైవ స్వచక్షుషా మాం ద్రష్టుం తు న శక్యసే) ఈ నీయొక్క ప్రాకృతమైన మాంసచక్షువుతో నన్ను చూడటం నీకు సాధ్యంకాదు. నేనే నా

గ్రాహిణా ప్రాకృతేన స్వచక్షుషా, మాం-తథాభూతం సకలేతరవిసజాతీయమపరిమేయం ద్రష్టుం న శక్యసే। తవ దివ్యమ్-అప్రాకృతం మద్దర్శనసాధనం చక్షుర్దదామి। పశ్య మే యోగమైశ్వరమ్-మదసాధారణం యోగం పశ్య; మమానన్తజ్ఞానాదియోగమనన్తవిభూతియోగం చ పశ్యేత్యర్థః॥ 8 ॥

సఞ్జయ ఉవాచ-

ఏవముక్త్వా తతో రాజన్ మహాయోగేశ్వరో హరిః ।
దర్శయామాస పార్థాయ పరమం రూపమైశ్వరమ్ ॥ 9

భా॥ ఏవముక్త్వాసారథ్యేవస్థితః పార్థమాతులజో మహాయోగేశ్వరో హరిః మహైశ్వర్యయోగానా

*మామిత్యనేనాత్ర విగ్రహాదివిశిష్టత్వం వివక్షితమితి భావః। అత్ర దివ్యశబ్దవివక్షితమాహ-**అప్రాకృతమితి। మద్దర్శనసాధన** మిత్యప్రాకృతత్వఫలితోక్తిః। ఐశ్వరపదాభిప్రేతమాహ-**మదసాధారణ**మితి। ప్రకరణాదిఫలితమైశ్వరపదానుగృహీతం చ యోగశబ్దార్థమాహ-**అనన్తే**తి। నియమనశక్తిరీశ్వరత్వమ్; తదనుబన్ధీ చ యోగస్తదుచితగుణవిభూతియోగ ఏవ। చక్షుషో దివ్యత్వాత్ జ్ఞానాదిగుణదర్శనమ్। అనన్తవీర్యత్వాదిగుణవిశిష్టవేషేణ పశ్యామీతి వక్ష్యతీతి భావః॥8॥

9.తా.చం.॥ *మహాయోగేశ్వరో హరిరిత్యనయోస్తిరస్కారకం పూర్వప్రతిపన్నం రూపమాహ-**సారథ్యేవస్థితః పార్థమాతులజ** ఇతి। ఏతేన దివ్యరూపప్రకాశనహేతుభూతవాత్సల్యాదిసూచనం చ। మహత్త్వేన విశేషణాదాశ్చర్యత్వమ్। మహచ్ఛబ్దస్యచ యోగేశ్వరవిశేషణత్వాదపి యోగవిశేషణత్వమత్రోచితమిత్యభిప్రాయేణాహ- **మహాశ్చర్యయోగానా**మితి।

శరీరంలోని ఒక భాగంలోని లోకాలన్నింటినీ చూపించబోతున్నాను. ఎల్లప్పుడూ, పరిమితమైన వస్తువులనుమాత్రమే చూడగల ప్రాకృతమైన ఈ నీ మాంసచక్షువులతో అటువంటి రూపంగల నన్ను చూడటం సాధ్యంకాదు. 'తు'శబ్దంచేత మాంసచక్షువుయొక్క అశక్తికికారణం అది ప్రాకృతమై, పరిమితశక్తిగలదిగనుకనే అని తెలుపుతున్నాడు. (మాం)వెనుక చెప్పినట్లు నాకంటే వేరైన ఇతరులందరికంటేను గొప్పదనంగలవాడిని, పరిమితమైన శక్తిగల కంటితో చూడటానికి దుర్లభమైనవాడిని నన్ను, నీకున్న ఈ మాంసచక్షువుతో చూడటానికి సాధ్యంకాదని చెప్తున్నాడన్నమాట. మరేం చెయ్యాలి? అంటే, (తవ దివ్యం చక్షుః దదామి) నన్ను చూడటానికి ఉపకరించేదిగా నీకు అప్రాకృతమైన చక్షువును ఇస్తున్నాను. దివ్యశబ్దం -మాంసచక్షువుకు బదులుగా ఈ కన్ను అప్రాకృతమైనది అని చూపుతున్నది. అటువంటి నేత్రమే తనను చూడగలదని భావం. (మే ఐశ్వరం యోగం పశ్య) ఈశ్వరుడనైన నాకే తగిన అపరిమితజ్ఞానం మొదలైన కల్యాణగుణముల చేరికను, ఉభయవిభూతులనే ఐశ్వర్యయోగాన్నీ చూడుము. 'ఐశ్వరం' అన్నది ఈశ్వరుడికే చెందినది. ఈశ్వరత్వమంటే నియమనశక్తి; దానికి తగిన యోగం (చేర్తి) ఈ ప్రకరణంలో అక్కడక్కడ చూపబడిన కల్యాణగుణయోగమూ, ఐశ్వర్యయోగమే. ఈ కన్ను అప్రాకృతమైనది గనుక జ్ఞానం మొదలైన గుణాలనీ, ఉభయవిభూతులనూ చూడగలదని భావం. "అనన్తవీర్యం పశ్యామి"(19) మొదలైన శ్లోకాలలో అర్జునుడు వీటిని చూస్తున్నట్టుగా చెప్పబోవటమూ దీనిని దృఢపరుస్తున్నది. 8.

9.ప్రతిపదార్థం:రాజన్ = ధృతరాష్ట్రమహారాజా! మహాయోగేశ్వరః హరిః = మహాశ్చర్యమైన యోగముల (చేర్తుల) ఈశ్వరుడైన కృష్ణపరమాత్మ, ఏవముక్త్వా = ఈవిధముగా చెప్పి తతః = తరువాత పార్థాయ = కుంతీపుత్రుడైన అర్జుననుకు పరమం = సాటిలేని ఐశ్వరం = ఈశ్వరుడైన తనకే చెందిన రూపం = విశ్వరూపమును దర్శయామాస = చూపెను.

వ్యా. ఇక అయిదు శ్లోకములతో కృష్ణుడు అర్జుననకు చూపిన విశ్వరూపమును సంగ్రహముగా వర్ణించి ఆరవశ్లోకములో అర్జునుడు కృష్ణుని స్తుతించనారంభించుటను సంజయుడు చెప్పుతున్నాడు. (రాజన్!) ధృతరాష్ట్రమహారాజా! (ఏవం ఉక్త్వా)వెనుక నాలుగు శ్లోకాల్లో వివరించినట్లు కృష్ణుడు చెప్పి. (తతో దర్శయామాస)

**-మీశ్వరః పరబ్రహ్మభూతో నారాయణః పరమమైశ్వరం-స్వాసాధారణం రూపం పార్థాయ- పితృష్వసుః పృథాయాః పుత్రాయ దర్శయామాస, తద్వివిధవిచిత్రనిఖిలజగదాశ్రయం విశ్వస్య ప్రశాసితృ చ రూపమ్॥9॥**

**తచ్చేదృశమ్-**

**అనేకవక్త్రనయనమనేకాద్భుతదర్శనమ్।**
**అనేకదివ్యాభరణం దివ్యానేకోద్యతాయుధమ్॥** **10**

అన్యేష్వప్యైశ్చర్యయోగస్య తదధీనత్వమీశ్వరశబ్దేన వివక్షితమ్। *మహాయోగేశ్వరో హరిరితి పదద్వయాభిప్రేతం సామాన్యవిశేషవాక్యార్థం దర్శయతి-**పరబ్రహ్మభూతో నారాయణ** ఇతి। *పశ్య మే యోగమైశ్వరం ఇత్యనయోరదూర-విప్రకర్షేణ ఘటనాదైకార్థ్యమ్। ఐశ్వరం రూపం దర్శయామాసేత్యుక్తే స్వేతరస్య కస్యచిద్రూపమితి ధీస్స్యాదితి తద్వ్యుదాసాయోక్తం-**స్వాసాధారణ**మితి। రూపశబ్దస్యాత్రాపి సానుబన్ధస్వరూపపరతయా తదభివ్యఞ్జకవిగ్రహపరతయా స్వరూపాదిసమస్తాసాధారణాకారమాత్రపరతయా వా నిర్వాహౌ గ్రాహ్యౌ। అత్ర పార్థశబ్దేన స్వస్వరూపప్రదర్శనార్థః ప్రీతిహేతుస్సమ్బన్ధోఽభిప్రేత ఇతి ప్రదర్శనాయాహ-**పితృష్వసుః పృథాయాః పుత్రా**యేతి। పరమమైశ్వరం రూపమిత్యుక్తం వివృణోతి-**తద్వివిధే**తి। నిఖిలజగదాశ్రయత్వం స్వరూపతో విగ్రహద్వారా చ। యద్వా *అనేకేత్యాదేరుత్థానప్రదర్శనమిదమ్। తత ఏవ హి *తచ్చేద్దశమితి సంహితమ్। *ఇహైకస్థమిత్యాదిభిస్సిద్ధోఽయమర్థః। ప్రశాసితృశబ్దేనాధిష్ఠాతృత్వం వివక్షితమ్।9॥

ఆ తరువాత చూపెను. చూపినవారెవరనగా- (మహాయోగేశ్వరో హరిః) ఇంతవరకును అర్జునునిచేత తనకు మామకుమారుడుగను, తనకి సారథిగానున్నవాడుగను భావించబడినవాడై సౌలభ్యసౌశీల్యవాత్సల్యాదిగుణాలకు నిధియైనప్పటికిని మహాశ్చర్యమైన యోగాల (చేరికల) ఈశ్వరుడైనవాడు కృష్ణుడు. ఈ రెండుపదాలూ విశ్వరూపాన్ని చూపటానికి అవసరమైన సర్వేశ్వరుడి పరత్వాన్ని చెప్తున్నవి. వెనుక చెప్పిన సౌలభ్యాదిగుణములు, విశ్వరూపమును చూపుటకు అంగమైనవే గదా! ఈ విధంగా గుణాలను చూపటం అవశ్యంగనుక "మహాయోగేశ్వరః" అన్న పదంలో మహచ్ఛబ్దాన్ని యోగేశ్వరుడైన కృష్ణుడికి విశేషణంగా చెప్పటంకంటే, యోగములనే గుణయోగములకు విశేషణంగా చెప్పటం స్వరసమైనది. ఇట్లు, మహాయోగశబ్దం మహాశ్చర్యమైన పరత్వమునకు అంగమైన గుణయోగములను చూపుతున్నది. ఆశ్చర్యమైన గుణచేర్తులను గలవారు వేరుగా కొంతమంది ఉన్ననూ, ఇతడు వారందరికిని నాయకుడు అనేవిషయమును, వారి ఆశ్చర్యమైన గుణచేర్తులును ఇతడి సంకల్పముచే కలిగినవే ననియు, ఈశ్వరశబ్దము తెలుపుతున్నది. "మహాయోగేశ్వరః" అనే పదం పరమాత్మవస్తువుకు చెందిన పరంబ్రహ్మ, పరమాత్మ, పరంజ్యోతి, పరతత్త్వం మొదలైన సామాన్యశబ్దాలను, "హరి"శబ్దం నారాయణుడు మొదలైన విశేషశబ్దాలను తెలుపటంద్వారా సామాన్యవిశేషన్యాయంచేత ఇతడే పరమాత్మవస్తువు అని చూపుతున్నదని భావించి భాష్యకారులు వీటికి "పరబ్రహ్మభూతః నారాయణః" అని భాష్యంలో చెప్పేరు. దేనిని చూపేయి? అంటే (పరమం ఐశ్వరం రూపమ్) ఈశ్వరుడయిన తనకే చెందిన చాల శ్రేష్ఠతమమైన విశ్వరూపాన్ని చూపటం జరిగింది. (పరమం ఐశ్వరం)పలువిధాలైన ఆశ్చర్యమైన సమస్తలోకానికీ ఆశ్రయమైన, సమస్తలోకాన్నీ నియమించేదైన రూపం. ఇక్కడ రూపం అన్నది స్వరూపాన్నీ, రూపాన్నీ, స్వరూపాదిసమస్తాకారాలనూ సూచిస్తుందని మూడువిధాలుగా నిర్వహించవచ్చును. ఈవిషయం ఈ అధ్యాయం మూడవశ్లోకంలో ""రూపం ఐశ్వరం" అన్నప్పుడు వివరించబడింది. విశ్వరూపాన్ని ఎవరికి చూపటమైంది? అంటే-(పార్థాయ) తనతండ్రిగారైన వసుదేవుని సహోదరియైన పృథ ఈనబడే కుంతియొక్క కుమారుడైన అర్జునుడికి చూపేడు. మేనత్తయైన కుంతిపరమజ్ఞానిగ నున్నదిగనుక ఆమెకుమారుడికి ఆ జ్ఞానాన్ని పొందించటానికి కృష్ణపరమాత్మ చూపేడు అని తాత్పర్యం. 9.

10,11.ప్రతిపదార్థం: అనేకవక్త్రనయనం = పలు ముఖములను, కన్నులనుగలదియును, అనేకాద్భుతదర్శనం = హద్దులులేని మహత్త్వముగల ఆశ్చర్యకరమైన దర్శనముగలదియు, అనేక దివ్యాభరణం = అప్రాకృతమైన అనేకానేక

**దివ్యమాల్యామ్బరధరం దివ్యగన్ధానులేపనమ్।**
**సర్వాశ్చర్యమయం దేవమనన్తం విశ్వతోముఖమ్॥ 11**

**భా॥ దేవం- ద్యోతమానం, అనన్తం-కాలత్రయవర్తినిఖిలజగదాశ్రయతయా దేశకాలపరి-**

10,11.తా.చం.॥ వక్త్రాభరణాయుధేష్వనేకత్వం జాతివైచిత్ర్యాదపి ద్రష్టవ్యమ్। నానాజాతీయబహు-వక్త్రయోగో హి శ్రీవిశ్వరూపధ్యానే భగవచ్ఛాస్త్రేషు పఠ్యతే; అన్యథాऽనేకనయనత్వనిర్దేశో నిరర్థకస్స్యాత్, వక్త్రానేకత్వేనైవ తత్సిద్ధేః। అనేకమద్భుతం దర్శనం యస్య తదనేకాద్భుతదర్శనం-అనవధికాతిశయాశ్చర్యతయా దృశ్యమానమిత్యర్థః। దివ్యత్వమప్రాకృతత్వమ్। సర్వాశ్చర్యమయమ్- ఆశ్చర్యభూతసర్వతత్త్వాశ్రయతయా దృశ్యమానమిత్యర్థః। దివ్యత్వం-అప్రాకృతత్వమ్। సర్వాశ్చర్యమయమ్-ఆశ్చర్యభూతసర్వతత్త్వాశ్రయభూతమిత్యర్థః। అత ఏవ *అనేకాద్భుతదర్శనమిత్య-నేనాపునరుక్తిః। జగదేన్మహాశ్చర్యం రూపం యస్య మహాత్మనః(వి.పు.5.19.7) ఇత్యాది భావ్యమ్। దేవశబ్దస్యాత్రానుపయుక్త-

ఆభరణములుగలదియు, **దివ్యానేకోద్యతాయుధం** = అప్రాకృతమైన అనేకానేక ఆయుధములను ధరించినదియు, **దివ్యమాల్యామ్బరధరం** = దివ్యములైన(అప్రాకృతములైన) మాలలను, వస్త్రములను ధరించినదియు, **దివ్యగన్ధానులేపనం** = అప్రాకృతమైన సువాసనలుగల చందనాది లేపనములను పూసుకొనినదియు **సర్వాశ్చర్యమయం** = ఆశ్చర్యకరమైన సమస్తతత్త్వములకును స్థానమైయున్నదియు **దేవం** = ప్రకాశించునదియు, **అనన్తం** = దేశముచేతను, కాలముచేతను అనవచ్ఛిన్నమైనదియు **విశ్వతోముఖం** = అన్ని దిక్కులలోను ముఖములుగలదియు అగు (విశ్వరూపమును చూపెను)

వ్యా. "**పరమం రూపమైశ్వరం**" అని వెనుకటి శ్లోకంలో సూచించబడిన విశ్వరూపాన్ని ఈ రెండు శ్లోకాల్లోనూ సంజయుడు వర్ణిస్తున్నాడు. (**అనేకవక్త్రనయనమ్**) పలు ముఖాలను, నేత్రాలనుగలది. వెనుకటి శ్లోకంనుండి "**రూపం దర్శయామాస**" అన్నపదాలని కలుపుకొని ఇటువంటి రూపాన్ని చూపేడని అర్థం చెప్పుకోవాలి. "**అనేకవక్త్ర**" అని చెప్పటంనుంచి అనేకమైన నేత్రాలుకూడా ఉన్నాయని సిద్ధించకూడినా, వాటినికూడా చేర్చుకొని చెప్పటంవలన ముఖాలెన్నో ఉండటమేకాదు, అనేకజాతులకు చెందినవికూడా ఉన్నాయని తెలుపబడుతున్నది. పాంచరాత్రాది శాస్త్రాల్లో విశ్వరూపాన్ని వర్ణించినప్పుడు, మనుష్య, వరాహ,సింహాది అనేకజాతులకుచెందిన ముఖాలు ఉన్నాయని వర్ణించబడింది. అదేవిధంగా మున్ముందు వర్ణించబడే ఆభరణాలు, ఆయుధాలు పలుపలువిధాలైనవిగా ఉండటమేకాదు, అనేకజాతులకు చెందినవికూడా ఉన్నాయని గ్రహించాలి. "**సహస్రశీర్షా పురుష స్సహస్రాక్షః**"(పు.సూ. 1) అని వేదంలోను, "**తోళ్కళాయిరత్తాయ్ ముడికళాయిరత్తాయ్ తుణైమలర్క్కణ్కళాయిరత్తాయ్**- ఉపకారకములైన శ్రీభుజములు వెయ్యింటిని గలిగినవాడై, సహస్రశీర్షా అని చెప్పినట్లు కిరీటములు వేయింటిని గలిగినవాడై, జతలుగానున్న పుష్పములవలెనున్న దివ్యనేత్రములను సహస్రాధికముగా గలవాడై" (తి.వా.మొ. 8.1.10), "**పలపలవే ఆబరణమ్**'- ఆభరణములు కిరీటాదిరూపభేదంచేతను ఒక్కొక్కదానిలో సంస్థానభేదంచేతను అనేకములుగా నున్నవి' (తి.వా.మొ. 2.5.6), "**ఒణ్శఙ్గదై వాళాళ్ళియాన్ ఒరువన్**'-దర్శనీయమైన శ్రీపాంచజన్యము, కౌమోదకి, నన్దకము, శ్రీసుదర్శనము అను ఆయుధములను గలవాడై ఈ అవయవశోభచేతను, ఆభరణశోభచేతను, ఆయుధముల శోభచేతను అద్వితీయమైన ఆకారముగలవాడు' (తి.వా.మొ. 8.8.1) మొదలైన పాశురాల్లో ఆళ్వారులుకూడా ఈ అర్థాలనే బహిర్గతం చేసేరు. (**అనేకాద్భుతదర్శనమ్**) అపరిచ్ఛిన్నమైన మహత్త్వముగల ఆశ్చర్యమైన దర్శనముగలది. (**అనేకదివ్యాభరణమ్**) అప్రాకృతమైన ఎన్నెన్నో ఆభరణాలు గలది. "**దివ్యమ్**" అన్నపదం ఇతరదేవతలకున్న ప్రాకృతమైన ఆభరణాలకంటే భిన్నమైనవీ, శుద్ధసత్త్వమయమైనవి ఇతడి ఆభరణములు అని చూపుతున్నది. (**దివ్యానేకోద్యతాయుధమ్**) అప్రాకృతమైన పలుజాతులకు చెందిన అనేకానేక ఆయుధములను ధరించియున్నది. (**దివ్యమాల్యాంబరధరమ్**) అప్రాకృతమైన వైజయంతిమాల మొదలగు మాలలను, పీతాంబరము మొదలైన వస్త్రములును గలది. (**దివ్యగంధానులేపనమ్**) అప్రాకృతమైన సువాసనలుగల చందనము మొదలైన లేపనములతోనున్నదియు. (**సర్వాశ్చర్యమయం**) ఆశ్చర్యకరమైన సమస్తతత్త్వములకును స్థానమైయున్నది. ఇలా అర్థం చెప్పటంచేత, "**అనేకాద్భుతదర్శనం**" అన్నదానితో పునరుక్తి ఉండదు. "**జగదేతన్మహాశ్చర్యం రూపం**

**చ్ఛేదానర్హం, విశ్వతోముఖం-విశ్వదిగ్వర్తిముఖం, స్వోచితదివ్యామ్బరగన్ధమాల్యాభరణా-**

జాతివిశేషాదిమాత్రనిష్ఠతావ్యుదాసార్థం విగ్రహవిశిష్టవిషయత్వప్రదర్శనార్థం చ **ద్యోతమాన**మిత్యుక్తమ్। ఆనన్త్యప్రకారం, తద్ధేతుంచాహ-**నిఖిలే**త్యాదినా। కృత్స్నజగదాశ్రయత్వస్య కణ్ఠోక్తత్వాత్ఫలితం కాలత్రయవర్త్యాశ్రయత్వమపి। తదుభయఫలితం దేశకాలపరిచ్ఛేదానర్హత్వమత్ర యథాసంభవం విగ్రహద్వారమద్వారకం చ। ఆనన్త్యం తు స్వరూపగతమ్। విగ్రహవిశేషణవర్గమధ్యవర్తిత్వాదనన్తశబ్దోఽపి విగ్రహవిషయః। *దృష్ట్వాఽద్భుతమిత్యత్ర *అనన్తాయామవిస్తార-మత్యద్భుతమత్యుగ్రమితి రూపవిషయమేవ వక్ష్యతి। తతశ్చాత్యన్తపృథుత్వాదిమాత్రప్రదర్శనే తాత్పర్యమిత్యన్యే। ఏవం *అనన్తాయామవిస్తారే ఇతి వక్ష్యమాణ ఏతదనువాదోఽపి నిర్వాహ్యః। విశ్వవ్యాపినోఽప్యస్య విగ్రహస్య శక్తివిశేషాత్సర్వ-త్రాప్రతిఘాతో యుక్తః। అష్టైశ్వర్యశాలినాం యోగినామపి భూమావున్మజ్జతి నిమజ్జతీతి సిద్ధివిశేషోఽభిధీయతే। అతోఽస్య ప్రకృత్యాదికృత్స్నజగదాశ్రయత్వం వక్ష్యమాణం నానుపపన్నమ్। అత ఏవాస్త్రభూషణరూపేణ సర్వాశ్రత్వమిహోచ్యత ఇత్యేతదపి నాశఙ్కనీయమ్, తత్ర *దేవదేవస్య శరీరమిత్యత్ర శరీరవిశేషణతయానన్తాయామవిస్తారత్వాద్యుక్తేః। న చ వటపత్రశాయివిగ్రహవదఘటితఘటనాశక్త్యా సూక్ష్మరూపేణ వాల్పీయస్యపి సర్వాన్తర్భావప్రకాశనమిత్యపి వాచ్యమ్, తథాఽనుక్తేస్తద్విపరీతోక్తేశ్చ। అతో యథాశ్రుత ఏవార్థః। ఏతచ్చారమ్భభాష్య ఏవ అచిన్త్యశబ్దేన స్థాపితమితి। *అనేకవక్త్రేత్యుక్త-

యస్య మహాత్మనః"(వి.పు.5.19.7) (ఈ మహాశ్చర్యమైన లోకం ఏ మహాపురుషుడికి రూపమైయున్నదో) మొదలైన ప్రమాణాలు ఈ అర్థాన్నే ఘోషిస్తున్నాయి. (దేవమ్) "దివు కాన్తి" అనే ధాతువునుండి వచ్చినదిగనుక "కాంతిగలది" అని అర్థం వస్తున్నది. ఈ విశేషణాలన్నింటివలన, తరువాత "విశ్వతో ముఖమ్" అనటంవలనను, ఈ విశ్వరూపం దివ్యమంగళవిగ్రహంతోనున్నది అని చూపబడుతున్నది. దేవశబ్దానికి దేవజాతికి చెందినవాడు అని అర్థం చెప్పటం ఈ ప్రకరణవిరుద్ధంగాఉంటుంది.(అనన్తమ్) మూడుకాలాల్లోనూ ఉన్నలోకమంతటికీ స్థానమై యున్నందున దేశముచేతను, కాలముచేతను పరిచ్ఛిన్నముకానిది. (సర్వాశ్చర్యమయమ్) అన్న పదంతో సమస్తలోకానికీ స్థానమైయున్నది అని ఇదివరకే చెప్పబడినందున, మూడుకాలాల్లోనూ ఉన్న సమస్తపదార్థాలకీ స్థానమైనది అని తేలుతున్నది. ఈ రెండింటినుండి, దేశంచేతను, కాలంచేతను అపరిచ్ఛిన్నమైనది ఈ విశ్వరూపం అని తెలుస్తున్నది. ఇది విగ్రహంద్వారాను, అద్వారకంగానూ కూడా కుదరుతుంది. అనన్తమైయుండటం అనే లక్షణం సాధారణంగా స్వరూపానికే ఉన్నప్పటికీ, ఇక్కడ తిరుమేనికున్న విశేషణాల మధ్యని చెప్పబడుతున్నందువలన ఇక్కడ అనంతశబ్దంకూడా విగ్రహవిశేషణమే అన్నది తగియున్నది. "దృష్ట్వాద్భుతమ్"(20) అని ఆరంభమయే శ్లోకంలో "అనన్తాయామవిస్తారం అత్యద్భుతం అత్యుగ్రమ్" అని రూపవిషయంగానే భాష్యంలో ఉండటంకూడా దీన్ని బలపరుస్తున్నది. రూపాన్ని అనన్తం అనటం ఆ రూపం చాలా చాలా పెద్దది అనే భావంతోనే అని కొందరి భావం. 13వ శ్లోకభాష్యంలో "అనన్తాయామవిస్తారే" అని సాదించియుండటంకూడా ఇదే తాత్పర్యం గలది. అంతటా వ్యాపించియున్నప్పటికీ, సర్వేశ్వరుడి దివ్యమంగళవిగ్రహం తన శక్తిచేతనే అంతటా అప్రతిహతంగానున్నది అనటం తగినదే. అణిమాది అష్టవిధసిద్ధులను పొందిన యోగులు అడ్డులేకుండ అంతటా సంచరించం చూస్తున్నాం. కనుక, అప్రాకృతమైన దివ్యమంగళవిగ్రహానికి అస్త్రభూషణాధ్యాయంలో చెప్పినట్లుగా, ప్రకృతి మొదలైన లోకానికంతటికీ ఆశ్చర్యమైయుండటంలో కుదరకపోవటం అనేది లేదు. ఈ విధంగా అంతటా వ్యాపించియుండే దివ్యమంగళవిగ్రహాన్నే అనంతమ్ అనే పదం సూచిస్తున్నదిగనుక అస్త్రభూషణరూపంలో తిరుమేని అంతటికీ ఆశ్రయమైయున్నది అని ఇక్కడ చెప్పబడుతున్నది అన్నదానిని శంకించటానికి అవకాశమే లేదు. 13వ శ్లోకంలో "దేవదేవస్య శరీరమ్" అన్నదాన్ని వ్యాఖ్యానించేటప్పుడు "అనన్తాయామవిస్తారే" మొదలైన శరీరవిశేషణాలను భాష్యకారులు ప్రయోగించటంతో ఈ విశేషం తెలుస్తున్నది. వటపత్రశాయి విగ్రహంవలె అఘటితఘటనాసామర్థ్యంచేత చాల చిన్న రూపంలో సూక్ష్మంగా లోకాన్నంతటినీ తనలో కలిగియుండటం ఇక్కడ చెప్పబడుతోందనటం కుదరదు. ఇక్కడ ఆవిధంగా చెప్పలేదుగనుకకూడా "అనన్తం" అని చాలా పెద్దవిగ్రహమనే ఇక్కడ చెప్పబడటంచేతకూడా ఇది స్పష్టం. కనుక, తిరుమేని దేశకాలములచత అపరిచ్ఛిన్నమని చెప్పటమే తగియున్న

యుధాన్వితమ్॥ 10,11॥

భా॥ తామేవ దేవశబ్దనిర్దిష్టాం ద్యోతమానతాం విశినష్టి-

దివి సూర్యసహస్రస్య భవేద్యుగపదుత్థితా ।
యది భాస్సదృశీ సా స్యాద్భాసస్తస్య మహాత్మనః॥ 12

మేవాత్ర విశ్వతోముఖశబ్దేన విశేష్యత ఇత్యభిప్రాయేణ-**విశ్వదిగ్వర్తిముఖ**మితి। సాక్షాద్విగ్రహవిషయత్వాత్ *విశ్వతశ్చక్షురుత విశ్వతోముఖః (నా) ఇత్యాదిష్వివ నాత్ర సర్వత్ర ముఖశక్తియోగోఽపి వివక్షితః। సర్వత్ర ముఖయుక్తమితి చ పరోక్తమయుక్తమ్, పాణిపాదాదిషు ముఖాభావాదితి భావః। అవిశదవిశదోపలమ్భక్రమేణ పాఠక్రమమనాదృత్య *దేవమిత్యాదికం పూర్వం వ్యాఖ్యాతమ్॥ స్వగతాకారప్రతీతేః పరస్తాద్ధి పృథక్సిద్ధద్రవ్యవిశిష్టతాప్రతీతిః; తథైవ చ ప్రదర్శనముచితమిత్యభిప్రాయేణామ్బరాదికం పూర్వముక్తమపి పరస్తాద్దర్శితం-**స్రోచితే**త్యాదినా। అత్రాపి పాఠక్రమోల్లఙ్ఘనేనామ్బరాదిక్రమేణ నిర్దేశోఽన్తరఙ్గత్వబహిరఙ్గత్వతారతమ్యప్రదర్శనాయ। అత్ర *దర్శయామాసేతి పూర్వేణాన్వయః ॥10,11॥

12.తా.చం.॥ *దివీత్యాదిశ్లోకస్య సఙ్గతిమాహ-**తామేవే**తి। నిర్దిష్టస్య భాస్వరత్వస్య నిరతిశయత్వలక్షణో విశేష

అర్థం. గీతాభాష్యప్రవేశంలోనే భాష్యకారులు విగ్రహానికి "అచిన్త్య" అనే విశేషణప్రయోగం, దీనిని దృఢపరుస్తున్నది. (విశ్వతోముఖమ్) అన్నిదిక్కులలోను ఉండే ముఖంగలది. "అనేకవక్త్రనయనమ్" అని ఆరంభమైనదాన్నే ముఖభేదేన "విశ్వతోముఖమ్" అని విశేషిస్తున్నారు. "విశ్వతశ్చక్షురుత విశ్వతోముఖః" అనే తైత్తిరీయనారాయణవల్లి మంత్రంలో అంతటా ముఖము నేత్రములు అనేవాటిని గలవాడివలె కార్యం చేసేవాడు అని అర్థం చెప్పినట్లు, ఇక్కడకూడ అర్థం చెప్పాలంటే కుదరదు. ఈపదానికి అంతటా ముఖముగలవాడు అని కొందరు వ్యాఖ్యానించేరు కాని ఇక్కడ విగ్రహాన్ని ప్రత్యక్షంగాచెప్పే ప్రకరణంగనుక ఆ వ్యాఖ్య కుదరనే కుదరదు. చేతులు, కాళ్ళు మొదలైన స్థలాల్లో ముఖం లేదు గనుక ఈ అర్థమూ కుదరదు. ఇక్కడ వారిభాష్యంలో పాఠక్రమాన్ని అనాదరించి స్పష్టతలేని "దేవం, అనన్తం, విశ్వతోముఖమ్" అనే పదాలకు వ్యాఖ్యానంచేసి తరువాత స్పష్టమైన వస్త్రం, మాల మొదలైనవాటిని చూపబడింది. పైగా "దేవం అనన్తం" మొదలైనవి స్వరూపనిరూపకధర్మాలు. మాల మొదలైనవి తిరుమేనిలో వేరువేరుగా అలంకరించబడే ద్రవ్యాలు. దీనివలనకూడా పాఠక్రమాన్ని మార్చి అర్థం చెప్పబడింది. అందులోనూ "అంబర" అనే అంతరంగమైన వస్త్రాన్ని మొదట చెప్పి, తరువాత స్రక్చందనాదులను, ఆతరువాత ఆభరణాలను, తరువాత ఆయుధాలను, అంతరంగ,బహిరంగక్రమానన్నుసరించి నిర్దేశించబడింది. 10,11

12.ప్రతిపదార్థం: సూర్యసహస్రస్య భాః = వేయిమంది సూర్యుల తేజస్సు దివి = ఆకాశములో యుగపత్ = ఒకే సమయములో యదిఉత్థితా భవేత్ = ఉదయించినచో సా = ఆ సూర్యులందరి తేజస్సు తస్యమహాత్మనః భాసః = ఆ మహాపురుషుని తేజస్సునకు సదృశీ స్యాత్ = సాటియైనదిగా ఉండును

వ్యా. వెనుకటి శ్లోకంలో "దేవః" అనే పదంచేత చూపబడిన దేహకాంతిని ఈ శ్లోకంలో వివరిస్తున్నాడు. అంటే, ఆ శ్లోకంలో చెప్పబడిన కాంతి సాటిలేనిది అని ఇక్కడ విశేషిస్తున్నాడు. (సూర్యసహస్రస్య భాః దివి యది యుగపదుత్థితా భవేత్) వేయిమంది సూర్యులు ఒకేసారి ప్రకాశిస్తూ ఉదయించినచో. ఇక్కడ 'సహస్ర'శబ్దం వెయ్యి అని లెక్క చెప్పటంలేదు. లెక్కకిమించిన సూర్యులు అని దానికి అర్థం. ఈవిధంగా ఆ లెక్కకుమించినంతమంది సూర్యులు ఒకేసారి మీదికి లేచినప్పుడు ఆలెక్కలేనంతమంది సూర్యులకాంతి సాటిలేనిది అని చెప్పబడుతున్నది. (సా తస్య మహాత్మనః భాసః సదృశీ స్యాత్) ఆ కాంతి ఆ మహాపురుషుడి దేహకాంతికి సమానమైనదగును. దీనినిబట్టి ఎప్పుడూ తగ్గనిది సాటిలేనిదీ అయిన కాంతి గలది ఆ విశ్వరూపం అని చూపబడు తున్నది. "ఇరు నాయిఱాయిరమ్ మలర్న్దన్న-విస్తరించిన(అనేకమైన కిరణాలుగ) వెయ్యిమంది సూర్యులు ఉదయించినట్లున్న"

**భా॥ తేజసోపరిమితత్వదర్శనార్థమిదమ్; అక్షయతేజస్స్వరూపమిత్యర్థః॥12 ॥**

**తత్రైకస్థం జగత్కృత్స్నం ప్రవిభక్తమనేకధా ।**
**అపశ్యద్దేవదేవస్య శరీరే పాణ్డవస్తదా ॥ 13**

**భా॥ తత్రానన్తాయామవిస్తారే, అనన్తబాహూదరవక్త్రనేత్రే, అపరిమితతేజస్కే, అపరిమిత-దివ్యాయుధోపేతే, స్వోచితాపరిమితదివ్యభూషణే, దివ్యమాల్యామ్బరధరే, దివ్యగన్ధానులేపనే, అనన్తాశ్చర్యమయే దేవదేవస్య దివ్యే శరీరే అనేకధా ప్రవిభక్తం-బ్రహ్మాదివివిధవిచిత్రదేవతిర్యఙ్మనుష్యస్థావరాది భోక్తృవర్గపృథివ్యన్తరిక్షస్వర్గపాతాలాతలవితలసుతలాదిభోగస్థాన భోగ్యభోగోపకరణభేదభిన్నం ప్రకృతి-**

---

ఉచ్యత ఇత్యర్థః సఙ్ఖ్యావిశేషేణ పరిచ్ఛిన్నత్వశఙ్కావ్యుదాసాయ- **తేజస** ఇతి ॥ 12 ॥

---

అని తిరువాశిరియంలో నమ్మాళ్వారును, "కతిరాయిరమిరవి కలన్దెతిత్తాలొత్త-లెక్కకుమించిన కిరణములుగల వెయ్యిమంది సూర్యులు చేరి ప్రకాశించినట్లుగానుండు తేజస్సుగల" అని పెరియాళ్వార్ తమ తిరుమొழி నాలుగవ పదిలోను, "శోతివెళ్ళత్తినుళ్ళే ఎழுవతోరురు- తేజోరాశిమధ్యనుండి ఉజ్జ్వలంగా మీదికి లేచిన అద్వితీయమైన ప్రాప్యవిగ్రహము" అని తిరువాయ్మొழி 5.5.10లో నమ్మాళ్వారును సాదించటమున్నూ, "నీలతోయదమధ్యస్థా విద్యుల్లేఖేవ భాస్వరా- నీలమేఘంమధ్యనుండి ఒక మెరుపుతీగవలె కాంతి ప్రసరిస్తున్నది" అని తైత్తిరీయ నారాయణం లోనున్నూ, "భారూపః- తేజోమయమైయున్నవాడు పరమాత్మ" అనిన్నీ ఉపనిషద్వాక్యాలును చెప్పుతున్నాయిగదా!12

13. ప్రతిపదార్థం:తత్ర దేవదేవస్య శరీరే = దేవదేవుని ఆ తిరుమేనిలో అనేకధా ప్రవిభక్తం = పలువిధములుగా విభజించబడిన కృత్స్నంజగత్ = లోకమంతను ఏకస్థం = ఒకభాగములో ఉన్నదని పాణ్డవః = అర్జునుడు తదా = అప్పుడు అపశ్యత్ = చూచెను

వ్యా. దివ్యమైన కన్నులను పొందిన అర్జునుడు సర్వేశ్వరుని దివ్యశరీరముయొక్క ఒక భాగములో లోకమంతటిని చూచెను అని అంటున్నాడు. (తత్ర దేవదేవస్య శరీరే) అక్కడ దర్శనమిచ్చిన దేవదేవుని దివ్యశరీరములో. (దేవదేవస్య) 'తం దేవతానాం పరమం చ దైవతమ్" (శ్వే.6) (దేవతలు అందరికిని పరదేవతగానుండు ఆ పరమపురుషుని)అని శ్వేతాశ్వతరోపనిషత్తులో చూపబడిన దేవదేవుడు ఇతడే అని తెలుపుతున్నాడు. "మనిశర్క్కు త్తేవర్పోల త్తేవర్క్కుమ్ తేవనై-మనుష్యాదులకు దేవతలు ఎట్లు ఉద్దేశ్యులో, అట్లే దేవతలకును ఉద్దేశ్యుడుగా ఆశ్రయణీయుడైనవానిని (తి.వా.మొ.8.1.5) అని నమ్మాళ్వారును, "తేవాతితేవనై- పరిపూర్ణమైన జ్ఞానంగల బ్రహ్మరుద్రేంద్రాదిదేవతలకు కారణభూతుడైన ఆశ్రయణీయుడైన దేవుని" (తిరుప్పావై.8)అని ఆండాళును దీనినే వివరించేరు. "దేవదేవుని దివ్యశరీరము" అన్నదానివలన ఈ దివ్యశరీరము అపరిచ్ఛిన్నమైన వైశాల్యము గలదనియు, అపరిమితములైన చేతులు, కాళ్ళు, కడుపులు, ముఖములు, నేత్రములు మొదలైనవాటిని గలది అనియు, అసంఖ్యాకమైన దివ్యాయుధములనుగలదనియు, సర్వలోకచక్రవర్తియైన స్వోచితమైన లెక్కకు మించిన దివ్యాభరణములను గలదియనియు, అప్రాకృతమైన సుగంధిత స్రక్చందనాదులను అలముకొనినదనియు, అపరిమితాశ్చర్యమునుగలదనియు ముందువెనుకటి శ్లోకములలో ఈ దివ్యశరీరమునకు చెప్పబడిన అతిశయములు ఇక్కడకూడ తెలుపబడుతున్నవి."సహస్రశీర్షాపురుష స్సహస్రాక్షః సహస్రపాత్" అని పురుషసూక్తము మొదలైన వేదభాగములలో ఇతడికి స్థిరమైన ఈ మహత్త్వములను స్మృతీతిహాసపురాణములు పలుస్థలములలో ఉపబృంహణము చేసినవి. "తోళ్కళాయిరత్తాయ్, ముడికళాయిరత్తాయ్ తుణైమలర్- క్కణ్కళాయిరత్తాయ్ తాళ్కళాయిరత్తాయ్-ఉపకారకములైన శ్రీభుజములు వెయ్యింటిని గలిగినవాడై, సహస్రశీర్షా అని చెప్పినట్లు కిరీటములు వేయింటిని గలిగినవాడై, జతలుగానున్న తామరపుష్పములవలెనున్న దివ్యనేత్రములను గలవాడై"(తి.వా.మొ.8.1.10), "కణ్కళ్ శివన్దు పెరియవాయ్ వాయుమ్ శివన్దు కనిన్దు ఉళ్ళే వెణ్పల్ ఇలకు శుదరిలకువిలకు మకరకుణ్డలత్తన్ కొణ్డల్వణ్ణన్ శుదర్ముడియన్ నాన్గుతోళన్ కునిశార్ఙ్గన్ ఒణ్శఙ్గతై వాళాழியాన్ ఒరువన్-ఆళ్వారుతోసంశ్లేషంచేత

**పురుషాత్మకం కృత్స్నం జగత్ *అహం సర్వస్య ప్రభవో మత్తస్సర్వం ప్రవర్తతే(10.8), *హన్త తే కథయిష్యామి విభూతీరాత్మనశ్శుభాః(19) *అహమాత్మా గుడాకేశ సర్వభూతాశయస్థితః(20), *ఆదిత్యానామహం విష్ణుః,(21) ఇత్యాదినా *న తదస్తి వినా యత్స్యాన్మయా భూతం చరాచరమ్ (39) *విష్టభ్యాహమిదం కృత్స్నమేకాంశేన స్థితో జగత్(42)ఇత్యన్తేనోదితమ్, ఏకస్థమ్-ఏకదేశస్థమ్;**

కలిగిన ప్రీత్యతిశయంచేత స్వామియొక్క నేత్రములు రాగరేఖారంజితములై పెద్దవిగా అయి అదేవిధంగా స్వామియొక్క అధరంకూడా ఎఱ్ఱబడి, పక్వమై లోపల తెల్లని ముత్యములవరుస ప్రకాశిస్తూన్న కాంతినీ, అత్యుజ్జ్వలమై కదలాడుతున్న కర్ణభూషణములైన మకరకుండలములనుగలవాడై, ఈ అవయవశోభకి పరభాగరూపమై కాలమేఘపువర్ణమువలె ఉన్న రూపశోభగలవాడై, ఆ దివ్యమంగళవిగ్రహానికి తగినదీ, మహాకాంతివంతమైన కిరీటముగలవాడును, ఆ సర్వేశ్వరత్వానురూపములైన నాలుగుభుజములు గలవాడును, "దివ్యాస్త్రపుష్పితచతుర్భుజం అన్నట్లు ఆ భుజములతో ఆ స్వామి కల్పకవృక్షమువలె నున్నవాడు వంచిన శార్ఙ్గమును, దర్శనీయమైన శ్రీపాంచజన్యమును, కౌమోదకీ, నన్దకములను, శ్రీసుదర్శనచక్రము అను దివ్యాయుధములను గలవాడై ఈ అవయవశోభచేతనూ, ఆభరణశోభ, ఆయుధశోభలతోనూ అద్వితీయాకారము గలవాడైనవాడు" (తి.వా.మొ. 8.8.1), ఉడైయార్న్దవాడైయన్ కణ్డైకెయన్ ఉడై నాణినన్, పుడైయార్ పొన్నూలినన్, పొన్ముడియన్ మఱ్ఱుమ్ పల్కలన్, నడైయావుడైత్తిరునారణన్-మొలకు అలంకరించిన దివ్యపీతాంబరమును, దానికి తగిన దివ్యపరివట్టము, కంఠమునకలంకరించిన కంఠాభరణమును, పీతాంబరముమీద నానుత్రాటిని ధరించినవాడును, ఒకప్రక్కనుచేరిన దివ్యయజ్ఞోపవీతమును, దివ్యమైన స్పృహణీయమైన కిరీటమును ధరించినవాడును ఇంకను అనేకములైన ఆభరణములను స్వాభవికముగా గలవాడును, ఆభరణములలో అన్యతమమైయున్న లక్ష్మీదేవిని గలవాడైన శ్రీమన్నారాయణుడు" (తి.వా.మొ. 3.7.4) మొదలైన పాశురాల్లో ఆళ్వారులుకూడ ఈ అర్థాన్నే నిశ్చయంగా సాదించేరు. (అనేకధా ప్రవిభక్తం కృత్స్నం జగత్)పలువిధములగా విభజించబడిన లోకమంతయు. ఇక్కడ 'అనేకధా'-పలువిధములు అన్నది భోక్తలను, భోగస్థానములను భోగ్యములను, భోగోపకరణములను దృష్టిలోనుంచుకొని చెప్పినది. బ్రహ్మమొదలు, గడ్డిపరకవరకును ఉన్న భోక్తలు దేవతలు, మనుష్యులు, తిర్యక్కులు, స్థావరములు, అని నాలుగువిధములుగా, ఒక్కొక్కవర్గములో లెక్కకుమించిన అంతరభేదములును ఉన్నవారుగా, అతివిచిత్రమైనవారుగా ఉన్నారు. అదేవిధంగా భోగస్థానములుకూడ ఈ లోకమనే భూమి, ఊర్ధ్వలోకాలనబడే అంతరిక్షం స్వర్గం మొదలైనవి, అధోలోకాలైన పాతాళం, అతలం, వితలం, సుతలం మొదలైనవిగా అనేకవిధాలైనవిగా ఉన్నాయి. అదేవిధంగా భోక్తలచేత అనుభవింపబడే భోగ్యములు, వాటిని వారు అనుభవించటానికి ఉపకరించే భోగోపకరణాలూ కూడా అనేకవిధాలైనవిగా ఉన్నాయి. "కృత్స్నం జగత్" (లోకమంతా) అన్నది ప్రకృతి, దానికార్యములనే అచేతనపదార్థాలును, జీవసమష్టులతో నున్న లీలావిభూతి పూర్తిగను చూపబడుతున్నాయి. "అహం సర్వస్య ప్రభవో మత్తస్సర్వం ప్రవర్తతే" (10.8)(నేను సమస్తలోకానికీ కారణమును. నానుండే సమస్తమును ప్రవర్తించుచున్నది), "హన్త తే కథయిష్యామి విభూతీరాత్మనశ్శుభాః"(10.19) (నా మంగళమైన ఐశ్వర్యములను నీకు చెప్పుతున్నాను), 'అహమాత్మా గుడాకేశ సర్వభూతాశయస్థితః"(10.20) (అర్జునా! సమస్తజీవరాసుల హృదయములలో వసించియుండి నేనే వాటికి అంతర్యామిగాకూడా ఉన్నాను) "ఆదిత్యానామహం విష్ణుః"(10.21)(ద్వాదశాదిత్యులలో నేనే విష్ణువును అగుచున్నాను) అని ప్రారంభించి, "న తదస్తి వినా యత్స్యాన్మయా భూతం చరాచరమ్॥"(10.39) చేతనములు, అచేతనములు అనబడుసమస్తవస్తువులలో నన్నువదలి విడిగాయుండునది ఏదియును లేదు) "విష్టభ్యాహమిదం కృత్స్నం ఏకాంశేన స్థితో జగత్"(10.42) (నేను లోకమంతటిని నా ఒక స్వల్పమైన అంశతో ధరించియున్నాను.) అన్నంతవరకును చెప్పబడిన లోకమంతయు ఇక్కడ "జగత్ కృత్స్నమ్" అని సూచించబడుతున్నది. (ఏకస్థం తదా అపశ్యత్) ఆ దివ్యమంగళవిగ్రహంలో ఒక అల్పాతిఅల్పమైన భాగంలో అమరియున్నదిగా అప్పుడు చూచెను. చూచినవారెవరు? అనగా, (పాణ్డవః)

**పాణ్డవో భగవత్ప్రసాదలబ్ధతద్దర్శనానుగుణదివ్యచక్షురపశ్యత్ ॥ 13 ॥**

*తతస్సవిస్మయావిష్టో హృష్టరోమా ధనఞ్జయః।*
*ప్రణమ్య శిరసా దేవం కృతాఞ్జలిరభాషత॥* **14**

**భా॥ తతో ధనంజయో మహాశ్చర్యస్య కృత్స్నస్య జగతః స్వదేహైకదేశేనాశ్రయభూతం కృత్స్నస్య ప్రవర్తయితారం చాశ్చర్యతమానన్తజ్ఞానాదికల్యాణగుణగణం దేవం దృష్ట్వా విస్మయావిష్టో హృష్టరోమా శిరసా దణ్డవత్ప్రణమ్య కృతాఞ్జలిరభాషత॥ 14 ॥**

**అర్జున ఉవాచ-**

*పశ్యామి దేవాంస్తవ దేవ దేహే సర్వాస్తథా భూతవిశేషసఙ్ఘాన్।*
*బ్రహ్మాణమీశం కమలాసనస్థమృషీంశ్చ సర్వానురాగాంశ్చదీప్తాన్ (దివ్యాన్)॥* **15**

---

పాండుపుత్రుడైన అర్జునుడు చూచెను. సంబంధమును, ప్రీతినిగలవాడుగనుక కృష్ణునిచే ప్రసాదించబడిన దివ్యమైన కన్నులుగల అర్జునుడు చూచెనని తాత్పర్యము. 13

14.ప్రతిపదార్థం:*తతః* = ఆ తరువాత, *సః ధనఞ్జయః* = ఆ అర్జునుడు *విస్మయావిష్టః* = (వెనుకటి శ్లోకములలో చెప్పబడినట్లు కృష్ణుని తిరుమేనిలో సమస్తలోకమును చూచినందువలన) ఆశ్చర్యముతో నిండినవాడై, *హృష్టరోమా* = శరీరము గగుర్పాటుచే రోమములు నిక్కపొడుచుకొనగా, *దేవం* = (విశ్వరూపమును చూపిన) కృష్ణపరమాత్మను *శిరసా ప్రణమ్య* = తలవంచి నమస్కరించి *కృతాఞ్జలిః* = రెండు చేతులను జోడించి *అభాషత* = ఈవిధముగా చెప్పెను.

వ్యా. వెనుక చెప్పినట్లు విశ్వరూపాన్ని చూసిన అర్జునుడు ఆశ్చర్యం చెందినవాడై గగుర్పాటుచెంది, కృష్ణునికి తలవంచి నమస్కరించి, చేతులు జోడించినవాడై మాటాడుటకు ఆరంభించెను అని సంజయుడు చెప్పుచున్నాడు. (*సః ధనఞ్జయః*) ఆ ధనంజయుడు. ఈ విశ్వరూపాన్ని చూసినతరువాతనే అర్జునుడికున్న "ధనంజయుడు" (సంపదలనన్నింటిని జయించినవాడు) అనే పేరు సార్థకమైందని భావం. (*విస్మయావిష్టః*) సమస్తలోకము తనశరీరంలోని ఒక భాగంలో అమర్చినవాడై సమస్తాన్నీ ప్రవర్తింపచేస్తున్నవాడై అత్యాశ్చర్యమైన అపరిమితమైన జ్ఞానము, శక్తి మొదలైన కల్యాణగుణగణములనుగలవాడైన ఆ దేవుని చూచి ఆశ్చర్యము చెందినవాడై. (*హృష్టరోమా*) శరీరము గగుర్పాటుచెంది రోమములు నిక్కబొడిచినవాడై; మహాశ్చర్యంవల్ల శరీరం ఈ గగుర్పాటును చెందుతుంది. (*దేవం శిరసా ప్రణమ్య*) లోకానికంతటికీ స్వామియైన ఆ మహాత్ముడిని తన స్వరూపానికి తగినట్లుగా, నేలపై తలనానించి దండంవలెపడి నమ్కరించి (సాష్టాంగనమస్కారము చేసి). (*కృతాంజలిః*) మరల లేవగనే కృష్ణునిముందు చేతులుజోడించి నిలచి. (*అభాషత*) కృష్ణుడిని స్తుతించటం, విశ్వరూపాన్ని వర్ణించటం ఈ విధంగా (51వ శ్లోకంవరకూ) మాటాడుతున్నాడని సంజయుడు ధృతరాష్ట్రుడితో అంటున్నాడు. 14.

15.ప్రతిపదార్థం:*అర్జున ఉవాచ* = అర్జునుడు (ఈ క్రిందివిధముగా) చెప్పెను *దేవ* = ఓ దేవా! *తవ దేహే* = నీ దేహమందు *సర్వాన్ దేవాన్ పశ్యామి* = అందరుదేవతలను చూచుచున్నాను. *తథా* = ఆ విధముగనే *(సర్వాన్) భూతవిశేషసఙ్ఘాన్(పశ్యామి)* = (సమస్త)ప్రాణిరకముల కూటములను(చూచుచున్నాను) *(తథా* = అదేవిధముగ) *బ్రహ్మాణం* = బ్రహ్మను *కమలాసనస్థం ఈశం* = నాభికమలములో అధిష్ఠితుడైన బ్రహ్మకు లొంగియుండు శివునియు, *సర్వాన్ ఋషీన్ చ* = ఋషులందరిని కూడ *దీప్తాన్(దివ్యాన్)* = కాంతులతోనున్న *ఉరగాన్ చ* = పాములనుకూడ *పశ్యామి* = చూచుచున్నాను.

**భా॥ దేవ! తవ దేహే సర్వాన్ దేవాన్ పశ్యామి; తథా సర్వాన్ ప్రాణవిశేషాణాంసంఘాన్, తథా బ్రహ్మాణం–చతుర్ముఖమణ్డాధిపతిం, తథేశం కమలాసనసస్థం–కమలాసనే బ్రహ్మణి స్థితమీశం తన్మతేవస్థితం; తథా దేవర్షిప్రముఖాన్ సర్వానృషీన్, ఉరగాంశ్చ వాసుకితక్షకాదీన్ దీప్తాన్॥ 15 ॥**

**అనేకబాహూదరవక్త్రనేత్రం పశ్యామి త్వాం సర్వతోనన్తరూపమ్।**

వ్యా. నీ దేహములో దేవతలనందరిని, అన్నివిధములైన ప్రాణిసంఘములను, చతుర్ముఖబ్రహ్మను, శివుని, ఋషులను పాములను చూసేను అని అర్జునుడు చెప్పుతున్నాడు. (**దేవ**)దైవత్వము పూర్తిగా గలవాడా! అందరికిని ఆధారముగా ఉండే ఇతనిలోనే దైవత్వము ఉన్నదని తెలుపుతున్నాడు. (**తవ దేహే స్వాన్ దేవాన్ పశ్యామి**) నీ విశ్వరూపంలో ఇంద్రుడు మొదలైన దేవతలనందరిని చూస్తున్నాను. మున్ముందు బ్రహ్మను, శివుని, వేరువేరుగా చెప్పటంవలన ఇక్కడ దేవశబ్దం ఇంద్రాదిదేవతలని చెప్తున్నది. (**సర్వాన్ తథా భూతవిశేషసంఘాన్**) ఆవిధంగానే అన్నిరకముల ప్రాణికూటములను నీ దేహములో చూస్తున్నాను. ప్రాణమున్న జీవరాసులనే ముందు వెనుకల ఎత్తుకొనటంవలన, భూతశబ్దం అచేతనమైన పంచభూతాలను చెప్పక, జీవరాసులను చెప్పుతున్నది. (**బ్రహ్మాణం**) పరమాత్మయొక్క నాభికమలంలోమొదట ప్రత్యక్షంగాపుట్టిన అండాధిపతియైన బ్రహ్మనీ చూసేను. (**కమలాసనస్థం ఈశం**)నాభికమలం తనజన్మస్థానంగాగలవాడుగనుకనే కమలాసనుడని పేరుపొందిన బ్రహ్మవద్దనున్న ఈశ్వరునియు. అంటే అతడికి లొంగినడిచే శివుడినీ చూసేను. బ్రహ్మను చెప్పినవెంటనే శివుడినిచెప్పటం చెప్పటం ఉచితంగనుక ఇక్కడ ఈశశబ్దం శివుడిని చెప్పుతున్నది. "**ఈశం కమలాసనస్థం**" అని ఉండటంవలన **కమలాసనస్థం** అనే పదాన్ని ప్రక్కకు పెట్టి ఈశం అనే పదాన్ని "**బ్రహ్మాణం**" అన్నదానికి విశేషణంగా తీసికొనటంకంటే కమలాసనస్థం అనేపదాన్ని అనుసరించుతున్న "**ఈశ**"శబ్దానికి విశేషణంగా తీసుకొనటమే శ్రేష్ఠం. అలా తీసికొన్నప్పుడు కమలాసనపదం బహువ్రీహియై, బ్రహ్మగురించినదై కమలాసనశబ్దం తామరపుష్పంలో జన్మించిన బ్రహ్మకి తనవశంలోనున్న శివుడు అనిచూపుతున్నది. శివుడు బ్రహ్మకి కుమారుడుగా పుట్టినవాడని శతపథబ్రాహ్మణంలో చాలా చోట్ల ఘోషించబడింది గనుకనే ఈ విధంగా అర్థం చెప్పుకొనటమే ప్రమాణాలననుసరించి ఉంటుంది. దీన్నే తిరుమళ్షిశై ఆళ్వారుకూడా "**పోతుతఝ్గ నాన్ముకన్ మకన్ అవన్ మకన్ శొలిల్, మాతుతఝ్గుకూఱన్ ఏఱతూర్తియెన్జు వేదనూల్, ఓతుకిన్తతుణ్మై అల్లతిల్లై మత్తిఱైక్కిలే**– తిరునాభికమలమనే పుష్పంలోవసించే చతుర్ముఖుడైన బ్రహ్మ, అతని కుమారుడు, వేదవాక్యాలని పరిశీలించి చెప్పినట్లైతే, పార్వతికి తన శరీరంలో సగభాగాన్ని ఇచ్చినవాడు, ఎద్దుని వాహనంగా గలవాడూ అయిన శివుడు, ఆ బ్రహ్మగారి కుమారుడు అంటూ ఈ విధంగా వేదశాస్త్రం చెప్పే అర్థమే సత్యము. దానికి వ్యతిరేకంగా చెప్పాలనుకున్నట్లైతే అది వేదవిరుద్ధమైనది, అసత్యమే అగును" (తి.చం.వి. 72), **నాన్ముకనై నారాయణన్ పడైత్తాన్, నాన్ముకనుమ్ తాన్ముకమాయ్ శఙ్కరనై తాన్ పడైత్తాన్ యాన్ముకమాయ్ అన్దాది మేలిట్టు అఱివిత్తేన్ ఆఝ్పొరుళై శిన్దామఱ్ఱొణ్ణీర్ తేర్న్దు**– పరమపురుషుడైనవాడు బ్రహ్మను సృష్టించెను, ఆబ్రహ్మకూడా ముఖ్యుడై, శివుడిని సృష్టించెను. కనుకనే మొట్టమొదటి దేవుడుగా శ్రీమన్నారాయణుడే అనే గంభీరమైన అర్థాన్ని, దాసుడు ముఖ్యంగా ఈ తిరువందాది మూలంగా మీకు తెలుపనారంభించుతున్నాను. మీరు పరిశీలించి ఈ అర్థాన్ని సందేహించకుండా మనసులో పెట్టుకొనండి" (నా.ము.తిరువం. 1) అని ప్రసాదించేరు. (**ఋషీంశ్చ సర్వాన్**) ఆవిధంగానే దేవర్షులు, మహర్షులు మొదలైన అన్నివర్గముల ఋషులను చూస్తున్నాను. (**దీప్తాన్ ఉరగాంశ్చ పశ్యామి**) కాంతినివెదజల్లుచున్న వాసుకి, తక్షకుడు మొదలగు పాములనుకూడ చూస్తున్నాను. "**దివ్యాన్**" అని పాఠమైనప్పుడు 'కాంతిని వెదజల్లే" అన్నదే దానికికూడా తాత్పర్యార్థం అన్నమాట. 15.

16.ప్రతిపదార్థం: **అనేకబాహూదరవక్త్రనేత్రం** = లెక్కకుమించినచేతులు, ఉదరములు, నోరులు, నేత్రములు అనేవాటినిగల, **అనన్తరూపం** = హద్దులులేనిరూపములనుగల **త్వాం** = నిన్ను **సర్వతః** = అన్నిప్రక్కలను **పశ్యామి** = చూచుచున్నాను. **విశ్వేశ్వర** = సమస్తమును నియమించువాడా! **విశ్వరూప** = సమస్తమును శరీరముగా గలవాడా! (నీవు హద్దులు లేనివాడవుగనుక) **తవ** = నీయొక్క **న అన్తం పశ్యామి** = చివరిహద్దును చూచుటలేదు

***నాన్తం న మధ్యం న పునస్తవాదిం పశ్యామి విశ్వేశ్వర విశ్వరూప॥ 16***

**భా॥ అనేకబాహూదరవక్త్రనేత్రం అనన్తరూపం త్వాం సర్వతః పశ్యామి; విశ్వేశ్వర- విశ్వస్య నియన్తః, విశ్వరూప- విశ్వశరీర, యతస్త్వమనన్తః, అతస్తవ నాన్తం, న మధ్యం, న పునస్తవాదిం చ పశ్యామి। 16 ॥**

***కిరీటినం గదినం చక్రిణం చ తేజోరాశిం సర్వతో దీప్తిమన్తమ్।***
***పశ్యామి త్వా దుర్నిరీక్ష్యం సమన్తాద్దీప్తానలార్కద్యుతిమప్రమేయమ్॥ 17***

---

16.తా.చం.॥ *సర్వతోఽనన్తరూపమిత్యన్వయే *సర్వతః ఇతి శబ్దస్య వైయర్థ్యం స్యాత్; సర్వతః పశ్యామీతి- అన్వయస్తు దివ్యచక్షుర్లాభానుగుణత్వాద్యుక్తః ।విశ్వరూపత్వే హేతుపరో విశ్వేశ్వరశబ్ద ఇత్యభిప్రాయేణాహ- **విశ్వస్యనియన్త**రితి। వ్యాప్యనియన్తాహి శరీరీ। *నాన్తం న మధ్యమిత్యాదౌ విద్యమానస్యాదర్శనం న వివక్షితమ్; అర్జునస్య దివ్యచక్షుర్లాభేన తదయోగాత్, అతోఽత్ర *అనన్తరూపమితి హేతుగర్భవిశేషణాద్విషయాభావాదేవ శశశృఙ్గాదేరివాదర్శన- ముక్తమిత్యభిప్రాయేణాహ-**యత** ఇతి। ఇదం చ *విశ్వరూపేత్యనేనాపి వివక్షితమ్। అత్ర దేశతః కాలతశ్చాదిమధ్యాన్తనిషేధో భావ్యః। ఆద్యన్తరూపావచ్ఛేదాభావాత్తదుభయనిరూపణీయమధ్యాభావోఽపి సిద్ధః ॥16 ॥

---

*న మధ్యం (పశ్యామి)*= మధ్యమును చూచుటలేదు *న పునః ఆదిం (పశ్యామి)*= ఆరంభమునుకూడ చూచుటలేదు.

వ్యా. నీ విశ్వరూపాన్ని అన్నిప్రక్కలలోనూ చూస్తున్నాను అన్నాడు అర్జునుడు. (**అనేకబాహూదర-వక్త్రనేత్రం**) ఎన్నో చేతులను, ఉదరములను, ముఖములను, నేత్రములను గలవానిని. (**అనన్తరూపం త్వాం**) హద్దులులేనిరూపముగల నిన్ను. (**సర్వతఃపశ్యామి**)అన్నిప్రక్కలను చూస్తున్నాను. "**సర్వతః అనన్తరూపమ్**" (అన్నిప్రక్కలను అనన్తమైన రూపమునుగల నిన్ను) అని అన్వయిస్తే "**సర్వతః**" అనే శబ్దం ప్రయోజనంలేనిదౌతుంది. "**అనన్తరూపం**" అనే పదంతోనే అన్ని ప్రక్కలా రూపం వ్యాపించియుండటం సిద్ధిస్తుందిగదా! కనుక,"**సర్వతః పశ్యామి**" అని అన్వయించి అర్థంగ్రహించబడింది. అర్జునుడు దివ్యచక్షువులను పొందినవాడుగనుక, ఈ అర్థమే చక్కగా ఉంటుంది. (**విశ్వేశ్వర**) లోకాన్నంతటినీ నియమించేవాడా! (**విశ్వరూప**)ఈ విధంగా లోకాన్నంతటినీ నియమించటంవలన లోకమంతటినీ తన రూపంగానే గలవాడా! వ్యాపించి నియమించబడేది శరీరమౌతుంది. వ్యాపించి నియమించేవాడు శరీరి(ఆత్మ) అవుతాడు. (**తవ న అన్తం పశ్యామి, న మధ్యం పశ్యామి, న పునః ఆదిం పశ్యామి**) నువ్వు అనంతమైన రూపంగలవాడివై, విశ్వరూపుడిగా ఉండటంచేత, నీకు మొదలు, మధ్య, చివర అంటూ లేవుగనుక, వాటిని నేను చూడలేదు. "**విశ్వరూప**"అని పిలిచి, "**అనన్తరూపం**" అని విశేషించినందు వలన "నీ ఆదిమధ్యాంతాలను చూడలేకపోయేను" అని ఉన్నప్పటికీ, "వాటిని 'కుందేటి కొమ్ము' మొదలైనవాటివలె లేనివేగనుక వాటిని నేను చూడలేదు" అనే అర్థం చెప్పుకొనవలెను. దేశంచేతను, కాలంచేతను నీకు ఆది,మధ్య, అంతములు లేవని తాత్పర్యం. మొదలు చివర ఉంటేనే మధ్య అనేది ఉంటుంది. అవి లేవుగనుక, మధ్య కూడా లేదని సిద్ధిస్తున్నది. ఒక శరీరంలోఎన్నో ఉదరాలు మొదలైనవి ఎలా ఉండటం కుదురుతుంది? అనే ప్రశ్నకి 19వ శ్లోకంలో భాష్యవాక్యాలతోసమాధానం లభిస్తుంది. 16

17.ప్రతిపదార్థం:*తేజోరాశిం* = మహాతేజస్సు ఒకచోటపోకపోసినట్లున్నవానిని, *సర్వతః* = అన్నిప్రక్కలను *దీప్తిమన్తం* = కాంతిగలవానిని *సమన్తాత్ దుర్నిరీక్ష్యం* = ప్రతి అవయవాన్నీ చూడలేనివిధంగా కాంతిగల *దీప్తానలార్కద్యుతిం* = వెలిగించగా మండుతున్న అగ్నివలె, సూర్యునివలెనున్న కిరణములుగల *అప్రమేయం* = ఇంత అని తెలిసికొనటానికి సాధ్యంకాని *త్వా* = నిన్ను *కిరీటినం గదినం చక్రిణం చ* = కిరీటము, గద, చక్రములను గలవానిగా *పశ్యామి* = చూస్తున్నాను.

వ్యా. విశ్వరూపం వేరొకరిదా అని శంకించవీలులేకుండా నారాయణుడికే అసాధారణమైన కిరీటం,

**భా॥ తేజోరాశిం సర్వతో దీప్తిమన్తం సమన్తాత్ దుర్నిరీక్షం దీప్తానలార్కద్యుతిమప్రమేయం**

17.తా.చం.॥ *కిరీటినమిత్యాదేః పాఠక్రమమనాదృత్య ఉపలమ్భార్థక్రమానురోధేనాన్వయమాహ- **తేజోరాశి**మిత్యాదినా। *తేజోరాశిమితి ధర్మిస్వరూపనిర్దేశః। సర్వతో దీప్తిమన్తం- తస్య భాసాసర్వమిదం విభాతి(కఠ. 5.15) ఇత్యాదివత్సర్వవ్యాపిప్రభాయోగినమ్। సమన్తాదితి కృత్స్నవిగ్రహప్రదేశవివక్షయాఽభిహితమ్। దీప్తానలార్కద్యుతిమితి దుర్నిరీక్షత్వే హేతుః। అత్ర ద్యుతిశబ్దేన కిరణరూపం తేజో వివక్షితమ్; అతః *దీప్తిమన్తమిత్యనేనాపౌనరుక్త్యమ్। యద్వా పూర్వత్ర సర్వవ్యాపిత్వే తాత్పర్యమ్; ఇహ తు దుష్ప్రేక్షత్వహేతుభూతాతితీవ్రత్వే। అప్రమేయమ్-ఈదృక్త్వేయత్తాభ్యాం పరిచ్ఛేత్తుమశక్యమ్। ఏతావతా సామాన్యోపలమ్భనకథనమిత్యభిప్రాయేణ **అప్రమేయం త్వా**మిత్యవచ్ఛిద్యోక్తమ్। అదృష్టపూర్వరూపదర్శనేఽపిత్వదసాధారణచిహ్నైః త్వాం ప్రత్యభిజానామీత్యభిప్రాయేణాహ- **కిరీటినం గదినం చక్రిణం చ**

గద, సుదర్శనచక్రంమొదలైనవాటిని దర్శించినందువలన, ఈ విశ్వరూపం శ్రియఃపతియనే కృష్ణుడిదే అని నిర్ణయిస్తున్నాడు. ఈవిధంగా చెప్పటంలో స్వారస్యం ఉన్నదిగనుక, "**తేజోరాశిం.... త్వా**" అని శ్లోకం ఉత్తరార్ధంలో నున్నవాటిని ఉద్దేశ్యంగా తీసికొని "**కిరీటినం గదినం చక్రిణం చ పశ్యామి**" అని పూర్వార్ధంలో ఉన్నది విధేయంగా తీసికొనబడుతున్నది. ఉత్తరార్ధంలో ముందరి పదాలను మొదట కనబడే సామాన్యాకారాన్నీ, తరువాతి తరువాతి పదాలు తరువాత కనబడే విశేషాకారాన్నీ చూపుతున్నాయి. (**తేజోరాశిం**) తేజస్సునంతటినీ పోగుపోసినట్లున్నవాడిని. దీనితో మొట్టమొదట కనబడే ధర్మిస్వరూపం చెప్పబడుతున్నది. (**సర్వతో దీప్తిమన్తం**) అన్నిప్రక్కలను గొప్పకాన్తి గలవానిని. ఇది ధర్మభూతమైన కాంతిని చూపుతున్నది. "**న తత్ర సూర్యో భాతి న చన్ద్రతారకం నేమా విద్యుతో భాన్తి కుతోఽయమగ్నిః తమేవ భాన్తమనుభాతి సర్వం తస్య భాసా సర్వమిదం విభాతి॥**"(కఠ. 5.15) (ఆ పరమాత్మముందు సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు, మెరుపులు అనేవి కాంతిని వెదజల్లలేవు. ఇక అగ్నిని గురించి వేరే చెప్పవలెనా? కాంతిని వెదజల్లే ఆ పరమాత్మని అనుసరించే ఇవన్నీ కాంతిని ప్రసరిస్తున్నవి. అతడి తేజస్సువలననే ఇవన్నీ కాంతిని ప్రసరిస్తున్నవి.) అని ఉపనిషత్తుల్లో ఘోషించబడుతున్నది. "**శోతివెళ్ళత్తినుళ్ళే ఎழுவతోరురు**- తేజోరాశిమధ్యలో ఉద్భవించికనబడుతున్న అద్వితీయమైన ప్రాప్యవిగ్రహము" (తి.వా.మొ. 5.5.10) అని దీనిని ఆళ్వారుకూడా పాడించేరు. (**సమన్తాత్ దుర్నిరీక్ష్యమ్**) విశ్వరూపంతాలూకు ప్రతి అవయవము పరిచ్ఛేదించి చూడసాధ్యంకాని మహత్త్వాన్ని చూపుతున్నది. దీనికి కారణాన్నిచూపుతున్నారు తరువాత (**దీప్తానలార్కద్యుతిం**) బాగా మండుతూన్న అగ్నిని సూర్యులను వంటి కిరణాలనుగలవానిని. ద్యుతిశబ్దం కిరణరూపమైన కాంతిని చెప్తుంది గనుక, సామాన్యంగా కాంతిని చూపే "**దీప్తిమన్తం**" అనే పదంతో పునరుక్తిలేదు. లేదా, "**సర్వతో దీప్తిమంతం**" అని ఇతడికాంతి అంతటా వ్యాపించియున్నదనిన్నీ, ఇక్కడ చాలా తీక్ష్ణతని కలిగినది గనుక చూడశక్యంకాకుండా యున్నదానినీ చూపుతున్నది గనుక పునరుక్తి లేదని చెప్పవలెను. (**అప్రమేయమ్**) ఈ కారణాలవలన "ఫలానా వస్తువువంటిది, ఇంత పరిమాణం గలది' అని ఒక పరిమితి చెప్పటానికి సాధ్యంకాని వానిని. (**త్వా**) నిన్ను. ఇంతవరకు సామాన్యంగాకనబడే ఆకారాలతోనున్న విశ్వరూపాన్ని వివరించటం జరిగింది. ఇక ఇటువంటి విశ్వరూపాన్నిగల సర్వేశ్వరుడు తనకే తగిన(చెందిన) కిరీటగదాచక్రాదులను గలవాడైయున్నాడు అని చూపబడుతున్నది. (**కిరీటినం**)"**ఆధిరాజ్యమిదం భువనానాం ఈశ! తే పిశునయన్ కిల మౌలిః**" (వరద.స్త. 25) (లోకాలన్నింటికీ స్వామీ!ఈశుడా! నువ్వు లోకాలన్నింటికీ చక్రవర్తివి అనే విషయం నీ కిరీటమే చూపుతున్నదిగదా!) "**కిరీటం శ్రీరంగేశయితుః ఉపధానీకృతభుజః విధీశాధీశత్వాద్ఘటత ఇతి సంస్పృశ్య వదతి**"(రం.స్త. 1.110) (శ్రీరంగంలో పడుక్కొనిన పెరుమాళ్ళతలక్రింది తలగడగా పెట్టుకొనిన కుడిచెయ్యి కిరీటానికి తగులుతూ చూపిస్తూ "బ్రహ్మకీ, శివునికిని నాయకుడైనందువలన ఇది తగినదే" అని చెప్తుతున్నది.) అని ఇతడే సర్వలోకచక్రవర్తి అని చూపే కిరీటంగలవాడిని. (**గదినం**) కౌమోదకి అనే గదను గలవానిని. (**చక్రిణం చ పశ్యామి**)సుదర్శనచక్రమును ధరించినవానిని చూస్తున్నాను. కిరీటం అన్ని ఆభరణాలకీ, గదాచక్రములు మిగతా దివ్యాయుధాలకూ ఉపలక్షణం.

**త్వాం కిరీటినం గదినం చక్రిణం చ పశ్యామి॥ 17 ॥**

**త్వమక్షరం పరమం వేదితవ్యం త్వమస్య విశ్వస్య పరం నిధానమ్।**
**త్వమవ్యయశ్శాశ్వతధరమగోప్తా సనాతనస్త్వం పురుషో మతో మే ॥ 18**

**భా॥ ఉపనిషత్సు *ద్వే విద్యే వేదితవ్యే(ముం.1.1.4) ఇత్యాదిషు వేదితవ్యతయానిర్దిష్టం పరమమక్షరం త్వమేవ; అస్య విశ్వస్య పరం నిధానమ్-విశ్వస్యాస్యపరమాధారభూతస్త్వమేవ;**

---

**పశ్యామీ**తి। కిరీటినమితి భూషణవర్గోపలక్షణమ్। తత్రాపి కిరీటనిర్దేశస్తస్య సర్వేశ్వరత్వవ్యఞ్జకత్వాత్। కిరీటకరణ్డికాభేదేన ద్విధా హి మకుటజాతిః; తత్ర కిరీట ఉత్కృష్టధార్యః। గదినం చక్రిణమిత్యాయుధవర్గోపలక్షణమ్। తత్రాపి చక్రాదేర్వ్యపదేశో భగవదసాధారణత్వేన ప్రసిద్ధత్వాత్॥ 17 ॥

18.తా.చం.॥ *త్వమక్షరమిత్యాదినా భగవత్ప్రభావదర్శనాదేవమక్షరవేదితవ్యావ్యయసనాతనపురుషాదిశబ్దైర్ముణ్డకోపనిషదాదిస్మారణమిత్యభిప్రాయేణాహ-**ఉపనిషత్స్వి**తి। **నిర్దిష్ట**మితి-అథ పరా యయా తదక్షరమధిగమ్యతే (ముం.1.1.5) ఇత్యాదినేతి శేషః। *విష్ణుసంజ్ఞం సర్వాధారం ధామ(మై.ఉ.) ఇత్యాద్యనుసన్ధానేనాహ-**విశ్వస్యాస్య పరమాధారభూత** ఇతి। నిధీయతే అస్మిన్నితి నిధానమ్; నిధానానామపి నిధానత్వాత్పరం నిధానమ్। ఆధారభూతం విశ్వస్యేత్యాద్యుక్తజీవవ్యవచ్ఛేదార్థం పరశబ్దః। *భూతమాత్రాః ప్రజ్ఞామాత్రా ప్రాణేఽర్పితాః (కౌ.3.9) ఇతి హి శ్రూయతే। అనన్యాధారత్వాయ పరమశబ్దేన వ్యాక్రియా। అవ్యయశబ్దేన *తదవ్యయమ్(ముం.1.1.6), అనన్తమవ్యయం కవిం(నా)

---

"కిరీటం" "కరణ్డికా" అని మకుటాలు రెండు రకాలు; అందులో కిరీటం చక్రవర్తులచేతనే ధరించబడుతుంది" అని తాత్పర్యచంద్రికలో దేశికులవారు సాదించేరు. ఈవిధంగా "మహాతేజోరాశిని గలవాడును, అన్నిప్రక్కలనూ మహాతేజస్సు గలవాడును, ప్రతి అవయవమూ మహాతేజస్సుగలదై చూసేవారికి మిరుమిట్లు గొలుపుతూ చూడటానికే సాధ్యంకాకుండానున్నవనిన్నీ, తీక్ష్ణమైన కిరణములు గలవాడును, అపరిచ్ఛిన్నమైన జ్ఞానంతోనుండి, తెలిసికొనటానికి దుస్సాధ్యమైనవాడవనిన్నీ నిన్ను ఇదివరకే నేను, నీకే తగిన కిరీటము, గద, చక్రములతో దర్శించినందున ఈ విశ్వరూపం నీదే" అని అర్జునుడు నిర్ణయించుకొన్నాడన్నమాట. 17

18. ప్రతిపదార్థం:**వేదితవ్యం పరమం అక్షరం** = (ఉపనిషత్తులలో) తెలిసికొనదగిన ఉత్తమమైన అక్షరముగా చెప్పబడినవాడు **త్వం** = నీవే. **అస్య విశ్వస్య** = ఈ లోకానికి **పరం నిధానం** = ఉత్తమమైన ఆధారమైనవాడవు **త్వం** = నీవే. **అవ్యయః** = (ఏవిధంగానైనా) నాశము లేనివాడవు **త్వం** = నీవే, **శాశ్వత ధర్మగోప్తా** = నిత్యమైన వైదికధర్మమునకు రక్షకుడవు **త్వం** = నీవే **సనాతనః పురుషః** = (ఉపనిషత్తులలో) పురాతనుడైన పురుషునిగా చెప్పబడువాడు **త్వం** = నీవే. **మే మతః** = (ఈవిధంగా నువ్వు) నాకు తెలిసితివి.

వ్యా. ఉపనిషత్తులలో **అక్షరం, వేదితవ్యం, అవ్యయం సనాతనపురుషుడు** మొదలైన ఎన్నో రకరకాల పదాలతో చెప్పబడే పరమపురుషుడు నీవే అని నేను ప్రత్యక్షంగా చూస్తున్నాను అంటున్నాడు అర్జునుడు. (**వేదితవ్యం పరమం అక్షరం త్వం**) ఉపనిషత్తులలో- తెలియదగినదైన ఉత్తమమైన అక్షరముగా పఠించబడేవాడవు నీవే. ముండకోపనిషత్తులో "**ద్వే విద్యే వేదితవ్యే**" (1.1.4) (రెండు విద్యలు తెలిసికొనదగినవి) అని ఆరంభించి, "**అథ పరా యయా తదక్షరం అధిగమ్యతే**" (1.1.5) (ఉత్తమమైన విద్యయైన ఉపాసనచే అక్షరమనబడు పరమాత్మవస్తువు పొందబడుచున్నది) అనియు, నారాయణానువాకంలో **అక్షరం పరమం నారాయణం**"(తై.నా.11) (ఉత్తమమైన అక్షరమైయున్నవాడు నారాయణుడే), "**మహాజ్ఞేయం నారాయణమ్**"(తై.నా.11) (తెలిసికొనదగినవాటిలో ఉత్తమమైనవాడు నారాయణుడే) అని పఠింపబడుతున్నది గదా! (**అస్య విశ్వస్య పరం నిధానం త్వం**) ఈ లోకానికి ఉత్తమమైన ఆధారమైయున్నవాడవు నీవే. "**నిధీయతే అస్మిన్ ఇతి నిధానమ్**" (ఎందులో సమస్తము పెట్టబడుచున్నదో అది నిధానము) అనే వ్యుత్పత్తిచేత నిధానశబ్దం ఆధారాన్ని చూపుతున్నది. "**ఆధారభూతం విశ్వస్య**"(వి.పు.1.2.5)

**త్వమవ్యయః-వ్యయరహితః; యత్స్వరూపో యద్గుణో యద్విభవశ్చ త్వంతేనైవ రూపేణ సర్వదాఽవతిష్ఠసే। శాశ్వతధర్మగోప్తా- శాశ్వతస్య నిత్యస్య వైదికస్య ధర్మస్య ఏవమాదిభిరవతారైస్త్వమేవ గోప్తా। సనాతనస్త్వం పురుషః (మతో మే)- *వేదాహమేతం పురుం మహాన్తం (పు) *పరాత్పరం పురుషం (ము.3.2.8)**

ఇత్యాదికం స్మారితమ్। స్వరూపస్య గుణస్య విభవస్య వా యదాకదాచిత్ప్రచ్యుతిర్హి వ్యయః; స సర్వేఽప్యస్య నాస్తీ-త్యవిశేషితావ్యయశబ్దేనోచ్యతే, దృశ్యమానాకారానువాదిత్వంశబ్దనిర్దిష్టవిశేషకత్వాదవ్యయశబ్దస్య జీవాది సాధారణస్వరూప-మాత్రనిత్యతోక్తావతిశయాభావాదిత్యభిప్రాయేణాహ-**యత్స్వరూపో యద్గుణో యద్విభవశ్చే**తి। అత్ర విభవశబ్దేన నిత్యవిభూతిర్వివక్షితా; విభూతియుగలవివక్షాయాం తు దృశ్యస్వరూపస్యాన్యూనాతిరిక్తత్వమాత్రమిహ వివక్షితమితి భావ్యమ్। శశ్వద్భవశ్శాశ్వతః; శాశ్వతత్వే హేతుః నిత్యాగమమూలత్వమిత్యభిప్రాయేణ **వైదికస్యే**త్యుక్తమ్। *నారాయణశ్శాశ్వత-ధర్మగోప్తా (భార.మో.336.5) ఇత్యాదిష్వపి వైదిక ఏవ విశేషధర్మ ఉచ్యత ఇత్యభిప్రాయః। ప్రత్యక్షశాస్త్రాభ్యామవగతోఽర్థ ఉచ్యత ఇత్యభిప్రాయణ- **ఏవమాదిభిరవతారై**రిత్యుక్తమ్। పురుషవిషయేణ శ్రుతిద్వయేనోపాస్యత్వప్రదర్శనమ్। ఆదిశబ్దేన యేనాక్షరం పురుషం వేద సత్యమ్(ముం.1.2.13) ఇత్యాదికం క్రోడీకృతమ్। సనాతనశబ్దేన సత్యశబ్దోపబృంహణమ్।

(సమస్తమైన అచేతనపదార్థములకును ఆధారముగానున్నవాడు జీవుడు) మొదలైన ప్రమాణాల్లో జీవుడుకూడా ఆధారముగా చెప్పబడుటచేత అతడికిని ఆధారమైన ఇతడు "పరం నిధానమ్" అనబడుతున్నాడు. "భూతమాత్రాః ప్రజ్ఞామాత్రాస్వర్పితాః, ప్రజ్ఞామాత్రాః ప్రాణే అర్పితాః॥" (కౌషీ. 3. 9) (అచేతనవస్తువులు జ్ఞానమున్న జీవులచేత నిలబెట్టబడియున్నవి. జీవులు ప్రాణమనబడు పరమాత్మవలన ధరించబడుతున్నారు. )అని ఈవిషయము పఠింపబడి యున్నదిగదా!. "విష్ణుసంజ్ఞం సర్వాధారం ధామ" (మైత్రాయణీయం) (సమస్తానికీ ఆధారమైయున్నది విష్ణువు అనుపేరుగల పరమాత్మవస్తువు)అని మైత్రాయణీయంలోనూ, "విశ్వాత్మానం నారాయణమ్" (తై.నా. 11) (సమస్తానికీ ఆత్మగా ఆధారమైయున్నవాడు నారాయణుడు) అని నారాయణానువాకంలోనూ ఈ అర్థమే పఠించబడింది. "ఆత్మేశ్వరం నారాయణం"(తై.నా. 11) అని ఇతడికి ఆధారమైన ఈశ్వరుడు ఎవరును లేరు అనికూడా చూపబడింది. ఇందువలననే "పరమాధారభూతః" అని భాష్యంలో పరశబ్దానికి వివరణంగా పరమశబ్దం వ్యవహరించబడింది. (అవ్యయః త్వమ్) (ఏవిధంగానూ) నాశనములేనివాడవు నీవే. ఎటువంటి స్వరూపంగలవాడై ఎటువంటి గుణం గలవాడై, ఎటువంటి ఐశ్వర్యం గలవాడై యున్నావో ఎల్లప్పుడును అటువంటి స్వరూప, గుణ, ఐశ్వర్యములను గలవాడై యున్నావు అని భావం. స్వరూపానికో, గుణానికో, ఐశ్వర్యానికో ఎప్పుడు నాశంకలుగుతుందో అప్పుడు అది **వ్యయ**మనబడుతుంది. ఎప్పుడూ అటువంటి నాశం లేనివాడు **అవ్యయుడు** అవుతాడు. స్వరూపనిత్యత్వంతో జీవుడు మొదలైనవారును '**అవ్యయ**'శబ్దంతో కొన్నిచోట్ల చెప్పబడినా, ఈవిధంగా అన్నివిధాలుగానూ నాశంలేనివాడు సర్వేశ్వరుడు ఒక్కడే అనేవిషయాన్ని "త్వం"(నీవే) అనే శబ్దం చూపుతున్నది. ఇక్కడ ఐశ్వర్యం అని నిత్యమైన ఐశ్వర్యమైన నిత్యవిభూతిని చెప్పుతున్నది. లీలావిభూతి ఉదయించి కప్పబడిపోతుందికూడా. ప్రవాహరూపేణ నిత్యమైయుండటాన్ని అనుసరించి లీలావిభూతికూడా ఇక్కడ ఐశ్వర్యంలో ఇమిడియున్నదని గ్రహించాలి. ప్రతీ సృష్టితోనూ, లీలావిభూతి హెచ్చుతక్కువలు లేకుండా ఒకేవిధంగా ఉన్నదన్నమాట. "తదవ్యయమ్" (ముండక. 1. 1. 6) (నాశంలేని ఆ పరమాత్మవస్తువు), "అనన్తమవ్యయమ్"(తై.నా. 11) (నాశంలేనివాడుగనుక అవ్యయ మనబడేవాడు అనంతుడైన నారాయణుడే) అని ఈ అర్థం ఉపనిషత్తులలో ఉద్ఘోషించబడిందిగదా! (శాశ్వతధర్మగోప్తా త్వమ్) నిత్యమైన వైదికధర్మమును రక్షించువాడవు నీవే. "శశ్వద్భవః శాశ్వతః" (ఎల్లప్పుడు ఉన్నది శాశ్వతము అనబడును) అనే వ్యుత్పత్తిచేత శాశ్వతశబ్దం నిత్యమైనదానిని చెప్తున్నది. నిత్యమైన వేదాన్ని మూలంగా గలదిగనుక వైదికధర్మం శాశ్వతధర్మం అనదగినది. "నారాయణః శాశ్వతధర్మగోప్తా" (భార.మోక్ష. 336. 5) (నారాయణుడే నిత్యమైన వైదికధర్మాన్ని రక్షించేవాడు) మొదలైన ప్రమాణాల్లోకూడా ఈ అర్థమే చూపబడుతున్నది. గీతలో కృష్ణపరమాత్మచేతకూడా "ధర్మసంస్థాపనార్థాయ" (4. 8) అని తాను అవతారాలనెత్తటానికి ధర్మరక్షణం ముఖ్యమైన

**ఇత్యాదిషూదితః సనాతనపురుషస్త్వమేవేతి మే మతః- జ్ఞాతః। యదుకులస్త్వమేవంభూత ఇదానీం సాక్షాత్కృతో మయేత్యర్థః॥ 18 ॥**

**అనాదిమధ్యాన్తమనన్తవీర్యమనన్తబాహుం శశిసూర్యనేత్రమ్।**
**పశ్యామి త్వా దీప్తహుతాశవక్త్రం స్వతేజసా విశ్వమిదం తపన్తమ్॥ 19**

**భా॥ అనాదిమధ్యాన్తం-ఆదిమధ్యాన్తరహితమ్। అనన్తవీర్యం- అనవధికాతిశయవీర్యమ్;**

మతః ఇఇ స్వాభిమానమాత్రప్రతీతివ్యుదాసాయాహ-**జ్ఞాత** ఇతి। అత్ర శ్లోకే త్వమితి ప్రాచీనమాంసచక్షుఃప్రతిపన్నాకారా-నువాదః, శేషేణ తు దివ్యచక్షుర్లాభసాక్షాత్కృతాకారకథనం, ప్రభావమాత్రజ్ఞానస్య ప్రాగేవ సిద్ధత్వాదిత్యభిప్రాయేణాహ-**యదుకులే**తి। మతశబ్దోऽత్ర సామాన్యపరః పశ్యామీత్యుక్తసాక్షాత్కారాఖ్యవిశేషపర్యవసిత ఇత్యభిప్రాయేణ-**ఇదానీం సాక్షాత్కృత** ఇత్యుక్తమ్॥ 18 ॥

19.తా.చం.॥ *అనాదిమధ్యాన్తమితి నఞస్తదన్యపరత్వే *సర్గాణామాదిరన్తశ్చ మధ్యం చైవాహమర్జున(10.32), *అహమాదిశ్చ మధ్యం చ భూతానామన్త ఏవ చ(10.20) ఇత్యాదిభిర్విరుధ్యేత; అతో నిషేధపరతామాహ-**ఆదిమధ్యాన్తరహిత**మితి। *నాన్తం న మధ్యమిత్యాదికం స్వరూపవిషయం; ఇదం తు విగ్రహవిషయమిత్యపౌనరుక్త్యమ్। యద్వా

కారణాల్లో ఒకటని చూపబడింది. ఇది శాస్త్రాలచేత మాత్రమే కాకుండా అర్జునుడిచేత ప్రత్యక్షంగా తెలిసికొనబడిన విషయంగదా! (**సనాతనః పురుషః త్వం**) ఉపనిషత్తులలో పురాతనమైన పురుషుడుగా చెప్పబడుతున్నవాడవు నీవే. "**వేదాహమేతం పురుషం మహాన్తం**" (పు.సూ) (ఈ మహాపురుషుని నేను ఉపాసిస్తున్నాను) అనిపురుషసూక్తంలో ఉపాసింపబడదగినవాడు ఈ పరమపురుషుడే అని చూపబడింది. "**యేనాక్షరం పురుషం వేద సత్యమ్**" (ముం. 3. 2. 13) (ఏ బ్రహ్మవిద్యచేత సనాతనపురుషుని ఉపాసించుచున్నాడో) అని ఈ అర్థం ముండకోపనిషత్తులోనూ తెలుపబడింది. "**పరాత్పరం పురుషం**" (ముం. 3. 2. 8) ((అచేతనముకంటెను) ఉత్తమమైన చేతనుడికంటెను ఉత్తముడైన పురుషుడిని) అని ఇతడే పరమప్రాప్యుడై అందరికంటెను ఉత్తముడైన సనాతన(నిత్య)పురుషుడు అని చెప్పబడింది. **సనాతన**శబ్దం "**పురుషం వేద సత్యమ్**"(ముం. 3. 2. 13) "**సత్యం జ్ఞానం అనన్తం**"(తై. ఆనం. 1)అని చెప్పబడిన **సత్య**శబ్దానికి వివరణం. (**మే మతః**) అన్నదానికి నాయొక్క అభిప్రాయమని అర్థం చెప్పటం ప్రత్యక్షంగా చూసే ఈ ప్రకరణానికి విరుద్ధమైనది. కనుక, నాచేత తెలియబడుచున్నావు అనే అర్థం చెప్పాలి. "**త్వం**" శబ్దం ఇదివరకే తెలియబడిన యదుకులతిలకుడైన కృష్ణుని చూపుతున్నది. మిగతా పదాలు ఉపనిషత్ప్రసిద్ధమైన అతడి మహత్త్వములను అర్జునుడు దివ్యచక్షువులతో ప్రత్యక్షంగా చూడటాన్ని చూపుతున్నవి. 18

19.ప్రతిపదార్థం: **అనాదిమధ్యాన్తం** = మొదలు, మధ్య, అన్తం లేనివాడును **అనన్తవీర్యం** = హద్దులులేని వీర్యంగలవానిని **అనన్తబాహుం** = లెక్కకు అందని బాహువులుగలవాడును **శశిసూర్యనేత్రం** = చంద్రునివలె చల్లపరచునట్టి, సూర్యునివలె కాల్చివేయునట్టి దివ్యమైన నేత్రములుగలవాడును **దీప్తహుతాశవక్త్రం** = వెలిగించగా మండుచున్న కల్పాంతమున ఉన్న అగ్నివలె సమస్తమును మింగివేయు వక్త్రములుగలవాడును **స్వతేజసా** = తన తేజస్సుచేత **ఇదం విశ్వం తపన్తం** = లోకమంతటిని కాల్చివేయువాడునగు **త్వా** = నిన్ను **పశ్యామి** = చూస్తున్నాను.

వ్యా. విశ్వరూపాన్నీ, మరికొన్ని మహత్త్వాలనూ చెప్తున్నాడు. (**అనాదిమధ్యాన్తం**) మొదలు, మధ్య చివర లేనివానిని. "**అనాది**" అనటంలో "**నఞ్**" విరోధాన్ని చూపించేదిగనుక, "ఆదిమధ్యాంతాల కంటెను వేరైనవాడు" అని అర్థం చెప్పాలనుకుంటే, "**సర్గాణాం ఆదిరన్తశ్చ మధ్యంచ వరాహమర్జున**"(10. 32) (సృష్టించబడే పదార్థముల, ఆది, మధ్య, అంతమూ నేనే) "**అహమాదిశ్చ మధ్యఞ్చ భూతానామన్త ఏవ చ॥**"(10. 20) (నేనే భూతములన్నింటికి ఆది, మధ్యము అంతమును అగుచున్నాను) అని చెప్పటంతో విరోధిస్తుంది. కనుక, '**నఞ్**'కి

**వీర్యశబ్దః ప్రదర్శనార్థః; అనవధికాతిశయజ్ఞానబలైశ్వర్యవీర్యశక్తితేజసాం నిధిమిత్యర్థః। అనన్తబాహుమ్–అసంఖ్యేయబాహుమ్; సోఽపి ప్రదర్శనార్థః; అనన్తబాహూదరపాదవక్త్రాదికమ్। శశిసూర్యనేత్రమ్–శశివత్ సూర్యవచ్చ ప్రసాదప్రతాపయుక్తసర్వనేత్రమ్। దేవాదీననుకూలాన్ నమస్కారాది కుర్వాణాన్ప్రతి**

---

ఉత్పత్తిస్థితినాశరూపవికారనిషేధః క్వచిత్; అన్యత్ర తత్తద్ధేతునిషేధ ఇత్యాదిరూపేణ విభజనీయమ్। అథవాऽత్ర కాలాభిమానిరూపదర్శనాత్ *అనాదిర్భగవాన్కాలః(వి.పు.1.2.26) ఇత్యాదివత్కాలాఖ్యవిభూతినిత్యత్వవివక్షా। వీర్యస్యానన్త్యం నామ తారతమ్యప్రయుక్తావచ్ఛేదనివృత్తిరిత్యభిప్రాయేణాహ- **వీర్యశబ్దః ప్రదర్శనార్థ** ఇతి। *అనేకబాహు (16) ఇతి బాహునానాత్వమాత్రం పూర్వముక్తమ్; అనన్తబాహుమితి తు సంఖ్యానివృత్తిరుచ్యత ఇత్యపౌనరుక్త్య మిత్యభిప్రాయేణాహ-**అసంఖ్యేయబాహు**మితి। *అనేకబాహూదరవక్త్రనేత్రమితి పూర్వనిర్దిష్టసముదాయే కస్యచిదసంఖ్యేయత్వ-విధానమితరేషాం సర్వేషామపి ప్రదర్శనార్థమిత్యభిప్రాయేణాహ-**సోఽపీ**తి। శశిసూర్యనేత్రమిత్యత్ర చన్ద్రసూర్యయోరేవ న నేత్రత్వరూపణమ్, రూపణప్రకరణాద్యభావాత్, అస్య చ రూపస్యానన్తనయనవిశిష్టత్వాత్; అతస్సాధర్మ్యమేవ వివక్షితమ్। తత్రాపి కేషాంచిచ్ఛశితుల్యత్వం కేషాంచిత్సూర్యతుల్యత్వమితి విభాజకాభావాత్సర్వేషాముభయతుల్యత్వం వివక్షితమిత్యాహ- **శశివ**దితి। యుగపత్ప్రసాదప్రతాపయోర్విరుద్ధయోర్విషయం వ్యవస్థాపయతి-**దేవాదీ**నితి। తదేవ

---

నిషేధార్థంతో "ఆదిమధ్యఅంతమలు లేనివాడు" అనే అర్థం చెప్పుకోవాలి. 16వ శ్లోకంలో "**నాన్తం న మధ్యం న పునస్తవాదిం పశ్యామి**"అని స్వరూపానికి ఆదిమధ్యాంతాలు లేవని చెప్పేదిగా ఇక్కడ విగ్రహానికి ఆదిమధ్యాంతాలు లేవని చెప్పేదిగా తీసికొన్నామంటే పునరుక్తి లేదన్నమాట. లేదా, ఒకచోట ఉత్పత్తి, స్థితి, నాశం అనే వికారాలు లేవనిన్నీ, మరొకచోట ఆ వికారాలకి కారణాలు లేవని చెప్తున్నట్లుగా తీసికొని పునరుక్తిపరిహారం చెయ్యవచ్చు. లేదా, **అనాదిర్భగవాన్ కాలో నాన్తోస్య ద్విజ విద్యతే**"(వి.పు. 1.2.26) (ఓ బ్రాహ్మణా! మహత్త్వాన్ని పొందిన కాలానికి ఆది లేదు, అంతమూ లేదు) అన్న కాలరూపమైన శరీరానికి అంతర్యామియైన సర్వేశ్వరుడిని ఇక్కడ చెప్తున్నట్టు చెప్పవచ్చును. (**అనన్తవీర్యమ్**) అనన్తమైన(హద్దులు లేని) మహత్త్వముగల వీర్యము గలవానిని. వీర్యానికి హద్దులు లేకపోవటమంటే దాని మహత్త్వానికి అంతు లేదన్నమాట. ఇక్కడ వీర్యశబ్దాన్ని ప్రయోగించటం జ్ఞాన, బల, ఐశ్వర్య, (వీర్యము), శక్తి, తేజస్ అనే ఆరుగుణాలకూ ఉపలక్షణపద్ధతిచేత చూపుతున్నది. ఇట్లు, **అనన్తవీర్యం** అనేపదం అంతులేని మహత్త్వంగల జ్ఞానం, బలం, ఐశ్వర్యం, వీర్యం, శక్తి, తేజస్సులు అనే గుణాలకు స్థానమైన వానిని అన్నమాట. (**అనన్తబాహుమ్**) లెక్కించటానికి సాధ్యంకానన్ని భుజములు గలవానిని. "**అనేకబాహుమ్**' అని పదహారవశ్లోకంలో చేతులు **బహు** అనిమాత్రం చూపబడింది. ఇక్కడ వాటికి లెక్కలేదని చూపబడుతున్నది. అందుచేత పునరుక్తిలేదు. ఇక్కడ "బాహు"అని చేతులను ఎత్తుకొనటం ఉదరము, పాదములు వక్త్రములు మొదలైన వాటికిని ఉపలక్షణం. (**శశిసూర్యనేత్రమ్**) చంద్రుడివంటి, సూర్యుడివంటి దివ్యనేత్రాలు గలవానిని. "**చంద్రసూర్యౌ చ నేత్రే**" మొదలైనచోట్లవలెనే ఇది చంద్రసూర్యులను సర్వేశ్వరుడి నేత్రాలుగా రూపింపచేసే ప్రకరణం కాదు. పైగా, ఈ విశ్వరూపంలో లెక్కలేనన్ని నేత్రాలుండటంవల్లకూడా రూపకం చేయటం సాధ్యంకాదు. కనుక,"సూర్యచంద్రుల లక్షణాలుగల నేత్రాలుగలవానిని అని అర్థం చెప్పుకొనవలెను. అందులోకూడా, కొన్ని నేత్రాలు చంద్రుడివలె చల్లగా కటాక్షించేవీ, మరికొన్నినేత్రాలు సూర్యుడివంటి ప్రతాపంతో శత్రువులను తపింపజేసేవీ అని అర్థం చెప్పటానికి సాధ్యంకాదు గనుక, అన్ని నేత్రాలూ సూర్యచంద్రులవంటివనే అర్థం చెప్పుకోవాలి. అంటే అన్ని కళ్ళూ నమస్కారాదులను చేసే అనుకూలులైన దేవతాగణాలకి చల్లనివిగా, శత్రువులైన అసురరాక్షస వర్గాలకు కాల్చివేసే సూర్యప్రతాపంవంటివిగానూ ఉన్నవి అని భావం. "**రక్షాంసి భీతాని దిశో ద్రవంతి సర్వే నమ్యన్తి చ సిద్ధసంఘాః**"(36)( భయంతోనున్న రాక్షసులందరూ అన్నిప్రక్కలకూ పరుగులు పెట్టుతున్నారు; సిద్ధగణాలు అన్నీ నమస్కరిస్తున్నవి) అని చెప్పబడుతున్నదన్నమాట. ఇదే భావాన్ని "**కతిర్ మతియంబోల్ ముకత్తాన్**" అని ఆండాళ్ తిరుప్పావులో సాదించటం ఇక్కడ అనుసంధేయం. (**దీప్తహుతాశవక్త్రం**) ప్రళయకాలపు అగ్నివలె సమస్తాన్నీ మింగివేసే నోళ్ళనుగలవానిని. "**దీప్తానలార్కద్యుతిమ్**"(17) అని ఇతడికాంతి వెలిగించిన

**ప్రసాదః;తద్విపరీతానసురరాక్షసాదీన్ ప్రతి ప్రతాపః। *రక్షాంసి భీతాని దిశో ద్రవన్తి సర్వే నమస్యన్తి చ సిద్ధసంఘాః(36) ఇతి హి వక్ష్యతే। దీప్తహుతాశవక్త్రమ్- ప్రదీప్తకాలానలవత్సంహారానుగుణవక్త్రమ్। స్వతేజసా విశ్వమిదం తపన్తమ్- తేజః పరాభిభవనసామర్థ్యం; స్వకీయేన తేజసా విశ్వమిదం తపన్తం**

వక్ష్యమాణేన స్థాపయతి-**రక్షాంసీ**తి । *దీప్తానలార్క్కద్యుతిం(17) ఇతి ప్రాగభిధానేఽపి పునః *దీప్తహుతాశవక్త్రమితి విశేషతోఽభిధానం వక్త్రసాధ్యజగద్గ్రసనాఖ్యవిశేషతాత్పర్యేణేత్యభిప్రాయేణాహ-**ప్రదీప్తకాలానలవ**దితి। **సంహారానుగుణే**తి సాధర్మ్యకథనమ్। అత్ర హుతాశ ఏవ వక్త్రమితి పరోక్తనిరసనాయ *కాలానలసన్నిమానీతి వక్ష్యమాణానుసన్ధానేన **కాలానలవది**త్యుక్తమ్। పావకశ్చ వసుగుణేఽన్తర్భూతః పృథగుక్తః। *విశ్వమిదం తపన్తమితి వచనాదత్ర తేజశ్శబ్దేన అన్యానపేక్షత్వం న వివక్షితమ్, ప్రకృతానుపయోగాత్; అతస్తదుచితమర్థమాహ-**స్వకీయేనే**తి। పూర్వం శ్రుతమనన్తరం దివ్యచక్షుషా సాక్షాత్కృతం సర్వమాకారం సంకలయ్యాహ-**ఏవ**మితి। ఏకస్య దేహస్య అనేకబాహుముఖాదియోగశ్రుత పూర్వో దృష్టపూర్వశ్చ; ఉదరాదేరనేకత్వం తు కథమితి చోదయతి-**ఏకస్మిన్ని**తి। పరిహరతి-**ఇత్థ**మితి। శ్రుతానురూపం సర్వముపపాదనీయమితి భావః। **ఏకస్మా**దిత్యాది। అయమభిప్రాయః- *అనేకబాహూదరవక్త్రనేత్రం(16) ఇత్యవయవానేకత్వమాత్రవచనాద్రూపమేకమితి గమ్యతే; ఏకవిగ్రహవిషయపూర్వాపరపరామర్శాచ్చ। నచ పశ్య మే పార్థ రూపాణి(5) ఇత్యుపక్రమాదిహాప్యనేకవిగ్రహవిషయమనేకోదరత్వాదికమితి వాచ్యమ్; తథా సతి అనేకవిగ్రహమిత్యేతావతో వక్తవ్యత్వాత్।

అగ్ని విస్తరించిమండుతున్న ప్రళయాగ్నివంటిదన్న విషయం చెప్పబడింది. "**దీప్తహుతాశవక్త్రమ్**" అని ఇక్కడ "ప్రళయకాలపు అగ్నివలె సమస్తాన్నీ మ్రింగివేస్తున్నఇతడి నోరు" అని చెప్పబడుతున్నది. అగ్నియే నోరుగా రూపుదాల్చిందని కొందరు చెప్పటం రూపుదాల్చిచెప్పే ప్రకరణం కాదుగనుక సందర్భానికి తగిలేదు. ఇక్కడ "**హుతాశ**" అని సామాన్యంగా అగ్నిని చెప్పినా, "**కాలానిలసన్నిభాని**"(25) అని ముమ్ముందుచెప్పబోయే క్రమంచేత ఇక్కడకూడా ప్రళయకాలాగ్నిని సూచిస్తున్నదని తీసికొనటమే ఉచితం. (**స్వతేజసా విశ్వమిదం తపన్తమ్**) తన తేజస్సుచేత లోకాన్నంతటినీ మండించేలాగ చేసేవానిని. తేజశ్శబ్దం ఎవరినైనా ఎదురుచూడని అన్యానపేక్షత్వాన్నీ, అందరినీ జయించే శక్తియనే పరాభిభవనసామర్థ్యాన్నీ చెప్తుంది. ఇక్కడ లోకాలన్నింటినీ తపింపచేసేవానిని అని తేజస్సుయొక్క కార్యం చెప్పబడుతున్నందువలన "ఇతరులను ఎదురుచూడకపోవటం" అనే అర్థం కుదరదు. కనుక, అందరినీ, జయించే దృఢత్వం అనియే ఇక్కడ తేజశ్శబ్దానికి అర్థం చెప్పుకొనవలెను. "**కాలం స పచతే యత్ర న కాలస్తత్ర వై ప్రభుః**" (కాలాన్ని సర్వేశ్వరుడు ఎక్కడినుండి పాలిస్తున్నాడో, అక్కడ కాలం పాలించ సాధ్యంగాదు), "**కాలః పచతి భూతాని**" (భార.మో. 239.16) (కాలం భూతాలను వికారంపొందేటట్లు చేస్తుంది) అని ప్రమాణాలు చెప్పుతున్నందువలన, తన తేజస్సుచేత ఇతడు లోకమంతటినీ వికరించేటట్లు చేస్తున్నాడు అని స్పష్టమౌతున్నది. (**త్వా పశ్యామి**) ఇటువంటివాడైన నిన్ను చూస్తున్నాను. ఈవిధంగా సమస్తాన్నీ సృష్టిస్తున్నవాడూ, సమస్తానికీ ఆధారమైనవాడు, సమస్తాన్నీ నియమించేవాడై, సమస్తాన్నీ సంహరించేవాడై, జ్ఞానాది అంతులేని కల్యాణగుణాలకి స్థానమైన సముద్రమైనవాడు, ఆది, మధ్య, అంతములు లేనివాడు ఇటువంటి మహత్త్వములుగల దివ్యదేహం గలవాడైన నిన్ను నువ్వు ఉపదేశించినప్రకారం చూస్తున్నాను అంటున్నాడన్నమాట. ఇక ఒక ప్రశ్న వస్తున్నది. ఒకే దేహంలో అనేకబాహువులు, ముఖాలు మొదలైనవి ఉండటం శాస్త్రాలనుండిన్నీ, ప్రత్యక్షంగానూ ఎంతోమంది తెలిసికొన్న విషయం. ఒకదేహంలో ఎన్నో ఉదరాలున్నట్టుగా, ఎక్కడా వినలేదే! ఇది ఎలా సాధ్యం? అన్నది ఆ ప్రశ్న. దీనికి సమాధానం- అంతులేని పరిమాణంగల ఒక ప్రదేశాన్ని ఆధారంగాకలిగి, ఆ పైన ఎన్నో ఉదరాలు, బాహువులు, ముఖములు గలదిగా, వెనుక అనేకములైన కాళ్ళుగలదిగాకూడా ఉన్నదే విశ్వరూపం గనుక ఒకే దేహంలో అనేకములైన ఉదరములుఉన్నట్టుగ చెప్పటానికి అడ్డు లేదు. "**అనేకబాహూదరవక్త్రనేత్రమ్**" అని అవయవాలనే అనేకములుగా చెప్పటంవలన దేహం ఒకటే అని తెలుస్తున్నది. పూర్వాపరశ్లోకాల్లోకూడా విశ్వరూపం ఒక తిరుమేనియే అని చూపబడింది. "**పశ్య మే పార్థ రూపాణి**" (11.5) అని ఆరంభంలో ఎన్నో రూపాలున్నట్టుగా చెప్పబడిందే అంటే, అప్పుడు అనేకరూపాలున్నట్లు చెప్పటంచేత తగును. అనేకరకాలైన కాళు

**త్వాం పశ్యామి- ఏవంభూతం సర్వస్య స్రష్టారం, సర్వస్య ఆధారభూతం, సర్వస్య ప్రశాసితారం, సర్వస్య సంహర్తారం, జ్ఞానాద్యపరిమితగుణసాగరం, ఆదిమధ్యాన్తరహితమేవంభూతదివ్యదేహం త్వాం యథోపదేశం సాక్షాత్కరోమీత్యర్థః । ఏకస్మిన్ దివ్యదేహే అనేకోదరాదికం కథమ్? ఇత్థముపపద్యతే- ఏకస్మాత్కటిప్రదేశాదనన్తపరిమాణాదూర్ధ్వముద్గతా యథోదితోదరాదయః, అధశ్చ యథోదితదివ్యపాదాః; తత్రైకస్మిన్ముఖే నేత్రద్వయమితి చ న విరోధః ॥ 19 ॥**

**భా॥ ఏవంభూతం త్వాం దృష్ట్వా దేవాదయోఽహం చ ప్రవ్యథితా భవామ ఇత్యాహ--**

***ద్యావాపృథివ్యోరిదమన్తరం హి వ్యాప్తం త్వయైకేన దిశశ్చ సర్వాః।***
***దృష్ట్వాద్భుతం రూపముగ్రం తవేదం లోకత్రయం ప్రవ్యథితం మహాత్మన్॥20***

న హ్యనేకేషు శరీరేష్వనేకబాహూదరత్వాదికం విశతో వక్తవ్యమ్। నచ భగవచ్ఛాస్త్రే అనేకోదరాదిమద్రూపం న దృష్టమిది వాచ్యమ్; తథా శాస్త్రస్యేదానీం నిశ్శేషప్రవృత్త్యభావాత్। నారదాదిదృష్టరూపాణ్యపి తత్రేదానీం న పశ్యామః। ఇతోఽన్యథా(హి)ఽపి శ్రీవిశ్వరూపం నారదేన దృష్టమ్। తతోన్యదేవ ధృతరాష్ట్రేణ దృష్టమ్। అతో యథా సంహితాభేదేన వరాహనారసింహాదేరన్యథాన్యథా సన్నివేశవర్ణభుజాదివైచిత్ర్యం, తద్వచ్ఛ్రీవిశ్వరూపవిగ్రహేఽపి వచనబలాదేవ తథాతథా వైచిత్ర్యమఙ్గీకుర్మః, అతశ్శాఖామూలనానాత్వేఽపి కాణ్డైక్యాద్వృక్షైక్యవద్బాహూదరాదిభేదేఽపి భేదోక్తిరహితకటిప్రదేశైక్యాదిహ రూపైక్యమ్ ఇతి। ఏతచ్చ సర్వం యథోదితశబ్దేన సూచితమ్। ఏకస్మిన్ముఖే నేత్రద్వయమితి-ఏకైకస్మిన్నిత్యర్థః॥ 19 ॥

20.తా.చం.॥ **ఏవంభూత**మితి। అత్యుగ్రరూపమిత్యర్థః। ప్రవ్యథితవిశేషణానుసారేణ లోకశబ్దోఽత్ర జనవిషయ

ఁ అని వేరుగా చెప్పవలసిన అవసరం లేదు. పాంచరాత్రం మొదలైన శాస్త్రాల్లో ఎన్నో ఉదరాలు ఉన్న రూపం కనబడలేదే? అనే ప్రశ్నకూడా వున్నది. ఆ శాస్త్రం పూర్తిగా ఇప్పుడు ఉపయోగంలో లేదు. నారదాదులవల్ల చూడబడిన విశ్వరూపాన్ని మనం ఇప్పుడు అందులో చూడలేదు. అర్జునుడు దర్శించినదానికంటే వేరైన విశ్వరూపాన్నే ధృతరాష్ట్రుడు దర్శించేడు. కనుక, వేరువేరు పాంచరాత్రసంహితలలో వరాహం, నరసింహం, మొదలైన రూపాలు వేరువేరుగా ఉన్నవి. వర్ణం, హస్తాలు మొదలైనవాటిని కలిగినవిగా వర్ణించబడినట్లే విశ్వరూపంలోకూడా వచనబలంచేతనే అక్కడక్కడ భేదాలు అంగీకరిస్తున్నాం. కనుక, మీదను ఎన్నో కొమ్మలు(శాఖలు), కిందను ఎన్నో వేళ్ళు ఉన్నప్పటికీ, వృక్షం మొదలు ఒకటే గనుక ఒక చెట్టు అని చెప్తున్నట్లుగనే, మీదను ఎన్నో ఉదరాలు, చేతులు శిరస్సులు మొదలైనవి, కిందని ఎన్నోకాళ్ళున్నప్పటికీ, మధ్యభాగం ఒకటే ఉన్నది గనుక విశ్వరూపం ఒకటే అని గ్రహించటానికి ఆటంకం ఏమీ లేదు. ఇది నారాయణుడి రూపం గనుక ప్రతి ముఖంలోనూ రెండు కళ్ళు అన్నవిషయం గుర్తుంచుకొనవలసినవిషయం. కనుక, ఈ విశ్వరూపవిషయంలో ఆక్షేపించటానికి ఆస్కారమేదీ లేదు. 19.

20.ప్రతిపదార్థం:**ద్యావాపృథివ్యోః ఇదం అన్తరం** = ఊర్ధ్వలోకాలకు, అధోలోకాలకు మధ్యనున్న ఈ మధ్యప్రదేశంలో **సర్వాః దిశః చ** = అన్నిదిక్కులును **త్వయా ఏకేన** = నీ ఒక్కడిచేతనే **వ్యాప్తం హి** = వ్యాపించబడి ఉన్నదిగదా; **మహాత్మన్** = అంతులేని సంకల్పముగలవాడా! **తవ** = నీయొక్క **ఇదం ఉగ్రం అద్భుతం రూపం దృష్ట్వా** = ఈ భయంకరమైనతేజస్సుగల ఆశ్చర్యమైన దివ్యదేహాన్ని చూచి **లోకత్రయం** = మూడువిధములైన జనములును **ప్రవ్యథితమ్** = చాల భయపడినారు.

వ్యా: ఇటువంటి భయంకరమైన తేజస్సుగల నిన్ను చూచి దేవాదులందరును, తానును వణుకుటను చెప్తున్నాడు. (**ద్యావాపృథివ్యోః ఇదం అంతరం**) ఊర్ధ్వలోకాలకు, అధోలోకాలకూ మధ్యనున్న ఈ ప్రదేశంకూడా. కృష్ణుడిరూపం అంతులేనిది అని చెప్పియున్నందువలన, "**ద్యు**" శబ్దం దేవలోకాలూ మొదలైన ఊర్ధ్వలోకాలన్నింటినీ, "**పృథివీ**"శబ్దం భూమి మొదలైన అధోలోకాలన్నింటినీ చెప్తున్నదని తీసుకోవాలి. "**అన్తరమవకాశావధి పరిధానాన్తర్ధి-భేదతాదర్థ్యే**" (అమర.3.నా.347) అనే అమరకోశంప్రకారం అనేకార్థాలుగల అన్తరశబ్దానికి ఇక్కడ "**అవకాశం**"

**భా॥ ద్యుశబ్దః పృథివీశబ్దశ్చోభావుపరితననామధస్తనానాం చ లోకానాం ప్రదర్శనార్థౌ। ద్యావాపృథివ్యోరన్తరమ్–అవకాశః; యస్మిన్నవకాశే సర్వే లోకాస్తిష్ఠన్తి; సర్వోఽయమవకాశో దిశశ్చ సర్వాస్త్వయైకేన వ్యాప్తాః । దృష్ట్వాఽద్భుతం రూపముగ్రం తవేదం–అనన్తాయామవిస్తారమత్యద్భుత–**

---

ఇత్యత్రాహ- **దేవాదయ** ఇతి। *దృష్ట్వా లోకాః ప్రవ్యథితాస్తథాఽహమ్(23) ఇతి వక్ష్యమాణావేక్షణేన **అహం** చేత్యుక్తమ్ అనన్తత్వస్య బహుశోఽభిహితత్వాదవిచ్ఛిన్నలోకద్వయవ్యాప్తివచనం తదుపలక్షితలోకవర్గద్వయప్రదర్శనార్థమిత్యభి-ప్రాయేణాహ-**ద్యుశబ్ద** ఇతి। *అన్తరమవకాశావధిపరిధానాన్తర్ధిభేదతాదర్థ్యే(నామ.3.నా.347) ఇత్యనేకార్థాన్తరశబ్దస్య ప్రస్తుతానుగుణమర్థమాహ-**అవకాశ** ఇతి। శక్తివిశేషాదివశాత్ప్రతిఘత్వవిరోధాద్యభావాఽభిప్రాయేణావకాశం వివృణ్వన్ పిణ్డితార్థమాహ-**యస్మిన్ని**తి। **అనన్తాయామవిస్తార**మితి పూర్వోక్తస్యానుకర్షణమ్। అయమభిప్రాయః- పూర్వాపర-వాక్యయోర్విగ్రహైకవిషయతయా మధ్యే స్వరూపవ్యాప్తికథనప్రయోజనాభావాద్విగ్రహస్య చాతిమహత్త్వేన కణ్ఠోక్తత్వా-త్తద్విషయోఽయం వ్యాప్తివ్యపదేశ ఇతి। నాత్ర లోకత్రయశబ్దేన పృథివ్యాదికం వివక్షితమ్, తత్ర ప్రవ్యథితత్వవచనాయోగాత్। అతః మఞ్చాః క్రోశన్తీతివత్తద్వర్తినః ప్రాణినో వక్తవ్యాః, తతశ్చ లక్షణా; అతోఽపి లోకశబ్దస్యైవ ముఖ్యత్వేన జనవిషయత్వం వరమ్। జనస్య త్రిత్వం చ శత్రుమిత్రోదాసీనరూపేణ సుప్రసిద్ధమ్। తస్య చ సర్వస్య జనస్యాత్ర సమవాయో యుద్ధ-దిదృక్షయా సిద్ధః। అత ఏవ లోకత్రయవర్తికతిపయపురుషవ్యథాదర్శనేన లోకత్రయనిర్దేశ ఇతి న భ్రమితవ్యమ్।

---

అనే అర్థమే తగియున్నది. ఎక్కడ అన్నిలోకాలూ నిలబడియున్నాయో, ఆ అవకాశంలో అని అర్థం. (సర్వాః దిశః చ) అన్ని దిక్కులును. (త్వయా ఏకేన వ్యాప్తం హి) నీ ఒక్కడిచేతనే వ్యాపించబడియున్నదిగదా! "అన్తరం వ్యాప్తం హి దిశశ్చ సర్వాః వ్యాప్తాః హి" అని లింగవచనాలను మార్చుకొనాలి. "హి"శబ్దం ప్రసిద్ధిని చూపుతున్నది. (మహాత్మన్)హద్దులేని సంకల్పమును గలవాడా! "ఆత్మ"శబ్దం మనస్సును చెప్పేది. ఇక్కడ దానికార్యమైన సంకల్పాన్ని చెప్తున్నది. అన్ని స్థానాల్లోనూ దివ్యమంగళవిగ్రహంతో వ్యాపించియుండటం- ఇతడిసంకల్పమాత్రంచేతనే నడవగలది అని భావం. లేదా, "మహాత్మ"శబ్దమే గంభీరమైన జ్ఞానంగలవారిని రూఢిచేత చెప్తుందని తీసికొని, దివ్యమంగళవిగ్రహం ఉగ్రమైయున్నట్లు, ఇతడి సంకల్పంకూడా గంభీరమైనదే గనుక, శ్లోకంలో ఉత్తరార్ధంలో చెప్పబడినట్లు అందరూ వణుకుతున్నారని తాత్పర్యంగా చెప్పవచ్చు. (అద్భుతం ఉగ్రం తవ ఇదం రూపం దృష్ట్వా) వెనుక చెప్పినట్లు అంతులేని పొడవైనదీ వైశాల్యంగలదీ, చాలా ఆశ్చర్యకరమైయున్నదై, చాలా భయంకరమైన తేజస్సుగల నీ ఈ రూపాన్ని చూచి. ముందువెనుకలనున్న వాక్యాలు విశ్వరూపదివ్యమంగళవిగ్రహాన్ని గురించే చెప్తున్నాయి గనుక, మధ్యనున్న ఈ శ్లోకం స్వరూపవ్యాప్తిని చెప్తున్నదని తీసికొనటం కుదరదు. విశ్వరూపవిగ్రహం చాలా పెద్దది అని స్పష్టంగా చెప్పియున్నందువలన ఇక్కడ చెప్పబడిన వ్యాప్తి విగ్రహవ్యాప్తి అనే తీసుకోవాలి. (లోకత్రయం ప్రవ్యథితం) మూడురకాల లోకాలవారూ బాగా వణుకుతున్నారు. వణుకుతున్నట్లు చెప్పటంచేత. ఇక్కడ "లోకత్రయ" శబ్దం అచేతనమైన భూమి, మొదలైన మూడులోకాలనీ చెప్పటం కుదరదు. ఆ లోకాల్లోనున్న చేతనులనే లక్షణచేత చెప్పుతున్నట్లు చెప్పటం కంటే, "లోకస్తు భువనే జనే" (అమర3నానా2) అని లోకశబ్దం మూడురకాల జనములను చెప్పుతున్నట్లు గ్రహించటం సందర్భోచితంగా ఉంటుంది. లోకులు శత్రువులు, మిత్రులు, ఉదాసీనులు, అని మూడురకాలన్నది సుప్రసిద్ధం. యుద్ధాన్నిచూడటంకొరకు అనుకూలులైన దేవతలు మొదలైనవారు, ప్రతికూలులైన అసురాదులు, రెండువర్గాలకీ చెందని ఉదాసీనులైన చాలామంది ఇక్కడ అవశ్యం వచ్చియున్నారు. "లోకత్రయ"శబ్దం మూడులోకాలవారినీ చెప్తుందనుకొంటే, ఇక్కడ రానివారు కూడా వణుకు చున్నారని చెప్పవలసిరావటం తగనిది. దానికి మూడులోకాలవారిలో ఇక్కడికి వచ్చినవారిలో కొంతమందిని మాత్రమే లోకత్రయశబ్దం చెప్తున్నదని చెప్పవలసిరావటమూ అరుదైనది. ఇక్కడ వచ్చినవారు వణుకుతూండటం చూడబడిందిగనుక, మూడులోకాలవారూ వణుకుతూనే ఉంటారని అర్జునుడు ఉత్ప్రేక్షిస్తున్నాడని చెప్పటమూ అసంగతమే. విశ్వరూపాన్ని చూడనివారు వణకటానికి కారణంలేదుగనుక అర్జునుడు ఈవిధంగా ఉత్ప్రేక్షించి చెప్పటానికి అవకాశం లేదు. చూసినదానినే చెప్పుతున్నట్లు అర్జునుడు చాలాసార్లు చెప్పేడు. కనుక "లోకత్రయ"శబ్దం

**మత్యుగ్రం చ రూపం దృష్ట్వా లోకత్రయం ప్రవ్యథితమ్-యుద్ధదిదృక్షయా ఆగతేషు బ్రహ్మాదిదేవాసుర-పితృగణసిద్ధగన్ధర్వయక్షరాక్షసేషు ప్రతికూలానుకూలమధ్యస్థరూపం లోకత్రయం సర్వం ప్రవ్యథితమ్-అత్యన్తభీతమ్ । మహాత్మన్- అపరిచ్ఛేద్యమనోవృత్తే। ఏతేషామప్యర్జునస్యైవ విశ్వాశ్రయరూపసాక్షాత్కార-సాధనం దివ్యం చక్షుర్భగవతా దత్తమ్। కిమర్థమితి చేత్; అర్జునాయ స్వైశ్వర్యం సర్వం ప్రదర్శయితుమ్; అ ఇదముచ్యతే దృష్ట్వాద్భుతం రూపముగ్రం తవేదం లోకత్రయం ప్రవ్యథితం మహాత్మన్నితి॥ 20 ॥**

**అమీ హి త్వా సురసఙ్ఘా విశన్తి కేచిద్భీతాః ప్రాఞ్జలయో గృణన్తి।**

నాపీదమర్జునస్యోత్ప్రేక్షణం, దృష్టస్యైవసర్వస్య వచనాత్। తదేతదాహ-**యుద్ధే**తి।అత్ర దేవాసురాదిగ్రహణం మానుషవ్యవచ్ఛేదార్థం, యుద్ధాయాగతానాం సర్వేషాం భగవద్విగ్రహాదర్శనాత్। సోపసర్గస్య ధాతోర్వివక్షితమాహ- **అత్యన్త-భీత**మితి। మహాత్మశబ్దస్య గమ్భీరబుద్ధివిశేషవత్సు ప్రసిద్ధత్వాత్, విగ్రహస్యోగ్రత్వవదాశయాపరిచ్ఛేదస్యాపి భయహేతుత్వా-దత్రాయమేవార్థ ఉచిత ఇత్యభిప్రాయేణాహ-**అపరిచ్ఛేద్యే**తి। నను *దర్శయామాస పార్థాయ(9) ఇతి హ్యుపక్రాన్తమ్; తత్కథం దేవాసురాదీనామపి మానుషవన్మాంసచక్షుషాం భగవద్విగ్రహసాక్షాత్కార ఉచ్యత ఇత్యత్రాహ-**ఏతేషామపీ**తి। అర్జునస్య శిష్యభూతస్యాత్యన్తోపసన్నస్య నిరతిశయభక్తేస్స్వవిగ్రహప్రకాశనం ప్రాప్తమ్; తదర్థం చ తస్యైవ దివ్యచక్షుర్దత్తమ్; వక్ష్యతి చ - *దేవా అప్యస్య రూపస్య నిత్యం దర్శనకాంక్షిణః(52) ఇతి। అతస్సామాన్యేన సర్వస్యజనస్య దివ్యచక్షుఃప్రదానే కారణం న పశ్యామ ఇత్యభిప్రాయేణ శఙ్కతే- **కిమర్థ**మితి। పరిహరతి- **అర్జునాయే**తి। దేవాదీనామపి దిదృక్షాసంభవా-త్సర్వేషామవతారసాక్షాత్కారవత్సుకృతవిపాకసన్నిపాతాత్ క్షుద్రాణామివ మహతామపి భయావహత్వాదినా నిరఙ్కుశై-శ్వర్యప్రకాశనేన ప్రకృతోపయోగాచ్చ దివ్యచక్షుర్దానమితి భావః। తదేవార్జునవాక్యేన సంవాదయతి-**అత ఇద**మితి॥20॥

21.తా.చం.॥ *అమీ హి త్వా విశన్తీత్యత్ర న సంహారాదికం వివక్షితం, స్తుత్యాదిభిస్సహపాఠాద్ధార్తరాష్ట్రాది-

యుద్ధాన్ని చూడటానికి వచ్చిన బ్రహ్మాది దేవతలు, అసురులు, పితృగణాలు, సిద్ధులు, గంధర్వులు, యక్షులు, రాక్షసులు అనేవారిలో ప్రతికూలులు, అనుకూలులు, ఉదాసీనులు అని మూడురకాల లోకులని చెప్తున్నది అని తీసికొనటమే తగియుంటుంది. "దర్శయామాస పార్థాయ"(11.9) అని అర్జునుడికి దివ్యచక్షుస్సులను ప్రసాదించి తన విశ్వరూపాన్ని చూపేడనే ఆరంభంలో ఉన్నది. అలాంటప్పుడు మనుష్యులవలె ప్రాకృతమైన నేత్రాలుగల దేవాదులు ఈ విశ్వరూపాన్ని ఎలా చూస్తారు? అనే ప్రశ్న వస్తుంది. వీరికికూడా అర్జునుడికివలె దివ్యచక్షుస్సు ప్రసాదించేడని దీనికి సమాధానం. శిష్యుడై, చాలా దగ్గరగా ఉండేవాడై, భక్తి మిక్కుటంగా గలవాడయిన అర్జునుడికి దివ్యచక్షుస్సునిచ్చి తన విశ్వరూపాన్ని చూపటం తగినదే. "దేవా అప్యస్య రూపస్య నిత్యం దర్శనకాంక్షిణః"(11.52) (దేవతలును ఈ రూపాన్ని ఎల్లప్పుడూ చూడగోరుతున్నారు) అని మున్ముందు దేవతలని గురించి చూడగోరుతున్న వారుగా చెప్పటమే తప్ప చూచినవారుగా చెప్పలేదు. కనుక, ఇక్కడ దానికి వ్యతిరేకంగా ఎలా మాట్లాడగలరు? అంటే, అర్జునుడికి తన మహత్త్వాన్ని పూర్తిగా చూపటానికి, యుద్ధం చూడటానికి వచ్చిన దేవాదులలో కొందరికి సర్వేశ్వరుడు దివ్యచక్షుస్సునిచ్చి విశ్వరూపాన్ని చూపించి వారు వణికి పారిపోయినట్లు చూపుతున్నాడు అనే అనుకోవాలి. ఇలా అనుకోకపోతే, "లోకత్రయం ప్రవ్యథితమ్" అని ఇక్కడ చెప్పటం, మున్ముందరి శ్లోకాల్లో దేవతలు మొదలైనవారు ఇతడిని స్తుతించినట్లును, ఆశ్చర్యంతో చూసినట్లును అందరును వణుకుతున్నట్లును చెప్పటం అసంగతమే అవుతుంది. 20.

21. ప్రతిపదార్థం: **అమీ సురసఙ్ఘాః** = ఈ దేవతాగణాలు **త్వా విశన్తి హి** = నీ సమీపానికి వస్తున్నవారుకదా! **కేచిత్** = వారిలో కొందరు **భీతాః** = (చాలా క్రూరమైన తేజస్సుగల నీ రూపాన్నిచూచి) భయపడినవారై **ప్రాఞ్జలయః** = చేతులు జోడించి **గృణన్తి** = తమతమ జ్ఞానానికి తగినట్లు) నిన్ను స్తుతిస్తున్నారు. **మహర్షిసిద్ధసఙ్ఘాః** = మరికొందరు మహర్షులసంఘాలు, సిద్ధుల గణాలు, **స్వస్తి ఇతి ఉక్త్వా** = "మంగళమగుగాక" అని చెప్పి **త్వాం** = నిన్ను **పుష్కలాభిః స్తుతిభిః** = (నీకు తగియున్న) పుష్కలమైన స్తుతులతో **స్తువన్తి** = స్తుతిస్తున్నారు.

**స్వస్తీత్యుక్త్వా మహర్షిసిద్ధసఙ్ఘాః స్తువన్తి త్వాం స్తుతిభిః పుష్కలాభిః ॥ 21**

**భా॥ అమీ సురసఙ్ఘాః- ఉత్కృష్టాః త్వాం విశ్వాశ్రయమవలోక్య హృష్టమనసస్త్వత్సమీపం విశన్తి। తేష్వేవ కేచిదత్యుగ్రమత్యద్భుతం చ తవాకారమాలోక్య భీతాః ప్రాఞ్జలయస్స్వజ్ఞానానుగుణం**

వదాసన్నోపసంహారాభావాత్; పరోక్తస్యావతీర్ణసురసఙ్ఘవిషయత్వస్య *వీక్షన్తే ఇత్యాదిభిర్విరోధాచ్చ; అతోఽత్ర సమీపగమన-రూపసేవాప్రకారోఽభిధీయత ఇత్యభిప్రాయేణాహ-**అమీ సురసఙ్ఘా** ఇత్యాదినా। *కేచిద్భీతా ఇత్యనేన ఘార్ష్ట్యరహితానాం పృథగభిధానాదనేన వాక్యేన అక్షోభ్యాశయా హర్షవన్తో వివక్షితా ఇతి వ్యఞ్జనాయ బ్రహ్మాదీనాం సర్వేషాం దేవానాం సేవార్థాగమనం ప్రథమముచ్యతే। **ఉత్కృష్టా** ఇతి తు సురశబ్దవ్యఞ్జితోక్తిః। వినాశార్థప్రవేశవ్యవచ్ఛేదాయ-హృష్టమనస ఇత్యుక్తమ్। వక్ష్యమాణవక్త్రప్రవేశవ్యవచ్ఛేదాయాహ-**త్వత్సమీప**మితి। *కేచిదితి పృథక్కరణస్య సముదాయవిశేష-సాకాంక్షత్వాత్ *సురసఙ్ఘా ఇతి చ ప్రసక్తత్వాజ్జాత్యన్తరాననువాదాచ్చ **తేష్వేవే**త్యుక్తమ్। **అత్యుగ్రమత్యద్భుతం చే**తి భీత్యాదిహేతుభూతప్రకృతాకారకథనమ్। *పుష్కలాభిరితి వక్ష్యమాణత్వాదిహ తదభావో వివక్షిత ఇత్యభిప్రాయేణ **స్వజ్ఞానానుగుణ**మిత్యుక్తమ్। **స్తుతిరూపాణీ**త్యాదినా *గృణన్తీత్యస్యాపేక్షితకర్మాధ్యాహారః। శ్రుత్యాదిసిద్ధస్తుతిపాఠమాత్ర-

వ్యా. దేవతలును, మహర్షుల, సిద్ధుల, గణాలును సర్వేశ్వరునివద్ద నడచుకొనే ప్రకారాన్ని వివరిస్తున్నాడు. (**అమీ హి త్వా సురసఙ్ఘా విశన్తి**) ఈ దేవతల సంఘాలు నీవద్దకు వచ్చేవారేకదా! "**త్వా విశన్తి**" అన్నదానికి "నీచేత సంహరించబడినవారై నీలో ప్రవేశిస్తున్నారు" అని కొందరు అర్థం చెప్తారు. ఈ శ్లోకంలో తరువాత స్తుతి, అంజలి ఘటించటం అనేవాటినే చెప్పటం జరుగుతున్నది గనుక, ఇక్కడ సంహారాన్ని చెప్పటం వాటితో చేరదు. దుర్యోధనాదుల వలె దేవతలకి ఇక్కడ సంహారం ఎదురవటం లేదు. దేవలోకంనుండి దిగి వచ్చిన దేవతలుకూడా విశ్వరూపంతాలూకు తేజస్సుచేత సంహరించబడుతున్నారని చెప్పటం, తరువాతి శ్లోకంలో "**వీక్షన్తే**" అని వారు విశ్వరూపాన్ని చూసినట్లు చెప్పటంతో ఇది కుదరదు. కనుక ఇక్కడ "**త్వా విశన్తి**" అన్నది సమీపానికి వస్తున్నారు అనే అర్థంవస్తుంది. తరువాతి పాదంలో దేవతలలోనే కొందరిని భయపడినవారిగా చెప్పటంచేత భయం లేనివారు, సర్వేశ్వరుడి సమీపానికి పోయి సమ్మానికీ ఆశ్రయమైన విశ్వరూపాన్ని సేవించి ఆనందించిన మనసుగలవారైన బ్రహ్మాది గొప్పదేవతలని "**సురసఙ్ఘాః**" అని చెప్పుతున్నట్లు తీసికోవాలి. (**కేచిత్ భీతాః ప్రాఞ్జలయో గృణన్తి**) వారిలో కొందరు మహాతేజస్సుగలదీ, ఆశ్చర్యావహమైనదీ అయిన నీ రూపాన్ని చూచి భయపడినవారై చేతులుజోడించి తమతమతజ్ఞానానికి తగినట్లు నిన్ను స్తుతిస్తున్నారు. "**కేచిత్**" (కొందరు) అనే పదం ఏ సముదాయంలో కొందరు అనే ప్రశ్నకి సమాధానాన్ని ఎదురు చూస్తున్నది. మొదటిపాదంలో "**సురసఙ్ఘాః**" అని చెప్పబడిన దేవసముదాయంలో కొందరు అని గ్రహించటమే ఉచితం. ఇతరసముదాయాలనిగురించి ఇక్కడ ప్రసంగించలేదు. "**భీతాః**" అని వీరిని భయపడినవారుగా చెప్పటానికి కారణం ఆ తేజస్సు మహాభీకరమైనదిగా ఉండి ఆశ్చర్యావహకమైన విశ్వరూపాన్నిచూడటమే. "**గృణన్తి**" (స్తుతించుచున్నారు) అని చెప్పబడిన స్తుతికర్తలు వెనుక చెప్పినట్లు దేవతలలో తక్కువవర్గానికి చెందినవారుగనుక, శ్లోకపు ఉత్తరార్ధంలో "మహర్షిసిద్ధసంఘాలు నిండైన స్తుతులచేత స్తుతిస్తున్నారు" అని విశేషణప్రయోగం చేసినట్లు ఇక్కడ చెప్పలేదుగనుకను, "**అవరవర్ తామ్ తామ్ అతీన్దవాతేత్తి**- వారివారి జ్ఞానానికి తగినట్లు స్తుతించి"(ము.తిరు.వం.14) అన్నరీతిలో తమతమజ్ఞానానికి తగినట్లు స్తుతించటాన్ని చెప్పుతున్నట్లు "**గృణన్తి**" అనే పదానికి అర్థంచెప్పుకోవాలి. "ప్రాఞ్జలయః" అన్నది భయంచేత అంజలిఘటించటాన్ని చూపుతున్నది. (**గృణన్తి**) "చెప్పుతున్నారు" అనే అర్థం వస్తున్నా, ఇది స్తుతిప్రకరణంగనుకను, "**ప్రాఞ్జలయః**" అని చేతులు జోడించి నిలిచినట్లు చెప్పటంచేతను "స్తుతివాక్యాలను చెప్తున్నారు" అని అర్థం చెప్పుకోవాలి. అందులోనూ, భయపడిన వీరు తమంతతాము ఆ సమయంలో స్తుతులను రచించి పాడినట్లు చెప్పటం తగదు గనుక, వేదం మొదలైన శాస్త్రాల్లో కనబడే స్తుతులను ఉచ్చరిస్తున్నారు అని తీసికొనటమే ఉచితం. ఈవిధంగా స్తుతులను ఉచ్చరించినట్లు చెప్పటంచేత "**కేచిత్**" అని చెప్పబడిన వీరు దేవతలే అని తెలుస్తున్నది. 36వ శ్లోకంలో "**రక్షాంసి భీతాని దిశో ద్రవన్తి**" అని రాక్షసులు మొదలైన ప్రతికూలులు భయపడి పారిపోతున్నారనే చెప్పబడింది. రెండవపాదంలో చెప్పబడినవారికి మంగళాశాసనం చేసి పూర్ణమైన స్తుతులతో

**స్తుతిరూపాణి వాక్యాని గృణన్తి-ఉచ్చారయన్తి। అపరే మహర్షిసఙ్ఘాస్సిద్ధసఙ్ఘాశ్చ పరావరతత్త్వ యాథాత్మ్యవిదః స్వస్తీత్యుక్త్వా పుష్కలాభిర్భగవదనురూపాభిః స్తుతిభిః స్తువన్తి॥ 21 ॥**

***రుద్రాదిత్యా వసవో యే చ సాధ్యా విశ్వేఽశ్వినౌ మరుతశ్చోష్మపాశ్చ।***
***గన్ధర్వయక్షాసురసిద్ధసఙ్ఘా వీక్షన్తే త్వాం విస్మితాశ్చైవ సర్వే ॥ 22***

పరత్వాయాహ-**ఉచ్చారయన్తీ**తి। ఏతేనాపి *కేచిదిత్యస్య దేవవిశేషవిషయత్వం సిద్ధమ్, అన్యేషాం తు భూతానాం పలాయనస్య వక్ష్యమాణత్వాత్। *మహర్షీత్యాదినా పృథగ్వ్యపదేశవిశేషణాదిఫలితమపరశబ్దేన వ్యఞ్జితమ్। మహర్షిసఙ్ఘాః-భృగ్వాదిగణాః; సిద్ధసఙ్ఘాః-సనకముఖ్యాః; మహర్షిత్వాదిసూచితం పుష్కలస్తుతిహేతుమాహ-**పరావరతత్త్వయాథాత్మ్యవిద** ఇతి। *జితం తే ఇత్యాదివత్ భక్తిపరవశానాం మఙ్గళాశాసనం వా, సేవ్యసందర్శనమాత్రే సేవకస్య వక్తవ్యః స్వస్తిశబ్దః; స్తుతిస్తు తదనన్తరం గుణప్రకర్షోక్తిః। అత ఏవ గోబ్రాహ్మణేభ్యో జగతో వా స్వస్తీతి పరోక్తం ప్రకృతాసఙ్గతమ్। అత్ర స్తుతేః పౌష్కల్యం ప్రామాణికసర్వేశ్వరత్వాదికథనమిత్యభిప్రాయేణాహ-**భగవదనురూపాభి**రితి॥ 21 ॥

స్తుతిస్తున్నారని చెప్తున్నది శ్లోకపు ఉత్తరార్ధం. (**మహర్షిసిద్ధసంఘాః**) పూర్వార్ధంలో చెప్పబడిన దేవతలకంటే వేరైన మహర్షిగణాలు, సిద్ధగణాలును. మహర్షిగణాలంటే భృగుమహర్షి మొదలైనవారు. సిద్ధుల కూటం అంటే సనకులు సనందనులు మొదలైనవారు. వీరు మహర్షులుగనుకనూ, సిద్ధులు గనుకనూ పరతత్త్వమైన సర్వేశ్వరుడిని గురించి, అవరతత్త్వములైన చేతనాచేతనాలను గురించి యథావస్థితజ్ఞానం కలవారని తెలుస్తున్నది. ఈ యథావస్థితజ్ఞానం కలగటాన్ని ఉత్తరార్ధంలో మిగిలినభాగం చూపుతున్నది. (**స్వస్తీత్యుక్త్వా**) "**జితన్తే**" అన్నట్లు భక్త్యతిశయంచేత మంగళాశాసనం చేసి. లేదా, "సేవించదగినవానిని దర్శించగనే సేవించినవాడు చెప్పవలసిన "**స్వస్తి**" అనే వచనాన్ని చెప్పి" అనే అర్థం చెప్పవచ్చు. "మహామతులకు జ్ఞానం బాగా పక్వతచెంది అతిశయించినభక్తిచేత అస్థానే భయశఙ్క కలిగి సర్వేశ్వరుడికి మంగళాశాసనం చేయటం జరుగుతుంది" అని తెలియని కొందరు "గోబ్రాహ్మణులకు, లోకానికీ మంగళము కలుగుగాక" అని సర్వేశ్వరుడిని ప్రార్థిస్తున్నట్లు భాష్యంచెప్పటం ప్రకరణానికి విరుద్ధం. (**పుష్కలాభిః స్తుతిభిః త్వాం స్తువన్తి**) తమ జ్ఞానానికి తగినట్లు నీకే తగియుండే పూర్ణమైన స్తోత్రాలతో నిన్ను స్తుతిస్తున్నారు. '**గుణినిష్ఠగుణాభిధానం స్తుతిః**" (గుణములు నిండుగానున్నవాని గుణములను చెప్పటమే స్తుతి అనబడును) అనబడే స్తుతి సకలకల్యాణగుణములనుగల సర్వేశ్వరుడి విషయంలోనే పూర్ణతకలిగినదౌతుందిగదా! 21

22.ప్రతిపదార్థం: **రుద్రాదిత్యాః** =(పదకొండుమంది)రుద్రులురు, (పన్నెండుమంది) ఆదిత్యులును **వసవః** = ఎనమండుగురు వసువులును **యే చ విశ్వే సాధ్యాః** = సాధ్యదేవతలందరును **అశ్వినౌ** = ఇద్దరు అశ్వినీ దేవతలును **మరుతః చ** = నలభైతొమ్మండుగురు మరుత్తులును **ఊష్మపాః చ** = పితరులును **గన్ధర్వయక్షాసురసిద్ధసఙ్ఘాః** = గంధర్వుల, యక్షుల, అసురుల, సిద్ధుల సంఘములైన **సర్వే చైవ** = వీరందరును **విస్మితాః** = ఆశ్చర్యమును పొందినవారై **త్వాం** = నిన్ను **వీక్షన్తే** = చూచుచున్నారు.

వ్యా. ముప్పదిమూడుకోట్లదేవతలును, పితరులును గంధర్వులు మొదలైనవారును నిన్ను ఆశ్చర్యముతో చూచుచున్నారని చెప్తున్నాడు. (**రుద్రా ఆదిత్యా వసవః అశ్వినౌ**)పదకొండుమంది రుద్రులు, పన్నెండుమంది ఆదిత్యులు ఎనమండుగురు వసువులు, ఇద్దరు అశ్వినీదేవతలును. ఈ ముప్పైమూడు వర్గాలూ ముప్పైమూడుకోట్ల దేవతలకును నాయకులు. "ఎణ్మర్ పతినొరువర్ ఈరఱువర్ ఓర్ ఇరువర్-ఎనమండుగురు వసువులు, ఏకాదశరుద్రులు, ద్వాదశాదిత్యులు, అద్వితీయులైన అశ్వినీదేవతలిద్దరును" (ము.తి.అం.52) అని పొయ్కై ఆళ్వారును, "ముప్పత్తు మూవర్-ముప్పైమూడువర్గాలదేవతలు మొదలైనవారు,(తిరుప్పావై-20)అని ఆణ్డాళ్‌ను, "విఱియన్ మక్కళుమ్, మాశిల్ ఎణ్‌మరుమ్, పతినొరు కపిలరుమ్ తామా ఇరువరుమ్" (పరిపాడల్-3) (కశ్యపప్రజాపతియొక్క సంతానమైన పన్నెండుగురు ఆదిత్యులును, దోషంలేని అష్టవసువులు, పదకొండుగురు రుద్రులు, గొప్పదైన

భా॥ ఊష్మపాః-పితరః, ఊష్మభాగా హి పితరః(అష్ట.1.3.10.61) ఇతి శ్రుతేః। ఏతే సర్వే విస్మయమాపన్నాస్త్వాం వీక్షన్తే ॥ 22 ॥

**రూపం మహత్తే బహువక్త్రనేత్రం మహాబాహో బహుబాహూరుపాదమ్।**
**బహూదరం బహుదంష్ట్రాకరాలం దృష్ట్వా లోకాః ప్రవ్యథితాస్తథాహమ్॥ 23**

భా॥ బహ్వీభిర్దంష్ట్రాభిరతిభీషణాకారం లోకాః పూర్వోక్తాః ప్రతికూలానుకూలమధ్యస్థాస్త్రివిధాః

22.తా.చం.॥ దేవజాతిభేదసమభివ్యాహారానుగుణమూష్మపశబ్దార్థమాహ-**పితర** ఇతి॥ 22 ॥

23.తా.చం.॥ రుద్రాదిత్యా ఇత్యాదినా విస్మయ ఉక్తః; *రూపం మహత్తే ఇతి భీతిరుచ్యతే। పూర్వోక్తలోకత్రయ శబ్దస్యాత్రత్యలోకశబ్దస్య చ ప్రత్యభిజ్ఞైకవిషయత్వం దర్శయతి-**లోకాః పూర్వోక్తా** ఇతి। ఇదమీదృశమితి ప్రకారిణః

ఆడగుఱ్ఱానికి సూర్యుడినుండి పుట్టిన అశ్వినీదేవతలు ఇద్దరును) అని సంగకాలపు తమిళగ్రంథకర్తలు ఈ ముప్పైమూడు రకాలవారినిగురించి చెప్పేరు. (యే చ విశ్వే సాధ్యాః) "యత్ర పూర్వే సాధ్యాః సన్తి దేవాః"(పు.సూ.) అని పరమపదంలో ప్రాప్యులుగా చెప్పబడిన నిత్యసూరులను చెప్పేది కావచ్చు. గొప్పవారైన దేవతలలో ఒకరకమైన వారిని చెప్పినట్లు కూడా కావచ్చు. (మరుతశ్చ) "మరీచిర్మరుతామస్మి"(10.21) అన్న శ్లోకవ్యాఖ్యానంలో వివరించబడిన నలభైతొమ్మండుగురు మరుత్తులనబడే వాయువులును. (ఊష్మపాశ్చ) పితరులును. "*ఊష్మభాగా హి పితరః"(యజుఅష్ట.1.3.10.61) (ఊపిరిని) పంచుకొనిన వారుగదా పితరులు) అని వేదంలో చెప్పబడుతున్నట్లు ఈ పదం పితృదేవతలను చెప్పుతున్నది. దేవజాతితోబాటు చెప్పటంచేత "ఊష్మపాః" అనే పదం ఈ లోకంలో ఊపిరిని త్రాగుతున్నవారిని చెప్పకుండా పితృలోకంలో ఉండే పితృదేవతలను చెప్పటమే ఉచితం. (గన్ధర్వయక్షాసురసిద్ధసఙ్ఘాః) గంధర్వులు, యక్షులు, అసురులు, సిద్ధులు అనేవారి సంఘాలు. (సర్వేచైవ) వెనుక చెప్పిన వీరందరును. (విస్మితాః త్వాం వీక్షన్తే) అత్యాశ్చర్యకరమైన నీ విశ్వరూపాన్ని దర్శించటంవలన విస్మితులైనవారు. వేసిన కన్ను వేసినట్లే ఉంచి నిన్ను చూస్తూనే ఉండిపోయారు. "విశ్వే" అనే పదం విశ్వేదేవతలను చెప్తున్నట్లు వాడికేసరి జీయరువారి మనోగతం. 22

23.ప్రతిపదార్థం: మహాబాహో = పొడవైన, విశాలమైన బాహువులు గలవాడా! బహువక్త్రనేత్రం = ఎన్నో నోళ్ళు, కళ్ళు గల, బహుబాహూరుపాదం = ఎన్నో చేతులను, తొడలును కాళ్ళనుగల, బహూదరం = ఎన్నో ఉదరములు గల, బహుదంష్ట్రాకరాళం = ఎన్నో దంతములుగలిగి భయంకరముగానున్న మహత్ = అతిపెద్దదైన తే రూపం = నీ రూపమును దృష్ట్వా = చూచి లోకాః = లోకులందరును ప్రవ్యథితాః = చాలా భయము చెందిరి తథా అహమ్ = అటులనే నేనును భయపడుచున్నాను.

వ్యా. వెనుకటి శ్లోకంలో "అందరును ఆశ్చర్యమును పొందిరి" అని చెప్పబడింది. ఈ శ్లోకంలో "అందరును భయపడుచున్నారు" అని చెప్పబడుతున్నది. (మహాబాహో) "అలం పురిన్ద నెడున్దడక్కైయమరర్ వేన్దన్- యాచించేవారు(చాలుచాలు)అనేటట్లుగా దానంచేసే, పొడవైన విశాలమైన శ్రీహస్తములుగల నిత్యసూరుల

*ఊష్మశబ్దానికి వేడిమి, ఆవిరి అనే అర్థాలుమాత్రమే కనిపిస్తున్నవి. ఉయిర్ అనే తమిళపదానికి పర్యాయంగా ఊష్మశబ్దాన్ని చెప్పే అవకాశం లేదు. అణుప్రమాణమైన ఆత్మకు భాగంగా ఉన్నట్టు చెప్పటం ఎలా? అలాగే, ఆత్మ(జీవుడు) అంశాంశిభావంతో పరమాత్మకు మాత్రమే అంశభూతుడుకదా! పితృదేవతలకు ఈ ఆత్మ అంశం ఎలా కాగలదు? పితరులు జీవకోటిలోనివారైనపుడు వారికి వేఱొక జీవుడితో అంశాంశిభావం ఉండదు. పై వివరణాన్నిబట్టి పితరులు ఊష్మమును(పిండగతమైన వేడిని/ఆవిరిని) స్వీకరించేవారుగనుక వాటికి సమర్పించిన పిండంలో అది అణగారేవఱకు సేవిస్తూ ప్రతీక్షించమని ఆ వాక్యానికి తాత్పర్యంగా తెలుస్తున్నది. పిండగత ఊష్మాన్ని మాత్రమే పానంచేస్తారు(స్వీకరిస్తారు)గనుక పితరులు ఊష్మపులు అవుతారు. ఈ అభిప్రాయంతోనే భాష్యకారులు పై శ్రుతివాక్యాన్ని ఉదాహరించినట్లు కనబడుతున్నది(ఊష్మభాగశబ్దానికి డా. కందాళ లక్ష్మీనారాయణగారి వివరణం)

?

**సర్వ ఏవాహం చ తవేదమీదృశం రూపం దృష్ట్వా అతీవ వ్యథితా భవామః॥ 23 ॥**

**నభస్స్పృశం దీప్తమనేకవర్ణం వ్యాత్తాననం దీప్తవిశాలనేత్రమ్।**
**దృష్ట్వా హి త్వా ప్రవ్యథితాన్తరాత్మా ధృతిం న విన్దామి శమం చ విష్ణో॥ 24**

**భా॥ నభశ్శబ్దః *తదక్షరే పరమే వ్యోమన్(నా) *ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్(నా),**

ప్రకారాణాం చ నిర్దేశః। ప్రస్థానప్రసరణాదిషు ప్రశబ్దస్య నిషేధపరత్వదర్శనాత్ *ప్రవ్యథితాః ఇత్యత్ర తద్వ్యుదాసాయాహ- **అతీవే**తి। **వ్యథితాః**-చలితాః, భీతా వా॥ 23 ॥

24.తా.చం.॥ ఆకాశపర్యాయాణామనేకేషాం పరస్మిన్ పదే ప్రయోగమభిప్రేత్యాహ-**నభశ్శబ్ద** ఇతి। **త్రిగుణే**తి విశేషణాత్పరమవ్యోమ్నశ్శుద్ధసత్త్వమయత్వసూచనమ్; అత్ర ప్రసిద్ధప్రాకృతాకాశపరత్వే, గార్గివిద్యోక్తాకాశశబ్దవన్మూల-ప్రకృతివిషయత్వే వా కో దోష ఇత్యత్రాహ-**సవికారస్యే**తి। *ఇహైకస్థం జగత్కృత్స్నం....యచ్చాన్యద్ద్రష్టుమిచ్ఛసి(7) *బహూన్యదృష్టపూర్వాణి పశ్య(6) ఇత్యాదికం హ్యుక్తమితి భావః। హేత్వన్తరమాహ-**ద్యావాపృథివ్యో**రితి।

నిర్వాహకుడు" (తిరు.నెడు.6) అని చెప్పినట్లు పొడవైన, గుండ్రని,బలిష్ఠములై, పరమపురుషత్వాన్ని చూపించే శ్రీహస్తములు గలవాడా! (**బహువక్త్రనేత్రం**) ఎన్నో ముఖములును, కళ్ళును ఉన్న, (**బహుబాహూరుపాదం**) ఎన్నో చేతులు, తొడలు, కాళ్ళూ గల, (**బహూదరం**) పలు ఉదరములు గల. ఒకే రూపంలో ఎన్నో ఉదరాలు, కాళ్ళు మొదలైనవి ఉండటం ఎలా సాధ్యం? అనే ప్రశ్నకి సమాధానం పందొమ్మిదవ శ్లోకవ్యాఖ్యానంలో చూపబడింది. (**బహుదంష్ట్రాకరాళం**) అనేకములైన దంతములుగల రూపం గనుక అతిభయంకరంగా ఉన్నది. (**మహత్**) చాలాపెద్దదియైన, (**తే రూపం**) నీ రూపమును, (**దృష్ట్వా**)చూచి. (**లోకాః ప్రవ్యథితాః**) ఇరవయ్యవ శ్లోకంలో "**లోకత్రయం ప్రవ్యథితం**" అన్నప్పుడు చెప్పినట్లే ప్రతికూలులు, అనుకూలులు, రెండూ లేని మధ్యస్థులు అని మూడురకాల లోకులు అందరూ చాలా వణుకుతున్నారు. (**ప్రవ్యథితాః**) "**ప్రస్థానం ప్రస్మరణం**" మొదలైనస్థలాల్లో "ప్ర" అనే ఉపసర్గకి వ్యతిరేకార్థమున్నా, ఆ అర్థం ఇక్కడ కుదరదుగనుక, ఆ ఉపసర్గకి మిక్కిలి(చాలా ఎక్కువగా) అనే అర్థం గ్రహించి "మిక్కిలి(చాలా ఎక్కువగా) భయపడుతున్నారు" అని అర్థం తీసుకొనబడింది. (**తథా అహమ్**) ఆవిధంగానే నేనుకూడా చాలా భయపడుతున్నాను. 23.

24.ప్రతిపదార్థం:**విష్ణో** = హే విష్ణో! **నభస్స్పృశం** = పరమపదమును తాకుచు నిలచి, **దీప్తం** = కాంతులు వెదజల్లుతున్న, **అనేకవర్ణం** = ఎన్నో వర్ణములు గల, **వ్యాత్తాననం** = బాగా తెలిచిన నోరుగల, **దీప్తవిశాలనేత్రం** = కాంతులు వెదజల్లుతున్న విశాలమైన నేత్రములనుగల **త్వా** = నిన్ను **దృష్ట్వా** = చూచి, **ప్రవ్యథితాన్తరాత్మా** = చాలి భయపడిన మనసుగల నేను, **ధృతిం** = శరీరమును నిలుపుట, **శమం చ** = మనసు ఇంద్రియములను నిలిపియుంచుటను **న విన్దామి హి** = పొందలేదుగదా.

వెనుకటి శ్లోకంలో "అందరూ భయపడుతున్నారు, నేనుకూడా అలాగే" అని చెప్పేడు. 'నేనుకూడా అలాగే' అన్నదాన్ని వివరిస్తూ, ఈ శ్లోకంలో నేను భయపడిన మనస్సుతో, శరీరేంద్రియాలు ధరించలేకున్నాను" అంటున్నాడు అర్జునుడు. (**నభస్స్పృశమ్**)పరమపదాన్ని స్పృశిస్తున్నవానిని. నభశ్శబ్దం ఆకాశాన్నికదా చెప్తుంది లేక పరమపదాన్ని చెప్తుందా? అంటే "**తదక్షరే పరమే వ్యోమన్**" (తై.నా.1.2) (ఆ పరమాత్మవస్తువు నశించనిదైన పరమాకాశంలో వేంచేసియున్నది) "**యో అస్యాధ్యక్షః పరమే వ్యోమన్**" (యజు.అష్ట. 2.8.9.6) (ఏ పరమాత్మ పరమాకాశమనే పరమపదంలో వేంచేసి, ఈ లీలావిభూతిని నడిపిస్తున్నాడో) అనే శ్రుతుల్లో ఆకాశాన్ని చెప్పే '**వ్యోమ**'శబ్దం పరమాకాశమైన పరమపదాన్ని చెప్పటం కనబడుతున్నది. అదేవిధంగా **నభ**శ్శబ్దం ఇక్కడ పరమపదాన్ని చెప్పుతున్నది అని గమనించదగును. నభశ్శబ్దం ప్రసిద్ధిచెందిన ప్రాకృతమైన ఆకాశాన్నే చెప్పుతున్నదిగదా! గార్గివిద్యలో ఆకాశమనబడే మూలప్రకృతిని చెప్తున్నది గనుక ఆవిధంగా అర్థం తీసుకొంటే తప్పేమిటి? అంటే,

**క్షయన్తమస్య రజసః పరాకే (యజు. 2. 2. 12. 68), *యో అస్యాధ్యక్షః పరమే వ్యోమన్ (అష్ట. 2. 8. 9. 6) ఇత్యాదిశ్రుతిసిద్ధత్రిగుణప్రకృత్యతీతపరమవ్యోమవాచీ, సవికారస్య ప్రకృతితత్త్వస్య, పురుషస్య చ సర్వాస్థస్య కృత్స్నస్యాశ్రయతయా నభస్స్పృశమితి వచనాత్, ద్యావాపృథివ్యోరిదమన్తరం హి వ్యాప్తమితి పూర్వోక్తత్వాచ్చ। దీప్తమనేకవర్ణం వ్యాత్తాననం దీప్తవిశాలనేత్రం, త్వాం దృష్ట్వా ప్రవ్యథితాన్తరాత్మా –**

ప్రసిద్ధద్యుపృథివ్యాదిసర్వలోకవ్యాపకత్వం హి తత్రోక్తమ్; అన్యథా పునరుక్తిస్స్యాత్; అతః ప్రకృతిపురుషాదిసర్వాశ్రయవేషేణ నభస్స్పృక్త్వోక్తిః అప్రాకృతవ్యోమస్పర్శిత్వవిషయేతి భావః। అనేకవర్ణత్వమిహ ప్రతినియతానన్తావయవవిశేషవర్తిభిస్సిత-రక్తాదిభిర్వర్ణై కిమ్మీరత్వమ్; తథైవ హ్యన్యత్ర శ్రీవిశ్వరూపవిగ్రహస్యానేకవర్ణత్వముక్తమ్; అన్నమయాద్యపేక్షయా మనోమయస్యాన్తరత్వాచ్చేతనస్వరూపవిషయత్వే ప్రవ్యథితశబ్దాదనతిరిక్తప్రయోజనత్వాదత్రాన్తరాత్మశబ్దేన మనోవివక్షిత-మిత్యభిప్రాయేణోక్తమ్-**అత్యన్తభీతమనా** ఇతి। అచేతనేఽప్యన్తఃకరణే భీతివ్యపదేశశ్చేతనత్వారోపేణ భీత్యతిశయద్యోతనార్థః।

ఈ విశ్వరూపం "ఇహైకస్థం జగత్ కృత్స్నమ్"(7) అని ఆరంభమయే శ్లోకంలో చెప్పినట్లు ఆకాశం మొదలైన అన్ని వికరించినపదార్థాలనీ, వాటికి మూలమైన ప్రకృతినీ, మేలుకొనటం మొదలైన అన్నిదశలలోను ఉన్న జీవుడినీ తనలో పెట్టుకొన్నది. "బహూన్యదృష్టపూర్వాణి పశ్య" (6) అని చెప్పినట్లు ఈ లీలావిభూతిలో మనం చూడని వస్తువులనెన్నింటినో తనలో ఉంచుకొన్నది. అటువంటి ఈ విశ్వరూపం ఆకాశాన్ని స్పృశిస్తున్నది అని చెప్పినప్పుడు ఆ ఆకాశం ఆ విశ్వరూపంలో ఇమిడియున్న ప్రాకృతాకాశం కాలేదు. త్రిగుణమయమైన ఈ లీలావిభూతికి ఆవలనున్న పరమాకాశమే కాగలదు. "ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్" (పు. సూ. 2. 2) (తమోగుణమున్న తమస్సుకు(మూలప్రకృతికి)ఆవలనున్న పరమపదంలో సూర్యుడివలె తేజస్సును కలిగియున్నవాడు వేంచేసియుండే పరమపురుషుడిని) "క్షయన్తమస్య రజసః పరాకే"(యజు. 2. 2. 12. 68) (ఈ రజోగుణమున్న ప్రకృతికి ఆవలనున్న పరమపదంలో వేంచేసియున్నవానిని) అనిన్నీ వేదవాక్యాలు రజస్తమోగుణాలతో నిండిన ఈ ప్రకృతిమండలానికి ఆవలనున్న పరమాకాశం అనే పరమపదం ఉండటాన్ని దృఢపరుస్తున్నవి. కనుక ఈ శుద్ధసత్త్వమయమైన పరమాకాశమే ఇక్కడ నభశ్శబ్దంచేత చెప్పబడుతున్నదని గ్రహించాలి. అంతేకాదు, "ద్యావాపృథివ్యోరిదమన్తరం హి వ్యాప్తమ్(20) అనే శ్లోకంలో ఊర్ధ్వలోకాలకీ, అధోలోకాలకీ మధ్యనున్న ఆకాశం విశ్వరూపంచేత వ్యాపించబడినదిగా చెప్పబడింది. ఆ విశ్వరూపం ఒక ఆకాశాన్ని స్పర్శిస్తున్నది అని చెప్పేటప్పుడు ఆ ఆకాశం వ్యాపించబడిన ప్రాకృతాకాశంకంటే వేరైన పరమాకాశమే కావాలి. (దీప్తం) ప్రకాశిస్తున్నవానిని. "దివిసూర్యసహస్రస్య"(12) అనే శ్లోకంలో ఈ విశ్వరూపంతాలూకు తేజస్సు వేలమంది సూర్యుల తేజస్సుకి సాటియైనదని చెప్పబడిందిగదా! (అనేకవర్ణం) ఎఱ్ఱతామరలవంటి విశాలమైన నేత్రములు, పండిన దొండపండు వంటి పెదిమలు, ఎఱ్ఱతామరలవంటి శ్రీహస్తాలు, ఎఱ్ఱతామరలవంటి శ్రీపాదాలు, నీలమైన శరీరాన్నీ, లోపల తెల్లని దంతములకాంతినిగల ఎఱ్ఱని నోటిని, వక్షస్థలంమీద హిరణ్యవర్ణియైన శ్రీదేవిని, అనేకానేక ఆభరణాలను వైజయంతీవనమాలనిగల ఈ విశ్వరూపం అనేకములైన వర్ణములని గలదిగా ఉంటుందిగదా! ఇతరప్రదేశాల్లోకూడా విశ్వరూపాన్ని వర్ణించేటప్పుడు అది ఎన్నో వర్ణములు గలదని చెప్పబడింది గదా! (వ్యాత్తాననం) "పొంగార్ కడలుమ్ పొరుప్పుమ్ నెరుప్పుమ్ నెరుక్కి పుకప్పొన్మిడఱత్తనైపోతు అఙ్గాన్దవన్– పొంగుతున్న సముద్రాలును, కొండలు, అగ్ని అనే ఇవన్నీ (ప్రళయాపదలో) ఒకదానిమీదనొకటిగా లోపలికి పోయేంతవరకూ ఉదరాన్ని(నోటిని) తెరుస్తున్నవాడుగదా (పె. తి. మొ. 10. 6. 1) అని చెప్పినట్లు ప్రళయకాలంలోవలె బాగా తెరిచిన నోటిని గలవానిని. (దీప్తవిశాలనేత్రం) "తస్య యథా కప్యాసం పుణ్డరీకమేవమక్షిణీ"(ఛాం. 1. 6. 7) (ఆ పరమపురుషుడికి సూర్యుడిచేత వికసింపచేయబడిన తామరపుష్పపు రేకులవంటి రెండు నేత్రములు గలవు) "కణ్కళ్ శివన్దు పెరియవాయ్– (ఆళ్వారులను సంశ్లేషించినందువలన కలిగిన అమితమైనప్రీతిచేత) నేత్రములు ఎఱ్ఱపడి(వాత్సల్యంచేత), బాగా తెరవబడిన నోటిని గల" (తి. వా. మొ. 8. 8. 1), "కరియవాకి ప్పుడైపరన్దు మిళిర్న్దు శెవ్వరియోడి నీణ్డవప్పెరియవాయ కణ్కళ్– నల్లని వర్ణంగలవై, విశాలములైన ప్రకాశిస్తున్న ఎఱ్ఱటి జీరలు వ్యాపించియున్న పొడవాటివి పెద్దవీ

**అత్యన్తభీతమనాః ధృతిం న విన్దామి- దేహస్య ధారణం న లభే; మనసశ్చేన్ద్రియాణాం చ శమం న లభే। విష్ణో- వ్యాపిన్। సర్వవ్యాపినం అతిమాత్రమత్యద్భుతమతిఘోరం చ త్వాం దృష్ట్వా ప్రశిథిల సర్వావయవో వ్యాకులేన్ద్రియశ్చ భవామీత్యర్థః॥ 24 ॥**

*దంష్ట్రాకరాళాని చ తే ముఖాని దృష్ట్వైవ కాలానలసన్నిభాని।*
*దిశో న జానే న లభే చ శర్మ ప్రసీద దేవేశ జగన్నివాస॥* **25**

**భా॥యుగాన్తకాలానలవత్సర్వసంహారే ప్రవృత్తాన్యతిఘోరాణి తవ ముఖాని దృష్ట్వా దిశో న**

---

*న లభే చ శర్మ(25) ఇతి సుఖస్య వక్ష్యమాణత్వాత్ ధృతిశబ్దోऽత్ర న ప్రీతిపర్యాయసుఖవిశేషవిషయః; ధారణే చ ప్రసిద్ధోऽయమ్; అతో ధార్యానిర్దేశేऽపి ప్రకరణాదర్థస్వభావాచ్చ దేహవిషయమిదం ధారణమిత్యభిప్రాయేణ **దేహస్య ధారణ**మిత్యుక్తమ్। **మనశ్చేన్ద్రియాణాం** చేత్యపి సామర్థ్యాచ్ఛమశబ్దప్రసిద్ధ్యా చ లబ్ధమ్; అన్యథా అత్రాపి పునరుక్తిస్స్యాదితి భావః। విష్ణుశబ్దస్యాత్ర సంజ్ఞామాత్రపరత్వాదప్యుపయుక్తనిర్వచనసిద్ధార్థపరత్వముచితమిత్యభిప్రాయేణాహ-**వ్యాపిన్ని**తి। పిణ్డితార్థమాహ-**సర్వవ్యాపిన**మితి। అతిమాత్రం-మహాపరిమాణమిత్యర్థః॥ 24 ॥

25.తా.చం.॥ అవయవాన్తరేభ్యో ముఖానామతిభీషణత్వవ్యఞ్జనాయ *దంష్ట్రేతి శ్లోకః; స్వస్యాతిభీతత్వ-

---

(అయిన ఆ దివ్యమైన నేత్రాలు)" (అమలనా.8) అని ఉభయవేదాలచేతనూ ఘోషించబడిన మహాతేజస్సుని వీస్తున్న విశాలమైన నేత్రములు గలవానిని. (**త్వా దృష్ట్వా**) అటువంటి నిన్ను చూచి. (**ప్రవ్యథితాన్తరాత్మా**) చాలా భయపడిన మనసుగలవాడై ఈ అన్తరాత్మశబ్దం జీవస్వరూపాన్ని చెప్పేదికాదా? అంటే ప్రవ్యథితః అంటేనే ఆ అర్థం సిద్ధిస్తున్నప్పుడు అన్తరాత్మా శబ్దం వ్యర్థమౌతుంది. కనుక, గీతలోకూడా, ఇంకా చాలా గ్రంథాల్లోవలెనే, ఆత్మశబ్దం మనస్సుని చెప్తున్నదనే భావించాలి. అన్నమయ ప్రాణమయములకంటే, మనోమయం సూక్ష్మమైనదై వాటిలో ఉండేది గనుక, మనస్సుని అంతరాత్మా అని చెప్పవచ్చును. ఈ విధంగా ప్రవ్యథితాన్తరాత్మా అంటే చాలా భయపడిన మనసుగలవాడు అని అర్థం చేసుకొనవలెను. అచేతనమైన మనసును భయపడినట్లు చెప్పటం చేతనసమాధిచేతనే. ఈ విధంగా చైతన్యాన్ని తెచ్చిపెట్టుకొని చెప్పటం భయం అపరిమితమైనదని చెప్తున్నది. (**ధృతిం న విన్దామి**) దేహధారణని కలిగినవాడినిగా ఉండలేకపోతున్నాను. ధృతిశబ్దం ప్రీతిని కూడా చెప్పినా, "**న లభే చ శర్మ**" (25) అని తరువాతి శ్లోకంలో తాను సుఖాన్ని పొందలేదని చెప్పబోతున్నాడు గనుక ఇక్కడ ధృతిశబ్దం సుఖంలో ఒకరకమైన పప్రీతిని చెప్పటం కుదరదు. కనుక, ధృతిశబ్దానికి ఇక్కడ ధారణం అనే అర్థమే తీసికొనదగినది. నాయొక్క ధారణం అని చెప్పకపోయినా, ప్రకరణబలంచేతను అర్థస్వభావంచేతనూ దేహధారణమే ఇక్కడ ధృతిశబ్దంచేత చెప్పబడుతున్నదని తీసుకొనవలెను. (**శమం చ న విన్దామి**) శమశబ్దం మనసును, ఇంద్రియాలనూ కలిగియుండటాన్ని చెప్తున్నది. దేహధారణని చెప్పిన తరువాత మనసు, ఇంద్రియాలను ధరించి నిలుచుట లేదు అని శమశబ్దానికి అర్థంగా తీసుకొనటమే ఉచితం. ఈ విధంగా మనస్సు ఇంద్రియాలను ధరించి ఉండలేకపోతున్నాను అని చెప్తున్నట్లు అయింది. ఇలా కాకపోతే పునరుక్తి వస్తుంది. (**విష్ణో**) సర్వవ్యాపియైనవాడా! కేవలం పేరును చెప్తున్నట్లు తీసికొనటంకంటే, "**విష్లు వ్యాప్తౌ**" అనే ధాతువునుండి సిద్ధించే సర్వవ్యాపిత్వం చెప్పబడుతున్నది అన్నదే సందర్భోచితం. సర్వవ్యాపియైన విశ్వరూపాన్ని వర్ణించే ఈ ప్రకరణానికి ఈ అర్థం చాలా బాగా సరిపోతుంది. ఈవిధంగా ఈ శ్లోకంతో "సమస్తాన్నీ వ్యాపించియుండేవాడూ, చాలాపెద్ద రూపంగలవాడూ, అత్యాశ్చర్యకరమైనవాడూ, అతిఘోరమైనవాడూ అయిన నిన్ను చూచి అన్ని అవయవాలూ చాలా భయంతో వణుకుతున్నవి. ఇంద్రియాలన్నీ కలతచెందినవాడినౌతున్నాను" అని అర్జునుడు చెప్పినట్లు అయింది. 24

25.ప్రతిపదార్థం: *దేవేశ* = దేవతలకు నాయకుడా! *జగన్నివాస* = లోకాలన్నింటికీ స్థానమైనవాడా! *దంష్ట్రాకరాళాని* = దంతములతో భయంకరముగానున్న *కాలానలసన్నిభాని చ* = ప్రళయాగ్నివంటివిని అయిన

**జానే; సుఖం చ న లభే। జగతాం నివాస! దేవేశ! బ్రహ్మాదీనామీశ్వరాణామపి పరమమహేశ్వర! మాం ప్రతి ప్రసన్నో భవ। యథాహం ప్రకృతిం గతో భవామి, తథా కుర్విత్యర్థః॥ 25 ॥**

**భా॥ ఏవం సర్వస్య జగతః స్వాయత్తస్థితిప్రవృత్తిత్వం దర్శయన్ పార్థసారథీ రాజవేషచ్ఛద్మనా-వస్థితానాం ధార్తరాష్ట్రాణాం యోధిష్ఠిరేష్వనుప్రవిష్టానాం చాసురాంశానాం సంహారేణ భూభారావతరణం స్వమనీషితం స్వేనైవ కరిష్యమాణం పార్థాయ దర్శయామాస। స చ పార్థో భగవతః స్రష్టృత్వాదికం సర్వైశ్వర్యం సాక్షాత్కృత్య తస్మిన్నేవ భగవతి సర్వాత్మని ధార్తరాష్ట్రాదీనాముపసంహారమనాగతమపి తత్ప్రసాదలబ్ధేన దివ్యేన చక్షుషా పశ్యన్నిదం(చో)ప్రోవాచ-**

---

ప్రదర్శనేన ప్రసాదనార్థం చ। **సర్వసంహారే ప్రవృత్తానీతి** కాలానలసాధర్మ్యోక్తిః; కాలాభిమానిరూపతయా తద్వ్యాపారా-నుబన్ధసూచనం చ। **అతిఘోరాణీ**తి దంష్ట్రాకరాళానీత్యస్యార్థః। కరాళశబ్దో దన్తురత్వం, వికృతత్వం, భీషణత్వంవాఽఽహ। జగన్నివాసశబ్దే బహువ్రీహివివక్షాయాం *ఇహైకస్థమిత్యాదిప్రకృతసర్వాధారత్వానువాదో న స్యాత్; తత్పురుషవివక్షాయాం తు ప్రకృతైకార్థ్యమిత్యభిప్రాయేణాహ- **జగతాం నివాసే**తి। దేవేశశబ్దేన *తమీశ్వరాణాం పరమం మహేశ్వరమ్(శ్వే.6.7) ఇతి శ్రుతిప్రసిద్ధసర్వేశ్వరత్వం యథోపదేశం సాక్షాత్కృతమితి సూచితమిత్యభిప్రాయేణాహ- **బ్రహ్మాదీనా**మిత్యాది। అనేన బ్రహ్మాదయోఽపి త్వాం వీక్షితుం న శక్నువన్తి, కిముతాహం క్షుద్రజన్తురిత్యభిప్రేతమితి వ్యజ్యయతి- **మాం ప్రతీ**తి। కిమర్జునే భగవతః క్రోధః, యేన ప్రసాదః ప్రార్థ్యత ఇత్యత్ర ప్రసాదఫలమాహ-**యథాహ**మితి॥ 25 ॥

---

*తే ముఖాని* = నీ ముఖములను *దృష్ట్వా ఏవ* = చూడటంచేతనే *దిశః* = దిక్కులు *న జానే* = తెలియుట లేదు, *న చ శర్మ లభే* = సుఖమును పొందినవాడనుకాను, *ప్రసీద* = (నన్నుగురించి) సంతోషంగా కటాక్షించుము.

వ్యా. “నీ ఇతరావయవములకంటెను ముఖములు అతిభయంకరముగ నున్నవి. వాటిని చూచి, చాల భయపడిన నా భయమును నీవే ప్రీతితో పోగొట్టవలెను” అంటున్నాడు అర్జునుడు. (**కాలానలసన్నిభాని**) ప్రళయాగ్నివలె నున్నవి. వాటివలె (నీ ముఖములు) ఈ యుద్ధభూమిలోనున్న సామాన్యులను చంపుటకు ముందడుగువేసి నిలచినవి అని భావం. సర్వేశ్వరుడే కాలానికి అభిమానిగనుక ప్రళయకాలక్రియయైన సంహారాన్ని చేయటానికి ముందడుగువేసియున్నాడా అనిపిస్తున్నదని భావం. (**దంష్ట్రాకరాళాని చ**) దంతాలతో అతిభయంకరంగా ఉన్నవి. కరాళశబ్దం దంతాలతో నిండినవాటినో వికారంగా ఉన్నవాటినో, భయంకరంగా ఉన్నవాటినో చూపుతుంది. దీనివలన అతిఘోరమైనవని చెప్పినట్టన్నమాట. ఈ విధంగా ఉన్నవి ఏవి? అంటే (**తే ముఖాని**)నీ విశ్వరూపంలో నున్న ముఖాలే ఇలా ఉన్నాయి. (**దృష్ట్వా ఏవ దిశో న జానే**) వాటిని చూడటంతోనే నాకు దిక్కులు తెలియలేదు. (**శర్మ చ న లభే**) వాటిని చూడటంవల్లనే నేను సుఖాన్నికూడా పొందలేదు. మహాదుఃఖాన్నే పొందుతున్నానని అంటున్నాడన్నమాట. “**దృష్ట్వైవ**” (చూడటంచేతనే) అన్నప్పుడు ఏవకారంతో నీ ముఖంచేత పట్టుబడితే నేను నశించిపోవటమే మిగులుతుందనే భావం తెలుపబడుతున్నది. (**జగన్నివాస!**) లోకానికంతటి ఉనికికీ స్థానమైన వాడా! అన్యపదార్థప్రధానమైన బహువ్రీహిసమాసంకంటే, ఉత్తరపదార్థప్రధానమైన తత్పురుషసమాసం తగియుండటంవలన “జగతాం నివాస” అని భాష్యంలో దానినే ప్రయోగించేరు. “**ఇహైకస్థమ్**” అని ఆరంభమయే 7వ శ్లోకార్థమైన సర్వాధారత్వంకూడా, తత్పురుషసమాసాన్ని స్వీకరించినప్పుడు వివరించబడింది. (**దేవేశ**) దేవతలకి నాయకుడా! “**తమీశ్వరాణాం పరమం మహేశ్వరం తం దేవతానాం పరమం చ దైవతమ్**” (శ్వే. 6. 7) (ఈశ్వరులకు పరుడైన మహేశ్వరుడును, దేవతలకి పరు(గొప్పవా)డైన దేవతకూడా అయినవాడా!) అని ఉపనిషత్తులలో “బ్రహ్మ, శివుడు మొదలైన ఈశ్వరులకి మీదివాడైన మహేశ్వరుడు, ఉత్తముడైన దేవతగా ఉన్నవాడును అయిన పరమపురుషా!” అని చెప్పబడియుండటం ప్రత్యక్షంగా చూస్తున్నాను అని భావం. దీనివలన బ్రహ్మాదులే నిన్ను దర్శించసాధ్యంకానప్పుడు నావంటి క్షుద్రజన్మగలవాడికి ఎలా సాధ్యమౌతుంది? అని తెలుపుతున్నాడన్నమాట. (**ప్రసీద**)ఈ విధంగా అతిక్షుద్రుడనయినందున, చాలా భయపడిన నామీద ప్రీతిచేత కటాక్షించవలెను అని అంటున్నాడన్నమాట. ఇంతకు మునుపు కృష్ణుడికి అర్జునుడిమీద కోపం ఉన్నది గనుకనే “ప్రీతిచెంది

**అమీ(చ త్వా)సర్వే ధృతరాష్ట్రస్య పుత్రాః సర్వైస్సహైవావనిపాలసఙ్ఘైః ।**
**భీష్మో ద్రోణస్సూతపుత్రస్తథాసౌ సహాస్మదీయైరపి యోధముఖ్యైః ॥ 26**

**వక్త్రాణి తే త్వరమాణా విశన్తి దంష్ట్రాకరాళాని భయానకాని ।**
**కేచిద్విలగ్నా దశనాన్తరేషు సన్దృశ్యన్తే చూర్ణితైరుత్తమాఙ్గైః ॥ 27**

26.27తా.చం.॥ *అమీ ఇత్యాదిశ్లోకపఞ్చకార్థోత్థానహేతుం తస్య పూర్వేణ సంగతిం చాహ-**ఏవ**మితి। అవశ్యం భావితయా **స్వమనీషి**తమిత్యుక్తమ్। స్వమనీషితభారావతరణజ్ఞాపనాయ భీషణరూపావిష్కారః; తేన చ యుద్ధప్రోత్సాహనం సిద్ధ్యేదితి భావః। వక్ష్యమాణమర్జునాదేరుపకరణమాత్రత్వం తద్వ్యాపారాభావేఽపి శక్యత్వం చాభిప్రేత్య- **స్వేనైవ కరిష్యమాణ** మిత్యుక్తమ్। తదానీం యుద్ధభూమౌ స్థితానాం వక్ష్యమాణభగవద్వక్త్రప్రవేశస్యాఘటితతయా ఇన్ద్రజాలాదిశఙ్కాం పరిహరతి **స చ పార్థ** ఇతి। భగవతస్సర్వగోచరస్రష్ట్రుత్వాదిసాక్షాత్కారే ధార్తరాష్ట్రాదికతిపయజన్తుసంహారో నాత్యద్భుత ఇత్యభిప్రాయేణాహ-**తస్మిన్నేవే**తి। *సర్వసమాప్నోషి తతోఽసి సర్వః(40) ఇతి వక్ష్యమాణప్రకారేణ సర్వశరీరతయా సర్వభూతస్సత్యసఙ్కల్పో భగవానేవ ధార్తరాష్ట్రాదివిలయేఽపి సర్వవిధం కారణమ్; లౌకికానామతీన్ద్రియేణ రూపేణ గ్రసన్ భగవానేవ ప్రధానతమో హేతుః, దృష్టాస్త్వర్జునశరాదయః కాకతాలీయవన్నిమిత్తమాత్రమితి భావః । **అనాగతమపీ**త్యాది- లౌకికం హి ప్రత్యక్షం వర్తమాననియతమితి భావః। **ఇద**మితి -ధార్తరాష్ట్రాదివిశేషవిషయమిత్యర్థః। యద్వా వర్తిష్యమాణమపి సాక్షాత్కారాద్వర్తమానవద్వ్యపదిశతీతి భావః। అస్మదీయైరితి పృథగభిధానాదవనిపాలసంఘై-

కటాక్షించవలెను" అని ప్రార్థించవచ్చు; అలా కోపం ఉన్నట్లు తెలియలేదే! అంటే, ఇక్కడ "ప్రసీద" (ప్రీతితో కటాక్షించవలెను) అన్నది "నీ భయంకరమైన రూపాన్ని చూచి, చాలా భయపడిన నేను ఆ భయం తేలిపోయి, నా సహజమైన స్థితిని పొందేటట్లు చేయవలెను" అని అర్థంగలదన్నమాట. కోపాన్ని తగ్గించుకొని కటాక్షించవలెను అని అర్థం రాలేదు. కనుక తప్పులేదు. 25

26,27. ప్రతిపదార్థం: ***అమీ సర్వే ధృతరాష్ట్రస్య పుత్రాః*** = ప్రత్యక్షంగా కనబడుతున్న ధృతరాష్ట్రుని పుత్రులు నూరుగురును, ***భీష్మః*** = భీష్మపితామహులును, ***ద్రోణః*** = (ఆచార్యులైన) ద్రోణులును, ***తథా అసౌ సూతపుత్రః*** = అట్లే ప్రత్యక్షంగా కనబడుతున్న కర్ణుడును(అనేవారు), ***అవనిపాలసంఘైః సర్వైః సహ*** = (వారితోబాటు) రాజసంఘములును, ***అస్మదీయైః అపి యోధముఖ్యైః సహ*** = మనకి చెందిన కొందరు వీరుల నాయకులతోబాటు, ***దంష్ట్రాకరాళాని*** = వంకలుతీరిన దంతములుగలవి, ***భయానకాని*** = చాల భయంకరములైన, ***తే వక్త్రాణి*** = నీయొక్క ముఖములలోనికి, ***త్వరమాణాః ఏవ విశన్తి*** = (నశించిపోవుటకు) తొందరతో ప్రవేశించు చున్నారు. ***కేచిత్*** = వారిలో కొందరు ***చూర్ణితైః ఉత్తమాంగైః*** = ముక్కలు ముక్కలై శిరస్సులతోకూడినవారై ***దశనాన్తరేషు విలగ్నాః*** = దంతములమధ్యను వ్రేలాడుచున్నవారుగా ***సన్దృశ్యన్తే*** = కనబడుతున్నారు.

వ్యా. 26 నుండి 30వరకు ఉన్న శ్లోకాల్లో మహాభారతయుద్ధంలో కౌరవపక్షంలోనుండే సామాన్యులను, పాండవపక్షంలోకూడా అసురావేశమున్న కొందరిని తానే నశింపజేయబోవటాన్నిచూపటంద్వారా అర్జునుడిని యుద్ధంచేయమని ప్రోత్సహించటానికి విశ్వరూపంనోట్లో ప్రవేశించి వారు నశించినప్రకారాన్ని చూపుతున్నాడు కృష్ణపరమాత్మ. ఇంతవరకు నడిచిన గీతాపద్ధతిచేత "లోకమంతా తనకు అధీనమైన సత్తాస్థితి-ప్రవృత్తులను గలది" అని కృష్ణుడు తెలియచేయటము, భారతయుద్ధంలో వీరిని సంహరించబోయేవాడు తానే; అర్జునుడు కేవలం నిమిత్తమాత్రమేనని తెలుపటానికే అన్నదిన్నీ గుర్తించదగును. భూభారం తగ్గించటానికే ఉత్తరమధురలో పుట్టి పార్థుడికి సారథిగానుండే కృష్ణుడు రాజవేషంతో పుట్టి యుద్ధభూమిలో నిలిచే అసురులైన ధృతరాష్ట్రపుత్రులు నూరుమందిని, యుధిష్ఠిరుడి సేనలో ఉన్న అటువంటి కొందరిని నాశంచేయటంద్వారా భూభారాన్ని తగ్గించటమనే తనసంకల్పాన్ని తానే నడిపించటాన్ని అర్జునుడికి ఈ శ్లోకాల్లో చూపుతున్నాడు. ఆ పార్థుడుకూడా లోకాన్నంతటినీ సృష్టించి రక్షించి, నశింపచేయటం మొదలైన అన్ని మహత్త్వాలూ గలవాడు భగవానుడైన కృష్ణుడే అని ప్రత్యక్షంగా

**భా॥ అమీ ధృతరాష్ట్రస్య పుత్రాః దుర్యోధనాదయస్సర్వే భీష్మో ద్రోణస్సూతపుత్రః-కర్ణశ్చ**

రిత్యేతత్పరపక్షవిషయమితి వ్యఞ్జనాయ-**తత్పక్షీయైరి**త్యుక్తమ్। దుర్యోధనాదీనాం సర్వేషామివ తత్పక్షీయమాణామపి సర్వేషాం వధస్య యుద్ధే కరిష్యమాణత్వాత్ **సర్వై**రిత్యుక్తమ్। అస్మదీయైరితి వచనాత్స్వపక్షస్థానామపి వధస్స్వేషాం చావ్ధానం వివక్షితమ్। పరేషు సర్వైరితి విశేషణాత్స్వకీయేషు యోధముఖ్యైరిత్యుపాదానాచ్చ పాణ్డవపక్షీయాణాం యుద్ధే నిశ్శేషవధాభావః **కైశ్చిది**త్యుక్తః। శీఘ్రం సంహరణస్యతత్తదపరాధత్వరామూలత్వం త్వరమాణపదేన వివక్షితమ్। యద్వా సమరసంరంభాది-స్సర్వోఽపి వ్యాపారస్తేషాం స్వవధార్థ ఇతి భావః। *భయానకానీతి పృథగుక్తత్వాత్కరాలశబ్దోఽత్ర సాన్తరాలత్వవికృతత్వపరః, దన్తురత్వపరో వా; *కరాలం దన్తురే వక్రే ఇత్యాది *అమీ చ త్వేన్యత్ర క్రియానిర్దేశాభావేఽపి మా భవన్తమనలః పవనో వేత్యాదిష్వివాధ్యాహారేణైవ క్రియాన్వయో గుణ ఏవ। యద్వా విశన్తీతి వక్ష్యమాణపదమత్రాపి పఠితవ్యమ్। అథవా దృష్ట్వా ప్రవ్యథితాన్తరాత్మానో ధృతిం న విన్దన్తీతి విపరిణతానుషఙ్గేణ వాక్యసమాప్తిః; న పునః శ్లోకద్వయమప్యేకవాక్యతయా వివక్షితమ్, పూర్వశ్లోకే త్వేతి కర్మతయా నిర్దేశాత్పరత్ర వక్త్రాణి త ఇత్యుక్తేః। *అమీ సర్వే ధృతరాష్ట్రస్య పుత్రాః ఇతి వా భాష్యాభిప్రేతః పాఠః. దుర్యోధనాదయస్సర్వే ఇత్యుక్తేః; అత ఏవ హి విశన్తీత్యనేనైకవాక్యతయా వ్యాఖ్యాతమ్। రక్షణార్థం

---

చూసి, అటువంటి సర్వాంతర్యామిగా, అందువలనే సమస్తమూ తానే అయినవాడు, సత్యసంకల్పుడూ, అయిన తానే ధృతరాష్ట్రపుత్రులు మొదలైన అందరూ నశించటానికి అన్నివిధాలైన కారణంగానూ ఉన్నవాడనిన్నీ, లోకులచేత చూడసాధ్యముకాని విశ్వరూపంతో సమస్తాన్నీ మింగివేసే అతడే ఆ సంహారానికి చాలా ముఖ్యమైనహేతువనిన్నీ, అర్జునుడనే తన చేతిలోని బాణాలవలె వీరి నాశానికి ఒక వ్యాజమాత్రంగానే ఉన్నవాడు అనిన్నీ, ఇకమీదట నడిచేదైనా, వీటన్నింటినీ కృష్ణుడి కటాక్షంచేతనే నడిచేదనిన్నీ ప్రత్యక్షంగా చూడటంవలన నడిచేదానివలె చెప్తున్నాడనిన్నీ చెప్పవచ్చు. కనుక కంటికెదురుగా నిలచినవారిని నశించిపోయేవారిగా చూడటం ఇంద్రజాలంవంటిదే అనే సందేహం తొలగించబడుతున్నది. (**అమీ సర్వే ధృతరాష్ట్రస్యపుత్రాః**) ధృతరాష్ట్రుడి సంతానమైన దుర్యోధనాది నూరుమంది. (**భీష్మః**) పాండవులకీ కౌరవులకీ పితామహులైన భీష్ముడును. అందరికంటే గొప్పవీరుడుగనుకను, మొదటపడిపోయే సేనానాయకుడుగనుకను, సేనానాయకులలో అగ్రేసరుడుగా చెప్పబడుతాడు. (**ద్రోణః**)పాండవకౌరవులకు ఆచార్యులైన ద్రోణుడును. వీరత్వంలో భీష్ముల తరువాతివారుగా వారికి తరువాతి సేనానాయకుడుగా ఈయన రెండవవాడిగా చెప్తుతున్నాడు. (**తథా అసౌ సూతపుత్రః**) ఆవిధంగానే ఈ రథసారథికుమారుడైన కర్ణుడును. కౌరవసేనలో ద్రోణుడి తరువాతి పెద్ద వీరుడుగా ఉండటంచేత ద్రోణులతరువాతి సేనానాయకుడుగా కర్ణుడిని మూడవ సేనానాయకుడుగా చెప్తున్నాడు. (**సర్వైః అవనిపాలసంఘైః సహైవ**) కౌరవసేనకిచెందిన రాజులందరిసంఘములతో కూడ. నాలుగవ పాదంలో "**అస్మదీయైః యోధముఖ్యైస్సహ**" అని పాండవపక్షంలో ఉన్న సేనానాయకులను ప్రత్యేకంగా ఎత్తుకొనటంవలన "అవనిపాలసంఘైః" అని ఇక్కడ కౌరవపక్షంలోనున్న సేనానాయకులను చెప్తున్నట్టుగా గ్రహించవలెను. కౌరవులు నూరుగురివలె వారికి చెందిన సేనానాయకులందరినీ నశించబోతున్నారని "సర్వైః" అనే పదం చూపుతున్నది. (**అస్మదీయైః యోధముఖ్యైః సహ**) మా పక్షానికి చెందిన కొందరు సేనానాయకులతో కూడ. రెండవపాదంలో ఉన్నట్లు ఇక్కడ "సర్వైః" అనే పదం లేకపోయినందున "యోధముఖ్యైః" అని చెప్పటం చేతను, పాండవపక్షంలో అందరూ నశించబోరనిన్నీ, కొందరు సేనానాయకులే నశింపచేయబడ్డారని తెలుపబడుతున్నది. (**వక్త్రాణి తే త్వరమాణాః విశన్తి**) నీ నోటిలోకి తొందరగా నశించటానికి ప్రవేశిస్తున్నారు. ఎవరు భగవద్భాగవతాపచారాలను ఎంత తొందరగా చేస్తున్నారో వారు నీచేత అంతతొందరగానూ నశింపజేయబడబోతున్నారని "త్వరమాణ"పదతాత్పర్యం. లేదా, యుద్ధం చేయటానికి వారు చూపే వేగమంతా వారి నాశానికే కారణమౌతున్నదని చెప్పవచ్చు. ఆ వక్త్రాలు ఎలా ఉన్నాయి అంటే (**దంష్ట్రాకరాళాని భయానకాని**) మధ్యమధ్య అవకాశాలున్న దంతములుగలవి, భయంకరమైనవి. భయంకరమైనవని ప్రత్యేకంగా చెప్పటంచేత "కరాళ"శబ్దం మధ్యదేశంతోనున్నవి, వంగియున్నవీ అని చెప్తున్నది. ఎత్తుపల్లాలతో దంతురమై ఉండటాన్ని చెప్తున్నది. "**కరాళం దంతురే వక్త్రే**" అనే నిఘంటువు

**తత్పక్షీయైరవనిపాలసమూహైస్సర్వైరస్మదీయైరపి కైశ్చిద్యోధముఖ్యైస్సహ త్వరమాణా దంష్ట్రాకరాళాని**

భగవతి ప్రవేశవ్యుదాసాయ వక్ష్యమాణపరామర్శాత్ వినాశాయేత్యుక్తమ్। తత్ర ధార్తరాష్ట్రాదిష్విత్యర్థః। యద్వా తేషు వక్త్రేష్విత్యర్థః। కేచిద్వినాశాయ విశన్తి; కేచిత్తు వినష్టాస్సందృశ్యన్తే ఇత్యుక్తం భవతి।

*విద్ధ్యేనమిహ వైరిణమిత్యస్యానన్తరం (3.37) **యాదవప్రకాశీయైః** *ఇహ కేచిత్పఞ్చశ్లోకాన్పఠన్తీతి విలిఖ్య వ్యాఖ్యాతమ్-

అర్జున ఉవాచ- భవత్యేష కథం కృష్ణ కథం చైష వివర్ధతే। కిమాత్మకః కిమాచారస్తన్మమాచక్ష్వ పృచ్ఛతః॥ 1
శ్రీభగవానువాచ- ఏష సూక్ష్మః పరశ్శత్రుర్దేహినామిన్ద్రియైస్సహ। సుఖం తత్ర ఇవాసీనో మోహయన్పార్థ తిష్ఠతి॥ 2 ॥
కామక్రోధమయో ఘోరస్తమ్భహర్షసముద్భవః। అహఙ్కారోఽభిమానాత్మా దుస్తరః పాపకర్మభిః॥ 3 ॥

గమనీయం. భాష్యంలో "**దుర్యోధనాదయస్సర్వే**" అని పాఠం ఉన్నందువలన, రెండు శ్లోకాలనీ ఒకే అన్వయంగా తీసికొన్నందువలననూ, "**అమీ సర్వే**" అన్నదే భాష్యపాఠం అని తెలుస్తున్నది. "అమీ చ త్వా" అని పాఠం ఉన్నట్లైతే, తరువాతి శ్లోకంలో ఉన్న విశన్తి అన్నదానిని మొదటి శ్లోకంలోకూడా చేర్చుకొనిగాని, లేదా, అదే అర్థమున్న మరొక క్రియాపదాన్ని అధ్యాహరించుకొనిగాని, లేదా, 24వశ్లోకంలోనున్న పదాల వచనాన్ని బహువచనంగా మార్చుకొని "**దృష్ట్వా ప్రవ్యథితాన్తరాత్మనో ధృతిం న విన్దన్తి**" (నిన్ను చూచి, కలతచెందిన మనసుతో ధరించలేకపోతున్నారు) అని కలిపిగాని మొదటి శ్లోకాన్ని ప్రత్యేకమైన అన్వయంగా గ్రహించవలెను. "**అమీ చ త్వా, వక్త్రాణి తే**" అని రెండు శ్లోకాలూ ప్రారంభంకావటంతో రెండింటినీ ఒకే అన్వయంగా తీసుకొనటం కుదరదు. ఒకటిన్నర శ్లోకంచేత నాశానికి సర్వేశ్వరుడి నోటిలో ప్రవేశించేవారిని చెప్పి, ఇక అర్ధశ్లోకంలో ఆ విశ్వరూపసర్వేశ్వరుడి దంతములలో తలలు చిక్కుకొని గుండపిండియైపోయి కొందరు నశించిపోయేరని చెప్పుతున్నది. (**కేచిత్**)కౌరవసేనలోనున్న కొందరు. విశ్వరూపపరమాత్మయొక్క నోట్లో కొందరు అనికూడా చెప్పవచ్చు. (**దశనాన్తరేషు లగ్నాః**) దంతములమధ్యన వ్రేలాడుతున్న (**చూర్ణితైః ఉత్తమాంగైః సందృశ్యన్తే**) నలిగిపోతున్న శిరస్సులుగలవారై కనబడుతున్నారు.

"శెగ్రెழுన్దు తీ విழித్తు చ్చెన్దవిన్ద ఏழులకుమ్, మఱ్ఱివై అవెన్దు వాయఙ్గాన్దు- ముఱ్ఱుమ్
మఱైయవర్క్కు క్కాట్టియ మాయవనైయల్లాల్ ఇఱైయేనుమ్ ఏత్తాతెన్ నా"

(అన్యాయంమీదపడినందున లౌకికపదార్థాలన్నింటినీ సమూలంగా నాశంచెయ్యటానికి పెద్ద ప్రయత్నంతో బయలుదేరి, (లోపలనున్న కోపం బయటికి తెలిసేటట్లు) నిప్పుఎగయగా మేలుకొని చూచి, ఈ లోకాలన్నీ నశించి, ఆ తరువాత "ప్రళయంలో నశించిన ఈ పదార్థాలు నాలో ఇమిడియున్నాయని, ఆ అంటూ నోరుతెరిచి సకలజగత్తునీ వైదికుడైన మార్కండేయమహర్షికి పూర్వంవలె ఉండటాన్ని చూపి కటాక్షించిన ఆశ్చర్యశక్తియుక్తుడైన సర్వేశ్వరుడుతప్ప మరొకడిని నా నాలుక ఏమాత్రమూ స్తుతించదు.) అని పొయ్‌కైయాళ్వారు ఈ శ్లోకాలను అనుసరించి కృష్ణుడు భారతయుద్ధంలో చూపిన విశ్వరూపాన్ని చెప్పవలెనని అప్పిళ్ళైవాక్కుగా అర్థాన్ని చెప్పేరు. వైదికులైనవారికి అని భీష్మద్రోణాదులను చెప్తున్నది. వారుకూడా ఈ విశ్వరూపాన్ని చూసేరని తెలుస్తున్నది.

యాదవప్రకాశమతస్థులు భగవద్గీతలో అధికశ్లోకాలను చెప్తారని ఇక్కడ తాత్పర్యచంద్రికలో శ్రీదేశికులచేత చూపబడింది. అవేవంటే-

అర్జున ఉవాచ- భవత్యేష కథం కృష్ణ కథం చైష వివర్ధతే। కిమాత్మకః కిమాచారస్తన్మమాచక్ష్వ పృచ్ఛతః॥ 1
శ్రీభగవానువాచ- ఏష సూక్ష్మః పరశ్శత్రుర్దేహినామిన్ద్రియైస్సహ। సుఖం తత్ర ఇవాసీనో మోహయన్పార్థ తిష్ఠతి॥ 2॥
కామక్రోధమయో ఘోరస్తమ్భహర్షసముద్భవః। అహఙ్కారోఽభిమానాత్మా దుస్తరః పాపకర్మభిః॥3॥
హర్షమస్య నివర్త్యైష శోకమస్య దదాతి చ। భయంచాస్య కరోత్యేష మోహయంశ్చ ముహుర్ముహుః॥4॥
స ఏష కలుషః క్షుద్రశ్ఛిద్రాపేక్షీ ధనఞ్జయ। రజఃప్రవర్తితో మోహాన్మానుషాణాముపద్రవః॥5॥

**భయానకాని తవ వక్త్రాణి వినాశాయ విశన్తి; తత్ర కేచిచ్చూర్ణితైరుత్తమాంగైర్దశనాన్తరేషు విలగ్నాః సందృశ్యన్తే ॥ 26,27 ॥**

హర్షమస్య నివర్త్యైష శోకమస్య దదాతి చ। భయంచాస్య కరోత్యేష మోహయంశ్చ ముహుర్ముహుః॥4॥
స ఏష కలుషః క్షుద్రశ్ఛిద్రాపేక్షీ ధనఞ్జయ। రజఃప్రవర్తితో మోహోన్మానుషాణాముపద్రవః॥5॥ ఇతి।

అత్ర చ

నానారూపైః పురుషైర్వధ్యమానా విశన్తి తే వక్త్రమచిన్త్యరూపమ్। యౌధిష్ఠిరా ధార్తరాష్ట్రాశ్చ యోధాశ్శస్త్రైః కృత్తావివిధైస్సర్వ ఏవ॥
దివ్యాని కర్మాణి తవాద్భుతాని పూర్వాణిపూర్వేప్యృషయస్స్మరన్తి। నాన్యోస్తి కర్తా జగతస్త్వమేకో ధాతా విధాతా చ విభుర్భవశ్చ॥
తవాద్భుతంకింనుభవేదసహ్యం కింవాశక్యం పరతఃకీర్తయిష్యే। కర్తాసిలోకస్యయతస్స్వయం విభోత్వత్తస్సర్వం త్వయిసర్వం త్వమేవ॥
అత్యద్భుతంకర్మ నదుష్కరం తే కర్మోన్మానం నచ విద్యతేతే। నతే గుణానాం పరిమాణమస్తి నతేజసో నాపివలస్యనర్ధేః॥ ఇతి॥

అత్రదివ్యానీత్యాదయశ్శ్లోకా నారాయణార్యైరపి లిఖితాః। *ప్రజాపతిస్త్వం ప్రపితామహశ్చ(39) ఇత్యస్యానన్తరమన్యశ్చ శ్లోకః-

*అనాదిమానప్రతిమప్రభావస్సర్వేశ్వరస్సర్వమహావిభూతిః। న హి త్వదన్యః కశ్చిదస్తీహ దేవ లోకత్రయే దృశ్యతేఽచిన్త్యకర్మా॥

(అర్జునుడు చెప్పెను- కృష్ణా! క్రోధంగా పరిణమించే ఈ కామం ఎలా వస్తుంది? ఎలా వృద్ధిచెందుతుంది? దాని స్వరూపమేమిటి? ఏంచేస్తుంది? అడుగుతున్న నాకు దీనిని చెప్పుము. శ్రీభగవానుడు చెప్తున్నాడు- పార్థా! ఇంద్రియాలతో చేరిన శరీరంగలవారికి ఈది సూక్ష్మమైన గొప్ప శత్రువు. ఆ శరీరంలోనే ప్రీతితో ఉంటూ, జీవాత్మని మోహంలో పడవేస్తూంటుంది. కామక్రోధమయమైన ఈ మహాశత్రువు గర్వంచేతను, విషయసుఖంచేతనూ కలుగుతుంది. దేహాన్నే ఆత్మగా అభిమానించే అహంకారరూపమైయున్నది. పాపకర్మలచేత ఇది దాటశక్యముకానిదైయుంటుంది. ఈ జీవుడికి భయాన్నీ కలిగిస్తుంది. మళ్ళీమళ్ళీ ఇతడిని భ్రమింపచేస్తూంటుంది. ఓ ధనంజయా! ఈ శత్రువు కలతగానున్నది, హేయమైనది, స్వరూపనాశాన్ని కలిగించటానికి అవకాశంకోఓసం ఎదురుచూస్తూంటుంది. రజోగుణంచేత కలుగుతుంది. మనుష్యులకి భ్రమచేత కలిగే ఉపద్రవమై అనాదియైనదిగా ఉన్నది) అనే శ్లోకాలూ, (2) గీత 16వ అధ్యాయంలో 27,28 శ్లోకాలకు మధ్యన అంటే ఇక్కడ

**నానారూపైః పురుషైర్వధ్యమానా విశన్తి తే వక్త్రమచిన్త్యరూపమ్। యౌధిష్ఠిరా ధార్తరాష్ట్రాశ్చ యోధాశ్శస్త్రైః కృత్తావివిధైస్సర్వ ఏవ॥
దివ్యాని కర్మాణి తవాద్భుతాని పూర్వాణిపూర్వేప్యృషయస్స్మరన్తి। నాన్యోస్తి కర్తా జగతస్త్వమేకో ధాతా విధాతా చ విభుర్భవశ్చ॥
తవాద్భుతంకింనుభవేదసహ్యం కింవాశక్యం పరతఃకీర్తయిష్యే। కర్తాసిలోకస్యయతస్స్వయం విభోత్వత్తస్సర్వం త్వయిసర్వం త్వమేవ॥
అత్యద్భుతంకర్మ నదుష్కరం తే కర్మోన్మానం నచ విద్యతేతే। నతే గుణానాం పరిమాణమస్తి నతేజసో నాపివలస్యనర్ధేః॥**

(నానారూపములు గల పురుషులచేత చంపబడువారైన పాండవ,కౌరవసేనలకు చెందిన యుద్ధవీరులందరును అనేకవిధములైన ఆయుధములచేత చంపబడి తెలియుటకు సాధ్యముకాని రూపముగల నీనోటిలో ప్రవేశిస్తున్నారు అద్భుతము, పురాతనమును అయిన నీ దివ్యచేష్టితములను పూర్వులగు ఋషులును స్తుతించుచున్నారు. ఈ లోకమునకు కర్తయు, దానిని ధరించువాడును, దానికి సమస్తమును విధించువాడును దానిని వ్యాపించువాడును, దానికి సత్తను కలిగించువాడును నీవొక్కడివే. వేరెవరును లేరు. ఏ అద్భుతమైన చేష్టయే నీకు తగియున్నది? ఏ కార్యము నీకు ఇతరులవలన చేయవలసియున్నది? నీ మహత్త్యములను చెప్పుచున్నాను. సర్వేశ్వరా! నీవు లోకమునంతను సృష్టించినవాడవుగనుక, నీనుండే సమస్తమును సృష్టింపబడుచున్నది. నీయందే సమస్తమును చేరియున్నది. కనుక, నీవే సమస్తమును అయియున్నావు. చాల ఆశ్చర్యమైన చేష్టయు నీకు సాధ్యము కానిది గాదు. నీ చేష్టలకు పరిమితి లేదు. నీ గుణములకును, తేజస్సునకును, బలమునకు ఐశ్వర్యమునకును ఏ పరిమితియు లేదు) అనే శ్లోకాలుకూడా ఉన్నవని ఎత్తుకొనబడినవి. ఇచ్చటనున్న "దివ్యాని" అని ఆరంభమగు

**యథా నదీనాం బహవో అమ్బువేగాః సముద్రమేవాభిముఖా ద్రవన్తి।**
**తథా తవామీ నరలోకవీరాః విశన్తి వక్త్రాణ్యభివిజ్వలన్తి॥ 28**

**యథా ప్రదీప్తజ్వలనం పతఙ్గాః విశన్తి నాశాయ సమృద్ధవేగాః**
**తథైవ నాశాయ విశన్తి లోకాః తవాపి వక్త్రాణిసమృద్ధవేగాః॥ 29**

**భా॥ ఏతే రాజలోకా బహవో నదీనామమ్బుప్రవాహాః సముద్రమివ, ప్రదీప్తస్వలనమివ చ**

ఇతి। ఏతే శ్లోకాస్సన్తి నవేతి దేవో జానాతి। పూర్వవ్యాఖ్యాతృభిరనుదాహృతత్వాదధ్యయనప్రసిద్ధ్యభావాచ్చ భాష్యకారైరనాదృతాః। నచ గీతాశాస్త్రస్య శ్లోకసంఖ్యా వ్యాసాదిభిరుక్తా। అర్వాచీనాస్త్వవిశ్వసనీయా ఇతి ॥ 26,27॥

28,29.తా.చం.॥ *త్వరమాణాః ఇత్యుక్తస్వవ్యాపారమూలవినాశత్వే, సర్వేషాం చైకస్మిన్నేవోపసంహారే తస్య చైకస్య సర్వసంహారానుగుణసామాన్యాకారేణావస్థానమాత్రే చ దృష్టాన్తద్వయం శ్లోకద్వయేనోచ్యతే -**యథే**తి। పాణ్డవాదీనాం సర్వేషామపి వినాశానభిధానాజ్జగత్త్రతపన్తీత్యేతావన్మాత్రస్య చానన్తరముక్తేః *నరలోకవీరా ఇత్యుక్త ఏవార్థో *లోకా ఇత్యుక్త ఇత్యభిప్రాయేణ **ఏతే రాజలోకా** ఇతి సఙ్కలయ్య కథితమ్। *అమ్బువేగా ఇత్యత్ర వేగశబ్దస్యాత్ర వేగవద్విషయత్వ-వ్యఞ్జనాయ ప్రవాహశబ్దః। పతఙ్గశబ్దస్యానేకార్థస్యాత్ర శకున్తాదివిషయత్వవ్యావర్తనాయ **శలభా** ఇత్యుక్తమ్। *అభివిజ్వలన్తీతి మూడు శ్లోకములును నారాయణార్యులచే వ్రాయబడియున్నవి.

ఈ పదకొండవ అధ్యాయంలో 39వ శ్లోకంలో ప్రపితామహశ్చ అని ముగిసే పూర్వార్ధాన్ననుసరించి "**అనాదిమానప్రతిమప్రభావః సర్వేశ్వర స్సర్వమహావిభూతిః। న హి త్వదన్యః కశ్చిదస్తీహ దేవ లోకత్రయే దృశ్యతేచిన్త్యకర్మా॥** ( నీవు ఆది లేనివాడవు, సాటిలేని మహత్త్వముగలవాడవు. అందరిని నియమించువాడవు సమస్తమును మహదైశ్వర్యముగా గలవాడవు. దేవా! ఈ ముల్లోకములలో తలంచుటకుకూడ సాధ్యముకాని చేష్టలుగలవాడు నీకంటెను వేరెవడును లేడు, కనపడుటయు లేదు.) అనే శ్లోకంకూడా వారిచేతనే వ్రాయబడినది. "ఈ శ్లోకములు గీతలో ఉన్నవా కావా అన్నదియు దేవుడే ఎరుగును. (శంకరులుమొదలైన) పూర్వవ్యాఖ్యాతలచే చెప్పబడనందున గీతాధ్యయనపరులకును ఇవి ప్రసిద్ధిలో లేనందున శ్రీభాష్యకారులు వీటిని ఆదరించలేదు. గీతాశాస్త్రంలో ఇన్ని శ్లోకాలున్నవని వ్యాసాదులును లెక్క చెప్పలేదు. తరువాతివారు చెప్పుట నమ్మదగినదిగా లేదు" అని ఇక్కడ తాత్పర్యచంద్రికలో సాదించియుండుట గమనించదగును. 26,27

28,29.ప్రతిపదార్థం:*బహవః* = అనేకములైన *నదీనాం అమ్బువేగాః* = నదులయొక్క నీటి ప్రవాహములు *సముద్రం ఏవ అభిముఖాః* = సముద్రమువైపే పోవునవిగా *యథా ద్రవన్తి* = ఎట్లు ప్రవహించుచున్నవో *తథా* = అదేవిధముగా *అమీనరలోకవీరాః* = ఈ రాజసమూహవీరులు *తవ అభివిజ్వలన్తి వక్త్రాణి* = నీ ప్రకాశిస్తున్న నోళ్ళలోనికి *విశన్తి* = ప్రవేశించుచున్నారు. *సమృద్ధవేగాః* = వృద్ధిచెందుచున్న వేగముగలవైన *పతఙ్గాః* = మిడతలు *ప్రదీప్త జ్వలనం* = మండుతున్న నిప్పులలో *యథా నాశాయ విశన్తి* = ఎట్లు తమ నాశముకొరకు ప్రవేశించుచున్నవో, *తథైవ* = అట్లే *సమృద్ధవేగాః లోకాః అపి* = పెరుగుతున్న వేగముతో రాజలోకవీరులుకూడ *తవ* = నీయొక్క *అభివిజ్వలన్తి వక్త్రాణి* = మండుచున్న నోళ్ళలోనికి *నాశాయ విశన్తి* = తమ నాశానికి ప్రవేశిస్తున్నారు.

వ్యా. రెండుసేనల్లో నున్నవారు సర్వేశ్వరుని నోటిలో పడుతూండుటకు నదీప్రవాహాలు సముద్రంలో పడటం, మిడతలు వెలుగుతున్న దీపంలో పడటమూ వరుసగా రెండు శ్లోకాల్లో దృష్టాంతాలుగా చూపుతున్నాడు. నదులు తమ వేగంచేతనే సముద్రంలో చేరి తమతమ నామరూపాలని పోగొట్టుకొంటున్నాయి. మిడతలుకూడా తమ వేగంచేతనే వెలుగుతున్న దీపంలోపడి కాలి నుసి అయిపోతున్నాయి. అదేవిధంగా సేనావీరులు తమ యుద్ధప్రయత్నవేగంచేతనే సర్వేశ్వరుడి నోటిలో పడి నశిస్తున్నారు. అన్ని నదులూ ఒకే సముద్రంలో పడుతున్నాయి. అదేవిధంగా సేనావీరులుకూడా సర్వేశ్వరుడి నోటిలోనే పడుతున్నారు. సముద్రమూ, దీపమూ ఏమీ చెయ్యకనే

**శలభాః తవ వక్త్రాణ్యభివిజ్వలన్తి స్వయమేవ త్వరమాణా ఆత్మనాశాయ విశన్తి॥ 28,29॥**

పదం పూర్వశ్లోకస్థమపి సమనన్తరశ్లోకగతజ్వలనదృష్టాన్తౌపయికమితి వ్యఞ్జనాయ జ్వలనదృష్టాన్తాదనన్తరం పఠితమ్। *సమృద్ధవేగా ఇత్యేతత్ప్రాగుక్తత్వరమాణపదసమానార్థమిత్యభిప్రేత్య **స్వయమేవ త్వరమాణా** ఇత్యుక్తమ్। పతఙ్గానాం ప్రదీపాదిషు పక్షవేగాదిభిర్నాశకత్వస్యాపి సంభవాత్తద్వ్యవచ్ఛేదః ప్రదీప్తజ్వలనమితి వచనేన వివక్షిత ఇతి వ్యఞ్జనాయ- **ఆత్మనాశాయే**త్యుక్తమ్। నదీప్రవాహస్య నాశో నామ పృథగ్భూతప్రవాహాకారత్యాగః, యేన నదీప్రవాహ- వ్యపదేశస్తస్మిన్నేవ ద్రవ్యే నివర్తతే; పతఙ్గానాం తు ద్రవ్యాన్తరవ్యపదేశయోగ్యభస్మతాద్యాపత్తిరితి ప్రకారభేదప్రదర్శనాయ దృష్టాన్తద్వయాభి- ధానమ్। యద్వా స్వేచ్ఛయా నివర్తితుమశక్యమిత్యేవమభిప్రాయః ప్రవాహదృష్టాన్తః; తథావిధస్య వినాశస్య స్వేచ్ఛామూల- వ్యాపారహేతుకత్వవ్యఞ్జనాయ పతఙ్గదృష్టాన్తః। ఈశ్వరస్యాపి చ సర్వప్రవేశేప్యపరిపూర్ణత్వవివక్షయా సముద్రనిదర్శనమ్, సహసా విధ్వంసనాయ తు జ్వలనోదాహరణమ్॥ 28,29॥

---

క్రమంగా నదులు, మిడతలు నామరూపాలులేకుండాపోవటానికి కారణమౌతున్నాయి. అదేవిధంగా సర్వేశ్వరుడు కూడా బహిరంగంగా ఏ క్రియా లేకుండనే సేనావీరులు నశించటానికి కారణమైయున్నాడు – అనే సామ్యాలు గమనీయాలు. (**బహవః నదీనాం అంబువేగాః సముద్రమేవ అభిముఖాః యథా ద్రవన్తి**) అనేకములైన నదీప్రవాహాలు సముద్రంవైపే ఎలా ప్రవహిస్తున్నవో. “అమ్బువేగాః” అని అన్నప్పుడు వేగశబ్దం వేగంగల ప్రవాహాన్ని చెప్తున్నది. “వేగం సముద్రంవైపు పరుగుపెడుతున్నది” అన్నది కుదరదుగదా! (**తథా అమీ నరలోకవీరాః తవ వక్త్రాణి విశన్తి**) ఆవిధంగానే రెండు సేనలలోనున్న రాజసమూహవీరులు నీ నోళ్ళలోనే ప్రవేశిస్తున్నారు. ఆ వక్త్రములు(నోళ్ళు) ఎటువంటివి? అంటే, ( **అభివిజ్వలన్తి**) నదులన్నీ తనలో చేరిన సముద్రంవలె ప్రకాశిస్తున్నవని భావం. (**సమృద్ధవేగాః పతఙ్గాః ప్రదీపజ్వలనం యథా నాశాయ విశన్తి**) పెరుగుతూండే వేగంతో మిడతలు వెలుగుతున్న దీపంలో తమ నాశానికే ఎలా పడుతున్నవో. పతఙ్గశబ్దం సామాన్యంగా పక్షులని చెప్పేదే అయినా, ఇక్కడ దీపంలో పడుతున్నవిగా చెప్పటంచేత మిడతలను చెప్తున్నది. (**ప్రదీప్తజ్వలనం నాశాయ విశన్తి**) మిడతల మంటలోపడే వేగంచేత చిన్నదీపమైతే దీపం ఆరిపోవచ్చు. “**ప్రదీప్తజ్వలనం నాశాయ**” అనటంచేత వెలుగుతూన్న తాను ఆరిపోకుండా మిడతల నాశానికే కారణమౌతున్నదని తెలుపబడుతున్నది. (**తథైవ సమృద్ధవేగాః లోకాః తవ అభివిజ్వలన్తి వక్త్రాణి నాశాయ విశన్తి**) ఆవిధంగానే వృద్ధిచెందుతున్న యుద్ధప్రయత్నవేగంతోనున్న రాజసమూహవీరులు మండుతూన్న భగవానుడి నోళ్ళలో పడుతున్నారు. ఇక్కడ “లోకాః” అని ఉన్నా, అన్ని లోకాలనీ ఈ పదం చెప్పదు. మొదటి శ్లోకంలో చెప్పబడిన నరలోకవీరులనే చెప్తుంది. పాండవసేనలో కొందరే నశించబోతున్నారు గనుకను, తరువాతి శ్లోకంలో “**జగత్ప్రతపన్తి**” (మీ కిరణములు లోకాన్నంతటినీ తపింప చేస్తున్నాయి) అని అన్నిలోకాలకీ తాపం చెప్పబడుతున్నదేతప్ప వినాశం చెప్పబడలేదుగనుకను, ఈ లోకశబ్దం ఉభయసేనలోనూ నశించబోయే రాజసమూహాన్నే చెప్తున్నది. “**అభివిజ్వలన్తి**” అనే పదం మొదటి శ్లోకంలో “**వక్త్రాణి**” అనే పదానికి విశేషణంగా ప్రయోగించబడినా ఇక్కడున్న “**వక్త్రాణి**” అనే పదానికికూడా విశేషణంగానే గ్రహించదగును. “**ప్రదీప్తజ్వలనం**” (వెలుగుతూ మండే దీపం) అనే దృష్టాంతానికి తగినట్లుంటుంది. “**సమృద్ధవేగాః**” అనే పదం 27వ శ్లోకంలోనున్న “**త్వరమాణాః**” అనే పదవివరణమౌతుంది. సముద్రంలో చేరిపోయే నదీప్రవాహం నశించటంమంటే వాటి నామరూపాలు, ఆకారాలు లేకుండా కలిసిపోవటమే. నీటికి నాశం లేదుగదా! మిడతలు నశించటమంటే నుసి అనే ద్రవ్యంగా రూపాంతరం చెందటం. సేనావీరులు సర్వేశ్వరుడి నోళ్ళలో పడి నశించటంలో కూడా ఈవిధంగా రెండురకాలూ ఉంటాయన్నది చెప్పటానికి రెండు దృష్టాంతాలను చెప్పినట్లు భావించాలి. లేదా, ప్రవాహదృష్టాంతంచేత “తొక్కిలఙ్గు యాఱెల్లామ్ పరన్దోడి తొడు కడలే పుక్కన్ఱి పుఱమ్నిఱ్క మాట్టాత మఱ్ఱవైపోల్– ”(పెరుమాళ్. తి.మొ.5.8), “పెయరుమ్ కరుఙ్గడలే నోక్కుమ్ ఆఱు” (ము.తి.వం.67) అని చెప్పినట్లుగా నదులు తాము సముద్రాన్ని చేరటాన్ని అడ్డుకొనటం సాధ్యంకానట్లే ఈ నరలోకవీరులు సర్వేశ్వరుడి నోట్లోపడటాన్ని తామడ్డుకొనలేరని చూపటానికి మొదటిదృష్టాంతమూ, మిడతలు తామే కావాలని తమప్రయత్నం చేతనే దీపంలో పడటంవలె ఈ నరలోకవీరులు తామే యుద్ధాన్నికోరి తమప్రయత్నంచేతనే సర్వేశ్వరుడి నోట్లో

**లేలిహ్యసేగ్రసమానస్సమన్తాల్లోకాన్ సమగ్రాన్వదనైర్జ్వలద్భిః ।**
**తేజోభిరాపూర్య జగత్సమగ్రం భాసస్తవోగ్రాః ప్రతపన్తి విష్ణో ॥ 30**

**భా॥ రాజలోకాన్ సమగ్రాన్ జ్వలద్భిర్వదనైర్గ్రసమానః కోపవేగేన తద్రుధిరావసిక్తమోష్ఠ పుటాదికం లేలిహ్యసే- పునః పునర్లేహనం కరోషి। తవ అతిఘోరా భాసః-రశ్మయః తేజోభిః- స్వకీయైః ప్రకాశైర్జగత్సమగ్రమాపూర్య ప్రతపన్తి॥ 30 ॥**

30.తా.చం.॥ ఈశ్వరః కిం సంహరణేఽత్యన్తనిర్వ్యాపారః, యేన *స్వయమేవత్వరమాణాః ఇత్యుచ్యత ఇత్యస్యోత్తరం *లేలిహ్యసే ఇతి శ్లోకేనోచ్యతే। సంహరణాదేర్నిదానం తత్తచ్చేతనానాం వ్యాపారవిశేషః; తత్తదుపాధికకోపాది విశిష్టస్తు భగవాన్ సంహృత్యాదికం కరోతీతి భావః। రాజలోకానితి పూర్వవద్భావ్యమ్। సమగ్రాన్-యుద్ధాయ సమవేతానిత్యర్థః। *లేలిహ్యసే ఇత్యస్యసజ్జిహీర్షానుభావత్వవ్యఞ్జనాయ-**కోపవేగేనే**త్యుక్తమ్। **తద్రుధిరే**త్యాదినా గ్రసనలేహనాభ్యాం అర్థసిద్ధ ముచ్యతే। క్రియాసమభిహారే హి యఙో విధానమ్; పౌనఃపున్యం భృశార్థో వా క్రియాసమభిహార ఇత్యభిప్రాయేణాహ -**పునఃపున ర్లేహన**మితి। భాస్తేజశ్శబ్దయోః పౌనరుక్త్యశఙ్కావ్యుదాసాయ **రశ్మయ** ఇతి, **స్వకీయైః ప్రకాశై**రితిచోక్తమ్। **సమగ్రం**-సర్వమిత్యర్థః। **ప్రతపన్తి**-సంతాపయన్తి, గ్రసనార్థం పచన్తీతి భావః। యద్వా బ్రహ్మాదీనామపి పశ్యతాం దుస్సహత్వమాత్రే తాత్పర్యమ్॥ 30 ॥

పడుతున్నారని చూపటానికి రెండవదృష్టాంతమూ ఎత్తుకొనబడినవి. ఎన్ని నదులు సముద్రంలో కలిసిపోయినా, నిండని సముద్రంవలె సర్వేశ్వరుడున్నాడని చూపటానికి మొదటిదృష్టాంతమూ, దీపంలోమిడతలవలె పడి వీరులు చటుక్కున నశించిపోతున్నారని చూపటానికి రెండవదృష్టాంతమూ తీసుకొనబడ్డాయని చెప్పవచ్చు. 28,29

30.ప్రతిపదార్థం: ***విష్ణో!*** = హే విష్ణో! ***సమగ్రాన్ లోకాన్*** = పూర్తియైన రాజసమూహములను ***జ్వలద్భిః వదనైః*** = జ్వలించుచున్న నోళ్ళతో ***గ్రసమానః*** = కరచిపట్టుకొనినవాడవై ***సమన్తాత్ లేలిహ్యసే*** = (పెదవులు మొదలైనవాటిని) అన్నిప్రక్కలనుండి, పలుసారులు నాకుచు ***తవ*** = నీయొక్క ***ఉగ్రాః భాసః*** = తీవ్రమైన కిరణములు ***తేజోభిః*** = తమ కాంతులచేత ***సమగ్రం జగత్*** =లోకములనంతటిని ***ఆపూర్య*** = నింపివేసి ***ప్రతపన్తి*** = ఎండబెట్టుచున్నవి.

వ్యా. నదులన్నింటిని తనలోనికి తీసికొనిన సముద్రమువలెను, మిడతలనన్నింటిని తనలోనికి లాగుకొను వెలుగుతున్న దీపమువలెను, సర్వేశ్వరుడున్నాడనియు, సముద్రములో చేరు నదులవలెను, దీపములో పడు మిడతలవలెను రాజసమూహములు తమంతట తామే వేగముగా సర్వేశ్వరుని నోటిలో పడుచున్నారనియు వెనుకటి రెండుశ్లోకాలలో చెప్పటంచేత, వీరిని నశింపచేసే విషయంలో అతడు చేష్టలుడిగి యున్నాడాఅని సందేహం రావచ్చు. ఇతడు చేసే చేష్టను చూపి ఆసందేహాన్ని నివృత్తి చేస్తుంది శ్లోకం. రాజులనాశానికి వారువారు చేసే యుద్ధప్రయత్నాలు మొదలైన క్రియలే కారణమౌతున్నవి. ఆ క్రియలవలన కలిగిన కోపం మొదలైనవాటితో సర్వేశ్వరుడు వారిని నశింపచేస్తున్నాడని చెప్పబడుతున్నది. (**సమగ్రాన్ లోకాన్**) రాజసమూహమంతటిని. ఇది సర్వలోకాలనీ సంహరించే ప్రకరణంగనుక, వెనుకటి శ్లోకంలోవలెనే ఇక్కడకూడ లోకశబ్దం రాజసమూహాన్ని చెప్తుంది. సమగ్రశబ్దం యుద్ధంచెయ్యబోతున్న రాజులలో నశించిపోయే అందరిని చూపుతున్నది. (**జ్వలద్భిః వదనైః గ్రసమానః**) మండుతూండే నోళ్ళతో మింగుతున్నవాడు. (**లేలిహ్యసే**) కోపవేగంచేత ఆ రాజుల రక్తంతో తడిసిన పెదాలు మొదలైనవాటిని మళ్ళీమళ్ళీ కరుచుకొంటున్నావు. కరచుకొనటానికి విషయంకావాలిగనుక '**రాజులరక్తంతో తడిసిన పెదాలు మొదలైనవాటిని**" అన్న వాక్యఖండం ఇక్కడ తెచ్చిపెట్టబడింది. మింగటం, నమలటం చెప్పటంవలన ద్రౌపదీమానభంగంవంటి ఎన్నో చెడుపనులు చేయించిన ఆ రాజులమీదనున్న కోపవేగం వారిని నశింపజేసిన తరువాత కూడా తగ్గలేదని తెలుస్తున్నది. **క్రియా సమభిహారే యఙ్** అనే వ్యాకరణవిధిప్రకారం "**లేలిహ్యసే**" అనే పదంలోనున్న "**యఙ్**"ప్రత్యయం మళ్ళీ మళ్ళీ(పెదాలను) కరవటమనే క్రియాసమభిహారాన్ని చూపుతున్నది. ఇట్లు శ్లోకం పూర్వార్ధంచేత నశించబోయే రాజులవిషయంలో ఇతడి క్రియ చూపబడింది. ఇక

**ఆఖ్యాహి మే కో భవానుగ్రరూపో నమోఽస్తు తే దేవవర ప్రసీద।**
**విజ్ఞాతుమిచ్ఛామి భవన్తమాద్యం నహి ప్రజానామి తవ ప్రవృత్తిమ్॥ 31**

**భా॥ *దర్శయాత్మానమవ్యయమ్(4) ఇతి తవైశ్వర్యం నిరఙ్కుశం సాక్షాత్కర్తుం ప్రార్థితేన భవతా నిరఙ్కుశమైశ్వర్యం దర్శయతాఽతిఘోరరూపమిదమావిష్కృతమ్। అతిఘోరరూపః కో భవాన్-కిం కర్తుం ప్రవృత్త ఇతి భవన్తం జ్ఞాతుమిచ్ఛామి। తవాభిప్రేతం ప్రవృత్తిం న జానామి। ఏతదాఖ్యాహి మే। నమోఽస్తు తే దేవవర ప్రసీద-నమస్తేఽస్తు సర్వేశ్వర! । ఏవం కర్తుమనేనాభిప్రాయేణేదం సంహర్తు**

---

31.తా.చం.॥ ఏవమత్యన్తఘోరాకారదర్శనం సోఢుమశక్తో ధనఞ్జయస్సర్వైశ్వర్యప్రకాశనప్రవృత్తస్య తాదృశ-ఘోరరూపావిష్కారే తాత్పర్యకథనం పునః ప్రసన్నరూపపరిగ్రహార్థం చాపేక్షతే-*ఆఖ్యాహీతి శ్లోకేన। భక్తస్య మే భయానక-రూపప్రదర్శనే కోఽభిప్రాయ ఇత్యజ్ఞానాత్పృశ్న ఇత్యాహ-**దర్శయే**త్యాదినా। ఉపదేశసాక్షాత్కారాభ్యాం భగవతః ప్రతిపన్నత్వాత్ *కో భవానితి ప్రశ్నో న స్వరూపసంజ్ఞాదివిషయః, *నహి ప్రజానామి తవ ప్రవృత్తమితి ప్రవృత్తిప్రశ్నాభి-ప్రాయేణాజ్ఞాతాంశశ్చాత్రైవ నిర్దిశ్యత ఇతి తద్విషయజిజ్ఞాసయైవాయం ప్రశ్నో యుక్త ఇత్యభిప్రాయేణ **కిం కర్తుం ప్రవృత్త** ఇత్యుక్తమ్। కృష్ణరూపప్రచ్ఛన్నాగత(తదాత్వాభివృద్ధ)దైత్యాభివ్యక్తస్వరూపాన్తరాదిశఙ్కాఽయం ప్రశ్న ఇతి కైశ్చిదుక్త-మేతేన నిరస్తమ్। తదానీం పరిదృశ్యమానవిగ్రహాదిప్రవృత్తిమాత్రవ్యుదాసాయ **అభిప్రేతా**మిత్యుక్తమ్। దేవవరశబ్దేన బ్రహ్మ-రుద్రాద్యపేక్షయాఽపి సముత్కృష్టత్వం వదతాఽత్యన్తోత్కృష్టవిషయే స్వరసభావిత్వం నమస్కారస్య ద్యోత్యత ఇత్యభిప్రాయేణ

---

ఉత్తరార్ధంతో బాహ్యలోకాన్నిగురించిన ఇతడి క్రియ తెలుపబడుతున్నది. (**తవ ఉగ్రాః భాసః**) నీ క్రూరమైన కిరణాలు. (**తేజోభిః సమగ్రం జగత్ ఆపూర్య**)తమ కిరణాలతో లోకాన్నంతటినీ వ్యాపించి. "భాసః", "తేజోభిః" అనే పదాలమధ్యను పునరుక్తి లేకుండటానికి మొదటి పదం సర్వేశ్వరుడి కిరణాలనీ, రెండవపదం ఆ కిరణాల కాంతులను చెప్పుతున్నట్లు అర్థం చెప్పబడింది. (**ప్రతపన్తి**) బాగా తపింపచేస్తున్నవి. వాటినికూడా మింగాలని భావించి ఎండబెట్టినట్లు కనిపిస్తున్నవి. లేదా, "ఈ రాజసమూహాలని మింగటాన్ని చూసిన బాహ్యలోకంలోనున్న బ్రహ్మాదులకు కూడా ఆ దృశ్యం సహించలేనిదైనది" అనే భావాన్ని చెప్పుతున్నది. (**భాసః తేజోభిరాపూర్య ప్రతపన్తి విష్ణో!**) నీవు అంతటా వాపించియుండే విష్ణువుగనుక, నీ కిరణాలు తమ కాంతిచేత లోకమంతటా వ్యాపించి ఎండింపచేయటంలో ఆశ్చర్యమేమీ లేదు అని భావం. 30

31.ప్రతిపదార్థం:***దేవవర*** = దేవతలలో తలమానికమైనవాడా! ***ఉగ్రరూపః భవాన్*** = చాల తీవ్రమైన రూపముగల దేవరవారు ***కః*** = ఏమి చేయగోరుచున్నారు? (అని) ***ఆద్యం భవన్తం*** = ఆదికారణులైన మీగురించి ***విజ్ఞాతుం*** = తెలిసికొన ***ఇచ్ఛామి*** = కోరుచున్నాను ***తవ ప్రవృత్తిం*** = మీరు చేయగోరుదానిని ***నహి ప్రజానామి*** = తెలిసికొనలేకున్నాను ***మే*** = నాకు ***ఆఖ్యాహి*** = దానిని చెప్పుదురుగాక. ***తే నమః అస్తు*** = మీకు నా నమస్కారములు తెలియుగాక ***ప్రసీద*** = కృప చేయుదురుగాక.

వ్యా. ఈ విధంగా అతిఘోరమైన విశ్వరూపదర్శనాన్ని సహించలేని అర్జునుడు, తన అన్ని ఐశ్వర్యాలనీ బయటపెట్టనారంభించిన కృష్ణుడు అటువంటి ఘోరమైన విగ్రహాన్ని చూపించటంలో భావం చెప్పి, ఈ శ్లోకంలో మళ్ళీ కృపనివర్షించే దివ్యమంగళవిగ్రహాన్ని ధరించమనటానికి ఉపకరించే కృపని ప్రసాదించాలని అర్జునుడు విన్నపిస్తున్నాడు. (**ఉగ్రరూపః భవాన్ కః విజ్ఞాతుం ఇచ్ఛామి**) "**దర్శయాత్మానమవ్యయమ్**"(4) అని నీ అంతులేని ఐశ్వర్యాన్ని ప్రత్యక్షంగా చూడాలని నేను ప్రార్థించేను. ఆ ప్రకారంగా నీ అనంతమైన ఐశ్వర్యాన్ని చూపే నీ అతిఘోరమైన ఈ రూపాన్ని బయటపెట్టేవు. ఇంతఘోరమైన నీవు ఏమి చెయ్యబోతున్నావు? అని నేను నీనుండి తెలియగోరుతున్నాను. "**కో భవాన్**" (మీరు ఎవరు?) అనే ప్రశ్నకి అతడి పేరు మొదలైనవాటిని తెలుసుకోవాలనే అర్థం కాకూడదు. ఇతడు సర్వేశ్వరుడైన కృష్ణుడే అన్నది అర్జునుడు ప్రత్యక్షంగాకూడా తెలిసినవాడే. ఎంతోమంది

రూపమావిష్కృతమిత్యుక్త్వా ప్రసన్నరూపశ్చ భవ॥ 31 ॥

భా॥ఆశ్రితవాత్సల్యాతిరేకేణ విశ్వైశ్వర్యం దర్శయతో భవతో ఘోరరూపావిష్కారే కోఽభిప్రాయ ఇతి పృష్టో భగవాన్ పార్థసారథిస్స్వాభిప్రాయమాహ- పార్థోద్యోగేన వినాఽపి ధార్తరాష్ట్రప్రముఖమశేషం రాజలోకం నిహన్తుమహమేవ ప్రవృత్త ఇతి జ్ఞాపనాయ మమ ఘోరరూపావిష్కారః, తజ్జ్ఞాపనం చ పార్థముద్యోజయితుమితి।

శ్రీ భగవానువాచ-

కాలోఽస్మి లోకక్షయకృత్ప్రవృద్ధో లోకాన్ సమాహర్తుమిహ ప్రవృత్తః।
ఋతేఽపి త్వా న భవిష్యన్తి సర్వే యేఽవస్థితాః ప్రత్యనీకేషు యోధాః॥ 32

**సర్వేశ్వర**శబ్దః। యథోక్తమ**హిర్బుధ్న్యేన**- *నన్తవ్యః పరమశేషీ శేషా నన్తార ఈరితాః। నన్తృనన్తవ్యభావోఽయం న ప్రయోజన- పూర్వకః॥ (52.7) ఇతి। శ్లోకస్య పిణ్డితార్థమాహ-**ఏవం కర్తు**మితి। *ప్రసీదేత్యనేన ఫలితముచ్యతే-**ప్రసన్నరూపశ్చే**తి। ఏతదేవ హి పశ్చాత్ *తదేవ మే దర్శయ రూపమ్(45) ఇత్యాదౌ ప్రపఞ్చయిష్యతే॥ 31 ॥

32.తా.చం.॥ *కాలోఽస్మీత్యాదిశ్లోకత్రయస్యార్థం సంకలయ్యాదౌ సంగమయతి-**ఆశ్రితే**త్యాదినా। **ఆశ్రిత-**

ఉపదేశించటానికి ఉన్నారు. కనుక, ఈ ప్రశ్నకి "భక్తుడనైన నాకు ఈ భయంకరమైన రూపాన్ని చూపటంలో భావం ఏమిటి?" అని అడగటంలోనే తాత్పర్యం. "**విజ్ఞాతుం ఇచ్ఛామి**" అన్నది "**న హి ప్రజానామి తవ ప్రవృత్తిమ్**" (నీ చర్యలను నేను తెలిసికొనలేకపోతున్నాను) అని చివరిపాదంతో తెలపటంచేత "నీవు ఏమి చేయ దలుచుకొన్నావు?" అని తెలుసుకొనటానికే "నువ్వు ఎవరు?" అనే ప్రశ్న అడగబడుతున్నదని తెలుస్తున్నది. (**ఆద్యం భవన్తం**) అనే వాక్యఖండంచేత "కృష్ణుడు ఆదికారణుడు" అని తెలిసిన అంశాన్నికూడా "**విజ్ఞాతుమిచ్ఛామి**" అనే వాక్యఖండంచేత అతడుఏమి చేయగోరుతున్నాడు అనే తెలియని అంశాన్నీ చెప్తున్నాడు. (**ఆఖ్యాహి మే**) నాకు దీనిని చెప్పుదువుగాక, సమాధానం చెప్పేటప్పుడు కృష్ణుడు తాను చెయ్యబోయే కార్యాన్నే చెప్తున్నాడుగనుక ఈవిధంగా అర్థంచెప్పుకోవాలి. "కృష్ణుడిరూపంలో ఒక రాక్షసుడో అసురుడో ఇలావచ్చి ఘోరరూపాన్ని చూపుతున్నాడా? అనే సందేహంవచ్చి "నువ్వు ఎవరు?" అని అర్జునుడు అడుగుతున్నాడు" అని కొందరు వ్యాఖ్యానించినది కుదరదని దీనివలననే తెలుస్తున్నది. సమాధానంలో "నేను అసురుడినో రాక్షసుడినో కాదు" అని చెప్పకుండా తాను చెయ్యబోయే కార్యాన్నేకదా కృష్ణుడు చెప్తున్నాడు. సమాధానంలో కృష్ణుడు విశ్వరూపాన్ని దాచివేసినతరువాతకూడా నేను చెయ్యబోయే కార్యాన్నే స్పష్టంగా చెప్తున్నాడుగనుక, (**న హి ప్రజానామి తవ ప్రవృత్తిం విజ్ఞాతుం ఇచ్ఛామి**) అన్నదానికి విశ్వరూపంతో కృష్ణుడు చెయ్యబోయే కార్యాన్ని అడగటం అర్జునుడిభావం కాదు. "నువ్వు కాలక్రమంలో చేయ్యగోరిన కార్యమేదో నాకు తెలియదు. దానిని తెలిసికొనగోరుతున్నాను" అనే దానికి అర్థం. (**దేవవర**)బ్రహ్మరుద్రాదిదేవతలకంటెను శ్రేష్ఠుడవైన సర్వేశ్వరా! (**నమోఽస్తు తే**) లోకాన్నంతటినీ నీదిగా కలవాడైన నీకు, నీ సొత్తైన నేను నా శేషత్వస్వరూపానికి తగినదానిని చేస్తున్నాను. "**నన్తవ్యః పరమశేషీ శేషానన్తార ఈరితాః। నన్తృనన్తవ్యభావోఽయం న ప్రయోజనపూర్వకః॥ (52.7)**" (పరుడును శేషియునైన నారాయణుడే నమస్కరించదగినవాడు; ఇతరులందరూ అతడికి శేషమైనవారేగనుకనే అతడిని నమస్కరించదగిన వారుగనే చెప్పబడుతున్నారు. ఈవిధంగా వీరు నమస్కరించేవారుగను, అతడు నమస్కరింపబడదగినవాడుగ నుండటం ఏదో ఒక ప్రయోజనమునుద్దేశించినది కాదు.) అని అహిర్బుధ్న్యసంహితలోకూడా చెప్పబడిందిగదా! (**ప్రసీద**) నీ విశ్వరూపాన్ని చూచి వణుకుతూన్న నామీద దయచూపి, పూర్వంవలె నీ కృపామాత్రప్రసన్నమైన విగ్రహాన్ని ధరించుదువుగాక. ఇలాగ ఈ శ్లోకంతో "నేను ఫలానా కార్యాన్ని చేయటానికి, ఫలానా అభిప్రాయంతో అందరినీ నాశంచేసే ఈ విశ్వరూపాన్ని ధరించేను అని చెప్పి, పూర్వపు కరుణామూర్తిగా కనబడవలెను" అని అర్జునుడు కృష్ణుడిని ప్రార్థించేడన్నమాట. 31.

**భా॥ కలయతి-గణయతీతి కాలః; సర్వేషాం ధార్తరాష్ట్రప్రముఖానాం రాజలోకానామాయు-రవసానం గణయన్నహం తత్క్షయకృత్ ఘోరరూపేణ ప్రవృద్ధో రాజలోకాన్ సమాహర్తుం- ఆభిముఖ్యేన సంహర్తుమిహ ప్రవృత్తోఽస్మి। అతో మత్సంకల్పాదేవ త్వామృతేఽపి-త్వదుద్యోగమృతేఽపి ఏతే ధార్తరాష్ట్ర-**

**వాత్సల్యాతిరేకేణే**త్యనేన ఘోరరూపావిష్కారానౌచిత్యం ద్యోత్యతే। *ఏవం కర్తుమనేనాభిప్రాయేణేతి నిర్దిష్టయోర్నిశ్శ్రేణికా-క్రమేణోత్తరం దదాతి-**పార్థోద్యోగేనే**త్యాదినా। కాలశబ్దస్యాత్ర కలాముహూర్తాదిమయకాలద్రవ్యమాత్రపరత్వే భగవతా సామానాధికరణ్యయోగాదిన్ద్రప్రాణాధికరణన్యాయేన తదన్తర్యామివిషయత్వం వా, ఆకాశప్రాణాధికరణన్యాయేన యౌగికార్థత్వం వా, సృష్టిస్థితికాలవ్యావృత్త(సర్వ)సంహర్తృకాలాభిమానిత్వవిశిష్టభగవత్స్వరూపానుసన్ధానాసాధారణం ధ్యేయ-విగ్రహవిశేష(విశిష్ట)నిష్ఠతాపరత్వం వా స్వీకార్యమ్। తత్ర త్రిష్వపి కాలశబ్దస్య యౌగికోఽర్థః ప్రతీయమానః ప్రకృతాపేక్షితత్వా-దపరిత్యాజ్య ఇత్యభిప్రాయేణాహ-**కలయతీ**తి। సంబన్ధాదర్థాదపి గణనస్యాత్ర సంహరణానుగుణత్వాత్ **గణయతీ**త్యుక్తమ్। ప్రకృతవిశేషపరతయా యోజయతి **సర్వేషా**మితి। లోకశబ్దస్య రాజలోకశబ్దేన వ్యాఖ్యానం పూర్వవత్। *ప్రవృద్ధ ఇతి రూపమహత్త్వం వివక్షితమిత్యాహ-**ఘోరరూపేణ ప్రవృద్ధ** ఇతి। యద్వా గ్రసనోన్ముఖావస్థ ఇతి భావః। *సమాహర్తుమితి

32. ప్రతిపదార్థం: ***శ్రీ భగవాన్ ఉవాచ*** = శ్రీ భగవానుడు క్రిందివిధముగా చెప్పుచున్నాడు- ***లోకక్షయకృత్*** = (ఇక్కడనున్న ఆసురమైన) రాజలోకాన్ని నశింపజేసేవాడు ***ప్రవృద్ధః*** = ఈ ఘోరరూపంతో వృద్ధిచెందిన నేను, ***కాలః అస్మి*** = (ఈ రాజలోకవీరుల ఆయుస్సు పూర్తవటాన్ని లెక్కిస్తున్న) కాలుడనైయున్నాను. ***లోకాన్*** = ఈ రాజలోకాన్ని ***సమాహర్తుం*** = నేనే నశింపజేయుటకు ముందునిలచి ***ఇహ*** = ఈ యుద్ధరంగంలో ***ప్రవృద్ధః*** = ముందడుగువేసి యున్నాను ***ప్రత్యనీకేషు*** = (నీకు) శత్రుసేనలో ***యే యోధాః అవస్థితాః*** = ఏ కొందరు వీరులు (యుద్ధంచేయటానికి) నిలిచేరో ***సర్వే*** = వారందరును ***త్వా ఋతే అపి*** = నువ్వు లేకపోయినా, ***న భవిష్యన్తి*** = (నా సంకల్పంచేతనే) నశించబోతున్నారు.

వ్యా. ఇకపై మూడు శ్లోకాలతో కృష్ణుడు అర్జునుడికి సమాధానం చెప్తున్నాడు. "దాసుడనైన నాపై వాత్సల్యాధిక్యంచే మీ ఐశ్వర్యం పూర్తిగా చూపిన దేవరవారు ఘోరమైన ఈ విశ్వరూపాన్ని ఏ ఉద్దేశ్యంతో చూపించేరో నాకు అర్థం కావటం లేదు. దేవరవారు ఏమిచెయ్యగోరుతున్నారు అనిన్నీ ఏ ఉద్దేశ్యంతో ఈ నశింపచేసే రూపాన్ని చూపించేరు? అనేది అర్జునుడి ప్రశ్న. దీనికి ఈ మూడు శ్లోకాల్లో జ్ఞానం, శక్తి మొదలైన గుణాలు నిండుగానున్న పార్థసారథి సమాధానం చెప్తున్నాడు. "అర్జునా! నీ ప్రయత్నం లేకుండనే దుర్యోధనాదులు మొదలైన రాజలోకవీరులని నేనే చంపటానికి ముందడుగు వేసేనని తెలియచేయటానికే ఈ ఘోరరూపాన్ని చూపించేను. ఆ విధంగా తెలియచేయటంకూడా నిన్ను యుద్ధం చేయటానికి ప్రోత్సహించాలనే భావంతోనే" అని సమాధానసారం. (**కాలోస్మి**) నేను కాలమగుచున్నాను. ఇక్కడ కలా, ముహూర్తం మొదలైనవిగా ఉండే కాలాన్ని మాత్రం చెప్తున్నట్లు తీసికొంటే "నేను కాలమగుచున్నాను" అని సర్వేశ్వరుడు చెప్పటం తగదు. కనుక, ఇంద్రప్రాణాధికరణంలోవలె కాలానికి అంతర్యామిగానగుచున్నాను అనియే అర్థం చెప్పుకోవాలి. లేదా, ఆకాశప్రాణాధికరణాల్లోవలె "**కలయతి - గణయతి ఇతి కాలః**" అని "శత్రువుల ఆయుస్సుపూర్తి అవటాన్ని లెక్కపెట్టే కాలుడనగుచున్నాను" అని యౌగికార్థాన్ని తీసుకోవాలి. లేదా, సృష్టిస్థితికాలాలకంటే వేరైన సంహార కాలానికి అభిమానియైన యుగారంభుడి నల్లని తిరుమేనితోనున్న స్వరూపాన్ని చెప్తున్నట్లు తీసికొనాలి. ఎలా తీసికొన్నా, "**కలయతి-గణయతి ఇతి కాలః**" (శత్రువుల ఆయుఃపూర్తికొఱకు లెక్కిస్తున్న కాలం) అనే వ్యుత్పత్తిచేత వచ్చే అర్థం ప్రకరణానికి తగియున్నది గనుక అది స్వీకరించదగును. '**కల**'ధాతువుకి సంబంధం మొదలైన మరికొన్ని అర్థాలున్నప్పటికీ, సంహారప్రకరణానికి తగిన "**గణనం**"(లెక్కపెట్టటం) అనే అర్థం తీసికొనబడింది. ధృతరాష్ట్రపుత్రులు మొదలైన రాజలోకవీరులందరిది ఆయుఃపూర్తి కాలాన్ని లెక్కపెట్టే కాలుడనౌతున్నాను అన్నది మొత్తంమీది తాత్పర్యం. (**లోకక్షయకృత్**) ఆ రాజలోకవీరుల నాశాన్ని చేసేవాడిని అగుచున్నాను. 'లోక'శబ్దం 29వ శ్లోకంలోవలెనే రాజలోకవీరులని చెప్తున్నది. (**ప్రవృద్ధః**)అందరినీ నోటిలోపెట్టుకొనటంతో ఘోరమైన

**ప్రముఖాస్తవ ప్రత్యనీకేషు యేఽవస్థితా యోధాః, తే సర్వే న భవిష్యన్తి- వినఙ్క్ష్యన్తి॥ 32 ॥**

***తస్మాత్త్వముత్తిష్ఠ యశో లభస్వ జిత్వా శత్రూన్ భుఙ్క్ష్వ రాజ్యం సమృద్ధమ్।***
***మయైవైతే నిహతాః పూర్వమేవ నిమిత్తమాత్రం భవ సవ్యసాచిన్॥ 33***

**భా॥ తస్మాత్త్వం తాన్ ప్రతి యుద్ధాయోత్తిష్ఠ, తాన్ శత్రూన్ జిత్వా యశో లభస్వ; ధర్మ్యం రాజ్యం చ సమృద్ధం భుఙ్క్ష్వ। మయైవైతే కృతాపరాధాః పూర్వమేవ నిహతాః- హననే వినియుక్తాః; త్వం తు తేషాం హననే నిమిత్తమాత్రం భవ; మయా హన్యమానానాం శస్త్రాదిస్థానీయో భవ। సవ్యసాచిన్;**

---

పదేన సముదాయకరణాదికం న వివక్షితమ్, ప్రస్తుతాసఙ్గతత్వాత్; నాపి సంహరణమాత్రం లోకక్షయకృదిత్యనేన పునరుక్తిప్రసఙ్గాత్; అతస్సంహరణమేవ మధ్యనివిష్టేనాప్యుపసర్గాన్తరేణ విశేష్యత ఇత్యాహ-**ఆభిముఖ్యేనే**తి। అపరోక్షత ఇత్యర్థః। భృత్యైశ్శత్రునిరసనవన్న పరోక్షస్సంహారోఽయమితి భావః। ఆభిముఖ్యమాత్రమేవ వా సంహారహేతురితి భావః। *మనసైవ జగత్సృష్టిం సంహారం చ కరోతి యః। తస్యారిపక్షక్షపణే కియానుద్యమవిస్తరః॥ (వి.పు.5.22.15) ఇత్యాద్యనుసారేణాహ-**అతో మత్సంకల్పాదేవే**తి। నిమిత్తభూతవ్యాప్రియమాణాకారస్య్వమితి వివక్షిత ఇత్యభిప్రాయేణ-**త్వదుద్యోగమృతేఽపీ**త్యుక్తమ్। న భవిష్యన్తీత్యుక్తే నోత్పత్స్యన్త ఇతి ప్రతీతిస్స్యాదితి తద్వ్యవచ్ఛేదాయోత్తరకాలసత్తానిషేధపరతామాహ-**వినఙ్క్ష్యన్తీ**తి॥ 32 ॥

33.తా.చం.॥ యది మదుద్యోగమృతేఽపి ధార్తరాష్ట్రాదయో న భవిష్యన్తి; తర్హి కిమర్థం మాముద్యోజయసీత్యత్రోత్తరం- *తస్మాత్త్వమితి శ్లోకః। మద్భక్తస్య తే జయయశోరాజ్యాదిలాభార్థం త్వదుద్యోజనమితి పరిహారాశయః। *జిత్వా శత్రూనితి యశోరాజ్యయోస్సాధారణహేతుః। వైషమ్యనైర్ఘృణ్యపరిహారేణ జిఘాంసాహేతుప్రదర్శనార్థం

---

విశ్వరూపంతో వృద్ధిచెందిన వాడు. (**లోకాన్ సమాహర్తుమిహ ప్రవృద్ధః**)రాజలోకాన్ని నేనే ముందర నిలిచి నాశంచెయ్యటం మొదలుపెట్టేను. '**సమాహర్తుమ్**" అనే పదానికి 'ఒకటిగా చేర్చటం' మొదలైన అర్థాలు సంహారప్రకరణానుసారంగా లేవు. కేవలం సంహారాన్ని ఆ పదానికి అర్థంగా తీసికొంటే, "లోకక్షయకృత్" అనే పదంతో పునరుక్తి వస్తుంది. కనుక, **సం, ఆ** అనే రెండు ఉపసర్గలకీ కలిసే "ఆభిముఖ్యంతో (నేనే ముందరనిలచి) సంహారంచెయ్యటానికి ముందడుగువేస్తున్నాను" అని అర్థంచెప్పటమే తగినది. నా సేవకులతో వీరిని నశింప చేయకుండా నేనే ప్రత్యక్షంగా నశింపజేయటానికి ముందడుగువేసేనని భావం. నా సంకల్పంచేతనే నశింపజేయటానికి ముందడుగు వేసేను అనే అర్థం చెప్పవచ్చు. "**మనసైవ జగత్సృష్టిం సంహారం చ కరోతి యః। తస్య అరిపక్షక్షపణే కియాన్ ఉద్యమవిస్తరః॥**" (వి.పు.5.22.15) (మనసుచేతనే లోకసృష్టిని, సంహారాన్నీ చేసేవాడికి శత్రువులను నాశంచెయ్యటానికి పెద్ద ప్రయత్నం అవసరంలేదు) అని చెప్పబడింది గదా! పూర్వార్ధంలో చెప్పిన అర్థంతో స్పష్టమైనవార్తని ఉత్తరార్ధంతో చెప్పుతున్నాడు- (**యే యోధాః ప్రత్యనీకేషు అవస్థితాః (తే) సర్వే త్వా ఋతే అపి న భవిష్యన్తి**) ఏ వీరులు నీకు శత్రుపక్షంలో ఉన్నారో వారందరును నీయుద్ధప్రయత్నం లేకపోయినా నా సంకల్పంచేతనే నశించబోతున్నవారే. నీ చేతిలో విల్లు నీవు చెప్పినట్లు ఎలా వంగుతుందో అలాగనే నాచేత నువ్వు నడిపించబడి, వీరిని అంతంచేసే పనిముట్టువిగా స్వీకరించబడ్డావు. కనుక నీ యుద్ధప్రయత్నం లేకపోయినా, నేను నాకోరికని వేరుమార్గంలో నెరవేర్చుకొంటాను అని భావం. "న భవిష్యన్తి" అన్నదానికి "వీరు ఉండబోరు" అని అర్థంచెప్పటం సంహారప్రకరణానికి కుదరదుగనుక, ప్రాణాలను పోగొట్టుకుంటారనే అర్థం చెప్పుకొనవలెను. 32.

33. ప్రతిపదార్థం: ***తస్మాత్*** = వెనుక చెప్పిన కారణంచేత ***త్వం*** = నీవు ***ఉత్తిష్ఠ*** = (యుద్ధం చేయుటకు) లేవవలెను. ***శత్రూన్ జిత్వా యశః లభస్వ*** = శత్రువులనుజయించి కీర్తిని పొందుము ***సమృద్ధం రాజ్యం భుఙ్క్ష్వ***= సమృద్ధిగల రాజ్యమును అనుభవింపుము, ***మయా ఏవ ఏతే పూర్వమేవ నిహతాః*** = (అధర్మకార్యాలను చేసిన) వీరునాచేతనే ఇదివరకే చంపబడవలసినవారుగా సంకల్పించబడినారు. ***సవ్యసాచిన్*** = రెండుచేతులతో బాణములను వేయగల అర్జునా! ***నిమిత్తమాత్రం భవ*** = (బాణం మొదలైనవాటి వలె నా చేతిలో) ఒక పనిముట్టుగా నుందువుగాక.

వ్యా. "నా ప్రయత్నం లేకుండానే దుర్యోధనాదులు నశిస్తారంటే నన్ను యుద్ధంచెయ్యమని ఎందుకు

***షచసమవాయే; సవ్యేన శరసచనశీలస్సవ్యసాచీ; సవ్యేనాపి కరేణ శరసమవాయకరః; కరద్వయేన యోద్ధుం సమర్థ ఇత్యర్థః ॥ 33 ॥**

**కృతాపరాధా** ఇత్యుక్తమ్। నను పూర్వమేవ నిహతా ఇతి ప్రత్యక్షవిరుద్ధమ్; తథా సతి తద్ధననార్థం నిమిత్తమాత్రం భవేత్యుద్యోజనం చ వ్యర్థమిత్యత్రాహ-**హననే వినియుక్తా** ఇతి॥ హననే వినియోగస్తదర్థసంకల్పః; హన్తవ్యత్వేన సంకల్పితా ఇత్యర్థః। సఙ్కల్పస్యామోఘత్వాత్ఫలసిద్ధ్యవినాభావేన నిహతత్వోక్తిః। ఏవమపి నిష్టార్థో ఘటతే; ఈశ్వరసంకల్పప్రభృతి ఫలపర్యన్తే క్రియాసముదాయే సంకల్పాంశస్య నిష్పన్నత్వాదేకదేశే చ సముదాయశబ్దప్రయోగోపపత్తేస్థాలీకాష్ఠాదివ్యాపారేషు ప్రత్యేకం పచతిప్రయోగవత్। అత్రాశంసాయామాదికర్మణి క్త ఇత్యేకే। * నిమిత్తమాత్రమిత్యుపాదానత్వనిషేధః ప్రతీయతే; తత్ర చ ప్రసఙ్గాభావాత్ప్రతిషేధోఽపి నోపపద్యత ఇత్యత్రాహ-**మయా హన్యమానానా**మితి। మయైవోపకరణీకృతేన తత్ప్రతిపత్తిమతా భవతా పాపనైర్ఘృణ్యపరాజయాదిశఙ్కా న కార్యేతి భావః। మాత్రశబ్దః ప్రాధాన్యవ్యవచ్ఛేదార్థ ఇత్యభిప్రాయేణాహ-**శస్త్రాదిస్థానీయ** ఇతి। సవ్యసాచిపదేన సంబోధనం యుద్ధౌపయికాసాధారణాతిశయద్యోతనార్థమిత్యభిప్రాయేణ వ్యుత్పాదయతి-**షచ సమవాయే** ఇత్యాదినా। సవ్యశబ్దస్య కరణార్థతాం ధాతోః ప్రకృతోచితం కర్మవిశేషం తాచ్ఛీల్యార్థతాం చ ప్రత్యయస్య దర్శయతి-**సవ్యేనే**తి। సమవాయోఽత్ర శరసంధానమ్। పరిసంఖ్యాన్యాయాత్ దక్షిణేన శరసమవాయం కర్తుమశక్త ఇతి శఙ్కామపనయన్ సవ్యశబ్దస్య పాదాదిసాధారణస్య ప్రస్తుతౌపయికం విశేష్యమప్యాహ- **సవ్యేనాపి కరేణే**తి। అయోగవ్యవచ్ఛేదార్థం సవ్యోపాదానమ్, న త్వన్యయోగవ్యవచ్ఛేదార్థమితి భావః। ఫలితమాహ-**కరద్వయేనే**తి। భూభారనిర్హరణార్థం తవేదృశం సామర్థ్యం మయా సంకల్పితమితి సమర్థశబ్దాభిప్రాయః॥ 33 ॥

---

ముందుకు తోస్తున్నావు?"అని అర్జునుడుభావిస్తున్నాడని, ఈ శ్లోకంలో దానికి సమాధానం చెప్తున్నాడు కృష్ణపరమాత్మ. "నా భక్తుడివైన నీకు జయం, కీర్తి, రాజ్యాధికారం మొదలైనవి లభింపచేయటానికే నిన్ను ప్రోత్సహిస్తున్నాను" అన్నది సమాధానసారం. (**తస్మాత్ త్వం ఉత్తిష్ఠ**) ఈ విధంగా ఇదివరకే నేను శత్రువీరులని నశించదగినవారుగా నిశ్చయించినందున నువ్వు వారితో యుద్ధం చేయటానికి లేవవలెను. (**శత్రూన్ జిత్వా యశో లభస్వ**) శత్రువులను జయించి కీర్తిని పొందు. (**శత్రూన్ జిత్వా సమృద్ధం రాజ్యం భుఙ్క్ష్వ**) శత్రువులను జయించి సమృద్ధము, క్షత్రియధర్మంప్రకారం నీకు చెందవలసిన రాజ్యాన్ని అనుభవించు. "**శత్రూన్ జిత్వా**" అన్నది **మధ్యమణిన్యాయం**చేత ముందువెనకలకి అన్వయిస్తున్నది. (**మయైవ ఏతే పూర్వమేవ నిహతాః**) ద్రౌపదిని సభామధ్యన మానభంగంచేసిన ఆనాడే నాచేత వీరు నశించదగినవారని నిశ్చయించబడినారు. "ముందరే చంపబడ్డారు" అని ఇక్కడ చెప్పబడినా, వీరందరూ కనిపించటానికి ప్రాణాలతో ఉన్నందున, వీరు ఇదివరకే చంపబడ్డారు అంటే "యుద్ధం చెయ్యటానికి ప్రోత్సహించటం కుదరదు గనుక, "**నిహతాః**" అన్నదానికి నశింపచేయబడదగినవారు అని నిశ్చయించబడినారు" అనే అర్థం చెప్పుకొనవలెను. కృష్ణుడి సంకల్పం వ్యర్థంకాదుగనుక నిశ్చయంగా నశింపజేయబడటాన్ని చెప్పి 'నశించేరు' అని చెప్పబడుతున్నది. (**ఏతే**) అనేదానిచేత- దుర్యోధనాదులు అపచారం చేసినవారు గనక వారిని నశించదగినవారని నిశ్చయించటంవలన నాకు వైషమ్యం(పక్షపాతం), నైర్ఘృణ్యం (కరుణారాహిత్యం) అనే దోషాలు రావనే భావం కూడా తెలుపబడుతున్నది. వారు చేసిన అపచారాలు అన్నింటిలోనూ ఘోరమైనది కృష్ణుడిని శరణుపొందిన ద్రౌపదిని సభామధ్యంలో మానభంగం చేయప్రయత్నించటమే గనుక, "**పూర్వమేవ**" అన్నది ఆ సమయాన్ని సూచిస్తున్నది. (**నిమిత్తమాత్రం భవ**) వారిని నాశంచేయటంలో నీకు నీ చేతిలో బాణంవలెనే, నాకు నువ్వు ఒక పరికరముగా నుండువు. నిశ్చయంగా నాచేత నశింపజేయబడే వీరిని నాశంచెయ్యటంలో నువ్వు నిన్ను ఒక పరికరంగానే భావించితే, "దీనివలన పాపం రాదా? కరుణలేనివాడు అనే అపవాదు రాదా? అపజయం రాదా?" ఇత్యాదిసందేహాలు నీకు కలుగవు. ప్రకరణానికి కుదరదుగనుక నిమిత్తశబ్దం ఉపాదానంకంటే వేరైన నిమిత్తకారణాన్ని ఇక్కడ చెప్పటంలేదు. కనుక, "ముఖ్యకారణమైన నాకంటే వేరైన అముఖ్యకారణానివి అగుదువుగాక" అనే అర్థం చెప్పుకొనవలెను. (**సవ్యసాచిన్**) ఎడంచేతితోకూడా బాణాలు వేయగలిగిన అర్జునా! రెండుచేతులతో యుద్ధంచెయ్యగలవాడా! అన్నమాట. "**సవ్య**" శబ్దం "ఎడమ" అనే అర్థంగలదై, ఇక్కడ ప్రకరణానుసారమైనదిగనుక ఎడమచేతిని చెప్తున్నది. "**షచ-సమవాయే**" అనే ధాతువునుండి వచ్చిన "**సాచి**"శబ్దం

**ద్రోణం చ భీష్మం చ జయద్రథం చ కర్ణం తథాఽన్యానపి యోధ(వీరాన్)ముఖ్యాన్।**
**మయా హతాంస్త్వం జహి మా వ్యథిష్ఠాః యుధ్యస్వ జేతాసి రణే సపత్నాన్॥ 34**

**భా॥ ద్రోణభీష్మకర్ణాదీన్ కృతాపరాధతయా మయైవ హననే వినియుక్తాన్ త్వం జహి-త్వం హన్యాః। ఏతాన్ గురూన్ బన్ధూంశ్చాన్యానపి భోగసక్తాన్ కథం హనిష్యామీతి మా వ్యథిష్ఠాః-తానుద్దిశ్య**

---

34.తా.చం.॥ అర్జునస్యాస్థానస్నేహకారుణ్యధర్మాధర్మభయమూలం *కథం భీష్మమ్(2.4) ఇత్యాదికం సాక్షాత్ప్రతివక్తి-**ద్రోణం చే**తి। *మా వ్యథిష్ఠాః ఇత్యత్ర పూజాద్యర్హాన్ మన్వాన ఇతి వాక్యశేషాభిప్రాయేణాహ-**గురూ**నితి। **గురూన్ బన్ధూన్ భోగసక్తా**నితి పదైర్ధర్మాధర్మభయబన్ధుస్నేహకారుణ్యానాం హేతుప్రదర్శనమ్। అత్ర చ ధర్మాధర్మ-భయాదిర్వ్యథాహేతురిత్యాహ-**తానుద్దిశ్యే**తి। ధర్మాధర్మభయాదికం తు పృష్ఠతః కరోమి; ద్రోణాదయో హి తైస్తైర్హేతుభిః దుర్జయాశ్శత్రవః; యుద్ధసిద్ధిశ్చ చఞ్చలేతి భీరురస్మీతి యది బ్రవీషి; తర్హి మా భైషీరిత్యభిప్రాయేణ *మా వ్యథిష్ఠాః,

---

'బాణాన్ని వెయ్యటం సహజమైనదిగా గలవాడు' అని అర్థాన్నిగలది. విలుకాళ్ళలో శ్రేష్ఠుడు అర్జునుడు మిగతావారివలె కుడిచేతితోనే బాణం వెయ్యగలడు అన్నది చెప్పకనే చెప్తుంది. అందుచేత '**సవ్యసాచి**' అనే అర్జునుడి పేరు, "(మిగతవారివలె కుడిచేతితో మాత్రమేకాక) ఎడమచేతితోకూడా బాణాన్ని వెయ్యటం తనసహజలక్షణంగా గలవాడు" అని అర్థం గలది. "భూమియొక్క భారం తొలగించటానికే మధురానగరిలో పుట్టిన నేను, ఆ విషయంలో నాకు సహాయంచెయ్యటానికే నీకు ఇటువంటి శక్తిని సృష్టించి(కలిగించి)చేను. కనుక నువ్వు యుద్ధంచేయటానికి లేచి, శత్రువులను జయించి రాజ్యాన్ని పొంది కీర్తినిపొందటంద్వారా నేనిచ్చిన శక్తిని ప్రయోజనంగలదిగా చేయుము" అని భావం. 33.

34.ప్రతిపదార్థం:***ద్రోణం చ*** = ద్రోణులవారు, ***భీష్మం చ*** = భీష్ములవారును ***జయద్రథం చ*** = జయద్రథుడును ***కర్ణం (చ)*** = కర్ణుడును ***తథా*** = అదే విధముగా ***అన్యాన్ యోధ(వీరాన్)ముఖ్యాన్ అపి*** = మిగిలిన యుద్ధవీరులును ***మయా*** = నాచే ***హతాన్*** = (ఇదివరకే) చంపబడవలెనని నిశ్చయింపబడిన అందరినియు ***త్వం*** = నీవు ***జహి*** = చంపుము ***మా వ్యథిష్ఠాః*** = (తగని కరుణ, ప్రేమ మొదలైనవాటిచే 'వీరిని ఎట్లు చంపుట' అని) దుఃఖమును పొందకుము. ***యుధ్యస్వ*** = (సంకోచము లేకుండ) యుద్ధము చేయుము. ***రణే*** = యుద్ధములో ***సపత్నాన్*** = శత్రువులన ***జేతాసి*** = జయించుము.

వ్యా. "**కథం భీష్మమ్**"(2.4) అని ఆరంభమయే శ్లోకంలో అర్జునుడు తగని స్థలమున ప్రీతిచేతను, కరుణచేతను, ధర్మమును అధర్మమని భ్రాన్తిచెందుటచే కలిగిన భయముచేతను, "ద్రోణునవారు, భీష్ములవారు మొదలైనవారిని నేను ఎట్లు చంపుదును?" అని అడిగిన ప్రశ్నకి ప్రత్యక్షంగా సమాధానం ఈ శ్లోకంలో చెప్తున్నాడు. "శరణుపొందిన ద్రౌదికి అవమానం కలగటానికి కారణమైయుండటం మొదలైన కారణాలతో అపచారపు ఘనతకి తగినవిధంగా వారిని వరసపెట్టి ప్రథమార్ధంలో చెప్తున్నాడు. (**ద్రోణం చ**) ద్రోణులవారినియు. కౌరవులకు ఆచార్యుడైయుండీ, శరణుపొందిన ద్రౌపదిని కౌరవులు అవమానం చేయగా చూస్తూండినందువలన అపచారపు మహత్త్వాన్నిబట్టి ద్రోణుడిని మొదట ఎత్తుకున్నాడు. (**భీష్మం చ**) భీష్ములవారినీన్నీ. కౌరవులను దిద్దుబాటుచేయవలసిన తాతగారైయుండికూడా, దుశ్శాసనుడు ద్రౌపదిబట్టని ఊడపీకటం చూస్తూండిపోయిన మహాపాపాన్ని దృష్టిలో నుంచుకొని భీష్ములని తరువాతివాడుగా ఎత్తుకున్నాడు. (**జయద్రథం చ**) జయద్రథుడినీన్నీ. చిన్నవాడైన అభిమన్యుడిని చాలామందితో కలిసి, చుట్టుముట్టి చంపబోయిన మహాపాపిగనుక జయద్రథుడిని తరువాత ఎత్తుకొన్నాడు. (**కర్ణం**) కర్ణుడినీ. ద్రౌపది అవమానపడటానికి ప్రోత్సహించినవాడుగనుకనూ, ఉప్పుతిన్నందుకు బదులు తీర్చుకొనటమనే ధర్మాన్ని చూసి, సహోదరులను చంపప్రయత్నించినందుకును కర్ణుడిని తరువాత ఎత్తుకున్నాడు. (**తథా అన్యాన్ అపి యోధముఖ్యాన్**) ఆవిధంగానే దుర్యోధనాది ఇతరయుద్ధనాయకముఖ్యులను.

**ధర్మాధర్మభయేన బన్ధుస్నేహేన కారుణ్యేన చ మా వ్యథాం కృథాః। యతస్తే కృతాపరాధా మయైవ హననే వినియుక్తాః; అతో నిర్విశఙ్కో యుధ్యస్వ। రణే సపత్నాన్ జేతాసి- జేష్యసి। నైతేషాం వధే నృశంసతాగన్ధః; అపితు జయ ఏవ లభ్యత ఇత్యర్థః॥ 34 ॥**

**సఞ్జయ ఉవాచ-**

***ఏతచ్ఛ్రుత్వా వచనం కేశవస్య కృతాఞ్జలిర్వేపమానః కిరీటీ।***
***నమస్కృత్వా భూయ ఏవాహ కృష్ణం సగద్గదం భీతభీతః ప్రణమ్య॥ 35***

**భా॥ ఏతదాశ్రితవాత్సల్యజలధేః కేశవస్య వచనం శ్రుత్వా అర్జునస్తస్మై నమస్కృత్య భీతభీతో**

*యుధ్యస్వేత్యాదికముచ్యత ఇత్యాహ-**యతస్త** ఇతి। *జేతాసీత్యత్ర ద్వితీయయా తృజ(న్తతా)యోగాత్పనశ్చ భవిష్యదర్థత్వాసిద్ధేర్లుడన్తతయైకపద్యమ్; తత్రానద్యతనవివక్షాऽపి నాస్తీత్యభిప్రాయేణాహ- **జేష్యసీ**తి। శఙ్కితానిష్టనివృత్తా- విష్టప్రాప్తౌ చ శ్లోకతాత్పర్యమిత్యాహ-**నైతేషా**మితి। అర్జునస్యాపజయశఙ్కాభావాత్ మా వ్యథిష్ఠాః ఇత్యాదికమారబ్ధోక్త- నృశంసత్వశఙ్కాపరిహారార్థమితి భావః। అనుకూలేషు హ్యానృశంస్యం శస్యత ఇత్యభిప్రాయేణ సపత్నశబ్ద ఇతి చాభిప్రేతమ్॥34॥

35.తా.చం.॥ *ఏతచ్ఛ్రుత్వేతి శ్లోకే నమస్కారద్వయహేతుం విప్రకీర్ణానాం పదానాముచితాన్వయప్రకారం చ దర్శయతి-**ఏతదాశ్రితే**తి। వచనశ్రమణమాత్రాదవశ్య ప్రథమో నమస్కారః; భీతభీతస్య వక్ష్యమాణవాక్యప్రారమ్భార్థౌ పునః ప్రణామాఞ్జలీ, అపేక్షామాత్రేణ స్వవిగ్రహాదిప్రకాశనవత్త్వాభిప్రాయస్యావిష్కారమపి వాత్సల్యేనైవ కృతవానిత్యభి-

ద్రౌపదిని అవమానించినవారుగనుక, చివరగా వీరిని ఎత్తుకున్నాడు. "ద్రౌపదీపరిభవం చూస్తూండటం కృష్ణాభిప్రాయంలో ప్రధానదోషం."(శ్రీవ.భూ.20). "అర్జునుడికి దూత్యసారథ్యములు చేసి, ప్రపత్త్యుపదేశం చెయ్యటమూ, ఆమెకొఱకే"(శ్రీ.వ.భూ.22) అని పిళ్ళైలోకాచార్యులవారు ప్రసాదించటం ఇక్కడ అనుసంధేయం. (*మయా హతాన్*) నాచేత చంపబడటానికి నిశ్చయించబడినవారిని. ( *త్వం జహి* ) నువ్వు చంపుము. వెనుకటి శ్లోకంలో చెప్పబడినట్లుగా "నా సంకల్పంచేత వీరు చంపబడబోతున్నారు. నువ్వు ఒక పరికరమై లాభాన్ని పొందుము." అని భావం. (*మా వ్యథిష్ఠాః*) "పెద్దవారై మర్యాదకి తగినవారైన వీరిని ఎట్లు చంపుట?" అని క్షత్రియధర్మమైన యుద్ధంలో అధర్మం అనే భ్రాన్తిచేతను, "బంధువులయిన వీరిని ఎట్లు చంపగలను?" అని బంధువులమీది ప్రీతిచేతను, "ఈ లోకభోగాలలో ఆసక్తిగల వీరిని ఎట్లు చంపుదును?" అని కరుణచేతను, దుఃఖపడకు. "వీటివలన దుఃఖం పొందకపోయినా, ఆచార్యుడైన ద్రోణులవారు, తాతగారైన భీష్ములు ఇటువంటి ఇతరయోధులూ, నాచేత జయింపబడకూడని శత్రువులయిపోయారే; యుద్ధంలో జయం అస్థిరం అయిపోయినదే" అని అర్జునుడి భావంగా తలిచి, చివరి పాదంలో దానికి సమాధానం చెప్తున్నాడు. (*యుధ్యస్వ జేతాసి రణే సపత్నాన్*) ఈవిధంగా అపచారం చేసినవారు గనుక నాచేతనే చంపబడనిశ్చయింపబడినవారుగనుక నువ్వు జయించటంలో సంశయించకుండా యుద్ధం చెయ్యి, యుద్ధంలో శత్రువులను జయించు. (*జేతాసి*) "*గంతాసి*" (2.52) అన్నప్పటివలెనే ఇదికూడా భవిష్యకాలాన్ని చెప్పే ఏకపదం. (*సపత్నాన్*) అనుకూలులు అయియుంటే వీరిమీద జాలిచూపవలసినదే. వీరుమాత్రం శత్రువులైనందున జాలిచూపదగినవారు కారు అని భావం. ఈవిధంగా, "ద్రోణులవారుమొదలైన శత్రువులను చంపటంవలన క్రూరుడనే అపవాదునీకువచ్చే అవకాశంలేదు, కాని నువ్వు జయించి కీర్తిని పొందటమే నిశ్చయంగా జరుగుతుంది. కనుక దుఃఖపడవద్దు" అన్నది శ్లోకానికి తాత్పర్యం. 34.

35. ప్రతిపదార్థం:*సఞ్జయ ఉవాచ* = సంజయుడు చెప్పుతున్నాడు- *కేశవస్య* = కృష్ణుడి *ఏతత్ వచనం* = ఈ మాటలను *శ్రుత్వా* = విని, *కిరీటీ* = అర్జునుడు *నమస్కృత్వా* = (కృష్ణుడికి) నమస్కరించి, *భీతభీతః* = చాలా భయపడినవాడై *భూయ ఏవ కృష్ణం ప్రణమ్య* = మరల కృష్ణునికి నమస్కరించి *కృతాఞ్జలిః* = రెండుచేతులను జోడించి *వేపమానః* = వణుకుతన్నవాడై *సగద్గదం ఆహ* = గద్గదస్వరంతో అన్నాడు.

**భూయస్తం ప్రణమ్య, కృతాఞ్జలిర్వేపమానః కిరీటీ సగద్గదమాహ॥ 35 ॥**

**అర్జున ఉవాచ-**

***స్థానే హృషీకేశ తవ ప్రకీర్త్యా జగత్ప్రహృష్యత్యనురజ్యతే చ।***
***రక్షాంసి భీతాని దిశో ద్రవన్తి సర్వే నమస్యన్తి చ సిద్ధసఙ్ఘాః॥*** ***36***

**భా॥ స్థానే-యుక్తమ్; యదేతద్యుద్ధదిదృక్షయాఽఽగతమశేషదేవగన్ధర్వసిద్ధయక్షవిద్యాధరకిన్నర-**

---

ప్రాయేణాహ- **ఆశ్రితవాత్సల్యజలధే**రితి। బ్రహ్మేశరక్షకత్వాదిభిః కేశవః; ఆశ్రితసంసారకర్షణాదిభిః కృష్ణః। భగవచ్చరణారవిన్దవన్దనేన కిరీటజుష్టం శిరః కృతార్థతాం గతమిత్యభిప్రాయేణాత్ర కిరీటిపదప్రయోగః। *భారః పరం పట్టకిరీటజుష్టమప్యుత్తమాఙ్గం న నమేన్ముకున్దమ్॥ (భాగ.2.3.21) ఇతి హి మహర్షిణోక్తమ్॥ 35 ॥

36.తా.చం.॥ *స్థానే హృషీకేశేతి శ్లోక శ్రీవిష్ణుపఞ్జరాదిషు వినియుక్తో మన్త్రః ప్రసిద్ధః । *స్థానే ఇత్యస్య అధికరణార్థప్రతీతివ్యుదాసాయాహ-**యుక్త**మితి। అత్ర జగచ్ఛబ్దవివక్షితార్థం తస్య ప్రకీర్తిమూలప్రహర్షనిదానం చ వ్యనక్తి-

---

వ్యా. కృష్ణుడి మాటలను విన్నవెంటనే అర్జునుడు ఏం చేసేడో సంజయుడు ఈ శ్లోకంలో చెప్తున్నాడు. (**ఏతత్ కేశవస్య వచనం శ్రుత్వా**) కేశవుడి ఈ మాటలను విని. (**కేశవస్య**) గోకులంలోను తన ఆశ్రితులను రక్షించటానికి వారిని బాధించాలనే ఉద్దేశ్యంతో గుఱ్ఱంరూపంలో వచ్చిన "కేశి" అనే అసురుడిని చంపి తన ఆశ్రితులమీద తన వాత్సల్యాన్ని చూపించినవాడు. నేను అడిగినంతమాత్రమే విశ్వరూపాన్ని చూపటమే కాకుండా తన మనస్సులోనున్న విషయాన్ని తెలుపటంద్వారా తాను వాత్సల్యసముద్రుడని స్థిరీకరించేడని భావం. "**కః**" అని బ్రహ్మను, "**ఈశః**" అని రుద్రుని చెప్పి, వారిద్దరినీ సృష్టించి రక్షించే పరమాత్మవస్తువైన కృష్ణుడు కేశవుడైనాడని కైలాసయాత్రలో శివుడే చెప్పిన కేశవనామనిర్వచనంప్రకారంకూడా అర్థం చెప్పవచ్చును. (**కిరీటీ నమస్కృత్య**) కిరీటాన్ని ధరించినవాడుగనుక అర్జునుడికి కిరీటి అనే పేరు, పెరిగి లోకాలని కొలిచిన ఉత్తముడైన కృష్ణుడికి నమస్కరించటంవలనకూడా ఈఅర్థం వచ్చిందని భావం. "**భారః పరం పట్టకిరీటజుష్టమప్యుత్తమాఙ్గం న నమేన్ముకున్దమ్॥ (భాగ.2.3.21) " (ఏ తల, పాగాతోడను, కిరీటముచేతను అలంకరించబడినా, ముకుందుడికి నమస్కరించకపోతే, అది ఆ శరీరానికి బరువే అగును)** అని భాగవతంలో చెప్పబడింది కదా! (**భీతభీతః భూయ ఏవ ప్రణమ్య**) చాలా భయపడినవాడై మళ్ళీ కృష్ణుడికి నమస్కరించి. (**కృతాఞ్జలిః**) అకారంచేత చెప్పబడే కృష్ణుడిని నీటిభాండంగా కరిగించే అంజలిని ఘటించినవాడై. '**అమ్ జలయతీతి అంజలిః**" అని అంజలిశబ్దానికి వ్యుత్పత్తి. (**వేపమానః**) విశ్వరూపాన్ని చూసి భయపడినవాడై. (**కృష్ణం సగద్గదం ఆహ**) ఆ కారణంచేతనే తడబడుతున్న (గద్గదికమైన) మాటతో కృష్ణుడితో ఈక్రిందివిధంగా చెప్పుతున్నాడు. ఇక్కడ అర్జునుడు రెండుసార్లు నమస్కరించటానికి కారణం ఏమిటి? అంటే, "కృష్ణుడి మాటలను విన్నంతలో తనభయం తొలగినవాడై మొదటి నమస్కారం చేసేడు. వణుకుచేతను చెప్పబోయే మాటను మొదలుపెట్టటానికి, మళ్ళీ ప్రణామాంజలులను చేసేడు" అని శ్రీదేశికులు తాత్పర్యచంద్రికలో కారణాన్ని సాదించేరు. (**కృష్ణమ్**) దాసుడైన స్థితిలో భక్తి అనే పంట మొలిచేటట్లు ఊడ్చిన. "పత్తి ఉకవన్"-భక్తిపంటని ఊడ్పు చేసినవాడు" (నాన్ము.తి.వం.23) అనిన్నీ దాసుల సంసారాన్ని కర్షణం(దున్నటం)చేసి నశింపజేసినవాడు అని పదానికి అర్థం చెప్పవచ్చును. 35

36.ప్రతిపదార్థం:***హృషీకేశ*** = ఇంద్రియాలని నియమించే స్వామీ! ***తవ ప్రకీర్త్యా*** = నీ కీర్తిని (చూచి) ***జగత్*** = (ఈ యుద్ధాన్ని చూడటానికి వచ్చియున్న)దేవతలు, గంధర్వులు మొదలైన లోకమంతా, ***ప్రహృష్యతి*** = చాలా ఆనందిస్తున్నది, ***అనురజ్యతే చ*** = అభినివేశం చెందుతున్నదికూడ. ***రక్షాంసి*** = అసురులు, ***భీతాని*** = భయపడినవారై, ***దిశః ద్రవన్తి*** = అన్నిదిక్కులకూ పరుగుపెట్టుతున్నారు, ***సర్వేసిద్ధసఙ్ఘాః*** = సిద్ధుల కూటములన్నీ ***నమస్యన్తి చ*** = నమస్కరిస్తున్నారు కూడ. ***స్థానే*** = (ఇది అంతా) తగినదే.

**కింపురుషాదికం జగత్; త్వత్ప్రసాదాత్ త్వాం సర్వేశ్వరమవలోక్య, తవ ప్రకీర్త్యా సర్వం ప్రహృష్యతి, అనురజ్యతే చ। యచ్చ త్వామవలోక్య రక్షాంసి భీతాని సర్వాదిశః ప్రద్రవన్తి। సర్వే సిద్ధసంఘాః-సిద్ధాద్యనుకూలసంఘాః నమస్యన్తి చ। తదేతత్సర్వం యుక్తమితి పూర్వేణ సంబన్ధః॥ 36 ॥**

**భా॥ యుక్తతామేవోపపాదయతి-**

*కస్మాచ్చ తే న నమేరన్ మహాత్మన్ గరీయసే బ్రహ్మణోఽప్యాదికర్త్రే।* *37

**భా॥ మహాత్మన్, తే-తుభ్యం గరీయసే బ్రహ్మణో-హిరణ్యగర్భస్యాపి ఆదిభూతాయ కర్త్రే**

**యదేతది**తి। ప్రహృష్యతీత్యనేన ప్రియాతిథిలాభాదావివాక్షిమనఃప్రీతిర్వివక్షితా। *అనురజ్యతే ఇతి తు పిత్రాదిషు పుత్రాదేరివ స్నేహ ఇత్యపునరుక్తిః। త్వామవలోక్యేత్యనేన రక్షసాం భీతిహేతుప్రదర్శనమ్। ప్రకీర్త్యేత్యస్యానుషఙ్గస్తు విరుద్ధత్వాదయుక్తః। అన్యకర్తృకప్రకీర్త్యేతి తు కల్పనాగౌరవమ్। అవలోకనం తు *వీక్షన్తే త్వామ్(22) ఇతి దేవాసురాదీనాం సర్వేషాముక్తమితి భావః। సిద్ధశబ్దోఽత్రానుకూలవర్గప్రదర్శనార్థ ఇత్యభిప్రాయేణ **సిద్ధాద్యనుకూలసంఘా** ఇత్యుక్తమ్॥36॥

*37తా.చం.॥ *కస్మాదిత్యాదికం పూర్వేణ సంగమయతి-**యుక్తతా**మితి। *తే ఇత్యస్య ప్రథమాబహువచనత్వ-

వ్యా. ఇదిమొదలు పదకొండు శ్లోకాలు అర్జునుడి వాక్యాలు. అందులో ఈ శ్లోకంతో దేవతలు మొదలైన సుజనులందరూ కృష్ణుడిని దర్శించి అభినివేశం చెందటం, రాక్షసాది దుర్జనులు కృష్ణుడిని చూచి పరుగుపెట్టటం తగినదే అంటున్నాడు. శ్రీవిష్ణుపంజరం మొదలైన స్తోత్రాలలో ఈ శ్లోకం ఒక మంత్రంగా పఠించబడుతున్నది. (**స్థానే**) ఇది తగినదే. ఈ శ్లోకంలో తరువాత చెప్పబడుతున్న విషయం తగినదే అని అంటున్నాడన్నమాట. స్థానశబ్దం స్థలాన్ని చెప్పటం ప్రకరణానికి తగదుగనుక ఇక్కడ ఈవిధంగానే అర్థం చెప్పుకొనాలి. తగినది ఏది అనేవిషయం తరువాత తెలుపుతున్నాడు-(**తవ ప్రకీర్త్యా జగత్ ప్రహృష్యతి**) నీ విశ్వరూపంచేతనూ, గుణములచేతనూ కలిగిన గొప్పకీర్తిని చూచి ఈ యుద్ధాన్ని చూడటానికి వచ్చిన లోకమంతా ఆనందాన్ని పొందుతున్నది. (**అనురజ్యతే చ**) నీమీద అభినివేశంకూడా కలుగుతున్నది. (**జగత్**) ఇక్కడ దేవతలు, గంధర్వులు, సిద్ధులు, యక్షులు, విద్యాధరులు, కిన్నరులు, కింపురుషులు మొదలైన సజ్జనవర్గాలు అన్నింటినీ చెప్పుతున్నది. (**ప్రహృష్యతి, అనురజ్యతే చ**) ప్రియమైన అతిథి వస్తే కంటికీ, మనస్సుకూ కలిగే ఆనందం ఎటువంటిదో అటువంటి ఆనందాన్ని "**ప్రహృష్యతి**" అనే పదంతోనూ, తండ్రి మొదలైన పెద్దవారిమీద కొడుకు మొదలైన చిన్నవారికి కలిగే ప్రీతివంటిదాన్ని "**అనురజ్యతే**" అనే పదంతోనూ తెలుపబడుటంచేత పునరుక్తిదోషం లేదు. దీనినుండి కృష్ణుడి విశ్వరూపాన్ని ఈతడి కటాక్షంచేతనే అర్జునుడువంటి అక్కడికి వచ్చినసజ్జనులు అందరూ చూసేరని తెలుస్తున్నది. సజ్జనులు మాత్రమేగాదు మిగతావారిలోని దుర్జనులుకూడా చూచి పరుగులుపెట్టి పోయిరి అంటున్నది మూడవపాదం. (**రక్షాంసి భీతాని దిశో ద్రవన్తి**) రాక్షసులు మొదలైన దుర్జనులు కూడా నిన్ను చూసి భయపడి అన్నిదిక్కులకీ పరుగులు పెట్టి పారిపోతున్నారు. 22వ శ్లోకంలో దేవతలు అసురులు మొదలైన అందరూ విశ్వరూపాన్ని చూచేరని చెప్పటం ఇక్కడ గమనించతగినది. కనుక రాక్షసులు భయపడటానికి కారణం విశ్వరూపాన్ని చూడటమే అనియే గ్రహించాలి. దేవతలు ఆనందించటానికి కారణాన్ని చెప్పే **ప్రకీర్త్యా** అనే మొదటిపాదంలోనున్న పదం రాక్షసులు భయపడటానికి కారణాన్ని చెప్పలేదుగనుక, ఆ పదాన్ని ఇక్కడి చేర్చటం కుదరదు. "**ప్రకీర్త్యా**" అన్నపదానికి ఇతరులుచేసే సంకీర్తనమని అర్థంచేసుకొని దానిచే రాక్షసులు భయపడుతున్నారని చెప్పటంలో కల్పనాగౌరవం (ఎక్కువ కల్పన) అనే దోషం వస్తున్నదిగనుక, 22వ శ్లోకంలో చెప్పబడిన విశ్వరూపదర్శనంచేత భయపడుతున్నారని గ్రహించటమే తగినది. (**సర్వే నమస్యన్తి చ సిద్ధసఙ్ఘాః**) రెండవ పాదంలో జగచ్ఛబ్దంచేత చెప్పబడిన సిద్ధులు మొదలైన సజ్జనసంఘాలన్నీ అక్కడ చెప్పబడిన ఆనందంచేతను, అభినివేశంచేతను నిన్ను నమస్కరించటంకూడా చేస్తున్నారు. ఇక్కడ సిద్ధులన్నది దేవతలు, గంధర్వులు, యక్షులు కిన్నరులు, విద్యాధరులు, కింపురుషులు మొదలైన సజ్జనులకు ఉపలక్షణం. "ఈ మహత్తులు అన్నీ నీకు తగినవే"

**హిరణ్యగర్భాదయః కస్మాద్ధేతోర్న నమస్కుర్యుః॥ *37 ॥**

**అనన్త దేవేశ జగన్నివాస త్వమక్షరం సదసత్తత్పరం యత్ ॥** 37
**త్వమాదిదేవః పురుషః పురాణస్త్వమస్య విశ్వస్య పరం నిధానమ్।** *38

**భా॥ అనన్త! దేవేశ! జగన్నివాస! త్వమేవాక్షరమ్, న క్షరతీత్యక్షరం జీవాత్మతత్త్వమ్। *న**

భ్రమవ్యుదాసాయ **తుభ్య**మిత్యుక్తిః। ప్రణతికర్తారస్స్వర్థసిద్ధా అనుషక్తా ఏవేతి భావః। బ్రహ్మశబ్దస్యానేకార్థేషు ప్రయోగాదిహ సర్వప్రణన్తృత్వోపయోగాయ హిరణ్యగర్భపదేన వ్యాఖ్యా। *ఆదికర్త్రే ఇతి సవిశేషణనిర్దేశేన వ్యవచ్ఛేద్యభూతనూతనహిరణ్య-గర్భకర్తృసంభావనాభ్రమవ్యుదాసాయ ఆదిభూతాయేతి వ్యస్యోక్తమ్। కర్తృశబ్దేన నిమిత్తత్వస్యోక్తత్వాత్ ఆదిశబ్ద ఉపాదానత్వపరః; స్వస్య కారణాన్తరనిషేధార్థో వా। నమశ్శబ్దయోగవన్నమనమాత్రయోగేऽపి చతుర్థీ విద్యత ఇతి జ్ఞాపనాయ **నమస్కుర్యు**రిత్యుక్తమ్। పఞ్చశిఖాయ తథేశ్వరకృష్ణాయైతాన్నమస్యామః (సాం.కా)ఇత్యాదివత్॥ *37 ॥

అని **స్థానే** అనే మొదటి పదంతో చేర్చి అర్థం చెప్పుకొనవలెను. (**హృషీకేశ**) నీవు అందరి మనసు మొదలైన అన్ని ఇంద్రియాలనీ నియమించేవాడివి గనుక, సజ్జనుల మనసు నిన్ను చూచి ఆనందించి అభినివేశం చెంది వారిని నమస్కరించేటట్లు చేయటమూ, దుర్జనుల మనసు నిన్నుచూచి భయపడి వణుకుతూ వారిని పరుగులు తీయిస్తుండటమూ తగినదేనని భావం. "హృషీక"శబ్దం ఇంద్రియాలని చెప్తుంది. 36.

*37. ప్రతిపదార్థం:**మహాత్మన్** = హే మహాపురుషా! **గరీయసే** = పెద్దవాడును, **బ్రహ్మణః అపిఆదికర్త్రే** = బ్రహ్మకును అన్నివిధముల కారణముగనున్న **తే** = నీకు, **కస్మాత్ చ న నమేరన్** = ఏ కారణముచేత (వారు) నమస్కారము చెయ్యకుండా ఉండగలరు?

వ్యా. వెనుకటిశ్లోకంలో తగినదనిచెప్పబడినదానిని అర్జునుడు ఈ అర్ధశ్లోకంలో వివరిస్తున్నాడు. (**మహాత్మన్**) ఓ మహాత్ముడా! "**ఆత్మా జీవే ధృతౌ దేహే స్వభావే పరమాత్మని యత్నేऽర్కేగ్నౌ మతౌ వాతే**" (వైజయన్తి) అని ఆత్మశబ్దానికి ఎన్నో అర్థాలున్నాయి. ఆ అర్థాలన్నీ ఇతడి విషయంలో తగియున్నవేనని చూపి శ్రీరామాయణ తనిశ్లోకం మొదటి శ్లోకమైన "**అహం వేద్మి మహాత్మానమ్**" అనే శ్లోకవ్యాఖ్యానంలో మహాత్మశబ్దాన్ని వివరిస్తున్నపుడు పెరియవాచ్చాంబిళ్ళై సాదించిన అర్థాలన్నీ ఇక్కడ అనుసంధేయాలు. (**గరీయసే బ్రహ్మణః అపి ఆదికర్త్రే తే**)చాలా పెద్దవాడు, బ్రహ్మకికూడా ఆదికర్తవైన నీకు. "**గరీయసే**" అనేపదం స్వరూప,రూప,గుణ, విభూతులచేత చాలా గొప్పవాడని చూపుతున్నది. "**బ్రహ్మణోऽప్యాదికర్త్రే**" అనే పదసమాహారం బ్రహ్మకికూడా ఉపాదానం, నిమిత్తం అనే రెండు కారణాలుగానూ ఉన్నవాడితడు అని చూపుతున్నది. "బ్రహ్మకును ఆదికర్తయైనవాడు" అని అర్థం చెప్తే, బ్రహ్మకి మరొకకర్త ఉన్నాడని ధ్వనిస్తుంది గనుక ఈ విధంగా అర్థం చెప్పుకోవాలి. 'కర్తా' అనే పదం నిమిత్తకారణమైనవాడినే చెప్తుంది గనుక, ఆదిపదం ఉపాదానకారణాన్ని సూచిస్తుంది. లేదా, తాను బ్రహ్మ మొదలైనవారందరికీ కారణమైయున్నట్లు తనకి ఒక కారణం లేదు అని చూపేది ఆదిశబ్దం అనికూడా చెప్పవచ్చు. చాలా గొప్ప(పెద్ద)వాడు, బ్రహ్మకికూడా ఆదికర్తగానున్నవాడు ఇతడే అన్నది చెప్పవలసినది గనుక "**తే**" అనే పదాన్ని ఆ రెండు పదాలకీ విశేష్యంగా చేసి "నీకు" అని అర్థం గ్రహించ బడింది. "**కస్మాత్ న నమేరన్**" అనే పదసమాహారంతో '**తే**'అనేదాన్ని చేర్చి "వారు ఎందుకు నీకు నమస్కరించుట లేదు?" అని అర్థం చెప్పటంకంటే, '**తే**' అనేపదాన్ని వెనుక చెప్పినట్లు విశేష్యంగా చేసి, "నీకు" అని అర్థం చెప్పటమే తగియున్నది. "**న నమేరన్**" అనే క్రియాపదంనుండే '**తే**'(వారు) అన్నది ఆర్థంగా సిద్ధిస్తుంది. (**కస్మాత్ న నమేరన్**) ఎందుకు నమస్కరించరు? నువ్వు స్వరూపరూపగుణవిభూతులచేత పెద్దవాడివికావటం చూచినా నీకు నమస్కరించే తీరాలి. నువ్వు బ్రహ్మమొదలైన అందరికీ అన్నివిధాలకారణంగా ఉండటం చూసినా నీకు నమస్కారం చేసి తీరాలి అని భావం. "**తే నమః**" అని వచ్చినట్లు "**తే నమస్కుర్యుః**" (నీకు నమస్కరిస్తున్నారు)అనే వాడుక ఉన్నది. "**పంచశిఖాయ**

**జాయతే మ్రియతే వా విపశ్చిత్ (క.2.17) ఇత్యాది శ్రుతిసిద్ధో జీవాత్మా హి న క్షరతి। సదసచ్చ త్వమేవ- సదసచ్ఛబ్దనిర్దిష్టం కార్యకారణభావేనావస్థితం ప్రకృతితత్త్వం, నామరూపవిభాగవత్తయా కార్యావస్థం సచ్ఛబ్దనిర్దిష్టం తదనర్హతయా కారణావస్థమసచ్ఛబ్ద నిర్దిష్టం చ త్వమేవ। తత్పరం యత్-తస్మాత్ప్రకృతేః ప్రకృతిసంబన్ధినశ్చ జీవాత్మనః పరమ్-అన్యన్ముక్తాత్మతత్త్వం యత్, తదపి త్వమేవ।**

---

37 ∗ – ∗38. తా.చం.॥ ∗త్వమక్షరమితి(17) ప్రాగప్యుక్తత్వాదత్ర ∗త్వమక్షరమితి తదతిరిక్తార్థపరత్వముచితమ్; ∗తత్పరమిత్యస్య సామర్థ్యాచ్చాత్రాక్షరసదసచ్ఛబ్దానామవరతత్త్వవిషయత్వం న్యాయ్యమ్; తత్ర చ భావాభావశబ్దాభిలప్యవికార-యోగితయా సదసచ్ఛబ్దయోరచిత్పరత్వం నిర్వికారతయాऽక్షరశబ్దస్య జీవాత్మవిషయత్వం చోచితమిత్యభిప్రాయేణాహ-**న క్షరతీ**తి। జీవస్వరూపస్యనిర్వికారత్వే శ్రుతిం దర్శయతి-**న జాయత** ఇతి। కార్యకారణయోస్సదసచ్ఛబ్దేన వ్యపదేశః ∗అసద్వా ఇదమగ్ర ఆసీత్, తతో వై సదజాయత(ఆ.7) ఇత్యాది శ్రుతిసిద్ధ ఇత్యభిప్రాయేణ కార్యకారణభావకథనమ్।

---

ఈశ్వరకృష్ణాయ నమస్యామః" (సాంఖ్యతత్త్వకౌముది) మొదలైన ప్రయోగాలు గమనీయాలు. ∗37

37∗–∗38.ప్రతిపదార్థం: **అనన్త** = మూడువిధములైన పరిచ్ఛిన్నములును లేనివాడా! **దేవేశ** = దేవతలకు ఈశుడా! **జగన్నివాస** =సమస్తలోకములను వ్యాపించియున్నవాడా! **అసత్**= నామరూపములులేనిదియు, కారణావస్థలో నున్న మూలప్రకృతియు **సత్** = నామరూపములు గలదియు, కార్యరూపములోనున్న మూలప్రకృతియు, **అక్షరం** =(ఈ మూలప్రకృతితో కూడిన)బద్ధజీవస్వరూపమును, **యత్ తత్పరం** = వీటన్నింటికిని మీదిదైన ముక్తాత్మస్వరూపమును, **త్వం** = నీవే. (కనుక) **త్వం** = నీవే, **ఆదిదేవః** = ఆదిదేవుడవై **పురాణః పురుషః** = పురాణపురుషుడైయున్నవాడు **అస్య విశ్వస్య** = ఈ లోకమునకు **పరం నిధానం** = ఉత్కృష్టమైన ఆధారమైయున్నవాడును **త్వమ్** = నీవే.

వ్యా. దీనితో మొదలుపెట్టి రెండు శ్లోకాలతో లోకంలోనున్న అనేకపదార్థాలను పరమాత్మయైన కృష్ణుడితో ఒకేవిభక్తిలో పఠించి ఈవిధంగా ఒకటిగా చెప్పటానికి కారణం కృష్ణుడు అన్నింటినీ వ్యాపించటమే నని స్పష్టపరుస్తున్నాడు. 40వ శ్లోకం చివరి పాదంచేతను దీనిని చాలా స్పష్టంగా చెప్పుతున్నాడు. (**అనన్త**) దేశంచేతను, కాలంచేతను, వస్తువుచేతను పరిచ్ఛేదింపబడశక్యముకానివాడా! ఇతడు ఫలానా దేశంలో లేడేయనిన్నీ, ఫలానా కాలంలో లేడే అనిన్నీ, ఫలానా వస్తువుగా లేడే అనిన్నీ చెప్పటానికి సాధ్యంగాదని భావం. (**దేవేశ**) దేవతలకి నాయకుడా! వెనుక చెప్పినట్లు త్రివిధపరిచ్ఛేదములులేని దేవుడు మరొకడు లేనందున ఇతడే దేవతలకి నాయకుడని భావం. (**జగన్నివాస**) లోకాన్నంతటినీ వ్యాపించియుండేవాడా! ఈవిధంగా ఇతడు లోకాన్నంతటినీ వ్యాపించియుండటంచేతనే ఇతడికి వస్తువుచేత పరిచ్ఛేదము లేదనిన్నీ, ఈ రెండు శ్లోకాల్లోనూ ఇతడు మిగత వస్తువులతో ఏకవిభక్తికుడుగా పఠించ బడుతున్నాడని తెలుపబడుతున్నది. ఇక తరువాతి పాదంచేత చేతనాచేతనములను విభజించి వాటన్నింటినీ కృష్ణుడితో ఏకవిభక్తికములుగా పఠిస్తున్నాడు. (**త్వం అక్షరమ్**) "**న క్షరతీతి అక్షరమ్**" (నశించనిది గనుక అక్షరమనబడుతున్నది) అనే వ్యుత్పత్తిచేత అక్షరశబ్దం జీవాత్మతత్త్వాన్ని చెప్పుతున్నది. "**న జాయతే మ్రియతే వా విపశ్చిత్**"(కఠ. 2. 18) (జ్ఞానముగలవాడైన జీవుడు పుట్టుటయు లేదు, మరణించుటయు లేదు) అని జీవాత్మకు నాశములేదు అని ఉపనిషత్తు చెప్తున్నది కదా! "**త్వమక్షరం పరమం**" అని 12వ శ్లోకంలో పరమాత్మతత్త్వం అక్షరశబ్దంచేత చెప్పబడుతున్నదిగనుక ఇక్కడ జీవాత్మని చెప్పుతున్నదనటమే ఉచితం. ఈ పాదం చివరన తత్పరం అని ముక్తాత్మస్వరూపం, మధ్యని "సదసత్" అని అచిత్తత్త్వమూ చెప్పబడుతున్నవి గనుక ఇక్కడ అక్షరశబ్దంచేత అచిత్తత్త్వంతోకూడిన కారణావస్థలోనున్న సంసారిజీవతత్త్వం చెప్పబడుతున్నదని గ్రహించాలి. ఇట్లా, కారణావస్థలోనున్న బద్ధజీవతత్త్వానికి అంతర్యామిగానున్నవాడును నీవే అని చెప్పబడుతున్నదన్నమాట. (**సదసత్**) సత్, అసత్ అనే శబ్దాలచేత చేతనా-చేతనములను చెప్తున్నప్పటికీ, అక్షరశబ్దంచేత చేతనతత్త్వాన్ని చెప్పినందువలన, ఇక్కడ 'సదసత్' శబ్దాలతో క్రమంగా కార్యావస్థలోనున్న మూలప్రకృతిన్నీ, కారణావస్థలోనున్న మూలప్రకృతిన్నీ చెప్పబడుతున్నాయని గ్రహించటమే

**అతస్త్వమాదిదేవః, పురుషః పురాణః, త్వమస్య విశ్వస్య పరం నిధానమ్-నిధీయతే త్వయి విశ్వమితి త్వమస్య విశ్వస్య పరం నిధానమ్; విశ్వస్య శరీరభూతస్యాత్మతయా పరమాధారభూతస్త్వమేవేత్యర్థః॥ *38॥**

***వేత్తాఽసి వేద్యం చ పరం చ ధామ, త్వయా తతం విశ్వమనన్తరూప!॥ 38*.***

**భా॥ జగతి సర్వోవేదితా వేద్యం చ సర్వం త్వమేవ, ఏవం సర్వాత్మతయాఽవస్థితస్త్వమేవ పరం చ ధామ-స్థానం ప్రాప్యస్థానమిత్యర్థః। త్వయా తతం విశ్వమనన్తరూప-త్వయాఽఽత్మత్వేన విశ్వం-చిదచిన్మిశ్రం జగత్ తతం-వ్యాప్తమ్॥ 38 ॥**

ఏకస్మిన్నేవ ద్రవ్యే సదసదచ్ఛబ్దప్రయోగనిదానమాహ-**నామరూపే**తి। అక్షరం సదసదితి నిర్దిష్టోభయపరామర్శీ తచ్ఛబ్దః। విశేషకాభావాత్తిలతైలదారువహ్న్యాదివత్ పరస్పరమిలితతదుభయాపేక్షయా పరత్వం చ ముక్తాత్మనః ప్రసిద్ధమితి *సదసత్తత్పరం యదిత్యనూద్యత ఇత్యభిప్రాయేణ **ముక్తాత్మతత్త్వ**మిత్యుక్తమ్। ప్రకృతిపురుషశరీరకత్వం ముక్తాత్మనస్తాదధీన్యం చ కారణవ-త్సాధకమిత్యాహ-**అత** ఇతి। సర్వతత్త్వాత్మకత్వాదిత్యర్థః। జగన్నివాసశబ్దేన జగన్నివాసో యస్యేతి విగ్రహః। అతో నిధానశబ్దేనా-త్రాధారత్వమేవానుక్తం వివక్షితమితి ప్రదర్శనాయాధికరణవ్యుత్పత్తిం దర్శయతి-**నిధీయతే త్వయీ**తి। తేన *త్వమక్షర-మిత్యాదిసామానాధికరణ్యకారణం విశ్వశరీరిత్వం వివక్షితమిత్యాహ-**విశ్వస్య శరీరభూతస్యే**తి। ఏతేన నిధానశబ్దస్యా-త్రావ్యక్తపరత్వం కైశ్చిదుక్తం నిరస్తమ్॥ *38 ॥

38*.తా.చం.॥ *వేత్తాసీత్యాదౌ పరమాత్మనో వేదితృత్వాదిమాత్రవిధానేఽతిశయాభావాత్కారణావస్థద్రవ్యాన్త-ర్యామిత్వస్య చోక్తత్వాత్, కార్యావస్థజ్ఞాతుర్జ్ఞేయాన్తర్యామిత్వమేవాత్ర వివక్షితమిత్యభిప్రాయేణాహ-**జగతి సర్వో వేదితా**

ఉచితం. కారణావస్థలో నామరూపవిభాగానర్హములైయుండటంచేత అసత్ అనే మూలప్రకృతిని ఉపనిషత్తు చెప్తున్నదిగదా! "**అసద్వా ఇదమగ్ర ఆసీత్ తతో వై సదజాయత**" (తై.ఆనం.7) (నామరూపములు లేని అసత్తుగనే ఈ లోకం మొదట ఉండెను. దానినుండి నామరూపాలుగల 'సత్' పుట్టినది.) అన్న ఉపనిషద్వాక్యం గమనీయం. (**సదసత్ త్వం**)రెండువిధాలైన అచేతనతత్త్వానికీ అంతర్యామివి నీవే అని భావం. (**తత్పరం యత్ త్వమ్**) వెనుకచెప్పినదానికి మీదిది ఏది ఉన్నదో అదికూడా నీవే. ఇంతకుముందు అచేతనతత్త్వమూ బద్ధచేతనతత్త్వమూ ఎత్తుకొనబడ్డాయిగనుక, ఇక్కడ వాటికి మీదిదైన ముక్తాత్మతత్త్వాన్ని ఎత్తుకొంటున్నట్లు గ్రహించటమే ఉచితం. నువ్వులూ, నూనె(తిలతైలవత్) వలెను, అరణికట్టె, అగ్నిలవలె ఒకదానితోనొకటి కలసియుండే చేతనాచేతనాలకు పరమైన తత్త్వం ముక్తాత్మస్వరూపమే కదా! ముక్తాత్మతత్త్వానికీ అంతర్యామివి నీవే అని భావం. ఈవిధంగా ప్రకృతిపురుషులనూ, ముక్తాత్మనూ తనకు శరీరంగా, పరతంత్రంగా గలిగియుండటంవలన తేలే అర్థాన్ని తరువాత చూపుతున్నాడు- (**త్వం ఆదిదేవః**) ఈవిధంగా అన్నితత్త్వాలుగనూ నీవు ఉన్నందున నీవే జగత్కారణుడైన దేవుడవు. (**పురుషః పురాణః**) అందుచేతనే పురాణపురుషుడై యున్నవాడు. ఎల్లప్పుడును ప్రతిదినమూ, ప్రతిపక్షమూ, ప్రతిమాసమూ, ప్రతిసంవత్సరమూ, ప్రతియుగమూ ప్రతికల్పమూ ఎప్పటికప్పుడు నిత్యనూతనంగా అతృప్త్యమృతమై యున్నవాడు. "**పురా అపి నవః పురాణః**" (పాతదైనా కొత్తకొత్తదిగానున్నవాడు) అని వ్యుత్పత్తి. (**త్వం అస్య పరం నిధానమ్**) ఈ లోకానికి శ్రేష్ఠమైన ఆధారమైయున్నవాడవు నీవే. జగన్నివాసశబ్దంచేత సమస్తాన్నీ వ్యాపించియుండేవాడు అని చెప్పబడియున్నందున, ఇక్కడ "సమస్తానికీ ఆధారమైయున్నవాడు" అనే అర్థం చెప్పుకోవాలి. "**నిధీయతే అస్మిన్ ఇతి నిధానమ్**" అనే వ్యుత్పత్తిచేత నిధానశబ్దం ఆధారాన్ని చూపుతున్నది. నీకు శరీరమైయున్న లోకమంతటికీ నీవే ఆధారమైయున్నవాడవు అని భావం. నిధానశబ్దంచేత అవ్యక్తాన్ని చెప్తుందని కొందు అర్థం చెప్పటం నిధానశబ్దానికి అవ్యక్తాన్ని చెప్పుతున్నదని ప్రసిద్ధి లేదుగనుక అది అనాదరణీయం. 37*-* 38

38*. ప్రతిపదార్థం: ***అనన్తరూప!*** = అపరిచ్ఛిన్నరూపములను గలవాడా! ***వేత్తా అసి*** = (లోకంలో ఉన్న సమస్తమును) తెలిసినవాడవు నీవే. ***వేద్యం చ అసి*** = తెలియబడే పదార్థమూ నీవే; ***పరమం చ ధామ అసి*** = గొప్పదైన పరమపదంకూడా నీవే. ***విశ్వం*** = ఈ లోకమంతా ***త్వయా తతమ్*** = నీచే వ్యాపించబడియున్నది.

**భా॥ అతస్త్వమేవ వాయ్వాదిశబ్దవాచ్య ఇత్యాహ–**

**వాయుర్యమోఽగ్నిర్వరుణశ్శశాఙ్కః ప్రజాపతిస్త్వం ప్రపితామహశ్చ ।** ***39**

**భా॥ సర్వేషాం ప్రపితామహస్త్వమేవ, పితామహాదయశ్చ; సర్వాసాం ప్రజానాం పితరః**

**వేద్యం చే**తి। ధామశబ్దస్యానేకార్థస్యాపి స్థానే ప్రసిద్ధప్రకర్షాత్స ఏవార్థ ఉచితః। స్థానం చ ప్రాప్యమితి ప్రసిద్ధమ్। అతః పరత్వేన విశేషితప్రాప్యత్వమేవాత్ర వివక్షితమిత్యభిప్రాయేణాహ–**ప్రాప్యస్థాన**మితి। యద్వా పరమప్రాప్యం భగవదసాధారణం స్థానం వివక్షితం స్యాత్; తేనాపి పూర్వవత్సామానాధికరణ్యవ్యపదేశః। ఆమనన్తి చ తదప్రాకృతం స్థానం *అరశ్చ హ వై ణ్యశ్చార్ణవౌ బ్రహ్మలోకేతృతీయస్యామితో దివి। తదైరంమదీయం సరః తదశ్వత్థస్సోమసవనస్తదపరాజితా పూర్బ్రహ్మణః ప్రభువిమితమ్॥ (ఛాం.8.5.3) ఇతి, తథా *సహస్రస్థూణే విమితే దృఢ ఉగ్రే యత్ర దేవానామధిదేవ ఆస్తే (తవ) ఇతి। సామాన్యతో విశేషతశ్చ ప్రవృత్తయోః పూర్వోత్తరసామానాధికరణ్యయోర్మధ్యస్థేన *త్వయా తతమిత్యాదినా శరీరాత్మభావ ఏవ నిబన్ధనమితి స్పష్టముచ్యత ఇత్యభిప్రాయేణాహ–**త్వయాత్మత్వే**నేతి ॥ 38 ॥

*39.తా.చం.॥ *ఇన్ద్రం మిత్రం వరుణమగ్నిమాహురథో దివ్యస్సుపర్ణో గరుత్మాన్, ఏకం సద్విప్రా బహుధా వదన్త్యగ్నిం యమం మాతరిశ్వానమాహుః (ఋ.2.3.22.46) *తదేవాగ్నిస్తద్వాయుస్తత్సూర్యస్తదు చన్ద్రమాః, తదేవం శుక్ర

వ్యా. ఒకేవిభక్తిలో ఇంకా మరికొన్ని పదార్థాలనిచెప్పి ఈవిధంగా పఠించటానికి కారణాన్ని ఉత్తరార్ధంలో తెలుపుతున్నాడు అర్జునుడు. (**వేత్తా అసి**) లోకంలోఉన్న తెలిసికొనేవారందరూ నువ్వే. (**వేద్యం చ**) వారిచేత తెలియబడే పదార్థాలన్నీ నువ్వే. పరమాత్మనే తెలిసికొనేవాడుగను, తెలియబడే వస్తువులుగను “**వేత్తాఽసి వేద్యం చ**” అనే పదాలతో చెప్తున్నట్లు గ్రహించటం ముందువెనుకల ఉన్న సామానాధికరణ్యప్రయోగాలతో సరిపోదు. ముందరి శ్లోకంలో ‘**త్వం అక్షరం సదసత్**” అని కారణావస్థలోనున్న చేతనాచేతనములకు అంతర్యామిగానుండే మహత్త్వం చెప్పబడింది గనుక, వాటికి కార్యమైన అండానికీ, దానిలోనుండే చేతనాచేతనాలకీ అంతర్యామిగాఉండే మహత్త్వం ఇక్కడ చెప్పబడుతున్నట్లు గ్రహించటమే తగినది. (**పరం చ ధామ త్వమ్**) ఈవిధంగా సమస్తానికీ అంతర్యామిగానున్నందువలన మీదిది అయినప్రాప్యస్థానమైయున్నవాడును. అంటే పొందబోయే స్థానమైయున్నవాడును నీవే. ఈవిధంగా అర్థం తీసికొనటం సామానాధికరణ్యప్రయోగం చేసే ముందువెనుకల శ్లోకాలతో సరిపోదుగనుక “ఉత్తమమైన ప్రాప్యస్థానమై యుండే పరమపదానికి అంతర్యామిగానున్నవాడవును నీవే.” అని అర్థం చెప్పవచ్చు. ఈ అప్రాకృతస్థానాన్ని “**అరశ్చ హ వై ణ్యశ్చ అర్ణవౌ బ్రహ్మలోకే తృతీయస్యామితో దివి। తదైరమ్మదీయం సరః తదశ్వత్థస్సోమసవనస్తదపరాజితా పూర్బ్రహ్మణః ప్రభువిమితం హిరణ్మయం**”(ఛాం. 8. 5. 3) (ఈ భూలోకంతో లెక్కపెట్టుతున్నపుడు మూడవదైన పరమపదంలో ‘**అరమ్**” అనిన్నీ, “**ణ్యమ్**” అనిన్నీ రెండు సముద్రాలున్నవి. అక్కడ “**ఐరమ్మదీయమ్**” అనే పేరున్న అమృతమయమైన ఒక సరస్సు ఉన్నది. చంద్రుడువలె ప్రీతికరమైనది గనుక, “**సోమసవనమ్**” అనే రావిచెట్టు కూడా అక్కడున్నది. పరమాత్మను తెలియనివారిచేత ప్రవేశించలేనిది గనుక “**అపరాజితా**” అనే వైకుంఠనగరమూ ఉన్నది. చాలా పెద్దదై, బంగారుమయమైన తిరుమామణిమంటపంకూడా ఉన్నది). “**సహస్రస్థూణే విమితే దృఢోదరే యత్ర దేవానాం అధిదేవ ఆస్తే**” (తలవకారశ్రుతి) (వెయ్యి స్తంభాలున్నదీ, చాలా పెద్దదీ, దృఢమైనదీ, మహాతేజస్సుగలదీ అయిన మండపంలో దేవతలందరికీ శ్రేష్ఠుడైన దేవుడు వేంచేసియున్నాడు), **హిరణ్మయే పరే లోకే వరజం బ్రహ్మనిష్కలమ్**” (ముండక. 2. 2. 10) (బంగారుమయమైన గొప్పదైన లోకంలో రజోగుణం మొదలైనవి లేనిదీ, అవయవములు లేనిదైన బ్రహ్మం వేంచేసియున్నది) మొదలైన ఉపనిషద్వాక్యాలలోనూ, కౌషీతకీ ఉపనిషత్తులోనూ ఈ పరమపదం విస్తారంగా వర్ణించబడియున్నదిగదా! ఇక తరువాతి పాదంలో– ఇక్కడ సామాన్యంగా పఠించబడిన సామానాధికరణ్య ప్రయోగాలకీ, తరువాతి శ్లోకం పూర్వార్ధంలో చెప్పబడి కొందరు ఎత్తుకొని వారితో సామానాధికరణ్యప్రయోగం చెయ్యటానికీ కారణం శరీరాత్మభావమని చూపుతున్నాడు– (**త్వయా విశ్వం తతమ్**) ముందువెనకలను నీతో ఒకే విభక్తిలో పఠించబడే చేతనాచేతనాలనిగల లోకమంతా నీచేత వ్యాపించబడియున్నది. (**అనన్తరూప**) దానివలననే నీవు అపరిచ్ఛిన్నరూపములు గలవాడవని శాస్త్రాల్లో కీర్తించబడినావు. ఈవిధంగా నీవు నీ శరీరమైన లోకమంతటికీ ఆత్మగానుంటూ వ్యాపించటంచేత అవన్నీ నీతో ఒకటిగా పఠించబడుతున్నవని భావం. 38*.

**ప్రజాపతయః, ప్రజాపతీనాం పితా హిరణ్యగర్భః ప్రజానాం పితామహః, హిరణ్యగర్భస్యాపి పితా త్వం ప్రజానాం ప్రపితామహః, పితామహాదీనామాత్మతయా తత్తచ్ఛబ్దవాచ్యస్త్వమేవేత్యర్థః ॥ *39 ॥**

**నమో నమస్తేఽస్తు సహస్రకృత్వః, పునశ్చ భూయోఽపి నమో నమస్తే ॥ 39***

**నమః పురస్తాదథ పృష్ఠతస్తే నమోఽస్తు తే సర్వత ఏవ సర్వ । *40**

**భా॥ అత్యద్భుతాకారం భగవన్తం దృష్ట్వా హర్షోత్ఫుల్లనయనోఽత్యన్తసాధ్వసావనతస్సర్వతో నమస్కరోతి॥ 39*-*40 ॥**

మమృతం తద్బ్రహ్మ తదాపస్స ప్రజాపతిః (నా) ఇత్యాదిశ్రుత్యుపబృంహణాభిప్రాయేణ *త్వయా తతం విశ్వమితి నిర్దిష్టం శరీరాత్మభావం *వాయుర్యమోఽగ్నిః ఇత్యాది సామానాధికరణ్యహేతుత్వేనాహ-**అతస్త్వమేవే**తి। సంబన్ధివిశేషానుపాదానా-త్ప్రపితామహత్వం సర్వప్రతిసంబన్ధికమిత్యభిప్రాయేణాహ-**సర్వేషాం ప్రపితామహస్త్వమేవే**తి । చశబ్దః పితామహాదిసముచ్చయార్థక ఇత్యభిప్రయన్నాహ-**పితామహాదయశ్చే**తి। సర్వప్రపితామహస్య కస్యచిదభావేన తచ్ఛరీరకత్వేన ప్రపితామహత్వాయోగాదన్యథా తదాహ-**సర్వాసాం ప్రజానాం పితర** ఇత్యాదినా। ప్రజాపతయః దక్షాదయః। చశబ్దసముచ్చితపితామహత్వం తు తచ్ఛరీరకతయేత్యాహ-పితామహాదీనామాత్మతయేతి ॥ *39 ॥

39*-*40.తా.చం.॥ *నమో నమస్తేస్తు ఇత్యాదినోక్తనమనే విశ్వరూపప్రదర్శనప్రకటితపరత్వసౌలభ్యానుభవజనిత భయహర్షావేవ హేతురిత్యభిప్రాయేణాహ-**అత్యద్భుతాకార**మితి॥ 39*-*40॥

*39. ప్రతిపదార్థం:***ప్రపితామహః త్వం*** = తాతగారైన బ్రహ్మకు తండ్రివైన నీవే, ***వాయుః*** = వాయువుగను ***యమః*** = యముడుగను, ***అగ్నిః*** = అగ్నిగను ***వరుణః*** = వరుణునిగను ***శశాఙ్కః*** = చంద్రునిగను, ***ప్రజాపతిః చ*** = ప్రజాపతులుగను, వారికిని తండ్రియైన బ్రహ్మగను అగుచున్నావు.

వ్యా. ఈ విధంగా లోకాన్నంతటినీ వ్యాపించినందున వాయువుతో ఆరంభించి బ్రహ్మవరకునున్న దేవతలందరినీ చెప్పే శబ్దాలన్నీ ముత్తాతవైన నిన్నే చెప్తున్నాయంటున్నాడు అర్జునుడు. (**వాయుః యమః, అగ్నిః, వరుణః శశాఙ్కః ప్రజాపతిః చ త్వం**) వాయువు, యముడు, అగ్ని,వరుణుడు, చంద్రుడు, లోకానికి తండ్రిగనుకను ప్రజాపతి అనబడే దక్షుడు మొదలైనవారును, వారికిని తండ్రిగనుక పితామహుడనుబడే బ్రహ్మ అనే వీరందరికిని అంతర్యామివి గనుక వారిని చెప్పే పదములచేత నువ్వే చెప్పబడుతున్నావు. చకారంచేత ప్రజాపతులకు తండ్రి, పితామహుడనిన్నీ చెప్పబడే బ్రహ్మ, సముచ్చయించబడుతున్నారు. (**ప్రపితామహః**) ఈవిధంగా పితామహుడికికూడా తండ్రివి గనుక నువ్వే ప్రపితామహుడివి అవుతున్నావు. బ్రహ్మని సృష్టించినప్రపితామహుడు నారాయణుడుతప్ప మరెవరూ లేరుగనుక ప్రపితామహశబ్దాన్ని సామానాధికరణ్యప్రయోగంగా తీసుకొనకూడదు. "**ఇన్ద్రం మిత్రం వరుణమగ్నిమాహురథో దివ్యస్సుపర్ణో గరుత్మాన్,** -(ఋ.అష్ట. 2. 3. 22)ఇంద్రుడు మిత్రుడు, వరుణుడు, అగ్ని, పరమపదంలోనుండే అందమైన రెక్కలుగల గరుడుడు అనే అందరికీ అంతర్యామి గనుక ఈ అన్నిశబ్దాలచేతను జ్ఞానులు పరమాత్మని చెప్తున్నారు". " **ఏకం సద్విప్రా బహుధా వదన్త్యగ్నిం యమం మాతరిశ్వానమాహుః** (ఋ. 2. 3. 22. 46) పరమాత్మ ఒక్కడే. అతడు అందరికిని అంతర్యామి గనుక, వారివారిని చెప్పే అగ్ని, యముడు, వాయువు మొదలైన పదాలచేత జ్ఞానులు పలువిధాలుగా అతడినే చెప్తుతున్నవి. "**తదేవాగ్నిస్తద్వాయుస్తత్సూర్యస్తదు చన్ద్రమాః, తదేవం శుక్ర మమృతం తద్బ్రహ్మ తదాపస్స ప్రజాపతిః** (తై.నా. 1-7)- ఆ పరమాత్మే (అన్నిటికీ అంతర్యామిగానున్నందున) అగ్ని, వాయువు, సూర్యుడు,చంద్రుడు మొదలైన శబ్దములచేత చెప్పబడుతున్నాడు. ఆ పరమాత్మే మహాతేజస్సుగలది, సంసారసంబంధము లేనిది, ఆ పరమాత్మవస్తువే బ్రహ్మము. అదియే నీటికిని ప్రజాపతికిని అంతర్యామిగనుక, ఆపః, ప్రజాపతిః, అనిన్నీ చెప్పబడుతున్నది" మొదలైన వేదవాక్యాలను ఈ శ్లోకం తెలుపుతున్నది. *39

39*ప్రతిపదార్థం:***సర్వ*** = సర్వమును నీవే అయినవాడా! ***తే*** = నీకు, ***సహస్రకృత్వః*** = వేయి సారులు

**అనన్తవీర్యామితవిక్రమస్త్వం సర్వం సమాప్నోషి తతోஉసి సర్వః॥ 40.**

భా॥ (అనన్తవీర్య–) అ(పరి)మితవీర్య, అపరిమితపరాక్రమస్త్వం సర్వమాత్మతయా సమాప్నోషి, తతస్సర్వోஉసి యతస్త్వం సర్వం చిదచిద్వస్తుజాతమాత్మతయా సమాప్నోషి, అతః సర్వస్య చిదచిద్వస్తు-జాతస్య త్వచ్ఛరీరతయా త్వత్ప్రకారత్వాత్సర్వప్రకారస్త్వమేవ సర్వశబ్దవాచ్యోஉసీత్యర్థః, *త్వమక్షరం సదసత్ (37), *వాయుర్యమోஉగ్నిః (39) ఇత్యాది సర్వసామానాధికరణ్యనిర్దేశస్యాత్మతయా వ్యాప్తిరేవ

---

40.తా.చం.॥ అనన్య వీర్యమివ వీర్యం యస్యేత్యన్యథాప్రతిపత్తివారణాయాహ-**అ(పరి)మితవీర్యే**తి। అమితశబ్దస్యాప్రమితపరత్వే శాస్త్రాదిసిద్ధివిరోధాత్-**అపరిమితపరాక్రమే**త్యుక్తమ్। *సర్వం సమాప్నోషీత్యత్రాకాశాదివద్వ్యాప్తి-వ్యుదాసాయ *అన్తఃప్రవిష్టశ్శాస్తా జనానాం సర్వాత్మా (య.ఆ.3.11.21) ఇత్యాదిశ్రుత్యుక్తాత్మత్వపర్యవసితనియమనార్థవ్యాప్తి-ర్వివక్షితేత్యభిప్రయన్నాహ-**సర్వమాత్మతయే**తి। *పురుష ఏవేదంసర్వమ్(పు) *ఆత్మైవేదంసర్వం(ఛాం.7.25.2) *నారాయణ

---

***నమో నమః అస్తు*** = నమస్కారములు అగుగాక ***తే*** = నీకు ***పునశ్చ*** = మరియొకసారి ***భూయః అపి*** = మరల ***నమో నమః (అస్తు)*** = నమస్కారములు అగుగాక ***తే పురస్తాత్*** = నీ ముందరప్రక్కను ***నమః (అస్తు)*** = నమస్కారమగుగాక. ***అథ పృష్ఠతః*** = నీకు వెనుకప్రక్కనుండికూడ ***నమః (అస్తు)*** = నమస్కారము అగుగాక ***సర్వతః ఏవ*** = సర్వకాలములయందును, అన్నిప్రక్కలనుండి ***నమః అస్తు*** = నమస్కారమగుగాక.

వ్యా. సర్వేశ్వరుడి పరత్వాన్నీ, సౌలభ్యాన్నీ చూచి, పరత్వంచేత భయాన్నీ, సౌలభ్యంచేత ఆనందాన్నీ పొంది అదే కారణంగా పలుసారులు అర్జునుడు నమస్కరిస్తున్నాడు. (సర్వ) వెనుకటి శ్లోకాల్లో చెప్పినట్లే అన్నీ అయియున్నవాడా! సమస్తానికీ అంతర్యామీ అని భావం. (నమో నమస్తేஉస్తు.....సర్వత ఏవ) “**ప్రశంసాయాం ప్రతిజ్ఞాయాం ప్రలాపే తర్జనేపి చ। భయే చ విజయే చైవ పౌనఃపున్యమలంకృతిః॥**” (ప్రశంసించినపుడు, ప్రతిజ్ఞ చేసినపుడు, ఏడ్చినపుడును భయంపొందినపుడును, జయంపొందినపుడును, మరలల మరల ఒకే మాటను చెప్పటం అలంకారమగును) అని స్తోత్రరత్నభాష్యంలో దేశికులు ఎత్తుకొనిన ప్రమాణంప్రకారం అత్యద్భుతమైన ఏర్పాటుగల విశ్వరూపాన్ని దర్శించిన ఆనందంచేత వికసించిన నేత్రాలు గలవాడై, భయంచేత అతిగానున్న తడబాటుతో వణుకుతూ తలని వంచినవాడైయుండటంచేత అర్జునుడు ఎన్నోసారులు నమస్కారాలు చేస్తున్నాడని చెప్పుకొనాలి. పరత్వానికీ సౌలభ్యానికీ వశపడి “నమోనమః” అంటున్నాడు. ఎదురుగా ఉన్న స్వామి అందానికి ఎంతగా వశపడ్డాడో అంతే వశపడ్డాడు స్వామిని వెనుకవైపునుంచి చూసిన అందానికి. దాంతో నమః అంటున్నాడు. పార్శ్వముల అందానికీ అదేవిధంగా వదలలేనంతగా వ్యామోహంకలిగి ప్రదక్షిణాలు చేస్తూ విశ్వరూపాన్ని ప్రతి పార్శ్వాన కనబడుతున్న సౌందర్యానికి వశపడి నమః అంటున్నాడు. 39*–*40

40*.ప్రతిపదార్థం: ***అనన్తవీర్య*** = అపరిమితమైన వీర్యము గలవాడా! ***అమితవిక్రమః త్వం*** = అమితమైన పరాక్రమమును గలవాడవు నీవు, ***సర్వం*** = నీవుతప్ప ఇతరపదార్థములను ***సమాప్నోషి*** = (ఆత్మగానుండి) వ్యాపించియున్నవాడవు. ***తతః*** = అందుచేత ***సర్వః అసి*** = ఆ సమస్తపదార్థాలనూ చెప్పే పదాలచేతను చెప్పబడేవాడివౌతున్నావు.

వ్యా. ఈ ప్రకరణంలో చాలా చోట్ల చేతనాచేతనాలను పరమాత్మతో ఏకవిభక్తికాలుగా చెప్పటానికి కారణం పరమాత్మ సర్వవ్యాపిగా ఉండటమే అని చూపుతున్నాడు. **విశిష్టాద్వైత శ్రీవైష్ణవమతమే గీతయొక్క భావం అని స్పష్టంగా చూపే అనేకానేక శ్లోకాల్లో ఇది ముఖ్యమైనది.** (అనన్తవీర్య!) పరిమితిలేని వీర్యముగలవాడా! (అమితవిక్రమః త్వం) అపరిమితమైన పరాక్రమంగలవాడవు నీవు. ‘అమిత’ అనే పదానికి తెలియసాధ్యముకానిది అని అర్థం చెప్పుకొంటే, శాస్త్రంచేత తెలియబడేదిగా ఉండే మహత్త్వంతో విభేదిస్తుందిగనుక, ఆపదానికి పరిమితిని

**హేతురితి సువ్యక్తముక్తం-*త్వయా తతం విశ్వమనన్తరూప(38), సర్వం సమాప్నోషి తతోఽసి సర్వః ఇతి చ॥ 40 ॥**

**సఖేతి మత్వా ప్రసభం యదుక్తం, హే కృష్ణ హే యాదవ హే సఖేతి ।**
**అజానతా మహిమానం తవేమం, మయా ప్రమాదాత్ప్రణయేన వాపి ॥ 41**

**యచ్చావహాసార్థమసత్కృతోఽసి, విహారశయ్యాసనభోజనేషు ।**
**ఏకోఽథవాప్యచ్యుత తత్సమక్షం, తత్క్షామయే త్వామహమప్రమేయమ్॥ 42**

ఏవేదం సర్వమ్(నా.ఉ.) ఇత్యాదిశ్రుతిస్థసర్వశబ్దసామానాధికరణ్యోపబృంహణాయ *సర్వత ఏవ సర్వేతి పూర్వోక్తసర్వశబ్ద సామానాధికరణ్యం న బాధార్థం, అపి తు శరీరాత్మభావనిబన్ధనవిశిష్టైక్యపరమిత్యుక్తమిత్యభిప్రాయేణాహ- **యత్వ్స-**మిత్యాది। సకలవేదవేదాన్తతదుపబృంహణేషు భగవద్వాచిశబ్దానాం సర్వచిదచిద్వస్తువాచిసామాన్యవిశేషసకలశబ్దసామానాధికరణ్యస్యాపి శరీరాత్మభావ ఏవ నిబన్ధనమిత్యేతత్ప్రఘట్టఫలితమిత్యభిప్రాయేణాహ-**త్వమక్షరం సదసది**త్యాది॥40॥

చెప్పటానికి సాధ్యంకాని అనే అర్థం చెప్పుకొనవలెను. (సర్వం సమాప్నోషి) నువ్వు సమస్తాన్నీ ఆత్మయై వ్యాపించి యున్నావు. అపరిమితమైన వీర్యమును, పరాక్రమమును గలవాడవు గనుకనే నీవు సమస్తపదార్థములను వ్యాపించియుండుటలో ఆశ్చర్యములేదు అని భావం. (తతోఽసి సర్వః) అందుచేతనే నీవు సమస్తమునైనవాడవు. "అన్తః ప్రవిష్టశ్శాస్తా జనానాం సర్వాత్మా"(యజు.అ.3.11.21)(సర్వాన్తర్యామియైన నారాయణుడు అన్నిపదార్థముల లోపల ప్రవేశించి వాటిని నియమించుచున్నాడు) అని వేదం పఠించినట్లే నీయొక్క వ్యాప్తి ఆకాశానికున్న వ్యాప్తి వంటిది కాక సమస్తాన్నీ లోపల ప్రవేశించి నియమించే వ్యాప్తియైనది గనుక, అవన్నీ నీకు శరీరమై నువ్వు ఆత్మవైనావు. ఈ కారణంచేతనే శరీరాన్ని చెప్పే పదాలు ఆత్మనికూడా చెప్పే ప్రకారంలో, చేతనాచేతములు అన్నింటినీ చెప్పే పదాలు నిన్ను చెప్పున్నవని భావం. "పురుష ఏవేదం సర్వమ్" (పు.సూ.), "ఆత్మైవేదం సర్వం" (ఛాం.7.2.22), "నారాయణేవేదం సర్వం"(నా.ఉ.) మొదలైన వేదవాక్యాల్లో లోకమంతా పరమాత్మయైన నారాయణుడే అని చెప్పటానికిన్నీ, వెనుకటి శ్లోకంలో "సర్వ"అని ఇతడిని అన్నీగా ఉన్నవాడని చెప్పటానికి ఇదే కారణం అని చూపబడుతున్నది. లోకంలోనున్న సమస్త చేతనాచేతనద్రవ్యాలనీ నీ ఆత్మగాఉండి వ్యాపిస్తున్నావు. అందుచేత, ఆ ద్రవ్యాలన్నీ నిన్నువదలి ఉండలేని శరీరాలుగా ఉన్నవి. ఆ ద్రవ్యముల గుణాలు, ఆ ద్రవ్యములను వదలి వేరుగా ఉండలేనివి గనుక, నీకు నిన్నువదలియుండలేని ప్రకారాలౌతున్నవి. ఈవిధంగా సమస్తమును ప్రకారముగా గలవాడివి గనుక, నువ్వు వాటిని చెప్పే పదములచేత చెప్పబడుతున్నావని భావం. దీనివలన "జీవులకును బ్రహ్మమునకును స్వరూపైక్యమును చెప్పటానికిన్నీ అచేతనపదార్థములను లేనివని చెప్పటానికిన్నీ చేతనాచేతనాలను చెప్పు పదాలతో బ్రహ్మాన్ని ఒకే విభక్తిలో చెప్తున్నది శాస్త్రం" అని చెప్పే అద్వైతుల వాదం నిరసించబడింది. "త్వమక్షరం సదసత్" (37), "వాయుర్యమోఽగ్నిః (39) మొదలైనచోట్ల చేతనాచేతనాలను పరమాత్మను ఒకే విభక్తిలో చెప్పటానికి పరమాత్మ వాటిని ఆత్మగా వ్యాపించియుండటమే కారణమని ఈ శ్లోకం లోనూ, "త్వయా తతం విశ్వమనన్తరూప"(38)అనే శ్లోకంలోనూ చాలా స్పష్టంగా చెప్పబడటం గుర్తించదగును. ఇక్కడ చేతనాచేతనాలు రెండింటినీ, సర్వశబ్దంచేత ఎత్తుకొని, ఆ రెండింటినీ, బ్రహ్మముతో ఏకవిభక్తికములుగా చెప్పటానికి శరీరాత్మలక్షణమనే ఒకేకారణాన్ని చెప్పటంచేత జీవులవిషయంలో స్వరూపైక్యాన్ని, అచేతనవిషయంలో బాధార్థం(లేనివాటిగా చేయటానికి) అనిన్నీ రెండుకారణాలను చెప్పే అద్వైతమతం సమూలంగా కుదరదని తెలుస్తున్నది. 40*.

41,42.ప్రతిపదార్థం: *అచ్యుత* = ఆశ్రితులను *తవ* = నీ *ఇమం మహిమానం* = ఈ మహత్త్వమును, *అజానతా మయా* = తెలియని నాచేత, *ప్రమాదాత్* = భ్రమచేతనో, *ప్రణయేన వా అపి* = చాలారోజులు

**భా॥ తవానన్తవీర్యత్వామితవిక్రమత్వసర్వాన్తరాత్మస్రష్టృత్వాదికో యో మహిమా, తమిమ-మజానతా మయా ప్రసాదాన్మోహాత్ప్రణయేన చిరపరిచయేన వా, సఖేతి-మమ వయస్య ఇతి మత్వా హే కృష్ణ, హే యాదవ, హే సఖే ఇతి త్వయి ప్రసభం-వినయాపేతం యదుక్తమ్; యచ్చాఽపరిహాసార్థం సర్వదైవ సత్కారార్హస్త్వమసత్కృతోఽసి; విహారశయ్యాసనభోజనేషు చ సహకృతేష్వేకాన్తే వా సమక్షం**

41.తా.చం.॥ ఇదంశబ్దవిశేషితమహిమశబ్దః ప్రకృతమహిమానువాదీత్యభిప్రయన్నాహ-**అనన్తవీర్యత్వామిత-విక్రమత్వే**త్యాది। ప్రమాదశబ్దస్యాజ్ఞానపరత్వే *అజానతేత్యనేన పౌనరుక్త్యాత్సజాతీయత్వభ్రమపరత్వమభిప్రేత్య **ప్రమాదా-న్మోహాది**త్యుక్తమ్। సఖేతి బుద్ధిహేతుత్వస్వారాత్ప్రీతివాచినాఽపి ప్రణయశబ్దేన తదౌపయికచిరపరిచయోపచారో యుక్త ఇత్యాశయేనాహ-**ప్రణయేన చిరపరిచయేనే**తి। *సయుజా సఖాయా(ముం.3.2.1)ఇతి శ్రుతిప్రతిపన్నసఖిత్వబుద్ధే-ర్మోహాదిజన్యత్వాత్సంభవేన *సఖేతి మత్వేత్యేతల్లౌకికవయస్యత్వబుద్ధిపరమిత్యాశయేనాహ-**మమ వయస్య ఇతి మత్వే**తి। *హేకృష్ణేత్యాదికం ప్రసభోక్త్యాకారసమర్పకమిత్యాశయేనాన్వయం దర్శయన్ ప్రకృతోచితవినయాభావపరత్వమాహ-**హే కృష్ణే**త్యాది। *యచ్చేత్యత్ర చశబ్దాభిప్రేతాసత్కారబహుత్వసిద్ధ్యర్థం *యదసత్కృతోఽసీత్యస్యావృత్త్యా వాక్యభేద-

కలసియుండటంవలననో, **సఖా ఇతి మత్వా** = నా సఖుడని భావించి **హే కృష్ణ** = కృష్ణా! **హే యాదవ** = ఓ యాదవా! **హే సఖే** = ఓ స్నేహితుడా! **ఇతి** = అని **ప్రసభం యత్ ఉక్తం** = (నీ విషయంలో) ఏ అవినయవాక్కులు చెప్పబడినాయో **అపహాసార్థం** = పరిహాసంకొఱకు **యత్ చ అసత్కృతః అసి** = నీవు (నాచేత) అవమానింపబడినావన్నది ఏది ఉన్నదో, **విహార శయ్యా ఆసన భోజనేషు** = ఆటలలోను, పడుకొనినప్పుడు, కూర్చొనియున్నప్పుడు, భోజనం చేస్తున్నప్పుడు, **అథవా ఏకోపి** = లేదా నేను ఒంటరిగా ఉన్నప్పుడును **తత్సమక్షం** = ఇతరుల ఎదటను **యత్ అసత్కృతోసి** = నీవు(నాచేత) అవమానింపబడినావన్నది ఏవైతే ఉన్నవో **తత్** = వాటన్నిటిని **అహం** = నేను **అప్రమేయం త్వాం** = ఇటువంటివాడవని సాటి చెప్పసాధ్యముకాని నిన్ను **క్షామయే** = క్షమించగోరుచున్నాను.

వ్యా. ఇటువంటి మహత్త్వముల గల కృష్ణుని, అతడి మహత్త్వాన్ని తెలియక ఇదివరకు చాలాసార్లు అవమానించినందుకు క్షమించమని ఈ రెండు శ్లోకాల్లో కోరుతున్నాడు. (**తవ ఇమం మహిమానం అజానతా మయా**) పరిమితిని కల్పించటానికి సాధ్యంకాని వీర్యాన్నీ, పరాక్రమాన్నీ గలవాడైయుండగా, అన్నింటికీ అంతరాత్మగా ఉండటం, సమస్తాన్నీ సృష్టించి, రక్షించి, సంహరించేవాడుగా ఉండటం మొదలైన ఇంతవరకు చెప్పిన నీ మహిమని తెలియని నాచేత. (**ప్రమాదాత్**) భ్రమచేతనో. ప్రమాదశబ్దానికి అజ్ఞానమని అర్థం చెప్పుకొంటే "అజానతా" అనేదాంతో పునరుక్తి వస్తుంది గనుక, భ్రమచేత అనే అర్థమే తగియుంటుంది. (**ప్రణయేన వాపి**) చాలా రోజులనుండి అలవాటైపోవటంవలన. 'ప్రణయ'శబ్దానికి "ప్రీతి" అనే అర్థమున్నప్పటికీ, "**సఖేతి మత్వా**' అనే దానివలన స్నేహితుడనే భావంవస్తున్నదని చెప్పటంవలన ఇక్కడ ప్రణయశబ్దానికి ఆ భావానికి ఉపకరించే దీర్ఘకాలం అలవాటుని ఔపచారికంగా చెప్తున్నదని తీసుకోవాలి. (**సఖేతి మత్వా**) నా స్నేహితుడవు అని భావించి. "**సయుజా సఖాయా**"(ముం. 3. 1. 1) అన్నప్పుడు **సఖా** అనే శబ్దానికి కలిసి బ్రతికేవాడు అనే అర్థం తీసుకొనబడింది. ఇక్కడ '**సఖా**' అనే భావన భ్రాంతిచేత కలిగినట్లు చెప్పటంచేత ఆ అర్థం నప్పదు. కనుక, "లోకరీతిలో సఖుడని భావించి" అనే ఇక్కడ అర్థం చెప్పుకొనవలెను. (**హే కృష్ణ హే యాదవ హే సఖే ఇతి ప్రసభం యత్ ఉక్తమ్**) ఓ కృష్ణా! ఓ యాదవా! ఓ సఖుడా! అని వినయరహితంగా ఏదైతే చెప్పబడినదో. ఇక్కడ క్షమించవలెనని చెప్పటంవలన "**ప్రసభ**"శబ్దం వినయం లేకపోవటాన్నే చెప్తున్నది. (**యచ్చ అపహాసార్థం అసత్కృతోఽసి**) ఎల్లప్పుడును పూజింపబడవలసిన నువ్వు పరిహాసానికి నాచేత అవమానించబడ్డావు అన్నదేదైతే ఉన్నదో; చకారంతో "**యత్ అసత్కృతోఽసి**' అన్నది ముమ్ముందు రాబోయే పదాల్లోకూడా కలిపిచెప్పుకొనవలెను అని తెలుపబడుతున్నది. (**విహార శయ్యాసన భోజనేషు యత్ అసత్కృతోఽసి**) ఆటలాడుకొనినప్పుడు, పడుకొని యున్నప్పుడు ఆసనంమీద కూర్చొనియున్నప్పుడును, భోజనము చేయుచున్నపుడును నీతో కలసియున్నప్పుడు నాచేత అవమానింపబడినావన్నది ఏదైతో ఉండెనో. (**అథవా ఏకోఽపి యత్ అసత్కృతః అసి**) లేదా, ఒంటరిగానున్నప్పుడు నీవు నాచేత అవమానించ

**వా యదసత్కృతోऽసి; తత్సర్వం త్వామప్రమేయమహం క్షామయే॥ 41,42 ॥**

**పితాऽసి లోకస్య చరాచరస్య త్వమస్య పూజ్యశ్చ గురుర్గరీయాన్।**
**న త్వత్సమోऽస్త్యభ్యధికః కుతోऽన్యో లోకత్రయేऽప్యప్రతిమప్రభావ! ॥ 43**

**భా॥ అప్రతిమప్రభావ! త్వమస్య సర్వస్య చరాచరస్య లోకస్య పితాऽసి। అస్య లోకస్య**

మఙ్గీకృత్య అర్థమాహ-**యచ్చ పరిహాసార్థ**మిత్యాదినా। పరిహాసార్థమప్యసత్కారో మహద్విషయేऽపరాధ ఏవేత్యభిప్రాయేణ మధ్యమపురుషాక్షిప్తార్థమాహ-**సర్వదైవ సత్కారార్హస్త్వ**మితి। ఏకశబ్దఫలితోక్తిః- **ఏకాన్త** ఇతి।41,42॥

43.తా.చం.॥ త్వయా క్షామణే కృతేऽపి క్షమేऽహమితి కేన నిశ్చితమ్, మదన్యః కశ్చిదాశ్రీయతామపి భగవదభిప్రాయమున్నీయ తదుత్తరత్వేన హేతుఫలభావేన ప్రవృత్తే శ్లోకద్వయే ప్రథమశ్లోకస్థవిశేషణాన్యప్రతిమప్రభావ-త్వోపపాదకానీత్యభిప్రాయేణ-**అప్రతిమప్రభావే**తి ప్రథమముక్తమ్। పితృగురుపూజ్యశబ్దానాం సంబన్ధిసాపేక్షత్వేన లోకశబ్దస్య సర్వత్రాన్వయమాహ-**అస్య లోకస్య పితాऽసీ**త్యాదినా। నిరుపాధికపితృత్వగురుత్వే పూజ్యతమత్వ-హేతురిత్యభిప్రాయేణాహ-**అత** ఇతి। పూజ్యత్వే గరీయస్త్వమనవచ్ఛిన్నమితి జ్ఞాపనాయ ప్రవృత్తం *న త్వత్సమోऽస్తీతి

బడినావు అన్నది ఏదైతే ఉన్నదో. (**తత్**) దానినంతటిని. (**అహం అప్రమేయం క్షామయే**) నేను అపరిచ్ఛేద్యుడవైన నిన్ను క్షమించమని కోరుతున్నాను. (**అచ్యుత**) నీ దాసులను(ఆశ్రితులను) మధ్యను జార్చుకొనుట లేనివాడవు అని పేరు పొందినవాడవుగనుక తప్పుచేసిన నన్ను తప్పక క్షమించప్రార్థన. '**నాహం దేవో న గంధర్వో న యక్షో న చ రాక్షసః। అహం వో బాన్ధవో జాతః నైతచ్చిన్త్యం ఇతోऽన్యథా॥**"(వి.పు.5.13.12) (నేను దేవుడనో, గంధర్వుడనో, యక్షుడనో, రాక్షసుడనో కాను. మీతో బంధువుగా పుట్టేను. మీరు వేరువిధంగా భావించవలదు) అని కృష్ణుడు తనను పరత్వంతోకాకుండా సౌలభ్యంతోనే స్థిరంగానున్నవాడుగా తెలిసినవాడుగనుక, "**అఱియాద పిళ్ళైకళోమ్ అన్బినాల్ ఉన్దన్నై చ్చిఱు పేరళైత్తనవుమ్ శీఱి యరుళాతే**- అజ్ఞానులమైన మేము నీయందుగల ప్రేమతో నిన్ను చిన్న పేరుతో పిలిచేమని కోపగించక మమ్ములను కటాక్షించుము"(తిరుప్పావై 28) అని పరత్వాన్ని చూపే నారాయణనామాన్ని మొదటి పాశురంలో చెప్పటానికి క్షమాపణ కోరింది ఆండాళ్. పరత్వం చూపే విశ్వరూపాన్ని దర్శించిన భయంచే కృష్ణుడు కోరియుండే సౌలభ్యాన్ని చెప్పే "యాదవా" మొదలైన పదాలను చెప్పినందుకు క్షమాపణ కోరుతున్నాడు అర్జునుడనే భేదం గమనించదగును. 41-42

43. ప్రతిపదార్థం:*అప్రతిమప్రభావ!*= సాటిలేని మహత్త్వము గలవాడా! *త్వం*= నీవు *అస్య చరాచరస్య లోకస్య*= ఈ చరాచరములచేతనిండిన లోకానికి *పితా అసి*= తండ్రివైయున్నావు *(అస్య* = ఈ లోకానికి*) పూజ్యః చ* = అనుసరించబడదగినవాడవుకూడ. *గరీయాన్ గురుః చ*= (తండ్రియే కాకుండ)శ్రేష్ఠుడవైన ఆచార్యుడవుకూడ అయియున్నావు *లోకత్రయే అపి*= మూడులోకములలోను *త్వత్సమః అన్యః న అస్తి* = (కరుణ మొదలైన ఏ గుణముచేతను కూడ)నీకు సాటియైనవాడు వేరెవరునులేరు. అట్టిపరిస్థితిలో *అభ్యధికః కుతః*= నీకంటె గొప్పవాడు ఎట్లు ఉండగలడు?

వ్యా. "నా దోషమును మన్నించవలెనని కోరుతున్నాను" అన్నాడు వెనుకటి రెండుశ్లోకాలతో. "నిన్ను నేను క్షమించవలసిన ఆవశ్యకతమేమున్నది?" అని కృష్ణుడి మనోభావమని భావించి మరిరెండు శ్లోకాలతో కృష్ణుడు తనను మన్నించవలసిన ఆవశ్యకతను అర్జునుడు చూపుతున్నాడు. (**అప్రతిమప్రభావ**) సాటిలేని కరుణామూర్తీ! క్షమించే ప్రకరణం గనుక ఇక్కడ ప్రభావశబ్దం కరుణాగుణాన్నీ, క్షమించటానికి అవసరమైన సౌలభ్యం వాత్సల్యం మొదలైన ఇతరగుణాలనూ చూపుతున్నది. శ్లోకంలో మిగతా భాగాలు ఈ పదాన్ని వివరిస్తున్నాయి. (**అస్య చరాచరస్య లోకస్య త్వం పితాసి**)ఈ చేతనాచేతనములతోనిండిన లోకానికి నీవు తండ్రివి గదా! తనయుడి తప్పులను క్షమించటం తండ్రికి బాధ్యతగదా! ఈ పితాపుత్రసంబంధాన్ని దృష్టిలో పెట్టుకొనే తరువాతి శ్లోకంలో "**పితేవ పుత్రస్య సోఢుం అర్హసి**" అంటున్నాడు అర్జునుడు. (**పూజ్యః చ**) ఈవిధంగా తండ్రివైనావు

**గురుశ్చాసి; అతస్త్వమస్య చరాచరస్య లోకస్య గరీయాన్-పూజ్యతమః। న త్వత్సమోఽస్త్యభ్యధికః కుతోఽన్యో**

వాక్యం వ్యాఖ్యాస్యన్ ప్రయోజనాతిశయసత్త్వాల్లోకత్రయశబ్దస్యాత్రాన్వయమాహ-**లోకత్రయేఽపి త్వదన్య** ఇతి। అత్ర లోకత్రయశబ్దేన కృతకమకృతకం కృతకాకృతకమిత్యుక్తలోకత్రయం వా, లోక్యతేఽనేన ప్రమాణాన్తరాప్రాప్తోఽర్థ ఇతి వ్యుత్పత్త్యా వేదత్రయం వా వివక్షితమ్। సామ్యస్య భేదఘటితత్వాత్ *న త్వత్సమోఽస్తీత్యనేనైవ అన్యస్మిన్భగవత్సామ్యనిషేధలాభా-దన్యపదానర్థక్యమిత్యాశఙ్కాపరిహారాయ అన్యస్త్వత్సమో నాస్తి, త్వమేవ తవ సమః ఇత్యర్థలాభార్థం *త్వదన్యః ఇత్యుద్దేశ్యసమర్పకత్వేనాన్యశబ్దస్యాన్వయ ఉక్తః। తేన కార్యత్వకర్మవశ్యత్వాదినా భగవదన్యత్వేన ప్రసిద్ధానాం విధిశివాదీనాం *హిరణ్యగర్భస్సమవర్తతాగ్రే (యజు.4.1.8.31), *అజస్య నాభావధ్యేకమర్పితం (యజు.4.6.2.8), *యదా తమస్తన్న దివా న రాత్రిర్న సన్న చాసచ్ఛివ ఏవ కేవలః(శ్వే.4.18) ఇత్యాదిషు తత్తద్వాచిశబ్దశ్రవణేన కారణత్వాదినా భగవత్సామ్యా-పాతప్రతీతావపి *ఆకాశస్తల్లిఙ్గాత్ (బ్ర.1.1.23), *ప్రాణస్తథానుగమాత్(29), *శాస్త్రదృష్ట్యాతూపదేశో వామదేవవత్(31), సాక్షాదప్యవిరోధం జైమినిః(1.2.29) ఇత్యాదిన్యాయానురోధేన ఏష సర్వభూతాత్మాపహతపాప్మా దివ్యో దేవ ఏకో

గనుక నువ్వు ఈ లోకానికే అనుసరణీయుడవైనావుగదా! అనుసరించేవాడి తప్పులను అనుసరించబడేవాడు సహించటం తగినదని భావం. (**గరీయాన్ గురుః చ అసి**) సృష్టించిన తండ్రికంటే శ్రేష్ఠమైన జ్ఞానాన్నిచ్చే ఆచార్యుడవు కూడా నువ్వే. "**ఉత్పాదకబ్రహ్మ పిత్రోః గరీయాన్ బ్రహ్మదః పితా।**" (జన్మనిచ్చిన తండ్రి, బ్రహ్మోపదేశం చేసిన తండ్రియైన ఆచార్యుడు, వీరి ఇద్దరిలో బ్రహ్మోపదేశంచేసిన తండ్రియైన ఆచార్యుడే శ్రేష్ఠుడు) అని చెప్పబడిందిగదా! కనుక, అ లోకానికంతటికీ చాలా అనుసరణీయుడవైన ఆచార్యుడిగానున్నవాడును నీవే అని భావం. శిష్యుడి తప్పుని క్షమించటం ఆచార్యుడికే విధి అని తెలుపబడుతున్నది. "**శిష్యస్తేఽహమ్**"(2. 7) అని ప్రారంభంలోనే చెప్పేడుగదా! "కరుణ మొదలైన గుణాల్లో నాకు సాటియైనవాడో అధికుడో ఉండవచ్చుగదా! వారిని నువ్వు ఆశ్రయించవచ్చుగదా!" అని కృష్ణుడి భావంగా భావించి శ్లోకం ఉత్తరార్ధాన్ని చెప్తున్నాడు అర్జునుడు-(**లోకత్రయేఽపి అన్యః త్వత్సమః న అస్తి**) మూడులోకాల్లోనూ నీతో సమానమైనవాడు మరొకడు లేడు. కరుణ మొదలైన ఏ ఒక గుణంచేతనూకూడా నీకు నువ్వే సాటి. అని భావం. లోకత్రయశబ్దం కృతకం అకృతకం, కృతకాకృతం అనే మూడురకాల లోకాలనీ చెప్తున్నది. **నైమిత్తిక ప్రళయంలో నశించే భూః, భువః, సువః అనే మూడు లోకాలూ కృతకము అనబడుతాయి. నైమిత్తికప్రళయంలో నశించని జనః, తపః సత్యం అనే మూడు లోకాలూ అకృతకం అనబడుతాయి. అప్పటికి నశించి, నశించకుండా ఉండే మహర్లోకం కృతకాకృతకం అనబడుతుంది.**. లేదా, "**లోక్యతే ఇతి లోకః**" అన్న వ్యుత్పత్తిచేత మిగత ప్రమాణాలచేత తెలియబడని అర్థములను తెలియజేసే వేదాన్ని లోకశబ్దం చెప్పుతున్నది అని గ్రహించి, లోకశబ్దం ఋగ్యజుస్సామములనే మూడు వేదాలనీ చెప్పుతున్నదని చెప్పవచ్చు. (**అభ్యధికః కుతః**) నీతో సాటియైనవాడు లేనప్పుడు నీకంటే గొప్పవాడెక్కడ? అనేదది కింపునర్న్యాయసిద్ధం. "**అప్రతిమప్రభావ**" అనటంచేత ఇతడి మహత్త్వం ఏలోకంలోనైనా సాటిలేనిది అని సిద్ధిస్తున్నది గనుకనూ, ఈ లీలావిభూతిలోనే బ్రహ్మ, శివుడు, మొదలైనవారిని సర్వేశ్వరుడికి సాటివారని, అంతకంటే గొప్పవారనిన్నీ చెప్పేవారు గనుక, "**లోకత్రయేఽపి అప్రతిమప్రభావ**" అని చెప్పకుండా, "**లోకత్రయేఽపి త్వత్సమః అన్యో నాస్తి అభ్యధికః కుతః**" అని చేర్చి అర్థం చెప్పబడింది. "**త్వదన్యః కుతః**" అనే పదాలచేత సృష్టించబడే వారిగానూ, రక్షింపబడేవారుగానూ, సంహరించబడేవారుగానూ, కర్మవశ్యులుగానూ, చూసినా, రూపుదాల్చని వారుగను, చెవికింపుగాని కీర్తిగలవారుగానూ, ప్రియమైనప్పటికీ, గొప్పతనాన్నియ్యగల శక్తి లేని దేవతలుగను, సర్వేశ్వరుడికంటే భిన్నమైనవారుగనూ, వేదశాస్త్రాల్లో సుప్రసిద్ధులైన బ్రహ్మ, శివుడు మొదలైన దేవతలు సర్వేశ్వరుడితో సమానమైనవారా? లేక అధికులా? అని సందేహం కలగడంకూడా తగనివారు అని తెలుపబడుతున్నది. "**హిరణ్యగర్భ స్సమవర్తతాగ్రే**" (యజు. 4. 1. 8. 31), "**అజస్య నాభావధ్యేకమర్పితమ్**" యజు. 4. 6. 2. 8) "**యదా తమస్తన్న దివా న రాత్రిః న సన్న చాసత్ శివ ఏవ కేవలః**" (శ్వే. 4. 18) మొదలైన జగత్కారణవస్తువుని చెప్పే వేదవాక్యాలలో హిరణ్యగర్భ, అజ శబ్దాలచేత బ్రహ్మకీ, శివశబ్దంచేత శివుడికిన్నీ, ఆవిష్కరించబడేవారినిగా

**లోకత్రయేఽపి- త్వదన్యః కారుణ్యాదినా కేనాపి గుణేన న త్వత్సమోఽస్తి, కుతోఽభ్యధికః ॥ 43 ॥**

**తస్మాత్ప్రణమ్య ప్రణిధాయ కాయం ప్రసాదయే త్వామహమీశమీడ్యమ్।**
**పితేవ పుత్రస్య సఖేవ సఖ్యుః ప్రియః ప్రియాయార్హసి దేవ సోఢుమ్ ॥ 44**

**భా॥ యస్మాత్ త్వం సర్వస్య పితా, పూజ్యతమో గురుశ్చ, కారుణ్యాదిగుణైశ్చ సర్వాధికోఽసి;**

నారాయణః(సు.7), ఏకో హ వై నారాయణ ఆసీన్న బ్రహ్మా నేశానః(మహో.1.1) ఇత్యాదిశ్రుతిసిద్ధసర్వాన్తరాత్మత్వాపహతపాప్మత్వాదివిశిష్టభగవదసాధారణధర్మప్రతిపాదకవాక్యస్థహిరణ్యగర్భాజశివాదిశబ్దానాం భగవత్పరతయా న తేషాం భగవత్సామ్యగన్ధోఽపీతి లభ్యతే। **కేనాపి గుణేనే**తి-కిముత సకలకల్యాణగుణైర్జగత్కారణత్వమోక్షప్రదత్వాదినా చేతి భావః। అనేనసామ్యైక్యోత్తీర్ణవ్యక్త్యనన్తరత్వశఙ్కా నిరస్తా వేదితవ్యా॥ 43 ॥

44.తా.చం.॥ *తస్మాదితిపూర్వశ్లోకోక్తినిరుపాధికపితృత్వపూజ్యతమత్వాదికం హేతుత్వేన పరామృశతీత్యభి-

చూసినప్పుడు, జగత్కారణత్వం ఉన్నదని కనబడటంవలన. "వీరుకూడా, జగత్కారణుడైన నారాయణుడితో సాటియైనవారా? లేక అధికులా?" అని బుద్ధిహీనులు సందేహించే అవకాశమున్నా, "**ఆకాశస్తల్లిఙ్గాత్**" (బ్ర.సూ. 1.1.23) అనే సూత్రంలో ఆకాశశబ్దమూ, "**ప్రాణస్తథానుగమాత్**" (బ్ర.సూ. 1.1.29) అనే సూత్రంలో ప్రాణశబ్దమూ, జగత్కారణవస్తువుని చెప్పి, వేదాంతవాక్యాల్లో వ్యవహరించబడినా, ఇవన్నీ పరమాత్మవస్తువుగా కుదరదుగనుక "**శాస్త్రదృష్ట్యా తూపదేశో వామదేవవత్**" (1.1.31) అనే సూత్రంలోవలె, ఆకాశానికీ, ప్రాణానికి అంతర్యామియైన పరమాత్మనే ఆయా శబ్దాలు చెప్పుతున్నవనో, "**సాక్షాదప్యవిరోధం జైమినిః**" (బ్ర.సూ. 1.2.29) అనే సూత్రంలో చెప్పినట్లుగా, ఆకాశప్రాణాదిశబ్దాలను వ్యుత్పత్తిచేత పరమాత్మవిషయంగా గ్రహించాలనో, చూపినట్లు ఈ వాక్యాలకు కూడా హిరణ్యగర్భ,శివాది శబ్దాలు వ్యుత్పత్తిచేత, నారాయణుడిని చెప్పుతున్నవనో, లేక బ్రహ్మకీ, శివుడికీ అంతర్యామియైన నారాయణుడి చెప్పుతున్నవనిగాని అర్థంచెప్పటమే సర్వశాఖాప్రత్యయన్యాయంచేతనూ, సర్వవేదాన్తప్రత్యయన్యాయంచేతనూ తగియున్నది. ఈ విధంగా అన్ని వేదవాక్యాలనూ పూర్వోత్తరములతో విరోధించకుండా అర్థం చెప్పుకొనేటప్పుడు, ఆకాశం, ప్రాణం, బ్రహ్మ, ఆత్మ, ఇంద్రుడు, శివుడు, హిరణ్యగర్భుడు, అజుడు మొదలైన జగత్కారణపదార్థాన్ని చెప్పే శబ్దాలు "**ఏష సర్వభూతాన్తరాత్మా అపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః**" (సుబాల. 7) (అన్ని భూతములకును అంతరాత్మగా, పాపంలేని, పరమపదంలో వేంచేసియున్న వాడు ఈ నారాయణుడనే దేవుడు ఒక్కడే) "**ఏకో హవై నారాయణ ఆసీత్ న బ్రహ్మా నేశానః**" (మహో. 1.1) (ప్రళయకాలంలో నారాయణుడు ఒక్కడే ఉండెను. బ్రహ్మగాని శివుడుగాని లేరు) మొదలైన వాక్యాల్లో సర్వాన్తర్యామిగా, హేయత్వ(పాప)ములు లేనివాడుగను చెప్పబడే జగత్కారణవస్తువైన నారాయణుడి యందే పర్యవసించటంచేత, బ్రహ్మ, శివుడు మొదలైనవారిని నారాయణుడితో సమానమైనవారిగనో, అధికులుగనో లెక్కించటానికి అవకాశంలేదని తెలుస్తున్నది. "**అప్రతిమప్రభావ**" అనటంచేత, కరుణ మొదలైన ఒక్కొక్క గుణంచేతనే ఇతడికి సరిపోయేవారు లేనప్పుడు, అపరిమితసకలకల్యాణగుణములచేతను, జగత్కారణత్వం, మోక్షప్రదత్వం మొదలైనవాటిచేతనూ ఇతడికి సాటియైనవారో, అధికులో ఎవరునూ లేదరని స్పష్టం. ఈ శ్లోకంచేత, ఆత్మలన్నీ ఒకరే అనటం, దేవతలు అందరూ ఒకటే అనీ, ముమ్మూర్తులును సమానులే అన్నదీ, ఒకరే అన్నది, ముమ్మూర్తుల కంటే వేరైనది పరమాత్మవస్తువు అని చెప్పే పక్షం మొదలైన ఇతరపక్షాలు నిరసించబడినవి. 43

44. ప్రతిపదార్థం: ***తస్మాత్*** = వెనుక చెప్పిన కారణముచేత ***ఈశం*** = అందరను నియమించువాడును, ***ఈడ్యం*** = అందరిచేతను స్తుతించబడదగినవాడవును అయిన ***త్వాం*** = నిన్ను ***అహం*** = నేను ***ప్రణమ్య*** = నమస్కరించి, ***కాయం ప్రణిధాయ*** = శరీరమును బాగుగా వంచియుంచి, ***ప్రసాదయే*** = కటాక్షించగోరుచున్నాను ***దేవ*** = దేవా! ***పితా పుత్రస్య ఇవ*** = తండ్రి కుమారుని తప్పునువలెను, ***సఖా సఖ్యుః ఇవ*** = స్నేహితుడు

**తస్మాత్ త్వామీశమీడ్యం ప్రణమ్య ప్రణిధాయ చ కాయం ప్రసాదయే; యథా కృతాపరాధస్యాపి పుత్రస్య, యథా చ సఖ్యుః ప్రణామపూర్వం ప్రార్థితః పితా వా సఖా వా ప్రసీదతి; తథా త్వం**

ప్రాయేణాహ-**యస్మాత్త్వం సర్వస్య పితే**త్యాదినా। *ప్రణమ్యేతి ప్రపదనముచ్యతే; పూర్వోక్తపితృత్వాదిపరామర్శినా *తస్మాదిత్యనేన *అహమిత్యనేన చానుకూల్యసంకల్పాద్యఙ్గాని సూచితాని। *ప్రణిధాయకాయమిత్యనేన *యద్ధి మనసా

స్నేహితుని తప్పును వలెను *ప్రియః ప్రియాయ సోఢుం అర్హసి* = క్షమించి కరుణచూపవలెనని కోరుచున్నాను

వ్యా. వెనుకటి శ్లోకంలో చెప్పినట్లు వదలలేని బంధుత్వమున్నది గనుక, వదలలేని బంధుత్వమున్న తండ్రి తనయుడి తప్పులవలెను, స్నేహితుడు స్నేహితుడియొక్క తప్పులవలెను, ప్రియుడైన తన తప్పును ప్రియుడైన కృష్ణుడు క్షమించి కటాక్షించవలెను అని అంటున్నాడు. వెనుకటి శ్లోకమూ, ఈ శ్లోకమూ శ్రీభాష్యకారులచేత శరణాగతిగద్యలో శరణుపొందే ప్రకరణంలో స్వవాక్యంగా అనుసంధించబడ్డాయి. పెరియవాచ్చాన్పిళ్ళైగారిచేత ప్రకరణభేదాన్ని దృష్టిలోనుంచుకొని రసఘనమైన కొన్ని అర్థభేదాలు చూపబడినవి. ఇక శ్లోకార్థాన్ని చూద్దాం. (**తస్మాత్**) కనుక. వెనుకటి శ్లోకంలో నీవు అందరికీ తండ్రివి అనిన్నీ, చాలా అనుసరణీయుడైన ఆచార్యుడనిన్నీ,కరుణ మొదలైన గుణములచేత అందరికంటెను పెద్దవాడు అనిన్నీ చేప్పేను. ఆ కారణంచేతనే నిన్ను కరుణించమని ప్రార్థించి శరణుపొందుతున్నాను అని భావం. (**త్వాం ఈశం ఈడ్యం ప్రణమ్య ప్రసాదయే**) అందరినీ నియమించే పరమాత్మవి, అందరిచేతను స్తుతించబడే వాడివి అయిన నిన్ను క్షమించమని శరణు పొందుతున్నాను. "**ప్రణమ్య ప్రసాదయే**" అన్నదానిని "**ప్రసాదార్థం ప్రణమ్య**" అన్నట్టుగా చేసికొని అర్జునుడు క్షమించమని ప్రార్థించటాన్ని చెప్పుతున్నది. నమశ్శబ్దం, శరణశబ్దమూ *స్థానప్రమాణంచేత ఒకే అర్థాన్ని చెప్పేవని నిర్ణయించబడిందిగదా! (**ప్రణిధాయ కాయమ్**) అని ప్రార్థించటానికి తగినట్లుగా తనశరీరాన్ని వంచటాన్ని చెప్తున్నది. ఇక్కడ కాయికమైన క్రియని చెప్పటం "**యద్ధి మనసా ధ్యాయతి, తద్వాచా వదతి, తత్ కర్మణా కరోతి**"(యజు. 6. 1. 7. 38) (దేనిని ఒకమనుష్యుడు మనసుతో తలుచుకొంటున్నాడో, దానినే మాటలతో చెప్పుతున్నాడు, దానినే చేతలతో చేస్తున్నాడు) అని చెప్పినట్లు త్రికరణములతో అర్జునుడు ప్రపత్తి చేయటాన్ని చూపుతున్నది. "**తస్మాత్, అహం**" అనే పదములచేత ప్రపన్నుడికి ఉండేటటువంటి ఆనుకూల్యసంకల్పం మొదలైన లక్షణాలు తనలో ఉన్నాయని చూపబడింది. ఇక ఉత్తరార్ధంతో వెనుకటి శ్లోకంలో చెప్పబడిన బంధుత్వాన్ని పురస్కరించుకొని దానికి ముందరి రెండు శోకాల్లో చేసిన అపచారాలకి క్షామణం కోరుతున్నాడు. (**పితేవ పుత్రస్య**) "**పితాసి లోకస్య**" అని వెనుకటి శ్లోకంలో చెప్పబడినట్లు నువ్వు సమస్తలోకాలకీ తండ్రివి గనుక. కొడుకు తప్పుచేసినా తండ్రి వాడి తప్పును సహించినట్లే నాకు సహజమైన తండ్రివైన నువ్వు నా దోషాలను సహించి(క్షమించి) కటాక్షించవలెను. "**పితా నారాయణః**" (సుబాలో) అని ఈ సంబంధం ఉపనిషత్తులోకూడా చెప్పబడింది కదా! (**సఖేవ సఖ్యుః**) తప్పు చేసినవాడైనా, స్నేహితుడి తప్పుని స్నేహితుడు సహించినట్లే నాకు సఖుడవైన నువ్వు క్షమించి కటాక్షించవలెను. "**సుహృత్ నారాయణః**" (సుబాల) అని ఈ సంబంధం ఉపనిషత్తులోకూడ చెప్పబడింది గదా! "తప్పు చేసిన తరువాత దానికి అనుతాపమూ, క్షమను ప్రార్థించి పాదాలకి నమస్కరించి శరీరాన్ని వంచి, ప్రార్థించేనుగనుక, ఆతండ్రివలెను, నీకు ప్రియమైనవాడనుగనే యున్నాను. నీవుకూడ నాకు చాలా ఇష్టమైనవాడవు. కనుక, పాదాలకు నమస్కరించ బడిన తండ్రివలె, స్నేహితుడివలెను నా తప్పులన్నింటిని క్షమించి కటాక్షించవలెను. "చేసిన తప్పునే మరల చేసి పాదాలకినమస్కరించి ప్రార్థించినందువలన మాత్రం, "క్షమించటానికి సాధ్యమా?" అని కృష్ణుడికి కలిగిన భావంగా తీసికొని చెప్తున్నాడు (**దేవ**)నీవు పరమకారుణికుడవు గదా! కనుక, నా తప్పులను క్షమించియే తీరవలెను.

*"**గచ్ఛధ్వమేనం శరణం శరణ్యం పురుషర్షభ**" (భార.ఆరణ్య) (పురుషులకు నాయకుడా! ఈ కృష్ణుడిని శరణు పొందండి) అని మార్కణ్డేయులు పాండవులకి ఉపదేశిస్తే, వారు శరణుపొందటాన్ని చూపే శ్లోకంలో "**నమశ్చక్రు ర్జనార్దనమ్**" అని శరణశబ్ద స్థానంలో నమశ్శబ్దాన్ని ప్రయోగించటంవలన, రెండు శబ్దాలూ స్థానప్రమాణంచేత ఒకే అర్థం గలవి అన్నమాట.

పరమకారుణికః ప్రియః ప్రియాయ మే సర్వం సోఢుమర్హసి॥ 44 ॥

**అదృష్టపూర్వం హృషితోఽస్మి దృష్ట్వా భయేన చ ప్రవ్యథితం మనో మే ।**
**తదేవ మే దర్శయ దేవ రూపం ప్రసీద దేవేశ జగన్నివాస ॥ 45**

**భా॥ అదృష్టపూర్వమత్యద్భుతమత్యుగ్రం చ తవ రూపం దృష్ట్వా హృషితోఽస్మి-ప్రీతోఽస్మి। భయేన ప్రవ్యథితం చ మే మనః। అతస్తదేవ తవ సుప్రసన్నం రూపం మే దర్శయ। ప్రసీద దేవేశ**

ధ్యాయతి(యజు.6.1.7.38) ఇత్యుక్తరీత్యా కరణపూర్తిస్సూచితా। ప్రణమ్య ప్రసాదయే-ప్రసాదార్థం ప్రణమామీత్యర్థః। ప్రసాదయే, సోఢుమిత్యాభ్యామర్థసిద్ధిం వదన్ దృష్టాన్తదార్ష్టాన్తికయోస్సాధర్మ్యముపపాదయతి-**యథా కృతాపరాధస్యాపీ**త్యాదినా॥44

45.తా.చం.॥ విచిత్రస్యాపి దృష్టపూర్వస్యైవాశ్చర్యవిషయత్వదర్శనాత్ *అదృష్టపూర్వమిత్యనేన ఫలితమాహ-**అత్యద్భుత**మితి। *భయేన చ ప్రవ్యథితం మనో మే ఇత్యనేనాక్షిప్తం *ఆఖ్యాహి మే కో భవానుగ్రరూపః ఇత్యత్రోక్తం విశేషణమాహ-**అత్యుగ్రం చే**తి॥ *భయేన చేత్యత్ర చశబ్దస్య నిష్ప్రయోజనత్వాదుక్తవ్యథాహేత్వన్తరసముచ్చయార్థత్వ-మయుక్తమిత్యుక్తప్రీతిసముచ్చయార్థత్వమభిప్రేత్య వ్యవహితాన్వయమాహ-**ప్రవ్యథితం చ మే మన** ఇతి। పూర్వార్ధోక్తస్య వ్యథాసహితప్రీతిజనకత్వస్యోత్తరార్ధార్థహేతుత్వమభిప్రేత్యాహ-**అత** ఇతి। తచ్ఛబ్దస్య పూర్వప్రసిద్ధాకారపరామర్శిత్వేన తదభిప్రేతమాకారమాహ-**సుప్రసన్న**మితి। అనేన కేవలప్రీతిహేతుత్వం సూచితమ్। ప్రపన్నస్య రక్షణమవశ్యం కార్య-

(అప్రతిమప్రభావ)(43)అనే పదంవలెనే, ఇక్కడ దేవశబ్దం ప్రకరణబలంచేత కరుణ, వాత్సల్యం మొదలైన క్షమించటానికి అవసరమైన గుణాలుగలవాడు అని చూపుతున్నది. ఈ శ్లోకాన్ని, వెనుకటి శ్లోకాన్నీకూడా ఎంబెరుమానారులు శరణాగతిగద్యలో అన్నింటిని త్యజించి సర్వేశ్వరుడిని శరణుకోరిన 8వ, 9వ చూర్ణికలుగా అనుసంధించేరు. తరువాత 10,11వ చూర్ణికలలో తాము చేసిన అపచారాలు, దానికి కారణమైన విపరీతాచారం మొదలైనవాటిని క్షమించమని వేడుకున్నారు. కనుక 9వ చూర్ణికలో వారు క్షామణాన్ని వేడుకొనటం అపచారాలను, విపరీతాచారాలను లేని మరియొకదానినిగురించినదే కావాలి. అది ఏది అని పరిశీలిస్తే, 6వ చూర్ణికమొదలు చేయబడిన శరణాగతికొఱకు క్షామణం ప్రార్థించేరనియే తీసుకొనాలి, ఆళ్వారు (2.3.4)తిరువాయ్మొழிలో, యామునులు "మమ నాథ"(స్తో.ర.53) అన్న శ్లోకంలోనూ దీన్నే చేసేరుగదా! గద్యలో ఈ ప్రకరణభేదాన్ని దృష్టిలోనుంచుకొని పెరియవాచ్చాన్పిళ్ళై ఆవిధంగా వ్యాఖ్యానం చేసేరు. భాష్యకారుల, ఆళ్వారుల మార్గంలోనే నడిచినవారుగనుక నాయకీభావాన్ని గలవారని భావించినందున ఈ అర్థస్వారస్యాన్ని భావించి శబ్దాన్ని మధ్యేమార్గంలో "ప్రియఃప్రియాయాః" (ప్రేమికుడు ప్రియురాలి దోషాన్ని సహించినట్లు, తన దోషాలను సహించి కటాక్షించాలని సంధిని విడదీసి అర్థం చెప్పేరు పెరియవాచ్చాన్పిళ్ళై. అర్జునుడు అటువంటి నాయకీభావంగలవాడు కాదుగనుక "యాదవ!, సఖా!"అని తాను పిలచినందుకే క్షమాపణని ప్రార్థిస్తున్నాడుగనుక, ఇక్కడ ఆవిధంగా అర్థం చెప్పుకొననక్కరలేదు. 44

45.ప్రతిపదార్థం: *దేవ* = పరమకారుణికుడా! *దేవేశ* = బ్రహ్మాది దేవతలకును ఈశ్వరుడైనవాడా! *జగన్నివాస* = లోకానికంతటికీ ఆధారమైనవాడా! *అదృష్టపూర్వం* = ఇంతవరకును చూడని నీ అత్యద్భుతమైన రూపాన్ని *దృష్ట్వా* = చూచి, *హృషితః అస్మి* = ఆనందించేను, *భయేన* = (అత్యద్భుతమైన ఆ రూపాన్ని దర్శించిన) భయముచేత *మే మనః* = నా మనసు, *ప్రవ్యథితం చ* = కలతచెందియున్నది; కనుక *తత్ రూపం ఏవ* = (విశ్వరూపాన్ని ఎత్తటానికి పూర్వపు కరుణామూర్తిరూపాన్నే *మే దర్శయ* = నాకు చూపుము *ప్రసీద* = కరుణ చూపుమా!

వ్యా. విశ్వరూపాన్ని చూడటంవలన కలిగిన ఆనందం భయం కలగటంవలన "ఆనందాన్నే కలిగించే పాతరూపాన్నే దర్శింపచేయవలెను" అని అర్జునుడు కోరుకుంటున్నాడు. (అదృష్టపూర్వం)ఇదివరకే కనబడిన రూపం ఆశ్చర్యాన్నిగొలిపేదున్నది. ఇది ఆశ్చర్యంగానూ ఇదివరకు చూడనిదిగానూన్నందువలన అత్యద్భుతంగా

**జగన్నివాస-మయి ప్రసాదం కురు, దేవానాం బ్రహ్మాదీనామపీశ, నిఖిలజగదాశ్రయభూత॥ 45 ॥**

**కిరీటినం గదినం చక్రహస్తమిచ్ఛామి త్వాం ద్రష్టుమహం తథైవ।**
**తేనైవరూపేణ చతుర్భుజేన సహస్రబాహో భవ విశ్వమూర్తే ॥ 46**

**భా॥ తథైవ పూర్వవత్ కిరీటినం, గదినం, చక్రహస్తం త్వాం ద్రష్టుమిచ్ఛామి। అతస్తేనైవ పూర్వసిద్ధేన చతుర్భుజేన రూపేణ యుక్తో భవ। సహస్రబాహో విశ్వమూర్తే-ఇదానీం సహస్రబాహుత్వేన**

మిత్యభిప్రాయేణ **మే దర్శయే**త్యుక్తమ్। *దేవ, *దేవేశేతి సంబోధనద్వయేన *తమీశ్వరాణాం పరమం మహేశ్వరం తం దైవతానాం పరమం చ దైవతమ్(శ్వే.6.7) ఇతి శ్రుత్యర్థాభిప్రేత ఇత్యాశయేన **దేవానాం బ్రహ్మాదీనామపీశే**త్యుక్తమ్। దృశ్యమానరూపస్య తత్రైకస్థం జగత్కృత్స్నం ప్రవిభక్తమనేకధా(13) ఇతి జగదాశ్రయత్వేన దృశ్యమానాత్వాత్ *జగన్నివాసే-త్యనేన తదుచ్యత ఇత్యభిప్రయన్నాహ-జగదాశ్రయభూతేతి॥ 45 ॥

46.తా.చం॥ *తథైవేత్యస్య పూర్వం జగదాశ్రయమత్యద్భుతం రూపం ద్రష్టుమైచ్ఛమ్, తథైవ పూర్వరూపం ద్రష్టుమిచ్ఛామీత్యర్థభ్రమం వ్యుదస్యన్ అతీతావస్థావిశిష్టస్య కథం ప్రదర్శనమితి శఙ్కాం చార్థాత్పరిహరన్ అన్వయభేదేన తద్వ్యాచష్టే-**తథైవ పూర్వవత్కిరీటిన**మితి। పూర్వదృష్టసజాతీయమేవ ద్రష్టుమిచ్ఛామీత్యర్థః। *రూపేణేత్యత్ర

ఉన్నది. (**దృష్ట్వా హృషితోఽస్మి**) కనుక దానిని చూచి నాకు ఇష్టం, సంతోషం కలిగేయి. (**అదృష్టపూర్వం దృష్ట్వా**) లోకంలో కనబడే సూర్యుడు మొదలైన ఉగ్రమైన రూపాలకంటెను చాలా ఎక్కువ ఉగ్రమైనది, ఇదివరకు చూడనిది గనుక అత్యుగ్రమైన నీ రూపాన్ని చూచి. (**భయేన మే మనః ప్రవ్యథితం చ**) భయంచేత న మనస్సు వణుకుతోంది. "**ఆఖ్యాహి మే మనః కో భవాన్ ఉగ్రరూపః**"(31) అని ఇతడే ఈ రూపాన్ని చూచి చెప్పేడుగదా!. ఇక శ్లోకం ఉత్తరార్థంతో "సంతోషంతోబాటు వణుకుకూడా కలిగించే విశ్వరూపాన్ని దాచేసి సంతోషాన్నే కలిగించే పాతరూపాన్నే దయచేసి చూపవలెను అని అర్జునుడు ప్రార్థిస్తున్నాడు. (**తత్ రూపం ఏవ మే దర్శయ**) ఇదివరకున్న అందమైన రూపాన్నే ప్రపన్నుడనైన నాకు చూపవలెను. (**ప్రసీద**) నీ నిర్హేతుకకృపవలననే దీనిని చేయవలెను. అటువంటి నిర్హేతుకకృప గలవాడా ఈయన? అంటే (**దేవ**)నువ్వు పరమకారుణికుడవుగదా! వెనుకటి శ్లోకంలోవలెనే ఇక్కడకూడా దేవశబ్దం పరమకారుణికుడు అని అర్థంగలది. "దేవతలని పేరు సృష్టించే బ్రహ్మాది ఇతరదేవతలు కొందరింకా ఉన్నారుగదా!" అని అంటున్నాడని భావించి, చెప్తున్నాడు. (**దేవేశ**) బ్రహ్మాదిదేవతలకికూడా ఈశ్వరా! వారు నీ సంకల్పమాత్రంచేతనే దేవతలైనారుగనుక వారు కరుణ పరిమితమైనది. వారికీ నాయకుడవై పూర్ణమైన దేవత్వం గల నీ కరుణే అపరిమితమైనది. "**తమీశ్వరాణాం పరమం మహేశ్వరం తం దేవతానాం పరమం చ దైవతమ్**" (శ్వే. 6. 7) (ఈశ్వరులకు మీదివాడైన ఈశ్వరుడూ దేవతలకీ మీదివాడైన దేవుడును అయిన అతడిని) అని ఉపనిషత్తుకూడా చెప్పుతున్నదిగదా! నేను కరుణను చూపవలసిన అవసరమేమిటి? అంటే (**జగన్నివాస**) లోకాలన్నింటికీ ఆధారమైన వాడవు నువ్వు. నువ్వు కరుణచూపకపోతే, ఈ లోకానికి ఆశ్రయమేది? అని భావం. "**తత్రైకస్థం జగత్ కృత్స్నం ప్రవిభక్తమనేకధా**"(13) అని ఇతడు జగన్నివాసుడవటాన్ని ప్రత్యక్షంగా దర్శించేడుగదా అర్జునుడు! 45

46.ప్రతిపదార్థం:**సహస్రబాహో** = లెక్కకుమించిన బాహువులుగలవాడా! **విశ్వమూర్తే** = సమస్తలోకాన్నీ నీశరీరంగా గలవాడా! **తథా ఏవ** = ఇదివరకటివలెనే **కిరీటినం** = ఒకే కిరీటమును గలవాడిగను, **గదినం** = గదను ధరించినవాడవుగను **చక్రహస్తం** = చక్రమును చేతిలో ధరించినవాడవుగను **త్వాం** = నిన్ను **అహం** = నేను **ద్రష్టుం ఇచ్ఛామి** = చూడగోరుచున్నాను **తేన ఏవ** = ఇదివరకున్న **చతుర్భుజేన రూపేణ** = నాలుగు దివ్యములైన భుజములుగలవానిగా **భవ** = కావలెను.

వ్యా. వెనుకటి శ్లోకంలో చెప్పబడిన అందమైన రూపాన్ని ఈ శ్లోకంలో వివరిస్తున్నాడు. (**సహస్రబాహో**) లెక్కకుమించిన శ్రీహస్తములనుగలవాడా! సహస్రశబ్దం "లెక్కకు మించిన" అనే అర్థంగలది. (**విశ్వమూర్తే**) లోకాన్నంతటినీ రూపంగాగలవాడా! ఈ రెండు సంబోధనలూ అప్పుడు దర్శనాన్నిచ్చే విశ్వరూపాన్ని చెప్తున్నవి.

**విశ్వశరీరత్వేన దృశ్యమానరూపస్త్వం తేనైవ రూపేణ యుక్తో భవేత్యర్థః॥ 46 ॥**

**శ్రీభగవానువాచ-**

**మయా ప్రసన్నేన తవార్జునేదం రూపం పరం దర్శితమాత్మయోగాత్।**
**తేజోమయం విశ్వమనన్తమాద్యం యన్మే త్వదన్యేన న దృష్టపూర్వమ్॥ 47**

**భా॥ యన్మే తేజోమయం-తేజసాం రాశిం, విశ్వం-విశ్వాత్మభూతం, అనన్తం-అన్తరహితం; ప్రదర్శనార్థమిదం; ఆదిమధ్యాన్తరహితం; ఆద్యం-మద్వ్యతిరిక్తస్య కృత్స్నస్యాదిభూతం, త్వదన్యేన కేనాపి**

---

తృతీయాయాః కరణార్థత్వాసంభవాత్ **రూపేణ యుక్తో భవే**త్యుక్తమ్। సహస్రబాహూదరవిశ్వమూర్తివిశిష్టస్య చతుర్భుజ-రూపయుక్తత్వాసంభవం కాలభేదేన పరిహరతి-**ఇదానీ**మితి॥ 46 ॥

47.తా.చం.॥ *తేజోమయమిత్యత్ర మయటః ప్రాచుర్యార్థత్వమభిప్రేత్యాహ-**తేజసాం రాశి**మితి। **విశ్వాత్మభూత**మితి విశ్వవ్యాపకమిత్యర్థః। అచేతనస్య హి నాత్మత్వం సంభవతి। *అనాదిమధ్యాన్తం(19)ఇతి పూర్వ ముక్తత్వాత్ అనన్తమిత్యేతదితరోపలక్షణమిత్యాహ-**ప్రదర్శనార్థమిద**మితి। ఆద్యమిత్యత్ర ప్రతిసంబంధివిశేషనిర్దేశాత్

---

ఈ రూపం భయంతో నున్న సంతోషాన్ని కలిగించటంవలన ఇతడు సంతోషాన్నిమాత్రమే కలిగించే రూపాన్ని వర్ణిస్తున్నాడు- (**కిరీటినం**) ఒకటే కిరీటాన్నిగలవాడిని. విశ్వరూపంలో లెక్కలేనన్ని శిరస్సులమీద లెక్కలేనన్ని కిరీటాలుండటాన్ని చెప్తున్నది. (**గదినం**) ఒకే గదని ధరించినవాడిని. విశ్వరూపంలో లెక్కలేనన్నిగదలను ధరించటాన్ని చెప్తున్నది. (**చక్రహస్తం**) ఒకటే చక్రాయుధాన్ని చేతిలోధరించినవాడిని. విశ్వరూపంలో లెక్కలేనన్ని చక్రాయుధాలని ధరించియుండటాన్ని చెప్తున్నది. (**త్వాం అహం తథా ఏవ ద్రష్టుం ఇచ్ఛామి**) నేను నిన్ను ఇదివరకటి రూపంలోనే దర్శించాలని కోరుతున్నాను. ఇక్కడ గదనీ, చక్రాన్నీ చెప్పటం శంఖం, శార్ఙ్గం, నాన్దకం అనే మిగతా ఆయుధాలకి ఉపలక్షణం. విశ్వరూపంలోవలె లెక్కలేనన్ని ఆయుధాలని ధరించి భయంకలిగించకుండా, నాకు ఆభరణంగా దర్శనాన్నిచ్చే వాడియైన చక్రాన్ని, బాణంతో పొడవైన శార్ఙ్గాన్ని, బలిష్ఠమైన గదనీ, బలమైన కత్తినీ ధరించిన రూపాన్ని ధరించాలని భావం. (**తేనైవ చతుర్భుజేన రూపేణ భవ**) ఇదివరకున్న దివ్యమంగళవిగ్రహంవంటిదైన చతుర్భుజుడుగానున్న రూపాన్నే దర్శింపచేయవలెను. లెక్కలేనన్ని భుజములుగల విశ్వరూపం వేరైనదని చెప్తున్నాడు. ఇప్పుడు సహస్రబాహువుగా దర్శనమిస్తున్న నువ్వు తొందరగా శంఖచక్రాద్యాభరణాలను ధరించిన చతుర్భుజుడుగా దర్శనం ప్రసాదించవలెనని భావం. 46.

47. ప్రతిపదార్థం:***శ్రీభగవాన్ ఉవాచ*** = శ్రీభగవానుడు చెప్పుచున్నాడు- ***అర్జున*** = హే అర్జునా! ***తేజోమయం*** = తేజస్సంతయును ఒకచోటచేర్చబడియున్న ***విశ్వం*** = లోకమంతటను వ్యాపించియున్న ***అనన్తం*** = అపరిమితమైన ***ఆద్యం*** = (నాకంటె భిన్నమైన) సమస్తానికీ ఆదియైయున్న ***త్వదన్యేన*** = నీవుతప్ప వేరెవరిచేతను ***న దృష్టపూర్వం*** = చూడబడని ***యత్ ఇదం మే పరం రూపం(తత్)*** = నాయొక్క ఉత్తమమైన ఈ విశ్వరూపము ఏదియున్నదో అది ***ఆత్మయోగాత్*** = నాదైన సత్యసంకల్పచేర్తిచేత ***ప్రసన్నేనమయా*** = సంతోషించిన నా చేత ***తవ*** = నాకు ప్రియమైన నీకు ***దర్శితమ్*** = చూపబడినది.

వ్యా. అర్జునుడి ఈ ప్రార్థనని విన్న కృష్ణుడు పూర్తిచేయాలని తలంచి అభయం ప్రసాదిస్తున్నాడు. ఈ శ్లోకంతోను, తరువాతి శ్లోకంతోను తాను దర్శింపచేసిన విశ్వరూపం మహత్తుని చెప్తున్నాడు. (**తేజోమయం**) కాంతి ఒకచోట పోకపోసినట్లున్నది. "**శోతివెళ్ళత్తినుళ్ళే ఎళ్ళువతోరురు** – తేజఃప్రవాహంలో ఆవిర్భవించిన ఒక అద్వితీయమైన ప్రాప్యరూపము" (తి.వా.5.5.10) అన్నారు నమ్మాళ్వారుకూడా. దివ్యమంగవిగ్రహం వేరుగానూ, దాని తేజస్సు వేరుగానూ ఉన్నందున, ఇక్కడ మయట్ప్రత్యయం "**ప్రాచుర్యార్థం**"లో(అధికం(నిండు)గా ఉండటాన్ని చెప్పే అర్థంతో) వచ్చిందని గ్రహించాలి. (**విశ్వం**) లోకమంతా అయియుండటం. లోకాన్నంతటినీ వ్యాపించి యుండటమని అర్థం. (**అనన్తం**) అంతం లేనిది. అపరిచ్ఛిన్నమైనదన్నమాట. ఇక్కడ అంతాన్ని చెప్పటం, మొదలు,

న దృష్టపూర్వం రూపం, తదిదం ప్రసన్నేన మయా మద్భక్తాయ తే దర్శితమ్; ఆత్మయోగాత్- ఆత్మన-స్సత్యసఙ్కల్పత్వయోగాత్ ॥ 47 ॥

భా॥ అనన్యభక్తివ్యతిరిక్తైస్సర్వైరప్యుపాయైర్యథావదవస్థితోఽహం ద్రష్టుం న శక్య ఇత్యాహ-

న వేదయజ్ఞాధ్యయనైర్నదానైర్న చ క్రియాభిర్న తపోభిరుగ్రైః।
ఏవంరూపశ్శక్య అహం నృలోకే ద్రష్టుం త్వదన్యేన కురుప్రవీర॥ 48

భా॥ ఏవంరూపో యథావదవస్థితోఽహం మయి భక్తిమతస్త్వత్తోఽన్యేన (ఏకాన్త)ఐకాన్తికాత్యన్తిక-

---

**కృత్స్నస్యాదిభూత**మిత్యుక్తమ్। *త్వదన్యేనేత్యనేనార్థసిద్ధమాహ-**కేనాపీ**తి। ప్రసాదస్య నిర్హేతుకత్వే వైషమ్యనైర్ఘృణ్య-ప్రసఙ్గాత్ తవేత్యనేనాభిప్రేతం ప్రసాదహేతుమాహ-**మద్భక్తాయ త** ఇతి। యోగశబ్దస్య ధ్యానపరత్వభ్రమవ్యుదాసాయ వ్యాచష్టే-**ఆత్మనస్సత్యసఙ్కల్పత్వయోగా**దితి ॥ 47 ॥

48.తా.చం.॥ కథమేతద్రూపస్య మదన్యేన కేనాప్యదృష్టపూర్వత్వమ్? యేనకేనచిదుపాయేనాన్యైరపి దర్శన-సంభవాదిత్యత్ర ఏతదుపపాదకత్వేనోత్తరశ్లోకమవతారయతి-**అనన్యభక్తివ్యతిరిక్తైరి**త్యాదినా। *ఏవంరూపః ఇత్యస్యాప్రాకృత-రూపవిశిష్టపరత్వే కృష్ణావతారరూపస్య సర్వైర్దృశ్యమానత్వానుపపత్త్యా మనుష్యాదివిసజాతీయత్వాప్రాకృతత్వాదిరూప-

---

మధ్యలకు ఉపలక్షణం గనుక, మొదలు, చివర, మధ్య అంటూ ఏమీ తెలియబడలేనివాడని తెలుపబడుతున్నది. "అనాదిమధ్యాన్తమ్"(19) అని ఈ విశ్వరూపాన్ని గురించి వెనక చెప్పబడింది. (ఆద్యం)నాకంటె వేరైన సమస్తానికీ ఆదికారణమైయున్నది. ఫలానిదానికి ఆది అని ఎత్తుకొనలేదుగనుక సమస్తానికి ఆదికారణమని తెలుతున్నది. శ్రీవిష్ణుపురాణంలో (1.22) అస్త్రభూషణాధ్యాయంలో దివ్యమంగళవిగ్రహంలోనున్న ఆయుధాలూ, ఆభరణాలూ ఒక్కొక్క తత్త్వాన్నీ ధరించి యున్నట్లు చెప్పటంవలన దివ్యమంగళవిగ్రహం వాటన్నింటికీ ఆది అయింది. (త్వదన్యేన న దృష్టపూర్వం యత్)నీకంటే ఇతరులైనవారెవరిచేతను ఇంతకుముందు దర్శించని రూపమేదైతే నున్నదో. (మే పరం రూపమ్) నా ఆ గొప్ప విశ్వరూపం. "యత్" అనే శబ్దానికి ప్రతిసంబంధిగా "తత్" అనే పదం చేర్చుకొనబడవలెను. "యత్......తత్" అని రెండు పదాలూ కలిసే వస్తూంటాయి. (ఇదం రూపమ్) ఇప్పుడు నువ్వు చూచే విశ్వరూపం. (ప్రసన్నేన మయా తే దర్శితమ్) నీమీద కరుణకి తగినట్లుగా నామీద ప్రీతిగల నీకు చూపబడింది. ఈవిధంగా విశ్వరూపాన్నిచూపటం ఇంద్రజాలంవంటిదా? అంటే (ఆత్మయోగాత్) అప్రతిహతమైన సంకల్పమును నేను గలవాడిని గనుక. తలుచుకొనినదంతా పూర్తిచేయగల నా సంకల్పంచేతనే ఇది చూపబడింది. యోగశబ్దం ధ్యానం మొదలైన ఇతరార్థాలను చెప్పటం ఇక్కడ కుదరదుగనుక ఇక్కడ సత్యసంకల్పత్వమనే గుణచేర్తిని చెప్తున్నది. (అర్జున) నువ్వు కపటంలేని తెల్లని మనసుగలవాడవుగనుక, నీకు నా విశ్వరూపం చూపబడింది అని భావం. 47

48.ప్రతిపదార్థం: కురుప్రవీర = కురుకులములోని పెద్దవీరుడా! ఏవం రూపః అహం = ఈవిధమైన దివ్యవిగ్రహముగల నేను, నృలోకే = ఈ లోకంలో త్వదన్యేన = (నాపై భక్తిగల) నీకంటే ఇతరునిచే వేదయజ్ఞాధ్యయనైః = (భక్తిలేని)వేదాధ్యయనముచేతగాని, యజ్ఞాలను చెయ్యటంవలనగాని, వేదాధ్యాపనముచేతగాని ద్రష్టుం న శక్యః = చూచుటకు సాధ్యము కానివాడను, దానైః చ ద్రష్టుం న శక్యః = దానాలచేతగాని చూచుటకు సాధ్యముకానివాడను, క్రియాభిః చ ద్రష్టుం న శక్యః = హోమాదిక్రియలచేతనుకూడ చూచుటకు శక్యముకానివాడను ఉగ్రైః తపోభిః చ ద్రష్టుం న శక్యః = ఘోరతపస్సులచేతకూడ చూచుటకు సాధ్యముకానివాడను.

వ్యా. "నాకుతప్ప ఎవరికీ ఈరూపాన్ని చూడటం కుదరదని చెప్పటం ఎలా కుదురుతుంది? వేరే ఉపాయాలచేత ఎవ్వరైనా దీనిని చూడవచ్చుకదా!" అని అర్జునుడి భావమని, "స్వయంప్రయోజనభక్తిలేని ఏ ఉపాయంచేతనూకూడా నువ్వు దర్శించినట్లు నేను యథావస్థితంగా చూడబడటానికి సాధ్యంకానివాడను" అంటున్నాడు ఈ శ్లోకంలో. (ఏవం

**భక్తిరహితేన కేనాపి పురుషేణ వేదయజ్ఞాదిభిః కేవలైర్ద్రష్టుం న శక్యః॥ 48 ॥**

**మా తే వ్యథా మా చ విమూఢభావో దృష్ట్వా రూపం ఘోరమీదృఙ్మమేదమ్।**

పరత్వమభిప్రేత్యాహ-**యథావదవస్థితోఽహమితి**। ఏకాన్తభక్తిరహితానామవతారరూపదర్శనం తు మనుష్యాదిసజాతీయత్వ-ప్రాకృతత్వాదిరూపేణాయథావస్థితదర్శనమేవేతి భావః। *త్వదిత్యేతత్ పృథక్పదం భక్తిమత్పరం చేత్యభిప్రయన్నాహ-**మయి భక్తిమతస్త్వత్తోఽన్యేనేతి**। అత్రాన్యపదేన అర్జునాన్యత్వవివక్షాయాం *భక్త్యా త్వనన్యయా శక్య అహమేవంవిధోఽర్జున। *జ్ఞాతుం ద్రష్టుం చ తత్త్వేన(54) ఇత్యుత్తరగ్రన్థవిరోధాపత్త్యా భక్తిమదన్యత్వమాత్రం వివక్షితమిత్యాహ-**ఏకాన్తభక్తి-రహితేన కేనాపీతి**। వేదశబ్దోఽర్థవత్తయా శ్రుతవేదపరః। తేన శ్రోతవ్యః (బృ.4.4.5)ఇత్యుక్తశ్రవణం లభ్యత ఇత్యధ్యయనస్య పృథగుక్తత్వాత్క్రియాశబ్దేన గోబలీవర్దన్యాయాద్యజ్ఞాధ్యయనాదివ్యతిరిక్తహోమాదిక్రియా ఉచ్యన్త ఇత్యభిప్రేత్య **వేద-యజ్ఞాదిభి**రిత్యుక్తమ్। తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషన్తి యజ్ఞేన దానేన తపసాఽనాశకేన(బృ.6.4.22) ఇతి శ్రుత్యా వేదయజ్ఞాదీనాం భక్తిద్వారా దర్శనసాధనత్వప్రతీతేః కథమయం నిషేధ ఇతి శఙ్కావారణాయ **కేవలై**రిత్యుక్తమ్॥48

**రూపః అహం**) ప్రాకృతమైన మనుష్యరూపంకంటె భిన్నమైనది, అప్రాకృతమైన దివ్యమంగళవిగ్రహం గల నేను. ఇక్కడ సర్వేశ్వరుడి దివ్యవిగ్రహం ఎవరిచేతా చూడబడలేనిది అని తీసుకున్నట్లైతే, కృష్ణావతారరూపాన్ని అందరూ దర్శించటం కుదరకపోను. విశ్వరూపం అని అర్థం చెప్పినా, ఆ రూపాన్ని దేవతలు మొదలైనవారు చాలామంది దర్శించినట్లు ఈ అధ్యాయంలోనే చెప్పటంకూడా కుదరకపోను. కనుక, మనుష్యరూపం మొదలైనవాటికంటే వేరైన అప్రాకృతమైన రూపాన్నే ఇక్కడ చెప్తున్నట్లు గ్రహించాలి. అనన్యమైనభక్తిలేనివారు అవతారరూపాన్ని దర్శించటం–"మనుష్యాది ప్రాకృతరూపాల్లో ఇది ఒకటి" అనే భావంతో అది యథావస్థితంగా కనబడదుగదా! (**నృలోకే త్వదన్యేన ద్రష్టుం న శక్యః**) ఈ భూలోకంలో నాపై భక్తిగల నీకంటే వేరైనవాడు, నన్నొక్కడినే విషయంగా గల నిత్యభక్తిలేనివాడెవడిచేతనూ చూడబడశక్యం కానివాడు. "అర్జునుడుతప్ప మరెవరిచేతనూ చూడబడశక్యంకాని-వాడు" అని అర్థం చెప్పుకొంటే, మున్ముందువచ్చే 54వ శ్లోకంలో **"అనన్యభక్తిగలవానిచేతనే చూచుటకు శక్యుడు"** అని చెప్పటంకూడా కుదరకపోతుందిగనుక, ఇక్కడ "త్వదన్యేన" అంటే, "అర్జునుడివంటిభక్తి లేనివాడు ఎవడిచేతనైనా" అని అర్థం చెప్పుకోవాలి. ఇక "**తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషన్తి యజ్ఞేన దానేన తపసాఽనాశకేన**" (బృహ. 6. 4. 22) (ఆ పరమాత్మను వేదాధ్యయనంచేతను, యజ్ఞముచేతను, దానము చేతను, నాశంలేని తపస్సుచేతను తెలిసికొనగోరుతున్నారు) అని ఉపనిషత్తులో చెప్పినప్పుడు ఎవడిచేతను దర్శించసాధ్యం కాదు అని చెప్పటం ఎలా కుదురుతుంది అంటే, భక్తితోనున్న పైవాటన్నింటిచేతను పరమాత్మను తెలిసికొనవచ్చునే తప్ప భక్తిలేని వేదాధ్యయనం మొదలైనవాటిచేత తనను దర్శించటం సాధ్యంకాదని శ్లోకం పూర్వార్ధంతో చూపు తున్నాడు. (**వేదయజ్ఞాధ్యయనైః న ద్రష్టుం శక్యః**) భక్తిలేకుండా వేదాన్ని అధ్యయనం చేయటంచేతను, యజ్ఞములను చేయటంచేతను, వేదాధ్యాపనంచేతను నన్ను చూడలేరు. అధ్యయనాన్ని వేరుగా చెప్పటంవలన ఇక్కడ వేదశబ్దం వేదాధ్యయనాన్ని చెప్పేది, **శ్రోతవ్యః** (బృహ. 4. 4. 5) అని ఉపనిషత్తులో చెప్పబడిన శ్రవణంచేతను ఇతడినిచూడటం సాధ్యంకాదని అర్థం వస్తున్నది. (**దానేన ద్రష్టుం న శక్యః**) భక్తిలేని దానములచేతను నన్ను దర్శించటం సాధ్యంకాదు. (**క్రియాభిః న ద్రష్టుం శక్యః**) భక్తిలేని హోమాదిక్రియలచేతను నేను చూడబడశక్యుడను కాను. వేదాన్ని అధ్యయనం చేయటం, వేదపారాయణం, యజ్ఞాలు చేయటం, దానంచేయటం మొదలైన క్రియలను ఇదివరకే ఎత్తుకొని యుండటంచేత ఇక్కడ వాటికంటే భిన్నమైన హోమాదిక్రియలను చెప్పుతున్నట్లు గ్రహించవలెను. (**ఉగ్రైః తపోభిః చ న ద్రష్టుం శక్యః**) "ఊన్వాడ ఉణ్ణాతు ఉయిర్ కావలిట్టు ఉడలిల్ పిరియా ప్పులనైన్దుమ్ నొన్దు తామ్ వాడవాడ..... కాయోడు నీడుకనియుణ్డు వీశుకడుఙ్గాల్ నుకర్న్దు నెడుఙ్గాలమ్ ఐన్దు తీయోడునిన్ఱుతవమ్ – మాంసమెండిపోయి వరుగైపోయేటట్లు ఉపవాసాలుంటూ, ప్రాణంమాత్రం పోకుండునట్లు నీటిని మాత్రమే త్రాగుతూ, గాలినిమాత్రమే పీల్చుకొంటూ శరీరాన్ని వదలిపోలేని పంచేంద్రియాలూ తపించిపోయేటట్లు తాము

**వ్యపేతభీః ప్రీతమనాః పునస్త్వం తదేవ మే రూపమిదం ప్రపశ్య ॥ 49**

**భా॥ ఈదృశఘోరరూపదర్శనేన తే యా వ్యథా, యశ్చ విమూఢభావో వర్తతే, తదుభయం మాభూత్; త్వయాభ్యస్తపూర్వమేవ సౌమ్యం రూపం దర్శయామి; తదేవేదం మమ రూపం ప్రపశ్య॥49**

**సఞ్జయ ఉవాచ–**

**ఇత్యర్జునం వాసుదేవస్తథోక్త్వా స్వకం రూపం దర్శయామాస భూయః।**
**ఆశ్వాసయామాస చ భీతమేనం భూత్వా పునస్సౌమ్యవపుర్మహాత్మా॥ 50**

---

49. తా.చం.॥ *దృష్ట్వా రూపం, *మా తే వ్యథా మా చ విమూఢభావః ఇత్యత్ర క్రియాపదవిశేషాశ్రవణాదేతద్రూపదర్శనేన న వ్యథా, తేన నచ విమూఢభావ ఇతి ప్రతీతిస్స్యాత్; అభూదిత్యధ్యాహారేఽపి ఏతద్రూపదర్శనస్య వ్యథాద్యభావహేతుత్వప్రతీతిస్స్యాత్; తద్వారణాయ వ్యాచష్టే–**ఈదృశఘోరరూపదర్శనేనే**త్యాదినా। తదేవేదం మే రపం పునః పశ్యేత్యుక్త్వా భీత్యాదిహేతుభూతమేవేదం పునః పశ్యేత్యర్థభ్రమస్స్యాత్; అతస్తచ్ఛబ్దమన్యథా వ్యాచష్టే- **అభ్యస్తపూర్వమేవ సౌమ్యం రూప**మితి। వర్తమానార్థకేదంశబ్దేన రూపద్వయస్యైకకాలీనత్వభ్రమవ్యుదాసాయ వర్తమానసామీప్యపరం తదిత్యభిప్రాయేణ దర్శయామీత్యధ్యాహృతమ్। తథా చేదంశబ్దః ప్రదర్శయిష్యమాణపర ఇతి భావః॥ 49 ॥

---

ఇంకాఇంకా ఎండిపోయేటట్లు.....కసరుకాయలను ఎండిపోయిన పండులను తింటూ, వేడిగాలివీస్తూంటే దానినే పీల్చుకొంటూ, చాలాకాలంవరకూ పంచాగ్నులమధ్యన తపస్సుచేయవలసిన (అవసరం లేదు)" పెరియ.తి.మొ. 3.2.1,2) అని చెప్పబడే ఘోరమైన తపస్సులచేతను. (భక్తిలేకపోతే) నన్ను దర్శించటం సాధ్యంకాదు. (**కురుప్రవీర**) నువ్వు అత్యంతభక్తియుక్తులైన కురువంశంలో జన్మించిన గొప్పవీరుడవుగనుక నన్ను ఈవిధంగా దర్శించటంలో ఆశ్చర్యమేమీ లేదు అని భావం. 48.

49. ప్రతిపదార్థం:**మమ** = నాయొక్క **ఈదృక్** = ఇటువంటి **ఇదం ఘోరం రూపం** = ఈ భయంకరమైన రూపాన్ని **దృష్ట్వా** = చూచినందువలన **తే** = నీకు **వ్యథా మా(భూత్)** = అనిష్టము లేకుండుగాక. **విమూఢభావః చ** = తెలుచుకొనలేకపోవుటకూడ **మా(భూత్)** = లేకుండుగాక **వ్యపేతభీః** = భయము తొలగినవాడవై **ప్రీతమనాః** = ప్రీతిచెందిన మనసుతో **త్వం** = నీవు **తత్ ఏవ మే ఇదం రూపం** = నీకు పాతదైన నా ఈ అందమైన రూపమును **పునః ప్రపశ్య** = మరల బాగుగా చూడుము.

వ్యా. 45,46వ శ్లోకాల్లో అర్జునుడు కోరినట్లు "నా పాతదైన చతుర్భుజములతోనున్న దివ్యమంగళ విగ్రహాన్ని చూపుతున్నాను. నువ్వు బాధపడకు" అంటున్నాడు కృష్ణుడు. (**మమ ఈదృక్ ఇదం ఘోరం రూపం దృష్ట్వా, తే వ్యథా మా**) నా ఈవిధమైన భయంకరమైన ఘోరవిశ్వరూపాన్ని చూచినందువలన నీకు కలిగిన దుఃఖం తొలగుగాక. (**తే విమూఢభావః చ మా**) నీకు కలిగిన మనోవ్యథకూడ తొలగుగాక. ఇక్కడ శ్లోకం ఏర్పాటు "ఇదివరకే కలిగియున్న దుఃఖమూ, మనోవ్యథ ఈ భయంకరమైన రూపాన్ని చూచినందువలన తొలగుగాక" అని ఉన్నా, ప్రకరణానికి తగినట్లు అర్థంచేసుకొనవలసినదిగా "ఘోరరూపాన్ని చూచినందువలన నీకు కలిగిన అనిష్టం, మనోవ్యథ తీరుగాక" అనే అన్వయంచేసికొని అర్థం చెప్పుకోవాలి. శ్లోకపు పూర్వార్ధంలో దుఃఖానికీ, మనోవ్యథకీ కారణం నా ఘోరమైన రూపాన్ని చూడటంవలన అని చెప్పి, ఉత్తరార్ధంతో ఆ రెండూ తొలగటానికి ఉపకరించేదిగా తన ప్రియమైన రూపాన్ని చూడుమా అంటున్నాడు– (**తత్ ఏవ ఇదం మే రూపమ్**) ఇదివరకే నీకు అలవాటైన నా యీ అందమైన తిరుమేనిని. నేను వెంటనే చూపించిన తిరుమేనిని అన్నమాట. "**ఇదం రూపం**" అని అప్పుడున్న ఘోరరూపాన్ని చూపినట్లైతే దానివలన అప్రీతి, మనోవ్యథ తొలగవు గనుక "**వర్తమానసామీప్యే వర్తమాననిర్దేశః**" (వర్తమానకాలానికి సమీపంలోనున్న వాటినికూడా వర్తమానకాలంలో ఉన్నట్లే వర్తమానంలో చెప్పటమనే ఒకవ్యవహారం ఉన్నది) అనే వ్యాకరణవ్యవహారంప్రకారం **ఇదం**శబ్దం చూపబోయే

**భా॥ ఏవం పాణ్డుతనయం భగవాన్ వసుదేవసూనురుక్త్వా భూయః స్వకీయమేవ చతుర్భుజం రూపం దర్శయామాస; అపరిచితస్వరూపదర్శనేన భీతమేనం పునరపి పరిచితసౌమ్యవపుర్భూత్వా ఆశ్వాసయామాస చ, మహాత్మా-సత్యసఙ్కల్పః। అస్య సర్వేశ్వరస్య పరమపురుషస్య పరస్య బ్రహ్మణో జగదుపకృతిమర్త్యస్య వసుదేవసూనోశ్చతుర్భుజమేవ స్వకీయం రూపమ్; కంసాద్భీతవసుదేవప్రార్థనేన ఆకంసవధాద్భుజద్వయముపసంహృతం, పశ్చాదావిష్కృతం చ। *జాతోఽసి దేవదేవేశ శఙ్ఖచక్రగదాధర। దివ్యంరూపమిదం దేవ ప్రసాదేనోపసంహర॥... ఉపసంహర విశ్వాత్మన్ రూపమేతచ్చతుర్భుజమ్(వి.పు.**

50.తా.చం.॥ సహజప్రీతిద్యోతనాయాహ-**ఏవం పాణ్డుతనయం వసుదేవసూను**రితి। *స్వకమిత్యత్రస్వపదం కృష్ణావతారపరమిత్యభిప్రేత్య-**స్వకీయమేవ చతుర్భుజం రూపమి**త్యుక్తమ్। భీతమేనమిత్యత్ర ఇదానీం ప్రదర్శితచతుర్భుజ-రూపదర్శనేన భీతత్వభ్రమవ్యుదాసాయాహ- **అపరిచితస్వరూపదర్శనేనే**తి। కథమస్య ఇచ్ఛామాత్రేణ నానారూపపరిగ్రహాదిక-మిత్యతస్తదుపపాదకత్వేనోక్తం *మహాత్మేత్యేతత్ప్రకృతోపయోగితయా వ్యాచష్టే-**సత్యసఙ్కల్ప** ఇతి। అప్రతిహతసఙ్కల్పత్వా-త్సర్వముపపన్నమితి భావః। కృష్ణస్య ద్విభుజతయా నన్దవ్రజే అవస్థానాచ్చతుర్భుజం రూపం కథమేతస్య స్వకీయమితస్సప్రమాణం

చతుర్భుజరూపాన్ని చెప్పుతున్నట్టుగా గ్రహించవలెను. (**త్వం వ్యపేతభీః ప్రీతమనాః పునః ప్రపశ్య**) నువ్వు భయం తొలగిపోయి, ప్రీతిచెందిన మనస్సుతో తిరిగి చూడుము. పూర్వార్ధంలో చెప్పిన వ్యథ(దుఃఖం), తొలగటాన్ని "**వ్యపేతభీః**" అనే పదంచేతను, విమూఢభావం(మనస్సులో కలిగిన కలత) తొలగటాన్ని "**ప్రీతమనాః**" అనే పదంచేతనూ తెలుపుతున్నాడు. 49.

50.ప్రతిపదార్థం:**సఞ్జయ ఉవాచ** = సంజయుడు చెప్పెను- **ఇతి** = ఈ విధముగా **అర్జునం** = అర్జునుడితో **వాసుదేవః** = కృష్ణుడు **తథా ఉక్త్వా** = వెనుక చెప్పినప్రకారము చెప్పి, **స్వకం రూపం** = చతుర్భుజునిగానున్న అమృతప్రాయపు తన రూపమును **భూయః దర్శయామాస** = తిరిగి దర్శింపజేసెను. **భీతం ఏనం** = (విశ్వరూపాన్ని దర్శించి)భయపడిన ఇతడిని **మహాత్మా** = సత్యసఙ్కల్పుడైన కృష్ణుడు **పునః సౌమ్యవపుః భూత్వా** = తిరిగి అందమైన తిరుమేనిని గలవాడుగా అయి, **ఆశ్వాసయామాస చ** = ఊరడింపునుకూడ చెప్పెను.

వ్యా. తాను చెప్పినట్లే అందమైన చతుర్భుజరూపాన్ని ఎత్తి కృష్ణుడు అర్జునుడిని తేరపరచటం చెప్పుతున్నది ఈ శ్లోకం. (**ఇతి అర్జునం వాసుదేవః తథా ఉక్త్వా**) ఈ విధంగా పాండురాజకుమారుడైన అర్జునుడినిగురించి అతడి మేనమామకుమారుడైన కృష్ణుడు చెప్పి. ఈవిధంగా దగ్గరిసంబంధమైయుండటంవలన ఇద్దరికిని సహజమైన ప్రీతి ఉన్నదని తెలుపబడుతున్నది. ఈ ప్రీతిచేతనే, కృష్ణుడు చేసినచేష్టని ఉత్తరార్ధం చెప్పుతున్నది. (**స్వకం రూపం దర్శయామాస భూయః**) అర్జునుడి కోరికను మన్నించి తాను చెప్పినట్లు కృష్ణుడు తన చతుర్భుజరూపాన్ని మళ్ళీ అర్జునుడికి చూపించేడు. (**భీతం ఏనం**) వెనుకటి శ్లోకంలో చెప్పినట్లు విశ్వరూపాన్ని చూసి భయపడిన అర్జునుడిని. (**పునః సౌమ్యవపుః భూత్వా ఆశ్వాసయామాస చ**) మరల తన వెనుకటి అందమైన సౌమ్యమైన తిరుమేనిగలవాడై ఆశ్వాసపరచటంకూడా చేసెను. అర్జునుడికి తన విశ్వరూపాన్ని ఉపసంహరించి ఆనందాన్ని కలిగించేడన్నమాట. తలుచుకొనగానే పలువిధాలైన దివ్యమంగళవిగ్రహరూపాలను ఇతడు ధరించటం ఎలా కుదురుతుంది? అనే ప్రశ్నకి సమాధానం చెప్పుతున్నది (**మహాత్మా**) ఇతడు సత్యసంకల్పుడుగనుక అది సాధ్యమేనని భావం. **ఆత్మ**శబ్దం సంకల్పరూపమైన స్వభావాన్ని చెప్తున్నది. '**మహత్**' అనే శబ్దం ఆ సంకల్పం అప్రతిహతమైనదని చూపుతున్నది. ఇక్కడ ఒకసంశయం కలుగుతున్నది- కృష్ణుడి చతుర్భుజరూపం అతనికే చెందినది అని ఇక్కడ చెప్పబడుతున్నది. కాని అతడు గోకులంలో ద్విభుజుడుగానే ఉంటున్నాడని ఇతిహాసపురాణాలు చెప్తున్నవి. అలాంటప్పుడు నాలుగుచేతుల రూపమే అతడి సహజమైన తిరుమేని అనిఎలా చెప్పగలం? అన్నది ఆ సంశయం. దీనికి సమాధానం ఈ క్రిందివిధంగా ఉన్నది- ఈ కృష్ణుడు లోకానికంతటికీ ఈశ్వరుడైయున్నవాడు, పరమపురుషుడని, పరబ్రహ్మం అనీ కీర్తిపొందినవాడు. ఈవిధంగా పరత్వగుణం నిండుగానున్నవాడు అయినా, లోకులను ఉజ్జీవింపజేయటానికి

**5.3.11,3) ఇతి హి ప్రార్థితమ్। శిశుపాలస్యాపి ద్విషతోఽనవరతభావనావిషయశ్చతుర్భుజమేవ వసుదేవసూనోః రూపమ్। *ఉదారపీవరచతుర్బాహుం శఙ్ఖచక్రగదాధరమ్(వి.పు.4.15.13) ఇతి। అతః పార్థేనాత్ర *తేనైవ రూపేణ చతుర్భుజేనేత్యుచ్యతే॥ 50 ॥**

**అర్జున ఉవాచ-**

**దృష్ట్వేదం మానుషం రూపం తవ సౌమ్యం జనార్దన ।**
**ఇదానీమస్మి సంవృత్తస్సచేతాః ప్రకృతింగతః॥ 51**

**భా॥ అనవధికాతిశయసౌన్దర్యసౌకుమార్యలావణ్యాదియుక్తం తవైవాసాధారణం మనుష్యత్వ-సంస్థానసంస్థితమతిసౌమ్యమిదం తవ రూపం దృష్ట్వా ఇదానీం సచేతాస్సంవృత్తోఽస్మి, ప్రకృతిం గతశ్చ॥51**

తదుపపాదయతి-**అస్య సర్వేశ్వరస్యే**త్యాదినా। సమాశ్రయణీయతౌపయికపరత్వసౌలభ్యవ్యఞ్జనాయ **అస్య సర్వేశ్వరస్యే**త్యాది విశేషణాని। స్వకీయం రూపమితి కృష్ణావతారస్య సహజం రూపమిత్యర్థః॥ 50 ॥

51.తా.చం.॥ మానుషం రూపమిత్యస్య కర్మజన్యప్రాకృతరూపపరత్వభ్రమవ్యుదాసాయేదంశబ్దాభిప్రేతం వదం-స్తద్వ్యాచష్టే-**అనవధికాతిశయసౌన్దర్యే**త్యాదినా॥ 51 ॥

మనుష్యరూపంలో వసుదేవకుమారుడుగా అవతరించేడుగనుక సౌలభ్యం మొదలైన శీలగుణాలు నిండుగాగలవాడు. అవతరించినప్పుడు నాలుగు శ్రీహస్తాలతో అవతరించేడు అనే పురాణాలు చెప్తున్నాయి. కంసుడికి భయపడి వసుదేవుడు, దేవకి ప్రార్థించినట్లుగా వాటిలో రెండుచేతులను దాచివేసి రెండుచేతులతోనే గోకులంలో తిరిగేడు. కంసవధవరకూ ఈవిధంగా రెండు చేతులతోటే ఉన్నవాడు ఆ తరువాత తనకి సహజమైన చతుర్భుజుడుగానే ఉంటూండెనని ఇతిహాసపురాణాలనుంచి తెలుస్తున్నది. "**జాతోసి దేవదేవేశ! శంఖచక్రగదాధర! దివ్యం రూపం ఇదం దేవ ప్రసాదేన ఉపసంహర॥**"(వి.పు.5.3.11)(దేవదేవులందరికీ ఈశ్వరుడా! శంఖచక్రగదలను ధరించిన వాడా! దేవా! ఈ నీ దివ్యరూపాన్ని దయచేసి ఉపసంహరించుకొనవలెను) అని వసుదేవుడును, "**ఉపసంహర విశ్వాత్మన్ రూపమేతత్ చతుర్భుజమ్**"(వి.పు.5.3.13)(సర్వవ్యాపీ! ఈ నీ చతుర్భుజరూపాన్ని ఉపసంహరించు కొనుము) అని దేవకిన్నీ ప్రార్థించటంనుండి కృష్ణుడి సహజరూపం చతుర్భుజరూపమే అని తెలుస్తున్నది. ఎప్పుడూ కృష్ణుడిని ద్వేషిస్తూ, విన్నవాళ్ళ చెవులు కాలిపోయేటట్లు హేయమైననిందలను చేస్తూండేవాడై, అతడినే విరామం లేకుండా తలుచుకొంటూండే శిశుపాలుడుకూడా అతడిని చతుర్భుజుడుగానే తలుచుకొంటూండేవాడన్నది "**ఉదారపీవర చతుర్బాహుంశంఖచక్రగదాధరం**"(వి.పు.4.15.13) నిండుగాబలంగా నాలుగుశ్రీహస్తములుగలవాడై శంఖ,చక్ర, గదలను ధరించిన కృష్ణుని) అని విష్ణుపురాణవాక్యంనుండి తెలుస్తున్నది. అందుచేతనే ఇక్కడ అర్జునుడు "**తేనైవ రూపేణ చతుర్భుజో**"(46) అని చతుర్భుజరూపాన్నే చూపవలెనని ప్రార్థిస్తే, కృష్ణుడుకూడా తన సహజమైన ఆ రూపాన్నే చూపేడని చెప్పబడుతున్నది. 50.

51.ప్రతిపదార్థం:**అర్జున ఉవాచ** = అర్జునుడు చెప్పుచున్నాడు **జనార్దన** = జనార్దనా! **ఇదం తవ సౌలభ్యం మానుషం రూపం** = నీ ఈ అందమైన సౌమ్యమైన మనుష్యరూపమును **దృష్ట్వా** = చూచి, **ఇదానీం** = ఇప్పుడు, **సచేతాః** = కుదుటపడిన మనసుగలవాడినై **సంవృత్తః అస్మి** = సంతోషించినవాడనైనాను **ప్రకృతిం గతః అస్మి** = నా స్వభావమును పొందినవాడనుగా అగుచున్నాను

వ్యా. చతుర్భుజరూపాన్ని చూసిన అర్జునుడు మనసు కుదుటపడినవాడై సంతోషంతో తన సహజస్వభావాన్నిపొందేనని చెప్తున్నాడు. (**ఇదం తవ సౌమ్యం మానుషం రూపం**) నీ ఈ అందమైన మనుష్యరూపాన్ని. 'మానుషం' అని మనుష్యరూపమైనా, ఇతరమనుష్యులవలె కర్మచేత వచ్చినదీ, ప్రాకృతమైనదీ కాదు. అనంతమైన మహత్త్వంగల సౌందర్యం అనే అవయవశోభ, సౌకుమార్యమనే మృదుత్వం, లావణ్యమనే

**శ్రీభగవానువాచ-**

**సుదుర్దర్శమిదం రూపం దృష్టవానసి యన్మమ।**
**దేవా అప్యస్య రూపస్య నిత్యం దర్శనకాంక్షిణః॥ 52**

**భా॥ మమేదం సర్వస్య ప్రశాసనేఽవస్థితం సర్వాశ్రయం సర్వకారణభూతం రూపం యద్దృష్టవానసి; తత్సుదుర్దర్శం-న కేనాపి ద్రష్టుం శక్యమ్। అస్య రూపస్య దేవా అపి నిత్యం దర్శనకాంక్షిణః; నతు దృష్టవన్తః॥ 52 ॥**

**భా॥ కుత ఇత్యత్రాహ-**

**నాహం వేదైర్న తపసా న దానేన న చేజ్యయా।**

52.తా.చం.॥ యచ్ఛబ్దస్య ప్రసిద్ధపరామర్శిత్వేన ప్రసిద్ధాకారానాహ-**సర్వస్యప్రశాసనేఽవస్థిత**మిత్యాదినా। *నిత్య-మిత్యస్యపదార్థైకదేశదర్శనాన్వయస్యాగతికస్య ఆశ్రయణమనుచితమిత్యభిప్రేత్యాకాంక్షాయా నిత్యత్వం దర్శనాభావమవగమయతీ-త్యాశయేనాహ-**న తు దృష్టవన్త** ఇతి॥ 52 ॥

53,54.తా.చం.॥ ఉత్తరశ్లోకస్యైతదుపపాదకతయా న పౌనరుక్త్యమిత్యాశయేన తమవతారయతి-**కుత ఇత్యత్రాహే**తి।

సముదాయశోభ అనే దివ్యమంగళ విగ్రహగుణములతోనున్న, కర్మకారణంకానిదీ, తన స్వేచ్ఛతో ధరించినదీ, సర్వేశ్వరుడికే తగిన అప్రాకృతమైన దివ్యమంగళవిగ్రహం, చాలా అందంగా మనుష్యరూపంలో నున్న తిరుమేని అనేవిషయం "**తవ ఇదం సౌమ్యం రూపం**" అనే పదాలచేత తెలుపుతున్నాడు. (**ఇదానీం సచేతాః అస్మి**) విశ్వరూపాన్ని చూచి మనసు నశించిపోయిన స్థితినుండి ఇప్పుడు నా మనసు కుదుటపడింది. (**సంవృత్తః అస్మి**) విశ్వరూపాన్నిచూసి, భయపడి దుఃఖంతోనున్నస్థితి పోయి, సంతోషంతోనున్నాను. (**ప్రకృతిం గతః అస్మి**) విశ్వరూపాన్ని చూచి, తనసహజమైన స్థితిపోయి, భయంతోనున్న దశ తొలగి, తమ సహజమైన స్థితికి వచ్చిన మనసుతో ఉన్నానని అంటున్నాడు. (**జనార్దన**)"జని" అనబడే జన్మదుఃఖాన్ని నశింపజేసినవాడా! జన్మదుఃఖంతో మనస్సు కలతచెంది, దుఃఖపడుతూన్న జీవులని ఆ దుఃఖంతొలగిపోయి మనసుతేరుకొని సంతోషంగానున్నమనసుతో తన సహజస్వభావాన్ని పొందించేనువ్వు నాకు వీటిని కలిగించటంలో ఆశ్చర్యంలేదని భావం. 51.

52.ప్రతిపదార్థం:***శ్రీభగవాన్ ఉవాచ*** = కృష్ణుడు చెప్తున్నాడు- **మమ ఇదం యత్ రూపం** = నా యీ రూపాన్ని దేన్ని **దృష్టవాన్ అసి** = నువ్వు చూచేవో, ***(తత్) సుదుర్దర్శం*** = అది అందరిచేతను అరుదుగా చూడబడేది. ***అస్యరూపస్య***= ఈరూపాన్ని ***దేవాః అపి***= దేవతలుకూడా ***నిత్యం***= ఎల్లప్పుడును ***దర్శనకాంక్షిణః***= చూడాలనే కోరుకుంటున్నారు.

వ్యా. ఇక నాలుగుశ్లోకాలతో కృష్ణుడు అర్జునుడికి భక్తియోగంతాలూకు గొప్పతనాన్ని చెప్తున్నాడు. అందులో ఈ మొదటిశ్లోకంతో భక్తినిష్ఠులకి శుభాశ్రయంగానున్న తనదివ్యమంగళవిగ్రహం గొప్పతనాన్ని చెప్తున్నాడు. (**మమ ఇదం యత్ రూపం దృష్టవానసి**) నా యీరూపాన్ని దేన్ని నువ్వు చూసేవో. (**ఇదం రూపం**) శ్రీవిష్ణుపురాణంలో అస్త్రభూషణాధ్యాయంలో చెప్పినట్లు లోకాన్నంతటినీ నియమించేదీ, సమస్తానికీ స్థానమూ, కారణమూ అయిన దివ్యమంగళవిగ్రహం అని భావం. (**తత్ సుదుర్దర్శం**) ఆ తిరుమేని దర్శించటానికి చాల అరుదైనది. యచ్ఛబ్దంతో కలిసేవచ్చే తత్‌శబ్దం అధ్యాహారం చేయబడింది. (**అస్య రూపస్య దేవాః అపి నిత్యం దర్శనకాంక్షిణః**) ఈ తిరుమేనిని దేవతలుకూడా చూడటానికి ఎప్పుడూ కోరుకొంటూంటారు; కాని దర్శించలేరని భావం. నిత్యశబ్దాన్ని దర్శనశబ్దంతో చేరిస్తే ఏకదేశాన్వయం అనే దోషం వస్తుంది. వేరుమార్గంలేకపోతేనే ఏకదేశాన్వయాన్ని గ్రహించటం సామాన్యంగా జరుగుతుంది. ఎన్నోకార్యాల్లో అభినివేశంగల అధికారిపురుషులైన దేవతలు సర్వేశ్వరుడి దివ్యమంగళవిగ్రహాన్ని నిత్యదర్శనం చేయగోరుతూంటారని చెప్పటంకూడాతగదు కనుక, నిత్యశబ్దాన్ని కాంక్షాశబ్దంతో చేర్చి, సర్వేశ్వరుడి

శక్య ఏవంవిధో ద్రష్టుం దృష్టవానసి మాం యథా 53

భక్త్యా త్వనన్యయా శక్య అహమేవంవిధోऽర్జున।
జ్ఞాతుం ద్రష్టుం చ తత్త్వేన ప్రవేష్టుం చ పరంతప॥ 54

భా॥ వేదైరధ్యాపనప్రవచనాధ్యయనశ్రవణజపవిషయైర్యాగదానహోమతపోభిశ్చ, మద్భక్తివిరహితైః కేవలైః యథావదవస్థితోऽహం ద్రష్టుమశక్యః అనన్యయా తు భక్త్యా తత్త్వతశ్శాస్త్రైర్ జ్ఞాతుం, తత్త్వతస్సాక్షాత్కర్తుం, తత్త్వతః ప్రవేష్టుంచ శక్యః తథా చ శ్రుతిః–నాయమాత్మా ప్రవచనేన లభ్యో న మేధయా న బహునా శ్రుతేన। యమేవైష వృణుతే తేన లభ్యః తస్యైష ఆత్మా వివృణుతే

వేదానాం స్వరూపేణ సాధనత్వాప్రసక్త్యా తన్నిషేధోऽనుపపన్న ఇత్యతస్తదభిప్రేతమాహ–వేదైరధ్యాపనప్రవచనేతి। దానేజ్యాకథనం హోమస్యాప్యుపలక్షణమిత్యభిప్రయన్నాహ–**యాగదానహోమతపోభిశ్చే**తి। భక్తిద్వారా సాధనత్వస్య తమేతం వేదానువచనేన (బృ.6.4.22) ఇత్యాదిశ్రుత్యవగతత్వాత్ **మద్భక్తివిరహితై**రిత్యుక్తమ్। ఏవంవిధశబ్దో మానుషత్వాదిభ్రమానర్హత్వాప్రాకృతత్వాది-

తిరుమేనిని చూడాలని దేవతలెల్లప్పుడూ కోరుతూంటారని అర్థం చెప్పటమే ఇక్కడ తగినది. కాని వీరు దర్శించలేదన్నది దీనినుండి తేలుతున్నది. "పెణ్ణులామ్ శడైయినానుమ్ పిరమనుమ్ ఉన్నైక్కాణ్బాన్, ఎణ్ణిలా ఊழிఊழి తవంశెయ్‌తార్ వెళ్గినిఱ్ప– గంగాదేవితో అలంకరించబడిన జడలుగల శివుడును, బ్రహ్మయు నిన్ను దర్శించుటకు లెక్కలేనన్ని యుగములు తపస్సు చేసి లభించక సిగ్గుపడుతుండగా" (తిరుమాలై–44) అని తొండరడిప్పొడియాళ్వార్ సాదించేరు. మహాభారతంలో "న స శక్యః త్వయా ద్రష్టుం మయాన్యైర్వాపి సత్తమ। సర్వేషాం సాక్షిభూతోऽసౌ న గ్రాహ్యః కేనచిత్ క్వచిత్॥" (ఓ రుద్రా! నీచేతను, బ్రహ్మనైన నాచేతను ఇతరులచేతను ఆ పరమపురుషుడు దర్శింప శక్యముగానివాడు. అందరికిని అతడు సాక్షిగా(చూచువాడుగా) నున్నవాడు. ఎవనిచేతను దేనివలనను (ఇట్టిది అని పరిమితితో) తెలిసికొనుటకు సాధ్యముగాదు) అని బ్రహ్మ రుద్రుని చూచి చెప్పెనుగదా! 52

53,54.ప్రతిపదార్థం:**పరంతప అర్జున** = శత్రువులను తపింపచేయు అర్జునా! **మాం యథా దృష్టవాన్ అసి** = (నువ్వు) నన్ను ఏవిధంగా చూసేవో, **ఏవం విధః** = ఆ విధంగా యథావస్థితంగా, **అహం** = నేను **వేదైః ద్రష్టుం న శక్యః** = వేదాలతో చూడటానికి సాధ్యముకానివాడను **తపసా ద్రష్టుం న శక్యః** = తపస్సులతో( చేసి)చూడటానికి సాధ్యంకానివాడను. **దానేన ద్రష్టుం న శక్యః** = దానాలతో చూడటానికి సాధ్యమైనవాడను కాను **ఇజ్యయా చ ద్రష్టుం న శక్యః** = యాగంచేసి చూడటానికి సాధ్యమైనవాడను కాను. **అహం** = నేను **అనన్యయా భక్త్యా తు** = స్వయంప్రయోజనభక్తిచేతనే **ఏవం విధః** = ఈవిధంగా **తత్త్వేన** = యథావస్థితంగా **జ్ఞాతుం** = (శాస్త్రములచేత) తెలిసికొనటానికిని, **ద్రష్టుం చ** = చూడటానికిని **ప్రవేష్టుం చ** = పొందటానికిని **శక్యః** = సాధ్యమైనవాడను.

వ్యా. ఈ రెండు శ్లోకాలతో తాను వేదాలు, తపస్సులు, దానాలు, యాగాలు మొదలైనవాటితో దర్శించటానికి సాధ్యంకానివాడనిన్నీ, అనన్యమైనన భక్తిచేతనే తాను యథావస్థితంగా తెలిసికొనటానికీ, దర్శించటానికీ పొందటానికీ లభించేవాడని చెప్పుతున్నాడు. 48వ శ్లోకంలో చెప్పినదానితో బాటుగా 53వ శ్లోకంలో చెప్పటంవలన పునరుక్తిదోషం వస్తుందే అంటే ముందరిదైన 52వ శ్లోకానికి ఈ 53వ శ్లోకం వివరణం గనుక పునరుక్తిదోషప్రసంగానికి అవకాశం లేదు. అంటే, వెనుకటి శ్లోకంలో దేవతలుకూడా తన తిరుమేనిని దర్శించటానికి సాధ్యంకాదని చెప్పేడు. దానికి కారణం తాను వేదాధ్యయన, అధ్యాపనాదులచేతగాని, తపస్సులచేత గాని, దానయజ్ఞాలచేతగాని దర్శించటానికి సాధ్యమైనవాడుకాదనీ, కేవలం అనన్యభక్తిచేతనే దర్శించటానికి వీలవుతుందనీ చెప్పటమే. ఈ రెండు శ్లోకాలవలన, వెనుకటి శ్లోకాన్ని వివరించటంచేత 48,53 శ్లోకాలమధ్యన పునరుక్తిలేదని భావం. (మాం యథా దృష్టవానసి, ఏవంవిధః అహం) నువ్వు నన్ను ఎలా యథావస్థితంగా దర్శించేవో, ఆవిధంగానే యథావస్థితంగానున్న నేను. (వేదైః ద్రష్టుం న శక్యః) వేదాలతో దర్శించటానికి సాధ్యంకాని వాడను. వేదస్వరూపంతో సర్వేశ్వరుడిని దర్శించటానికి అవకాశమే లేదుగనుక, "వేదైః" అన్నదానికి అధ్యాపనం,

**తనూం స్వామ్।। (కఠ. 2. 23)ఇతి।।**

పర ఇత్యాహ-**యథావదవస్థితోऽహ**మితి। న కేవలం సాక్షాత్కారమాత్రే సాధనత్వేన భక్తిరపేక్షితా; కిన్తు శుద్ధభావం గతో భక్త్యా శాస్త్రాద్వేద్మి జనార్దనం(భా.ఉ.68.5) ఇత్యాదివచ్ఛాస్త్రతోऽర్థనిర్ణయే సాక్షాత్కారానన్తరభావిన్యాం ప్రాప్తావపీత్యభిప్రాయేణ *జ్ఞాతుం *ప్రవేష్టుం ఇత్యుభయం పూర్వశ్లోకాప్రసక్తమిహ ప్రసఞ్జితమ్। *తత్త్వత ఇత్యేతత్ త్రిష్వప్యవిశేషాదపేక్షితత్వాచ్చాన్వితమ్। తత్త్వతః ప్రవేశః పరిపూర్ణప్రాప్తిః, యథావస్థితసర్వాకారేణానుభవ ఇత్యర్థః। తేన వ్యూహవిభవాదిమాత్రప్రాప్తివ్యవచ్ఛేదః। స్మర్యన్తే చ సాక్షాన్ముక్తైరర్వాఞ్చః ప్రాప్తిపర్వభేదాః- *లోకేషు విష్ణోర్నివసన్తి కేచిత్సమీపమృచ్ఛన్తి చ కేచిదన్యే। అన్యేషు రూపం సదృశం భజన్తే సాయుజ్యమన్యే స తు మోక్ష ఉక్తః।। ఇతి। *ఏతద్ధి దుర్లభతరం లోకే జన్మ యదీదృశం(6.42) ఇత్యస్య వ్యాఖ్యానే యాదవప్రకాశైశ్చోక్తమ్- *ఇదమల్పీయసీం యోగసిద్ధిం గతస్య మృతస్య ఫలమ్; యది ప్రథమాం యోగసిద్ధిం

అర్థాన్ని తెలుపటం, అధ్యయనం, వేదశ్రవణం, జపించటం, వీటిద్వారా వేదాలతో తెలియబడేవాడుకాదని తాత్పర్యార్థం చెప్పుకొనాలి. (**తపసా ద్రష్టుం న శక్యః**) తపస్సుచేతకూడా దర్శించసాధ్యంకానివాడు. (**దానేన ద్రష్టుం న శక్యః**) దానాలుచేసి దానివలన పరమాత్మని దర్శించగలమనుకుంటే అదీ సాధ్యంకాదు. (**ఇజ్యయా చ ద్రష్టుం న శక్యః**) హెూమాదులతోకూడ దర్శింపసాధ్యంకానివాడు. ఇక్కడ యాగదానాలని చెప్పటం 'యాగదాన-హెూమాలు' అని వాటితోకలసే చెప్పబడే హెూమాలకి ఉపలక్షణం. "**తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషన్తి యజ్ఞేన దానేన తపసానాశకేన**"(బృ. 6. 4. 22) (అటువంటి ఈ పరమాత్మను వేదాధ్యయన, అధ్యాపనాదుల చేతను, యజ్ఞముచేతను, దానముచేతను, అనశనవ్రతమనే తపస్సుచేతను తెలిసికొనగోరుచున్నారు) అనే వేదవాక్యంలో వేదాధ్యయన, యాగదానతపస్సులు భక్తిని కలిగించటంద్వారా సర్వేశ్వరుడిని పొందటానికి ఉపకరిస్తున్నవి అని చెప్పటంతో విరోధంరాకుండటానికి ఇక్కడ భక్తిలేని కేవలవేదాధ్యయనయాగదానతపస్సులచేత పొందటానికి సాధ్యంకానివాడని చెప్తున్నదని గ్రహించాలి. తరువాతి శ్లోకంలో భక్తిచేతనే పొందదగినవాడని చెప్పటంచేతను ఇక్కడ భక్తిరహితయాగాదులవలన పొందసాధ్యముకానివాడని అర్థం గ్రహించటమే తగినది. (**ఏవంవిధః అహం**) సర్వేశ్వరుడిని మనుష్యుడని భావించే భ్రమకి అవకాశం లేకుండా, అప్రాకృతుడని యథావస్థితజ్ఞానాన్ని చెప్తున్నది. ఇక రెండవశ్లోకంతో తనని దర్శించటంతోబాటు, దానికంటేముందు కలిగే జ్ఞానమూ, ఆతరువాత కలిగే ప్రాప్తి, అనన్యభక్తివలననే కలుగుతుందని చూపుతున్నాడు. (**ఏవం విధః అహం**) ఇటువంటి నేను. (**అనన్యయా భక్త్యా తు తత్త్వేన జ్ఞాతుం శక్యః**) స్వయంప్రయోజనభక్తిచేతనే శాస్త్రంతో యథావస్థితంగా తెలియబడసాధ్యమైనవాడను. "**మాయాం న సేవే భద్రం తే న వృథా ధర్మమాచరే। శుద్ధభావం గతో భక్త్యా శాస్త్రాద్వేద్మి జనార్దనమ్**" (భార. ఉ. 68. 5) ("నేను వంచనచేసేవాడను కాను. నీకు మంగళమగుగాక. ఆడంబరమైన ధర్మాలను నేను అనుసరించను. పరిశుద్ధమైన మనోభావంగలనేను భక్తిచేతనే శాస్త్రంతో జనార్దనుడిని తెలిసికొంటున్నాను") అని ధృతరాష్ట్రుడితో సంజయుడు చెప్పేదుగదా! (**అనన్యయా భక్త్యా తు తత్త్వేన ద్రష్టుం శక్యః**) స్వయంప్రయోజనభక్తిచేతనే యథావస్థితంగా పొందటానికి సాధ్యమైనవాడు. మొదటి శ్లోకంలో చెప్పిన దర్శనమనే సాక్షాత్కారానికి మాత్రమేకాకుండా దానికి ముందరకలిగే ప్రాప్తికికూడా భక్తితప్పకుండా అవసరమని చూపుతున్నాడు. మున్ముందు కలిగే ఈ జ్ఞాన, దర్శన, ప్రాప్తులకు భక్తియొక్కటే ఎలా కారణమౌతుంది? అంటే, పోగా పోగా ముదిరే భక్తియొక్క అవస్థలు వీటికి వరుసగా కారణంకాగలవుగనుక ఈవిధంగా చెప్పటంలో తప్పులేదు. "పూర్వజన్మలో చేసిన పుణ్యంవలన కలిగే సాత్త్వికజనసహవాసంవలన కలిగేదీ, భగవద్విషయాన్ని యథావస్థితంగా వినటానికి ఉపకరించే ఆనుకూల్యలేశంగా ఉండే భక్తియొక్క ఆరంభంలోనే శాస్త్రజ్ఞానానికి ఉపకరిస్తుంది. సర్వేశ్వరుడిని దర్శించాలనే ఉత్కటమైన కోరికగల పరభక్తి సాక్షాత్కారానికి కారణమౌతున్నది. సాక్షాత్కరించినతరువాత పరిపూర్ణానుభవంలో అభినివేశమై (అత్యాశయై) యుండే పరమభక్తి ప్రాప్తికి కారణమౌతున్నది" అని తాత్పర్యచంద్రిక చెప్తున్నది. ఇక్కడ అనన్యభక్తి అన్నది - వేరుప్రయోజనాన్ని తలంచని స్వయంప్రయోజనభక్తి అనే అర్థం వస్తుంది. జీవబ్రహ్మైక్యానుసంధానాన్ని కొందరు అనన్యశబ్దానికి అర్థంగా చెప్పటం గీతాశ్లోకాలు మొత్తానికే కుదరనిది. ప్రత్యక్షాది ప్రమాణాలతోకూడా విభేదిస్తుంది. '**తత్త్వేన**" అని జ్ఞాన, దర్శన, ప్రాప్తులకి మధ్యమణిన్యాయంచేత మూడింటికీ అన్వయిస్తుంది. **తత్త్వేన ప్రవేష్టుం** అని పరిపూర్ణప్రాప్తి అనే సాయుజ్యాన్ని చెప్తున్నది. మోక్షంలోకూడా కైవల్యనిష్ఠుడికి సాలోక్యమూ స్వాత్మానుభవమూ,

## మత్కర్మకృన్మత్పరమో మద్భక్తస్సఙ్గవర్జితః।

గతో మ్రియతే, త్యజతి వా యోగం, శ్వేతద్వీపేజాయతే; భగవత్సాలోక్యం వా యాతి; యది తతోఽప్యధికాం యోగసిద్ధిం గతో మ్రియతే, విష్ణుపార్షదో భవతి; యది తతోప్యధికాం, పార్షదేశ్వరో భవతి; యది తతోప్యధికాం, ద్వారపాలో భవతి; యది తతోప్యధికాం, భగవతోఙ్గసంవాహకో భవతి; యది తతోప్యధికాం మన్త్రిస్థానీయః పృథగైశ్వర్యయుక్తో భవతి; యది పూర్ణాం యోగసిద్ధిం గతో మ్రియతే, భగవత్సాయుజ్యం గతో ముక్తః పరమైశ్వర్యయుక్తో భవతి-ఇతి వైష్ణవేషు యోగశాస్త్రేషు మర్యాదా। తదేతత్సర్వమిహ సూచితం భగవతాం-*అథ వా యోగినాం (6.42) ఇత్యాదినేతి। జ్ఞానదర్శనప్రాప్తిహేతుత్వే భక్తేః పర్వభేదాన్నాన్యోన్యాశ్రయణాదిదోషః। పూర్వజన్మసుకృతమూలసాత్త్వికజనసంవాదాదిజనితం యథావచ్ఛ్రవణానుగుణం కిఞ్చిదానుకూల్యరూపం భక్తిమాత్రం శాస్త్రజన్యజ్ఞానోత్పత్తౌ సహకారి భవతి। ఉత్కటదిదృక్షాగర్భా తు పరభక్తిస్సాక్షాత్కారహేతుః; సాక్షాత్కృతే తు పరిపూర్ణానుభవాభినివేశలక్షణా పరమభక్తిః ప్రవేశహేతురితి। అత్ర *అనన్యయేతి పదం ప్రాగుక్తప్రక్రియయా అనన్య-

సాధనభక్తినిష్ఠుడికి సామీప్యమూ స్వార్థభగవదనుభవమూ, స్వగతస్వీకారనిష్ఠుడికి సారూప్యమూ స్వార్థభగవదనుభవ కైంకర్యములును, పరగతస్వీకారనిష్ఠుడికి స్వయంప్రయోజనభక్తినిష్ఠుడికి సాయుజ్యమూ, పరార్థభగవదనుభవ కైంకర్యములూ శ్రీవచనభూషణాదులలో ఫలంగా చెప్పబడటంచేత ఇక్కడ ఆ సాయుజ్యాన్ని "**తత్త్వేన ప్రవేష్టుం**" అని చెప్తున్నాడు. దేశికులవారు దీనిని అంగీకరించలేదుగనుక, "**తత్త్వేన ప్రవేష్టుం**- అనటంచేత వ్యూహవిభవాది మాత్ర ప్రాప్తిని వేరు చేస్తున్నది" అని భావించేరు. "**లోకేషు విష్ణోః నివసన్తి కేచిత్ సమీపమృచ్ఛన్తి చ కేచిదన్యే। అన్యే తు రూపంసదృశం భజన్తే, సాయుజ్యమన్యే స తు మోక్ష ఉక్తః॥**" (విష్ణులోకాల్లో కొందరు నివసిస్తున్నారు. (ఇది సాలోక్యం). కొందరు అతడికి సమీపంలో ఉంటున్నారు (ఇది సామీప్యం). మరికొందరు సర్వేశ్వరుడితో సమానమైన దివ్యశరీరాలని పొందుతున్నారు (ఇది సారూప్యం). కొందరు అతడి ఇష్టాన్ని అనుసరించిఅతడికి ఇష్టమైన కైంకర్యం చేస్తున్నారు (ఇది సాయుజ్యం) ఇదే ముఖ్యమోక్షం.) అనే ప్రమాణమూ దేశికులచేత ఎత్తుకొనబడింది. భగవద్గీత(6.42)వ్యాఖ్యానంలో యాదవప్రకాశులు "**ఇదమల్పీయసం యోగసిద్ధిం గతస్య మృతస్య ఫలమ్; యది ప్రథమాం యోగసిద్ధిం గతో మ్రియతే, త్యజతి వా యోగం శ్వేతద్వీపే జాయతే; భగవత్సాలోక్యం వా యాతి; యది తతోభ్యధికాం యోగసిద్ధిం గతో మ్రియతే విష్ణుపార్షదో భవతి; యది తతోభ్యధికాం పార్షదేశ్వరో భవతి; యది తతోభ్యధికాం ద్వారపాలో భవతి; యది తతోభ్యధికాం భగవతోఙ్గసంవాహకో భవతి; యది తతోప్యధికాం మంత్రిస్థానీయః పృథగైశ్వర్యయుక్తో భవతి; యది పూర్ణం యోగసిద్ధిం గతో మ్రియతే, భగవత్సాయుజ్యం గతో ముక్తః పరమైశ్వర్యయుక్తో భవతి - ఇతివైష్ణవేషు యోగశాస్త్రేషు మర్యాదా; తదేతత్ స్వం ఇహ సూచితం భగవతా అథవా యోగినాం (6.42) ఇత్యాదినేతి**" (ఇది చాలతక్కువయోగసిద్ధిని పొంది మరణించినవాడు పొందే ఫలం. (దీనికంటే మీది) యోగసిద్ధియొక్క మొదటిదశని పొంది మరణించినవాడో యోగాన్ని వదలివేసినవాడో శ్వేతద్వీపంలో పుడుతున్నాడు. పరమాత్మతో సాలోక్యాన్ని పొందుతున్నాడు. అంతకంటే మీదిదశ అయిన యోగసిద్ధిని పొంది మరణించినవాడు విష్ణుకింకరుడౌతున్నాడు. దానికి మించిన యోగసిద్ధిని పొంది మరణించినవాడు విష్ణుకింకరుల నాయకుడౌతున్నాడు. దానికంటె మీది యోగసిద్ధిని పొంది మరణించినవాడు ద్వారపాలకుడవుతున్నాడు. దాని మీదిమెట్టుగానున్న యోగసిద్ధినిపొంది మరణించినవాడు భగవానుడి శ్రీపాదగ్రహణాన్ని చేసేవాడవుతున్నాడు. అంతకు మీదిమెట్టుగానున్న యోగసిద్ధిని పొంది మరణించినవాడు మంత్రిస్థానంపొంది తనకనే సంపదని పొందినవాడవుతున్నాడు. పూర్ణమైన యోగసిద్ధిని పొంది మరణించినవాడు పరమాత్మతో సాయుజ్యాన్ని పొంది మోక్షంపొందినవాడుగా ఉత్తమమైన సంపదని పొందుతున్నాడు అని వైష్ణవయోగశాస్త్రములలో ఫలభేదాలు చెప్పబడినాయి. వీటన్నింటినీ సర్వేశ్వరుడు ఈ శ్లోకంలో తెలుపుతున్నాడు) అని ఆరంభించి చెప్పబడటాన్ని శ్రీదేశికులు ఎత్తిచూపేరు. ఇక్కడ జ్ఞాన, దర్శన ప్రాప్తులనుగురించి చెప్పబడిన అర్థములను దృష్టిలోనుంచుకొనియే ఆళవందార్ గీతార్థసంగ్రహంలో "**ఏకాదశే స్వయాథాత్మ్యసాక్షాత్కారావలోకనమ్। దత్తముక్తం విధిప్రాప్త్యోః భక్త్యైకోపాయతా తథా॥**" (గీ.సం.15) (తనని గురించిన యథాత్మ్యమైన దర్శనానికి కారణమైన దివ్యమైన నేత్రాన్ని కృష్ణుడు అర్జునుడికి ప్రసాదించటమూ, జ్ఞానదర్శనప్రాప్తులు భక్తినే కారణంగా గలవి

**నిర్వైరస్సర్వభూతేషు యస్స మామేతి పాణ్డవ! ॥ 55**

**॥ ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు విశ్వరూపసందర్శనయోగో నామ ఏకాదశోఽధ్యాయః॥ 11 ॥**

ప్రయోజనయేతి భావ్యమ్। అనన్యదేవతాకయేత్యేకే। ఐక్యానుసన్ధానవివక్షా తు ప్రాగేవ దూషితా। ప్రత్యక్షాదివిరుద్ధా చ। తదేత దఖిలమభిప్రేత్య సంగృహీతమ్- *ఏకాదశే స్వయాథాత్మ్యసాక్షాత్కారావలోకనమ్। దత్తముక్తం విదిప్రాప్త్యోర్భక్త్యేకోపాయతాతథా॥ (గీ.సం.15)ఇతి। భక్తిప్రశంసాపరత్వశఙ్కామపాకరోతి-**తథా చే**తి। నాయమాత్మేత్యాదౌ న పృథివ్యాం నాన్తరిక్షే న దివ్యాగ్నిశ్చేతవ్యః (యజు.5.2.7.35) ఇత్యాదావివ కేవలానాం నిషేధః। యచ్ఛబ్దానూదితో వరణీయతాహేతుగుణవిశేషో భక్తిరేవేత్యర్థ- స్వభావా దుపబృంహణబలాచ్చ సిద్ధమ్। అత్ర తనుశబ్దస్య విగ్రహపరత్వే స్వరూపాదికం తత్పరత్వే చ విగ్రహాదికమర్థలబ్ధమ్॥53,54

55.తా.చం.॥ *నాహం వేదైరిత్యాదేః *వేదానువచనేన(బృ.6.4.22) ఇత్యాదిశ్రుతివిరోధపరిహారాయ భక్త్యఙ్గభావేన వేదానువచనాదీనాముపయోగం వదన్ *ప్రవేష్టుమిత్యుక్తం ప్రాప్తిహేతుం భక్త్యవస్థావిశేషం వివినక్తి-**మత్కర్మకృది**తి। *నాహం వేదైరిత్యాదినోక్తాన్యేవ కర్మాణి భగవతి సమర్పణాన్మత్కర్మశబ్దేనోచ్యన్తే, కీర్తనాదీని తు ప్రాగుక్తాని భక్త్యన్తర్గతత్వాన్మద్భక్తశబ్దేఽనుప్రవేశమర్హన్తీత్యభిప్రాయేణాహ-**వేదాధ్యయనే**తి। కర్మప్రసఙ్గాత్తత్సాధ్యతయా బుద్ధిస్థం ఫలమిహ మత్పరమశబ్దేనోచ్యత

అన్నవిషయమూ పదకొండవ అధ్యాయంలో చెప్పబడినవి) అని సాదించేరు. ఈ విషయాన్నే **"నాయమాత్మా ప్రవచనేన లభ్యః న మేధయా న బహునా శ్రుతేన। యమేవైష వృణుతే, తేన లభ్యః తస్యైష ఆత్మా వివృణుతే తనూం స్వామ్॥"** (కఠ.2.23) ( ఈ పరమాత్మ (భక్తిలేని) శ్రవణమననధ్యానములవలన పొందబడేవాడు కాదు. (భక్తిగల)ఎవనిని ఈ పరమాత్మ వరిస్తున్నాడో అతడికే ఇతడు తన స్వరూపరూపములను దర్శింపచేయును) అనే ఉపనిషద్వాక్యంకూడా స్పష్టంగా చెప్పింది. సర్వేశ్వరుడు వరించటానికి కారణమైన గుణవిశేషం భక్తియే అన్నది అర్థస్వభావంచేతను, ఇతిహాసపురాణాలబలంచేతను సిద్ధిస్తున్నది. ఈ భక్తి స్వయంప్రయోజన భక్తిగానుంటుంది. ఉపాసనరూపమైన భక్తిగాకూడ ఉంటుంది. స్వయంప్రయోజనభక్తిగానున్నపుడు ఇతడు పరగతిస్వీకారనిష్ఠుడైన ముఖ్యప్రపన్నుడే అయినవాడు గనుక **"ఉపపత్తేశ్చ"** (బ్ర.సూ.3.2.34) అనే సూత్రభాష్యంలో సర్వేశ్వరుడే ఉపాయము" అనే అర్థానికి ప్రమాణంగా ఈ ఉపనిషద్వాక్యాన్ని ఎత్తుకున్నారు. ఈ శ్లోకభాష్యంలోనూ, జిజ్ఞాసాధికరణప్రారంభంలోనూ ఈ శ్రుత్యర్థాన్ని భక్తిపరంగా వివరించి యుండటం – అధికారికి అనుగుణంగా స్వయంప్రయోజనభక్తిని చెప్పేదిగానో లేక ఉపాసనభక్తిని చెప్పేదిగానో గ్రహించదగును. **"యం"** అనే శబ్దంచేత ఈ అర్థం చూపబడింది. **"తను"**శబ్దం విగ్రహాన్నీ స్వరూపాన్నీ చెప్తుంది. ఒకదానిని చెప్పినప్పుడు మరొకదానికి అది ఉపలక్షణం అవుతుంది. (**పరంతప**) అంతరింద్రియాలనే శత్రువులను జయించిన నువ్వు ఇటువంటి భక్తిని పొందాలని భావం. ఈవిధంగా ఈ రెండు శ్లోకాలతో తనని గురించిన జ్ఞానదర్శనప్రాప్తులను భక్తి ఒక్కదానిచేతనే పొందటానికి సాధ్యమనిన్నీ, యాగం, దానం, హెూమం తపస్సు మొదలైనవి వేటిచేతనూకూడా పొందటం సాధ్యంకాదని చెప్పబడింది. 53,54

55.ప్రతిపదార్థం:**పాణ్డవ!** = ఓ పాండురాజపుత్రా! **మత్కర్మకృత్** = నాయొక్క ఆరాధనంగా కర్మలను చేసేవాడు, **మత్పరమః** = నన్నే తన క్రియలకు ఉత్తమమైన ఉద్దేశ్యంగా గలవాడు **మద్భక్తః** = నాపైన భక్తిలేక ప్రాణాలు నిలవనివాడుగనుక నన్నే ప్రయోజనంగా గలవాడై వాటిని చేసేవాడు, **సఙ్గవర్జితః** = ఇతరప్రయోజనములను సహించలేక వాటిని త్రోసిపారవేసినవాడు, **సర్వభూతేషు నిర్వైరః యః** = (కారణంలేదుగనుక) సమస్తజీవరాసులయందును విరోధం లేనివాడు ఎవడో **సః** = అతడు **మాం ఏతి** = నన్ను యథావస్థితం(ఉన్నదున్నట్లు)గా పొందుతున్నాడు.

వ్యా. **'నాహం వేదైః'** (53) అనే శ్లోకంలో కర్మలచేత తనను దర్శించసాధ్యంకాదని చెప్పటానికీ, **"వేదానువచనేన...వివిదిషన్తి"**(బృ.6.4.22) అనే ఉపనిషద్వాక్యంలో కర్మలచేతనే తనను తెలిసికొనసాధ్యమని చెప్పటానికీ విరోధాన్ని పరిహరిస్తూ **"భక్త్యాత్వనన్యయా"**(54) అనే శ్లోకంలో తనని పొందటానికి కారణంగా చెప్పబడిన భక్తియొక్క దశని వివరిస్తున్నాడు. (**మత్కర్మకృత్**) నా ఆరాధనములుగా కర్మలను చేసేవాడు; వేదాధ్యయనం, యజ్ఞదానతపస్సులు మొదలైన అన్నికర్మలనీ నాకు ఆరాధనంగా ఇతడు చేసినందున **'మత్కర్మకృత్'** అని చెప్పదగినవాడని భావం. దీనివలన **"నాహం వేదైః"** (53) అని కేవలకర్మలను దర్శనోపాయంకాదు అని

**భా॥ వేదాధ్యయనాదీని సర్వాణి కర్మాణి మదారాధనరూపాణీతి యః కరోతి, స మత్కర్మకృత్। మత్పరమః– సర్వేషామారమ్భణామహమేవ పరమోద్దేశ్యో, యస్య సః మత్పరమః। మద్భక్తః–అత్యర్థ–మత్ప్రియత్వేన మత్కీర్తనస్తుతిధ్యానార్చనప్రణామాదిభిర్వినా ఆత్మధారణమలభమానో మదేకప్రయోజన–తయా యస్సతతం తాని కరోతి, స మద్భక్తః। సఙ్గవర్జితః– మదేకప్రియత్వేనేతరసఙ్గమసహమానః। నిర్వైరస్సర్వభూతేషు–మత్సంశ్లేషవియోగైకసుఖదుఃఖభావత్వాత్సుఖదుఃఖస్య స్వాపరాధనిమిత్తత్వాను–**

---

ఇత్యాహ–**సర్వేషా**మితి। లౌకికానామన్నపానాదిస్థానేఽస్య కీర్తనాదికమిత్యభిప్రాయేణాహ– **ఆత్మధారణమలభమాన** ఇతి। భక్తేః కాష్ఠాప్రాప్తదశాయాం యాదృశీ నిస్సఙ్గతా, తాం సహేతుకాం దర్శయతి–**మదేకప్రియత్వేనే**తి। తృషితస్యామృతధారాయాం తృణాదినిరోధవన్మన్యమానం సఙ్గ ఏవైనం యథా స్వయం విరక్తో వర్జయతి; తథా స్వయం సఙ్గే జాతోద్వేగ ఇత్యభిప్రాయేణ **ఇతరసఙ్గమసహమాన** ఇత్యుక్తమ్। తాదృశ్యాం భక్తికాష్ఠాయాం న కేవలం శాస్త్రవశ్యత్వేన నిర్వైరతా; అపితు కారణాభావాత్ కార్యాభావ ఇత్యాహ–**మత్సంశ్లేషేతి**। పరమాత్మని రక్తతయా తదితరవిరక్తస్య సాంసారికక్షుద్రసుఖదుఃఖయోరుపేక్షకత్వా–త్తన్నివర్తకేషు తత్ప్రవర్తకేషు చ నాస్య వైరసంభవః। న చ స్వాపరాధం జానతః పరో ద్వేషవిషయః। నచ కశాదివత్పరతన్త్రతయా

---

చెప్పటంతోబాటు శ్రుతివిరోధంలేదని భావం. సర్వేశ్వరుడిని దర్శించేందుకు ఉపాయంకాని కర్మలే అతడికి ఆరాధనంగా చెయ్యబడినందున సర్వేశ్వరుడిని దర్శించటానికి సాధనాలౌతున్నవన్నమాట. (**మత్పరమః**) నన్నే తన కర్మలకు ఉత్తమమైన ఉద్దేశ్యంగా గలవాడు. వెనుక చెప్పిన అన్నికర్మలకీ నన్నే ఉత్తమమైన ఫలంగా గలవాడని భావం. (**మద్భక్తః**)నామీద భక్తిలేకుండా ప్రాణాలు నిలబడసాధ్యంకాదుగనుక నన్నే ప్రయోజనంగా గలవాడై కర్మలను చేసేవాడు. నామీద అపరిమితమైన ప్రీతిగలవాడుగనుక, నన్ను సంకీర్తనంచేయటం, స్తుతించటం, ధ్యానించటం, అర్చనం చేయటం, ప్రణామంచేయటం మొదలైనవాటిని చేయకుండా తాను ఉండలేడు, తన ప్రాణాలు నిలువవు గనుక నన్నే ప్రయోజనంగా గలవాడు, ఎప్పుడూ ఆ కర్మలలనే చేసేవాడే నా భక్తుడని భావం. "**సతతం కీర్తయన్తః... నమస్యన్తః చ**"(9.14), "**మచ్చిత్తా మద్గతప్రాణాః బోధయన్తః పరస్పరం। కథయన్తశ్చ మాం నిత్యం తుష్యన్తి చ రమన్తి చ॥**"(10.9) మొదలైన స్థానాల్లో చెప్పబడిన భక్తుల లక్షణాలు ఇక్కడ అనుసంధించ దగినవి. ఇతరులకు ధారకపోషకభోగ్యములు ప్రాకృతములైన అన్నపానాదులయితే, "**ఉణ్ణుమ్ శోఱు పరుకునీర్ తిన్నుమ్ వెఱ్ఱిలైయుమెల్లామ్ కణ్ణన్**"–ధారకత్వేన తింటూండవలసి అన్నము, దాహశాన్తిని కలిగిస్తూ పోషకంగనుక త్రాగవలసిన నీరును, ప్రీతికారణమై భోగ్యముగనుక తినదగిన తాంబూలమును ఈవిధంగా ధారకపోషక–భోగ్యములకు ఉపకరించే వస్తువులన్నీ "వాసుదేవస్సర్వం అన్నట్లు కృష్ణుడే" (తి.వా.మొ. 6.7.1) అని ఆళ్వారులు అనుసంధించినది ఇక్కడ దృష్టాంతంగా గ్రహించదగును. ఇక ఇటువంటి భక్తియొక్క పరాకాష్ఠను పొందినపుడు ఇతరవిషయాల్లో సంగం ఇతడికి తనంతటతానే వదలిపోతుందని అంటున్నాడు – (**సఙ్గవర్జితః**) నన్నే ప్రియమైన వాడినిగా తలవటంవలన ఇతరప్రయోజనాలని సహించలేడని త్రోసివేసినవాడు. "**స్థితేరవిందే మకరన్దనిర్భరే మధువ్రతోనేక్షురకం హి వీక్షతే**"(స్తో.ర. 27) (తేనెతోనిండిన తామరపుష్పముండగా తేనెత్రాగే తుమ్మెద మునిగోరింట పూవువైపు చూడనేనా చూస్తుందా?) అన్నారు ఆళవందార్. '**ఒణ్డొడియాళ్ తిరుమకళుమ్, నీయుమే నిలానిఱ్ప కణ్డ శతిర్కణ్డు.... ఐమ్కరవి కణ్డవిన్బమ్ తెరివరియ అళవిల్లా చిఱ్ఱిన్బమ్ ఒழிన్దేన్**' – విలక్షణమైన కంకణములుగల సర్వసంపదలకి స్థానమైనది గనుక తిరు అని చెప్పబడుతున్నదీ, స్త్రీలందరికీ ఉత్తమమైనదీ అయిన లక్ష్మీదేవి, పురుషోత్తముడవైన నీవును ఆసంపదయు, ఆత్మస్వరూపము రెండును స్థిరముగా నిలచినట్లు వేంచేసియుండగా నిరూపించిన మంచి చాతుర్యమును ప్రత్యక్షముగా దర్శించి, పంచేంద్రియములచేతను పరిమితముగా ననుభవించిన ఐశ్వర్యసుఖమును, ఈ ఇంద్రియములకు గ్రహించి అనుభవించుటకే అరుదైన, అపరిచ్ఛిన్నమైన భగవదనుభవమును బట్టి అత్యల్పమైన కేవలైశ్వర్యమును, కేవలాత్మానుభవమును వదలితిని ' (తి.వా.మొ. 4.9.10) అని చెప్పినట్లు దాహంతో అమృతజలప్రవాహాన్ని త్రాగేవాడికి మంచినీరు ఏవిధంగా గడ్డిపోచవంటిదో, అదేవిధంగా భగవదనుభవంతో పోల్చినపుడు ఇతరప్రయోజనాలు ఆ గడ్డిపోచవంటివే గనుక అవి తమంతటతామే ఇతడిని వదలిపోయేటట్లు వాటిని వ్యగ్రతతో ప్రక్కకి త్రోసివేసినవాడు అని భావం. (**సర్వభూతేషు నిర్వైరః**) శాస్త్రం

**సంధానాచ్చ, సర్వభూతానాం పరమపురుషపరతన్త్రత్వానుసన్ధానాచ్చ సర్వభూతేషు వైరనిమిత్తాభావాత్తేషు నిర్వైరః। య ఏవంభూతస్స మామేతి– మాం యథావదవస్థితం ప్రాప్నోతి; నిరస్తావిద్యాద్యశేషదోషగన్ధో మదేకానుభవో భవతీత్యర్థః ॥ 55 ॥**

**॥ ఇతి శ్రీభగవద్రామానుజవిరచితే శ్రీమద్గీతాభాష్యే ఏకాదశోఽధ్యాయః॥**

---

ఽపగతాయ కశ్చిదనుమ్మత్తః కుప్యేత్। ఆత్మన ఇవ పరేషామపి విశ్వరూపభగవద్రూపత్వానుసన్ధానే కథం వైరావకాశ ఇతి భావః। **ఏవంభూతః**-ఏవంవిధః। ప్రవేష్టుమితి ప్రాగుక్తానుసన్ధానేనాహ- **మాం యథావస్థిత**మితి। ప్రవేశప్రాప్త్యాదిశబ్దానామన్యార్థతాం కుదృష్ట్యభిమతాం నిరాకర్తుం పరమనిశ్శ్రేయసరూపాయాః ప్రాప్తేస్స్వరూపం శోధయతి-**నిరస్తే**తి। నిరస్తత్వమపునరఙ్కురవినష్టత్వమ్। అవిద్యా-అజ్ఞానాన్యథాజ్ఞానతత్కారణకర్మాదిరూపా। పూర్వావస్థాయామపి, కతిపయావిద్యాదినివృత్తిరస్తీతి తద్వ్యవచ్ఛేదాయాశేషపదమ్। సవాసననిరాసద్యోతనాయ గన్ధశబ్దః। మదేకానుభవ ఇతి–*సర్వం హ పశ్యః పశ్యతి (ఛాం.7.26.2) ఇత్యుక్తం సర్వమపి సర్వశరీరోఽహమేవ; తథా చ శ్రుత్యన్తరం *తే సర్వగం సర్వతః ప్రాప్య ధీరా యుక్తాత్మానస్సర్వమేవావిశన్తి (ము.3.2.5) ఇతి –ఇతి భావః॥ 55 ॥

ఇతి శ్రీమద్గీతాభాష్యటీకాయాం తాత్పర్యచన్ద్రికాయాం ఏకాదశోఽధ్యాయః ॥ 11 ॥

---

నిషేధిస్తున్నది అనటానికికాకుండా ఎవరితోన విరోధమే లేదుగనుక అని జీవరాసులతోనూ విరోధం లేనివాడు. పరమాత్మను కలియటమే ఇతనికి ప్రీతి. సర్వేశ్వరుడిని విశ్లేషించటమే ఇతడికి దుఃఖం. ఈ సుఖదుఃఖాలు సర్వేశ్వరుడివల్లనే వచ్చేవి. ప్రాకృతమైన సుఖదుఃఖాలో అంటే, తాను చేసిన పుణ్యపాపాలు కాణంగా సర్వేశ్వరుడు కొందరిని నియమించి ఇతడికి దుఃఖాన్నో సుఖాన్నో ప్రసాదించటమో తొలగించటమో జరుగుతున్నది. పరమపురుషుడికి పరతంత్రమైన జీవరాశులవలనకలిగే సుఖములకు ఆటంకాలు దుఃఖాలు గురించి ఈ కారణంవలననే వారితో విరోధంకలగటానికే అవకాశంలేదుగనుక, అన్ని జీవరాసుల మీదను ఇతడు విరోధంలకుండా ఉంటున్నాడు. తన పాపంచేత ఇవి కలుగుతున్నవని తెలిసికొన్నవాడికి ఇతరులను ఏలా విరోధులుగా భావించగలడు? చేసిన తన పాపాలున్నప్పుడు జ్ఞానమున్నవాడు ఇతరులమీద కోపం తెచ్చుకొంటాడా? తనవలెనే ఇతరులుకూడ విశ్వరూపుడైన సర్వేశ్వరుడి రూపమని అనుసంధించినందున ఇతడికి విరోధం ఎలా కలుగుతుంది? అని భావం. "**సర్వభూతాత్మకే తాత జగన్నాథే జగన్మయే। పరమాత్మని గోవిందే మిత్రామిత్రకథా కుతః॥**"(వి.పు. 1.19.37) (తండ్రీ! సమస్తజీవరాసులకీ అంతర్యామిగానుండటంవలన జగన్మయుడు లోకనాయకుడు పరమాత్మ గోవిందుడు ఉన్నపుడు మనకి స్నేహితుడు అనీ, శత్రువు అనీ ఎలా చెప్పగలం?) అని హిరణ్యకశిపుడిని ప్రహ్లాదుడు ప్రశ్నించేడుగదా! (**యః**) ఎవడు ఈవిధంగా ఉన్నాడో (**సః మాం ఏతి**) "తత్త్వేన ప్రవేష్టుమ్"(54) అని చెప్పినట్లుగా అతడు నన్ను యథావస్థితంగా పొందుతున్నాడు. అవిద్య (అజ్ఞానం), కర్మం, వాసన, రుచి, ప్రకృతిసంబంధం మొదలైనదోషాలు పూర్తిగాసమూలంగా వాసనకూడాలేకుండా, తొలగిపోయిన వాడై నన్నే అనుభవించేవాడగును. "**సర్వం హ పశ్యః పశ్యతి**" (ఛాం. 7. 26. 2) (జ్ఞానవైశద్యం పొందిన ముక్తాత్మ అంతా అయియుండే పరమాత్మనే దర్శిస్తున్నాడు.) '**తే సర్వగం సర్వతః ప్రాప్య ధీరాః యుక్తాత్మానః సర్వమేవావిశన్తి**" (ముం. 3. 2. 5) (జ్ఞానవైశద్యమున్న ఆ ముక్తులు బ్రహ్మరూపంతో చేరినవారై అన్ని పదార్థాల్లో నున్న పరమాత్మను సర్వత్రపొంది, సమస్తాన్నీ అనుభవిస్తున్నారు) అని చెప్పినట్లు ముక్తాత్మయొక్క బ్రహ్మగుణవిభూత్యనుభవమంతా బ్రహ్మానుభవంలోనే ఇమిడియున్నది గనుక ఇతడు బ్రహ్మమునే అనుభవిస్తున్నాడని అని చెప్పటానికి అడ్డు లేదు. (**పాండవ**)పాండుపుత్రా! నీతండ్రియైన పాండురాజు ఇటువంటి భక్తుడైయున్నట్లే నువ్వుకూడా కావాలని అర్థం. 55

శ్రీకృష్ణస్వామిదాసునిచేత సులభమైన తమిళంలో రచించబడి శ్రీభాష్యం అప్పలాచార్యస్వామివారి శిష్యపరమాణువు శ్రీనివాసాచార్య రామానుజ దాసుడిచేత తెలుగులో అనువదించబడిన గీతార్థవివరణంలో ఏడవ అధ్యాయం సంపూర్ణమైనది.

# గీతాశ్లోకార్థసంగ్రహం
## పదకొండవ అధ్యాయం.

| శ్లో. | అర్థం |
|---|---|
| 1-3 | అర్జునుడు తన హితాన్నీ, ఆస్తిక్యాన్నీ, కృష్ణభక్తినీ చూపుతున్నాడు. |
| 4. | విశ్వరూపాన్ని చూపేటట్లు అర్జునుడి ప్రార్థన. |
| 5-8. | దివ్యచక్షుస్సును అర్జునుడికి ప్రసాదించి తన విశ్వరూపాన్ని కృష్ణుడు అతడికి చూపుట. |
| 9-13. | విశ్వరూపవర్ణన. |
| 14-30. | అర్జునుడు విశ్వరూపమహత్త్వాలను చెప్పి స్తుతించుట. |
| 31. | అర్జునుడి ప్రశ్న. |
| 32-34. | అర్జునునికి కృష్ణుడి సమాధానం. |
| 35-46. | అర్జునుడి స్తుతి, క్షమాపణకోరటము, ప్రార్థన. |
| 47-49. | కృష్ణుడి అభయప్రదానం. |
| 50. | కృష్ణుడు సహజమైన నాలుగు భుజములుగల తిరుమేనిని ధరించి అర్జునుడిని కుదుటపరచటం. |
| 51. | ఆ రూపాన్ని దర్శించిన అర్జునుడు తాను ప్రీతిచెంది తన సహజావస్థను పొందేనని చెప్పటం. |
| 52-55. | కృష్ణుడు అర్జునుడికి భక్తియోగమహత్త్వాన్ని, శుభాశ్రయమైయుండే దివ్యమంగళవిగ్రహమహత్త్వాన్నీ చెప్పటం. |
| | **పదకొండవ అధ్యాయంలోని గీతాశ్లోకాల అర్థసంగ్రహం పూర్తియైనది** |